సంపుటము -VII
నెం· 2

17 ఏప్రిల్, 1990,
మంగళవారము,
(శక సం: 1912,
చైత్రం - 27)·

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ నెం·
1·	ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు·	99
2·	స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు	133
3·	సభా కార్యక్రమము	140
4·	రూలు-304 క్రింద సభాదృష్టికి తీసుకువచ్చిన విషయము:- హుస్నాబాద్ పోలీస్ స్టేషనులో లాకప్ మరణము గురించి·	164
5·	ప్రభుత్వదృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల విషయములు	176
	(1) హైదరాబాదు సనత్‌నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌పరికరాల సంస్థ లాకౌట్‌ను గురించి·	
	(2) మద్రాస్ రాయల్ ఏజెన్సీస్‌వారు ప్రపంచ అట్లాస్ ముద్రించి వాటి ఖరీదును ఎస్·సి· బి·సి·, విద్యార్థుల ఉపకార వేతనముల నుండి తగ్గించుకొనుటను గూర్చి·	182
	ముఖ్యమంత్రి ప్రకటన: టెక్స్‌టైల్ క్వాలిటీ పాలసీ గురించి·	189
7·	సభా కార్యక్రమము·	191

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది, 1990·

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	: శ్రీ పి. రామచంద్రారెడ్డి
ఉపసభాపతి	: శ్రీ ఎ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	: శ్రీ కె. ప్రభాకరరావు
	: శ్రీమతి ఎస్. ఉమాదేవి వెంకటరామిరెడ్డి
	: శ్రీ డి. శ్రీపాదరావు
	: శ్రీ కె. కళావెంకటరావు
	: శ్రీ కె. ఎర్రన్నాయుడు
	: శ్రీ టి. యాదగిరిరెడ్డి
కార్యదర్శి	: శ్రీ ఎ.వి.టి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శి	: శ్రీ వి. సత్యనారాయణశాస్త్రి
ఉపకార్యదర్శులు	: శ్రీ వి.వి. భాస్కరరావు
	: ఎస్. సూర్యనారాయణమూర్తి
సహాయ కార్యదర్శులు	: శ్రీమతి ఎస్.టి. సుశీలాబాయి
	: శ్రీ వి. పద్మనాభన్
	: శ్రీ టి. సూర్యనారాయణరెడ్డి
	: శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
	: శ్రీ టి.వి. రామారావు
	: శ్రీ టి. రంగారెడ్డి
	: శ్రీ కె. [illegible]రెడ్డి
	: శ్రీ [illegible]
	: శ్రీ వి. [illegible]
[illegible]	: శ్రీ [illegible]

పేజి నెం.

ప్రభుత్వ బిల్లులు : .. 191

1. 1990, తెలుగు విశ్వవిద్యాలయ (సవరణ) ..
బిల్లు. ఆమోదింపబడినది)

2. 1990, ఆంధ్రప్రదేశ్ విద్యాసర్వీసు .. 203
(ప్రధాన అధ్యాపకుల, అధ్యాపకుల
వేతన నిర్ధారణ, క్రమబద్ధీకరణ) బిల్లు.
(ఆమోదింపబడినది)

3. 1990, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతంలోకి .. 211
సరుకుల ప్రవేశపన్ను (రద్దు) బిల్లు.
(ఆమోదింపబడినది).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(రెండవ సమావేశము: ఇరవై ఒకటవ రోజు)

మంగళవారము, 17 ఏప్రిల్, 1990

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు).

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

ఆర్.డి.ఎస్. క్రింద ఆయకట్టు పున: స్థానికీకరణం

242-

*887-సర్వశ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూరు), సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), వి.జయపాల్ (పరకాల):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్.డి.ఎస్. క్రింద ఆయకట్టును పున: స్థానికీకరించుటకు ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ విషయంలో అనుసరించిన మార్గదర్శక సూత్రాలెవ్వి;

(ఇ) 1987 నుంచి ఆర్.డి.ఎస్.కు నిర్వహణాగ్రాంట్లను ప్రభుత్వం విడుదల చేయని విషయం వాస్తవమేనా; అయినచో, ఈ విషయంలో తీసుకొనదలచిన చర్య ఏమిటి?

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):-

(అ) అవునండీ.

(ఆ) ఆ మార్గదర్శక సూత్రాలు ఏవంటే, ప్రస్తుతం ఉన్న పంపిణీవిధానం మాదిరిగానే మాగాణి, ఆరుతడి మెట్టపంటల మిశ్రమ స్థానికీకరణం చేయడానికిబదులు ఒక్కొక్క పంట కాలువ క్రింద ఖరీఫ్ మాగాణి పంట లేదా రబీ కాలంలో ఆరుతడి మెట్టవంటి ఒకే పంటను పండించవలసి ఉంటుంది. పంట కాలువల క్రింద ఖరీఫ్ మాగాణి లేదా ఆరుతడి మెట్ట పంటలను స్థానికీకరించేటప్పుడు ప్రతి పంట కాలువ క్రింది ఆయకట్టు ప్రాంతంలో గల భూసార యుక్తతను పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుంది ఆ ప్రకారంగా అనుసరించే నిమిత్తం పంపిణీ కాల్వలవారీగా పంటల విధానాన్ని సర్వేసు ప్రాంతాన్ని ఆమోదిస్తూ 25-6-1988 తేదీ ఎం.ఎస్.నెం. 202 జి.ఓ.లో ఉత్తరువులు జారీ చేయడమయింది.

(ఇ) లేదండీ.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఆర్ రవీంద్రనాథ్‌రెడ్డి:– ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పుడు ఈ ప్రాజెక్టు క్రింద 87,500 ఎకరాలకు నీరు ఇవ్వాలనే ఉద్దేశం. అయితే ఇప్పటివరకు – 30 సంవత్సరాల తరువాత 50వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించడం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం ఆయకట్టు పెంచడానికి బదులు తగ్గిపోతున్నది. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఆయకట్టు కర్నాటకలో ఉండడం, కాలువల నిర్మాణం లోపభూయిష్టంగా ఉండడం మొదలైన కారణాలున్నాయి. ఏదైతే లోకలైజేషను ఉందో అది సరిగా జరగలేదు. క్రింది ప్రాంతానికి నీరు రావడానికి అవకాశం ఇచ్చారు కాని మీది ప్రాంతంలో – హెడ్ ప్రాంతంలో నీరురాకుండా కొన్ని లోకలైజ్ చేయడం జరిగింది. దీని విషయంలో అగ్రికల్చర్ డిపార్టుమెంటు, రెవిన్యూ డిపార్టుమెంటు కలిసి సమన్వయంతో రీలోకలైజు చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఐ.డి.బి. మీటింగులో నిర్ణయం చేయడం జరిగింది. అప్పటి కలెక్టరు దీనిమీద రెండు డిపార్టుమెంట్సు కలిపి ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ వివిధ గ్రామస్థులను కలిసి వారి సలహాలు తీసుకొని చేయడం జరిగింది. కాని ఇంతవరకు దాని ఇంప్లిమెంటేషను జరగలేదు. ఇప్పుడు అడిగితే ఆ కమిటీ రద్దు అయింది, కొత్త కమిటీ వేయాలని చెప్పడం జరిగింది. మంత్రిగారు జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 202 ప్రకారం రీలోకలైజేషను అంటున్నారు. ఎప్పటిలోగా రీలోకలైజేషను అనేది చేస్తారు? తరువాత 1987 నుంచి అసెంబ్లీలో ఎస్యూరెన్సు ఇవ్వడం జరిగింది – 50 లక్షల రూపాయలు మెయిన్‌టెనెన్సు కోసం ఇవ్వడం జరుగుతుందని. కాని 1987 నుంచి ఈ 50 లక్షలు ఇవ్వడం మాని వేసారు. కనీసం జీపులో డీజిల్ వేయించుకొనుటకు కూడా డబ్బులు లేని పరిస్థితి ఈనాడు ఆ ప్రాజెక్టు అధికారులకు ఉంది. కనుక తక్షణమే 1987 నుంచి ఇప్పటివరకు ఏదైతే బకాయి ఉందో అది ఇస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– గౌరవసభ్యులు చెప్పినట్లు ఇది రీలోకలైజేషను కోసం నిర్ణయించడం జరిగింది. డేట్ కూడా ఫిక్సు చేయడం జరిగింది. మళ్లీ అక్కడ జిల్లా పరిషత్‌లో ఐ.డి.సి.లో – ఇరిగేషను డెవలప్‌మెంటు బోర్డు మీటింగులో నిర్ణయం తీసుకొనడం జరిగింది. తీసుకున్న తరువాత వారు ఇది అడిగారు. 1984–85లో 50 లక్షల రూపాయలు దీనికి ఇవ్వడం జరిగింది. 1985–86లో 23 లక్షలు ఇవ్వడం జరిగింది. 1986–87లో 50 లక్షలు ఇవ్వడం జరిగింది. కాని 1987–88, 1988–89లో డబ్బులు ఇవ్వడం జరగలేదు. కాని ఈ సంవత్సరం 50 లక్షలు బడ్జెటు ప్రొవిజను పెట్టడం జరిగింది. మోడరనైజేషన్ ఆఫ్ రాజోలుబండ స్కీము క్రింద ఇది పెట్టడం జరిగింది. వాటర్ మేనేజిమెంటు స్కీమ్సుక్రింద సైంటిఫిక్‌గా వాటర్ మేనేజిమెంటు చేయాలని చెప్పి కొన్ని తీసుకొనడం దానిలో మెయిన్ కెనాలుకు 340.60 లక్షలు, డిస్ట్రిబ్యూటరీస్‌కు 186.74 లక్షలు, మిస్‌లేనియస్‌కు 61.50 లక్షలు, కంటిన్‌జన్సీస్‌కు 25.16 లక్షలు–మొత్తం 614 లక్షలు ఈ వాటర్ మేనేజిమెంటు క్రింద తీసుకొనడానికి అడ్మినిస్ట్రేటివ్ ఎప్రూవల్ తీసుకొనడం జరిగింది. దీనిలో 10, 15 లక్షలవరకు ఖర్చు చేయడం జరిగింది. ఇంకా మళ్లీ ఏమైనా అవసరమైతే అడిషనల్‌గా స్పేర్‌చేసి ఖర్చు చేయడం జరుగుతుంది.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– మంత్రిగారు వరల్డు బ్యాంకులోను విషయం గురించి చెబుతున్నట్లు ఉన్నారు వాటర్ మేనేజిమెంటు గురించి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– వారు మెయిన్‌టెనెన్సు గ్రాంటు గురించి అడుగుతున్నారు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– 1990–91లో 50లక్షలు పెట్టడం జరిగింది. నేను మొదటో క్లియర్‌గా చెప్పాను. మెయిన్‌టెనెన్సు గ్రాంటు క్రింద 1987–88లో 17.298 లక్షలు,

1988-89లో 20.814 లక్షలు, 1989-90లో 20.814 లక్షలు ఇవ్వడం జరిగింది. తరువాత ప్రతి సంవత్సరం 50 లక్షలు వారు ఇచ్చారు. కాని 1984-85, 1985-86, 1986-87 లో 50, 23, 50 లక్షలు వరకు ఇవ్వడం జరిగింది. 1988-89, 1989-90లో ఇది జరిగింది. తరువాత డబ్బులు రిలీజు చేయడం జరగలేదు. అయినా ఈసారి 1990-91లో 50 లక్షలు చేయడం జరిగింది. మళ్లీ దీనిని ఇంక్రీజు చేయడం కూడా జరుగుతుంది.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- 1987-88 నుంచి ఇవ్వడం జరగలేదు. అసలు కాలువల సిల్టు తీసిన పాపాన పోలేదు. దానివల్ల ఈ టెలెండు ప్రాంతం పెరిగి పోతున్నది. బారెన్ లాండ్సుగా మారిపోతున్నాయి. కనుక 1987-88, 1988-89, 1989-90వ సంవత్సరాలలోని బ్యాక్‌లాగ్ ఏదైతే ఉందో అదంతా కలిపి కోటిన్నర రూపాయలవరకు బాకీ ఉన్నారు. అది ఇప్పుడు ఇస్తే సిల్టు తీసివేయడం, కాలువల నిర్మాణం, లైనింగు చేబట్టడం జరుగుతుంది. వరల్డు బ్యాంకు అంటున్నారు, సెంట్రల్ వాటర్ కమిషన్ అంటున్నారు. దాని విషయం లోపలకు పోవడం లేదు. ఇప్పుడు దానికోసం టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదు. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఏవైతే ఎస్టిమేట్సు ఉన్నాయో ఆ ఎస్టిమేట్సు కాంట్రాక్టర్లకు గిట్టుబాటు కావడం లేదనేది ఒకటి ఉంది. రెండవది - హెవీ పెనాల్టీస్ ఉండడంవల్ల కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదు. అందువల్ల ఆ కాలువల పరిస్థితి అధ్వాన్నంగా మారిపోతున్నది. ఈ మెయిన్‌టెనెన్సు గ్రాంటువల్ల కాలువలు ఇంప్రూవ్ చేసుకొనడానికి అవకాశం ఉంటుంది. ఈ బ్యాక్‌లాగ్ ఎమౌంటు కోటిన్నర రూపాయలు ఏదైతే ఉందోఅది ఈ సంవత్సరం ఇస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- మెయిన్‌టెనెన్సు గురించి ఇప్పుడు ఎకరానికి 25 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం 30 రూపాయలకు దానిని పెంచడం జరుగుతుంది. దానిమీద ఇప్పుడు 50 లక్షలు చేయడం జరిగింది. ఇంకా అవసరమైతే ఆ 50 లక్షలను ఇంక్రీజు చేయడం జరుగుతుంది.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- పాత బాకీ సంగతి ఏమిటి?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- పాత బాకీకి, పాత పాపాలకు మేము ఎట్లాగ బాధ్యులం అవుతాము.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట):- ఈ ప్రాజెక్టు క్రింద అనుకున్నంత భూమి సాగులోకి రాకపోవడానికి చెప్పే కారణాలు కొన్ని ఉన్నాయి. ఈ ప్రాజెక్టులోపల ఎక్కడో పెద్ద బుంగ ఏర్పడి నీరు అంతా వృధాగా మెయిన్ రివర్‌లో కలిసిపోతున్నదని, అది కనిపెట్ట నంతవరకు చాలా ఇబ్బంది ఉంటుందనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వస్తే దానిని ఏమైనా సరిచేస్తున్నారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఇప్పుడు అక్కడ మెయిన్ డాం నుంచి మనకు నీరు తక్కువ వస్తున్నది. అక్కడినుంచి మనకు 12.35 టి.ఎమ్.సి. వస్తున్నది. దానిలో 6.40 టి.ఎమ్.సి. వస్తున్నది. దానిలో 6.40 టి.ఎమ్.సి. ఖరీఫ్‌కు, 5.95 టి.ఎమ్.సి. రబీకి వస్తున్నది. బుంగ నీరు పోతున్నదని గౌరవ సభ్యులు చెప్పారు. నిన్న అది డిస్కస్ చేసాము. బుంగనుంచి పోవడం లేదు. అది ప్లగ్ చేయడం జరిగింది. అది కరెక్టు కాదు. దీనిలో ఎక్కువ ఎవాపరేషన్‌వల్ల మనకు నీరు తక్కువ వస్తున్నది. మనకు 50 వేలు, 55 వేల ఎకరాలకు వస్తున్నది, 30వేల ఎకరాలకు నీరు రావడం లేదు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి(కర్నూలు):- ఈ ఆర్.డి.ఎస్. కెనాల్ నా నియోజక వర్గంలో టైల్ ఎండ్ గ్రామాలకు కవర్ అవుతుంది. ఆ గ్రామాలకు ఆర్.డి.ఎస్. ద్వారా నీరు రావడం లేదని ప్రభుత్వం గుర్తించిందా? రవీంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పినట్లు ఫీల్డ్ ఛానెల్స్ పూర్తిగా బ్లాక్ అయిపోయాయి. అవి సరిగ్గా చేయాలంటే ఎక్కువ ఎమౌంట్ కేటాయించాలి. ప్రభుత్వం వచ్చే సంవత్సరం అయినా ఆర్.డి.ఎస్. మోడ్రనైజేషన్ చేయడానికి, మెయింటెనెన్సుకు ఎక్కువ గ్రాంటు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- టైల్ఎండ్‌కు నీరు రావడం లేదు - అందుకనే మోడ్రనైజేషన్ తీసుకోవడం జరుగుతున్నది. తప్పక నిధులనుబట్టి మెయింటెనెన్సుకు గ్రాంటు పెంచడం జరుగుతుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- మంత్రి సమాధానం చెపుతూ పాత బాకీలకు మేము ఎట్లా బాధ్యులం అన్నారు. ప్రభుత్వం కంటిన్యుటీలోవున్నది. ఎన్.టి.రామారావుగారి కోసం ఖర్చుపెట్టుకో లేదు అక్కడ. అదేవిధంగా కేంద్రప్రభుత్వం మూడు లక్షల కోట్ల రూపాయలు బాకీ చేసింది - ఇప్పుడు నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఆ మూడు లక్షల కోట్ల రూపాయలు కట్టవలసిన పనిలేదా? ఇక్కడ మీరు ఏమన్నారంటే పాత బాకీలకు మేము ఎట్లా బాధ్యులం అన్నారు. దాదాపు ఒక కోటిన్నర రూపాయల పాత బాకీ ఉందని గౌరవసభ్యులు చెప్పారు. పాత బాకీలకు ఈ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ లేదా? అట్లా అనుకున్నప్పుడు 1983లో తెలుగుదేశం వచ్చినప్పుడు ఆ బాకీలు చెల్లించలేదా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- గౌరవసభ్యులు నన్ను సరిగ్గా అర్థం చేసుకోలేదు. సంవత్సరం రిలీజుచేసే నిధులు మూడు సంవత్సరాలు రిలీజు చేశారు. 1988-89, 1989-90 సంవత్సరాలకు రిలీజు చేయలేదు. అది రిలీజు చేయకపోతే బ్యాక్‌లాగ్ ఎవరు రిలీజు చేయాలి? ఈ ప్రభుత్వం వచ్చింది కాబట్టి 1990-91 సంవత్సరానికి 50 లక్షల రూపాయలు రిలీజ్ చేయడం కూడా జరిగింది. మళ్లీ ఎడిషనల్‌గా 50 లక్షల రూపాయలు ఇవ్వడం కూడా జరుగుతుది. పాత బాకీలు అంటే ఎవరికి బాకీ పడ్డాము? బాకీ పడితే ఇవ్వవలసి ఉంటుంది. అప్పుడు నిర్లక్ష్యం చేశారు, ఇవ్వలేదు, ఇది బాకీ కాదు.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- ఈ ప్రాజెక్టు క్రింద డిజైన్ చేసిన దాని ప్రకారం 87 వేల 500 ఎకరాలకు సేద్యపు నీరు ఇవ్వాలి. 57 వేల ఎకరాలు మాత్రం ఈనాడు సాగు అవుతున్నది. ఈ షార్ట్‌ఫాల్ 37 వేల 500 ఎకరాలు ఓవరకమ్ చేయడానికి, మొత్తం ఇరిగేషన్ క్రిందికి తీసుకురావడానికి ఏమి చర్య తీసుకుంటారు? దానికి కావాల్సిన సప్లిమెంటరీ స్కీమ్సు కృష్ణ, తుంగభద్ర నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్సు చేపట్టి, టైల్ ఎండ్‌కు నీరిచ్చి, మొత్తం ఆయకట్టు డెవలప్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? దీని విషయంలో ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేస్తుంది?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- 37 వేల ఎకరాలను కూడా ఆయకట్టు క్రిందకు తీసుకు రావడం గురించి పరిశీలన చేయడం జరుగుతుంది. జూరాల ప్రాజెక్టులో కూడా పెట్టడం జరిగింది. అది కూడా పరిశీలన చేయడం జరుగుతుంది.

రాష్ట్రంలో ప్లాస్టిక్ కంటి అద్దాల తయారీ విభాగాలు

243—

*530—సర్వశ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి), పి. అశోకగజపతిరాజు (విజయ నగరం) ఎం. రఘుమారెడ్డి (నల్గొండ), ఎ. మాధవరెడ్డి (భువనగిరి), పి. ఇంద్రారెడ్డి, పి. నాగేశ్వరరావు (ఖమ్మం), సి. విఠల్‌రెడ్డి (నర్సపూర్), మహ్మద్ రజబ్ ఆలీ (సుజాతా నగర్), డి. చినమల్లయ్య (ఇందుర్తి):— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రవాస భారతీయుల సహాయంతో, 2.5 మిలియనుల జతలు తయారైన సరుకులను ఉత్పత్తిచేసే సామర్థ్యంతో, కళ్ళజోళ్ళలో ఉపయోగించే ప్లాస్టిక్ కంటి అద్దాలను తయారుచేయడానికై రాష్ట్రంలో ఒక పరిశ్రమను నెలకొల్పే ప్రతిపాదనను భారతప్రభుత్వం ఆమోదించిన విషయం వాస్తవమేనా; అయినచో, సదరు విభాగాన్ని నెలకొల్పడానికై ఎంపిక చేసిన ప్రదేశాలెవ్వి;

(ఆ) అది ఎంత మూలధనాన్ని వినియోగిస్తుంది, ఎంత ఉపాధి అవకాశాలను అది ఉత్పన్నం చేస్తుంది;

(ఇ) సదరు కంటిఅద్దాలు నూటికినూరు శాతం ఎగుమతికై ఉద్దేశింపబడినవా;

(ఈ) అయినచో, దేశావసరాలను తీర్చిన తర్వాతనే ఎగుమతికి అనుమతించాలని ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని ఒప్పింప జూస్తుందా;

(ఉ) సదరు కర్మాగారాన్ని మెదక్ జిల్లాలో నెలకొల్పడానికి ఏమైనా అవకాశం ఉన్నదా?

(ఆర్థికశాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):— (అ) అవునండీ. మెదక్‌జిల్లా నరసాపూరు తాలూకా బొంతపల్లిలో ఆ పరిశ్రమను నెలకొల్పే ప్రతిపాదన ఉంది.

(ఆ) దానిపై పెట్టుబడి రూ. 1805 లక్షలు. దానివల్ల 280 మందికి ఉపాధి లభిస్తుంది.

(ఇ) అవునండీ.

(ఈ) లేదండీ. 100 శాతం ఎగుమతికి ఉద్దేశించిన యూనిటుగా మాత్రమే ప్రతి పాదనను కేంద్రప్రభుత్వం ఆమోదించింది.

(ఉ) అవునండీ. "మెస్సర్సు టెక్నాప్రిన్‌పోలీ లెన్స్‌సెస్ లిమిటెడు" అనే కంపెనీ మెదక్ జిల్లా, నరసాపురం తాలూకా, బొంతపల్లిలో ఈ ప్రాజెక్టును నెలకొల్పేందుకు భూమిని సేకరించింది.

శ్రీ కె. విద్యాధరరావు:— మొత్తం 18 కోట్ల 5 లక్షల రూపాయలు పెట్టుబడి అన్నారు. ఇందులో రాష్ట్రప్రభుత్వం పార్టిసిపేషన్ ఉందా? రాష్ట్రప్రభుత్వ సంస్థలు ఎంత దీనికి పెట్టుబడి పెడుతున్నది? ఇన్‌సెంటివ్ టేక్సెస్ రాష్ట్రప్రభుత్వం నుంచి ఏమన్నా వాగ్దానం చేశారా?

(d) If so, whether the State Government will urge upon the Centre to permit export only after needs of country; అంటే, సమాధానం ఇస్తూ లేదండి అంటే 100 శాతం ఎగుమతికి ఉద్దేశించే యూనిట్‌గా మాత్రమే ప్రతిపాదన కేంద్రప్రభుత్వం ఆమోదించింది అన్నారు. In view of the participation of State Government, and incentives not very encouraging, you can make a request to Government of India. మేము రిక్వెస్ట్ చేస్తారా అంటే లేదండి అని చెప్పి మంత్రి చెప్పారు. ఇప్పటికైనా పునః పరిశీలన చేస్తారా? You may consider to write to Central Government. రాష్ట్రప్రభుత్వానికి రావలసిన మేరకు కొంతశాతం కేటాయించడానికి ప్రయత్నం చేస్తారా? ఈ యూనిట్ ఎప్పుడు వాస్తవంగా ఉత్పత్తి ప్రారంభిస్తుంది? పని ఎప్పుడు ప్రారంభిస్తుంది?

శ్రీ కె. రోశయ్య:- దీనికి సంబంధించినంతవరకు 18 కోట్ల 5 లక్షల రూపాయలలో ఎపోర్షన్‌మెంట్ ఇలా ఉంది:- ఎన్.ఆర్.ఐ. హోల్డింగ్స్ - 316 లక్షల రూపాయలు, ఇండియన్ హోల్డింగ్ త్రూ పబ్లిక్ ఇష్యూ - 350 లక్షల రూపాయలు. సెంట్రల్ సబ్సిడీస్ 15 లక్షల రూపాయలు. టరమ్‌లోన్ ఫ్రమ్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ బేంక్స్ - 1124 లక్షల రూపాయలు. ఇందులో స్టేట్ గవర్నమెంట్ - అంటే డైరెక్టుగా ప్రభుత్వ ఇన్‌వెస్ట్‌మెంట్ ఏమీ లేదు. రెండవది వారు అడిగింది - 100 శాతం ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ ఫ్యాక్టర్ అయినా ఇక్కడ లోకల్ నీడ్స్ చూసినతరువాత ఎక్స్‌పోర్టు చేసుకునే విధంగా అనుమతి ఇవ్వవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని రిక్వెస్ట్ చేయాలి అన్నారు. 11-9-89న టిక్ట్రాన్ పోలీ లెన్సెస్ లిమిటెడ్, హైదరాబాదు వారికి లైసెన్సు ఇచ్చేప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 100 పర్సెంట్ ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్‌గా ఇచ్చింది. మళ్ళీ మార్చాలంటే అంత సులభం కాదు. దీనికి తోడు రాష్ట్రంలో మరికొన్ని ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ ఫ్యాక్టరీలు కూడా వచ్చాయి. వారు మొదట్లో టోటల్ ఎక్స్‌పోర్ట్‌కు అంగీకరించి లైసెన్స తెచ్చుకొంటే వాటికి విధించే ఎక్సయిజ్ డ్యూటీస్ ఒకరకంగా ఉంటాయి. అలాకాకుండా టోటల్ కాకుండా పార్టిలీ డొమెస్టిక్ నీడ్స్ చూసుకుంటూ పోతే వాటికి విధించే ఎక్సయిజ్ డ్యూటీస్ మరొక రకంగా ఉంటాయి. కనుక ఇది రాష్ట్రప్రభుత్వం రికమెండ్ చేయడం కాదు. 100 పర్సెంట్ ఎక్స్‌పోర్ట్ తెచ్చుకున్నారు కనుక అనేమాట మాత్రం నేను చెప్పాను. ఇది ఎప్పుడు వస్తుంది అన్నారు. స్థలం సేకరించడం జరుగుతున్నది. ఫయినాన్షియల్ టయిఅప్ అయ్యాయి. సాధ్యమైనంత తొందరలో ప్రొడక్షనులోకి తీసుకురావాలని వారుకూడా ఆలోచిస్తున్నారు.

Sri P. Ashoka Gajapathi Raju:- This industry was established roughly with a capital of 18 crores. The problem is that for a person to get employment in this industry, he has to know Italian, otherwise they are not able to get job. The factory is in Andhra Pradesh, in a backward district Medak. Even for a Sweeper's job one has to learn Italian. What is the Government doing to train people in this language (Italian) to enable them to get employment in this industry? For technical or a non-technical job - say that of a sweeper one has to know Italian. That means the Indians are deprived to work in this industry. My request is the local people should

get job and 20% of the product should be available in the local market.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):– గత ప్రభుత్వంలోఒక సిద్ధాంతపరమైన పాలసీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏదైనా కొత్త పరిశ్రమ వస్తే దానికి సంబంధించి ఉద్యోగాలు ఎంతమందికి ఉన్నాయి, వారికి ఏవిధంగా ట్రయినింగ్, తర్ఫీదు ఇవ్వాలి. వారు పరిశ్రమ మొదలుపెట్టే ముందే ప్రభుత్వానికి చెప్పడం, అక్కడ ఉండే పాలిటెక్నిక్కులలో గానీ, ఐ.టి.ఐ.లలో గాని అటువంటి కోర్సులు పెట్టి, మనవాళ్ళను తయారుచేసి, ఉద్యోగాలు మనవాళ్ళకు ఇవ్వవలసిందిగా ప్రభుత్వం నిర్ణయం చేయడం జరిగింది. మంత్రి దానిని పాటిస్తారా? ఆ ఉద్యోగాలు మనవారికి ఇప్పించేట్లు ప్రయత్నం చేస్తారా? లేకపోతే మన డబ్బుతో పెత్తనం చేసే అధికారం వారికి కట్టబెడతారా? మనవి చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అశోకగజపతిరాజుగారు ఒక సలహా చెప్పారు – కొంత అయినా డొమెస్టిక్ నీడ్స్ మార్కెట్ చేసుకునే దానికి ప్రయత్నం చేయమన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేయడానికి ఎలాంటి అవరోధం లేదు. తప్పనిసరిగా – We will take up with Government of India. ఉన్న పరిస్థితి చెప్పాను. లైసెన్స్ ఇచ్చేప్పుడు ఒక ప్రీ కండిషన్ ఏమంటే టెన్ ఇయర్స్ వరకు టోటల్ఎక్స్‌పోర్ట్ 100 పర్సెంట్ చేయాలని, టెన్ ఇయర్స్ తరువాత మనదేశంలో మార్కెటులో అమ్ముకోవచ్చని కండిషన్ ఉంది. దానిని రిలాక్స్ చేయాలన్నప్పుడు – మరికొన్ని యూనిట్స్ ప్రయత్నం చేసినప్పుడు ఎదురైన అడ్డ ప్రశ్నలని దృష్టిలో పెట్టుకొని నేను వారికి చెప్పాను – State Government will try its best to get permission for some local market. ఇంకొకటి – ఇటాలియన్ లాంగ్వేజ్ తెలిస్తేనే తప్ప యిందులో ఉద్యోగాలు దొరకవు అని 8. అన్నారు. 280 మందికి దీనిలో ఉద్యోగావకాశాలు ఉన్నాయి. 280 మంది ఉద్యోగాలు ఉ. ఇటాలియన్ భాషవస్తే తప్ప దొరకవనేది కరెక్టు కాదు. వీరికి ఇంగ్లీషులో ట్రైనింగు ఇస్తారు. ఇటాలియన్, జపాన్, డచ్చి కొలాబరేషనుతో నెంబరు ఆఫ్ యూనిట్స్ వస్తున్నాయి. ఫ్యాక్టరీ యాజమాన్యం, రాష్ట్రప్రభుత్వము తగినటువంటి శ్రద్ధ వహించి స్థానికులకు ఈ ఉద్యోగాలు ఇప్పించే ప్రయత్నాలు చేస్తాయి. నిర్లక్ష్యము చేయదు. ఇటాలియన్ కొలాబరేషను గురించి ఒక కాలేజీ, డచ్చి కొలాబరేషన్ గురించి జపాన్ మరియు ఒక కాలేజి పెట్టడం సాధ్యమయ్యే విధానం కాదు. ఇండస్ట్రీకి కావలసినటువంటి రిక్వైర్‌మెంట్స్ గవర్నమెంటు చూసుకుని వారికి కావలసినటువంటి సదుపాయాలు కల్పించి ఆ ఇండస్ట్రీ గురించి ప్రయత్నం చేస్తుంది.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, there is one submission in a sense that the owners of this industry i.e., N.R.Is., - they have gone to the news papers also, saying that only people who know Italian language will be employed here. This is their statement Sir. I will send a copy to you also. That is not difficult and I will do it. In that case, the Government should give us an assurance that they would remove this clause for the people from Medak District wherein skilled people are available. Because if an industry comes and local employment is not generated from that industry, Sir, I do not

think the local population will take kindly to such an industry. This is a bane of Industry in Andhra Pradesh Sir. Local employment is a must wherein the skilled persons are available. Otherwise that industry becomes a curse - not a blessing Sir. This point has to be stressed Sir.

Sri N.T. Rama Rao:- Sir, the language is also not a problem. There are so many people who knew Italian language. After all, the common expression can be made and learnt by the people concerned. It is also not possible for all the members to learn Italian Language. So, the Hon'ble Minister may also look to that. It is, for the sake of language, we cannot deprive our people from getting jobs there.

శ్రీ కె. రోశయ్య:- వారికి లైసెన్సు యిచ్చిన తేది 11.9.1989 అని యిందాక నా సమాధానంలో చెప్పాను. గౌరవనీయులైన రాజుగారు, అప్పటి ప్రభుత్వములో మంత్రిగా ఉన్న శ్రీ రాజుగారి కాలంలలోనే లైసెన్సు వచ్చింది. లైసెన్సు రావడానికి వారు చేసిన కృషికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వారు చెప్పినటులవంటి కండిషన్సు విషయంలో వారే లైసెన్సు యిచ్చే ముందు యిటువంటివి ఏమైనా ఉంటే - సవరించి ఉండవచ్చు కదా. ప్రెస్‌లో స్టేటుమెంటు వచ్చిందన్నారు. ప్రెస్ స్టేటుమెంట్ చూస్తాను. To the extent possible the State Government will help.

శ్రీ యం రఘుమారెడ్డి:- ఈ కంపెనీ -They are enjoying tax holiday for five years అని మనదగ్గర ఉంది. విదేశాల నుంచి డబ్బే కాకుండా మనదేశ బ్యాంకులు కూడా ఇన్వెస్ట్‌మెంటు చేస్తున్నాయి. ఇండియన్ బ్యాంకు కూడా ఈ కంపెనీకి డబ్బు యిస్తున్నది. ఎంత విదేశీ డబ్బు ఖర్చు పెడుతున్నారు. ఈ విషయంలో ఇటాలియన్ కొలాబరేషను కాకుండా ఏ ఏ కంపెనీలు పాత్ర తీసుకుంటున్నాయి. వారికి వీరికి సంబంధం ఏమిటి? టాక్సు హాలీడే పొందుతూ - ఎంప్లాయిమెంటు రాకపోతే ఈ కంపెనీ వలన ఏమి ప్రయోజనం?

శ్రీ కె. రోశయ్య:- మొట్టమొదట విషయం - ఎంప్లాయిమెంటు రాదనేది కరెక్టు కాదు. రాజుగారు మాట్లాడుతూ ఇటాలియన్ భాష తెలిసిఉంటేనే వారికి సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. నాకున్న ఇన్ఫర్మేషను కరెక్టు. ఇంగ్లీషు తెలిసిఉంటే వారికి ట్రైనింగు యిస్తామనే మాట చెప్పారు. కొలాబరేషను విషయంలో- లోన్సు విషయంలో నేను యిదివరకే చెప్పాను. మరల చెబుతున్నాను. యన్.ఐ.ఆర్. హోల్డింగ్సు 316 లక్షలు రూపాయలు. ఇండియన్ హోల్డింగ్సు 350 లక్షలు రూపాయలు. సెంట్రల్ సబ్సిడీ 15 లక్షల రూపాయలు. టరమ్ లోన్సు 1124 లక్షల రూపాయలు మొత్తం 1805 లక్షల రూపాయలు. ఇండియన్ హోల్డింగ్సు, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్సు డబ్బును యిప్పించి, ఇండస్ట్రీ రావడానికి లైసెన్సు యిప్పించడంలోతోడ్పాటు - అట్లాగే విదేశాలలో ఉన్నవారు కొంచెము సంపాదించుకుని దేశములో పరిశ్రమల స్థాపనకు తోడ్పాటు పడే విధంగా ఉన్నప్పుడు వారికి ప్రోత్సాహము యివ్వాలనే ఆలోచన చేయడం వలన కొంత జరిగింది. ఎన్ఆర్ఐ ఆర్గనైజేషను ద్వారా యిస్తున్నారు. ఇటాలియన్ కంపెనీ వారికున్న

సమాచారం ప్రకారం వెస్పెలీ యన్ బి ఐ ఇటాలియన్‌తో యిది మంచి కంపెనీ కనుక కొలాబరేషను ఫిక్స్అప్ చేసుకున్నారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అది నా నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోతున్నారు. బొంతపల్లిలో నెలకొల్పబోతున్నారు. దీనికి భూమి సేకరించక పూర్వమే లైసెన్సు తీసుకున్న మాట వాస్తవమేనా? ఎప్పుడు లైసెన్సు తీసుకున్నది? ప్లాంటుకు రాష్ట్రప్రభుత్వము యిచ్చే ప్రోత్సాహకర చర్యలు ఏమిటి? ఈ మల్టీనేషనల్ పరిశ్రమలో పెట్టుబడి ఎవరు పెడుతున్నారు? ఇటాలియన్ సాంకేతిక పరిజ్ఞానం ఉన్నదా? దీనికి విదేశాల నుంచి ఎంత డబ్బు వచ్చినది? ఈ పరిశ్రమను రాష్ట్రప్రభుత్వము వెంటనే ప్రారంభించేందుకు చొరవ తీసుకుంటుందా? ఎప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీ కె. రోశయ్య:- యింతకు ముందే చెప్పాను. దీనికి లైసెన్సు వచ్చాక స్థలము సేకరించారా - లైసెన్సు మాత్రము 11.9.1989 తేదీన యివ్వడం జరిగింది. స్థలాన్ని సేకరించింది బొంతపల్లిలో. ముందుగా చేసుకున్నారా అనే సమాచారం లేదు. లైసెన్సు పొందిన తరువాత స్థలాన్ని సేకరించిన సందర్భాలు చాలా ఉన్నాయి. మల్టీ నేషనల్ కంపెనీ కాదు. ఇటాలియన్ కంపెనీతో - వెస్పల్లీ యన్.బి.ఐ. కంపెనీతో టై అప్ చేసుకున్నారు. సాధ్యమైనంత త్వరలో ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తాము. వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినటువంటి ప్రోత్సాహక సౌకర్యాలు కల్పిస్తూ, వారికి తగినటువంటి సహాయ, సహకారాలు రాష్ట్రప్రభుత్వము కలుగచేస్తున్నది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- రాష్ట్రప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పించింది. రాయితీలు కల్పించింది. యిందులో 280 మందికి ఉద్యోగాలు దొరికే అవకాశం ఉంది. బొంతపల్లి లోను, చెట్లపోతారంలోను ఎంతభూమిని కేటాయించారు?

శ్రీ కె. రోశయ్య:- భూమి విస్తీర్ణము గురించి నా దగ్గర లేదు. లైసెన్సు గురించి చెప్పినాను. యన్.ఆర్.ఐ. యిస్తున్నటువంటి అన్ని తోడ్పాటులు జరుగుతున్నాయి. దీనితో పాటుగా సబ్సిడీ టాక్సు రిలీఫ్ ఉంటుంది. 15 లక్షల రూపాయలు సెంట్రల్ సబ్సిడీ యివ్వడం జరిగింది. ఆఖరిలో - 31.12.1989 ముగుస్తుందనగా కేంద్రప్రభుత్వము యివ్వవలసినటువంటి 26.50 లక్షల రూపాయలు సబ్సిడీ ముందుగా మేము పే చేసి తరువాత రీఇంబర్సు చేసుకుంటున్నాము. కేంద్రప్రభుత్వము సబ్సిడీ రాష్ట్రప్రభుత్వ తోడ్పాటు అయితేనే ఉంటుంది. మిగిలిన విషయాలు శ్రద్ధ చేయమని కోరుతున్నాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- దయచేసి, పరిశ్రమల మేనేజిమెంటు వారిని పిలిపించి, మంత్రిగారు సమావేశమును ఏర్పాటుచేసి, వెంటనే ప్రారంభించడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ కె. రోశయ్య:- తప్పనిసరిగా వారి సూచన ప్రకారం చేస్తాము. అంతేకాకుండా, we are pursuing for licence. లైసెన్స్ - ఇపుడే వారు చెప్పారు. 20 శాతం అయినా డొమెస్టిక్ నీడ్‌కు పర్మిషన్ ఇమ్మని అన్నారు. దానికి వ్రాశాము. పొల్యూషన్ కంట్రోల్, ఎలక్ట్రిసిటీ ఇవన్నీ కూడా వారికి రావలసిన సహాయమును మేము అంద చేస్తున్నాము. గౌరవసభ్యులు విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా, వారిని పిలిపించి వారితో మాటాలడి, త్వరలో ఒక రూపము తేవడానికి ప్రయత్నము చేస్తాము.

శ్రీ మొహమ్మద్ రజబ్‌అలీ:- ఇదివరకు ఈ రాష్ట్రములో ఆ ప్రాజెక్టును నిర్మాణం చేయటానికి ఐడెంటిఫయి చేయనట్లుగానే మంత్రిగారు చెప్పినట్లు భావన ఏర్పడుతున్నది. స్థల నిర్ణయం ఇంతవరకు జరగనట్లుగా ఉంది. విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లు, ఆ ఊరుకు సంబంధించి నా దగ్గర సమాచారము లేదని మంత్రిగారు అన్నట్లుంది.

శ్రీ కె. రోశయ్య:- వారు దయచేసి నామాట విననట్లు లేదు. నరసపూర్ తాలూకా, బొంతపల్లి గ్రామంలో స్థలసేకరణ జరిగింది. స్థలాన్ని ఎంత ఎక్స్‌టెంట్ సేకరించారని అంటే, ఆ సమాచారాన్ని మెంబరుకు తెలియజేస్తానని అన్నాను.

(ఇంటరప్షన్)

అధ్యక్షా, ల్యాండ్‌కు సంబంధించి ఇపుడే సమాచారము అందింది. 5 ఎకరాలు సేకరించడం జరిగింది.

డా. ఎం.వి. క్రిష్ణారావు (ఇచ్ఛాపురం):- 2.5 మిలియన్ పెయిర్స్ ఆఫ్ ప్లాస్టిక్ లెన్సెస్ అని చెప్పారు. అది నెలకా? సంవత్సరానికా? ప్రొడక్షన్ ఎంత కాలానికి వస్తుంది? రామెటీరియల్ ఇండెజినస్‌నా లేక ఇంపోర్ట్ చేసుకోవలెనా? ఇండియన్ డొమెస్టిక్ డిమాండ్ ఎంత? కనీసం ఆంధ్రప్రదేశ్ డిమాండు ఎంత?

శ్రీ కె. రోశయ్య:- నేను చెప్పిన ఫిగర్ పర్ యానమ్ అన్నమాట. ఆంధ్రప్రదేశ్‌లో గాని, ఇండియాలో గాని, ఈ లెన్సెస్‌కు పెద్ద మార్కెట్ లేదని నా దగ్గర సమాచారముంది. ఏమైనప్పటికీ ఇక్కడ ఎంత డిమాండ్ ఉంది? సర్వే జరిగిందా అంటే నేను చెప్పలేను. ఇక్కడ స్లోగా జరుగుతుందనే మాట చెప్పారు. Whatever it is, as suggested by Hon'ble Member, we will write to Government of India to permit the industrialists to have upto 25% as domestic sale.

జంటనగరాలలోని రోడ్ల దుస్థితి

244-

*342 - సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాదు), పి. రాజం (నేరెళ్ల), కె. ప్రభాకరరావు (అమలాపురం), జి. ముద్దుకృష్ణమ నాయుడు, మహమ్మద్ అలీ షబ్బీర్ (కామారెడ్డి):- పంచాయతీరాజ్య శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) గత సంవత్సరాలలో చాలినంత మొత్తంలో నిర్వహణా గ్రాంట్లను కేటాయించ నందువల్ల విశాఖ, హైదరాబాదు నగరంలోని రోడ్లు మిక్కిలి దుస్థితిలో నున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు రోడ్లను మరమ్మతు చేయడానికి అవసరమైన మొత్తం ఎంత;

(ఇ) చాలినన్ని నిధులను కేటాయించి వాటిని ప్రాధాన్యతా ప్రాతిపదికపై మరమ్మతు చేసే ప్రతిపాదన ఏదయినా వున్నదా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- (అ) అవునండి.

(ఆ) ముఖ్యమైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయడానికి కనీసం మొత్తం రూ. 15 కోట్లు అవసరమవుతుంది.

(ఇ) లేదండీ. హైదరాబాదు నగరపాలక సంస్థ ప్రతి సంవత్సరం రోడ్ల నిర్వహణకు గాను రూ 250 లక్షల నుంచి రూ. 300 లక్షల వరకు ఖర్చు చేస్తుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- హైదరాబాదు సిటీ ఏర్పడి 400 సంవత్సరాలు నిండుతున్నాయి. ఆ సందర్భంగా సెలిబ్రేట్ చేసుకోవడం మంచిగా వుంటుందని అంటున్నాను. రోడ్ల మరమ్మత్తులకు గాను 15 కోట్లు అవుతుందని మంత్రిగారు అంటున్నారు. రోడ్లు బాగా లేవు అని వారు కూడా ఒప్పుకుంటున్నారు. రోడ్లు ఎట్లా వున్నాయంటే, ముఖ్యంగా జంట నగరాలలో రోడ్ల పరిస్థితి ఎట్లా వుందంటే దూరప్రాంతము నుండి ఎవరయినా కారులోగాని, బస్సులోగాని సిటీకి వచ్చినట్లయితే, పొద్దున్నే 4-5 గంటలకు సిటీ ఎంటర్ కాగానే ఆటోమాటిక్‌గా నిద్రలేచి పోతారు. అప్పుడు డ్రయివర్‌ను అడుగుతారు. హైదరాబాదు సిటీ వచ్చిందా అని. నేను ఎన్నోసారులు ఈ విషయం చెప్పడం జరిగింది. సిటీ ఏర్పడి 400 సంవత్సరాలయింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారు ఒక కమిటీవేసి 200 కోట్లువరకు కొంత డబ్బును శాంక్షన్ చేయాలి. అంతేకాకుండా సిటీకి 400 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా సెలిబ్రేట్ చేయాలని కోరుతున్నాను. రోడ్ల మరమ్మత్తులకుగాను 15 కోట్లు కాకపోయినా ఎంతో కొంత ఇవ్వకపోతే ఎట్లా? మునిసిపల్ కార్పొరేషన్ రాబడి ఎంత? దానికయే ఖర్చు ఎంత? ప్రభుత్వము తరఫున రోడ్లకు ఎంత గ్రాంటు ఇస్తున్నారు? మరమ్మత్తులు ఎపుడు చేపడతారు? 15 కోట్లు ఇస్తారో లేదా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ప్రతి సంవత్సరం ప్రభుత్వము ప్లాన్ క్రింద ఏటా 10 కోట్ల రూపాయలు ఇస్తున్నది. 1988-89లో 10 కోట్లు ఇచ్చాము. 1989-90లో 9.3 కోట్లు, 1990-91లో 11.83 కోట్లు ఇవ్వడం జరిగింది. నాన్ ప్లాన్ గ్రాంటు ప్రతి ఏటా 2.40 కోట్లు ఎం.సి.హెచ్.కు ఇస్తున్నాము. ఈ గ్రాంట్సు అన్నీ మిగతావాటికి ఉపయోగము చేశాము కానీ రోడ్ల విషయంలో ఎం.సి.హెచ్. భరించవలసి వుంటుంది. దానికి గౌరవ సభ్యులు ఏమన్నారంటే, హైదరాబాదు పట్టణము చేరుకోగానే మెలకువ వస్తుందని దాన్ని బట్టి సిటీలో రోడ్లపరిస్థితి ఆ విధంగా వుందని చెప్పారు. ఇదే ఇదివరకు అసెంబ్లీలో అన్నాము. మద్రాసునుండి ఆంధ్రరాష్ట్రానికి వచ్చేటప్పుడు ఆంధ్రరాష్ట్రము వచ్చేసరికి గుర్తు వచ్చేది. నేను దాన్ని ఒప్పుకుంటాను. ఒక సిటీలోనే కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. మన ఆర్థిక పరిస్థితులు చూచుకోవలసి వుంటుంది. హైదరాబాదు సిటీకి 400 సంవత్సరాలయింది, సెలిబ్రేట్ చేసుకొందామని అంటున్నారు. దీనికి 15 కోట్లు ఖర్చు అయ్యే పరిస్థితిని గురించి ఆలోచన చేయడం జరుగుతుంది. మునిసిపల్ కార్పొరేషన్ యొక్క రాబడి 35 కోట్లు. దానిలో 25 కోట్లు జీతభత్యాలకు పోతుంది. మిగతాది రోడ్లకు వగయిరా వాటికి ఖర్చు చేయవలసి వుంటుంది. అది ఆర్థిక పరిస్థితి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- హైదరాబాదు నగరము ఏర్పడి 400 సంవత్సరాలయింది. మంత్రిగారు కూడా ఒప్పుకుంటున్నారు. మద్రాసునుండి ఆంధ్ర రాష్ట్రానికి వచ్చేటప్పుడు అదేవిధంగా వుండేదని అన్నారు. కనుక, జంటనగరాలలోని రోడ్ల ఇంప్రూవ్‌మెంట్ కొరకు 15 కోట్లు డబ్బు కేటాయిస్తారా అని అడుగుతున్నాను?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రయత్నం చేస్తానని అన్నారు కదా.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- 400 సంవత్సరాలయింది. సెలిబ్రేట్ చేసుకొందాము. 15 కోట్లు కాకపోతే అందులో ఎంత ఇస్తుంది? ప్రభుత్వము?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– మొత్తం రోడ్లు 1500 కి. కిమ.మీ పొడవు వుంది. ఒక కి.మీ.కు 4–5 లక్షలు ఖర్చు అవుతుంది దాని ప్రకారం ఎంత ఎమౌంటు వవుతుందో ఆలోచించండి. రాష్ట్ర ఆర్థికపరిస్థితి కూడా మరోవైపు చూడండి. ఏమైనప్పటికీ, దీన్ని గురించి రిపోర్టు తెప్పించుకోవడం జరుగుతుంది. ఎంత డబ్బు ఖర్చు అవుతుందో ఆలోచించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– ఆలోచన అంటే ఎట్లానండి. రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి. ఇచ్చేయమని చెప్పండి. 15 కోట్లు ఇమ్మని అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తరువాత చూస్తామని అంటున్నారు కదా? ఇస్తే మంచిదే. ఇమ్మని ఎట్లా చెప్పాలి?

శ్రీ కె. ప్రభాకరరావు:– మొత్తం ఆదాయం కార్పొరేషన్‌కు 35 కోట్లని అన్నారు. 35 కోట్లలో యాక్చువల్ నార్మ్స్ అడ్మినిస్ట్రేషన్‌కు ఎంత? డెవలప్‌మెంట్‌కు ఎంత? రోడ్లకు ఎంత ఖర్చు పెట్టాలి? అదేవిధంగా హెల్త్‌కు ఎంత ఖర్చు పెట్టాలి? ఆ ప్రపోర్షన్‌లో మెయింటెయిన్ చేయకపోతే, ఎందుకు మెయింటెయిన్ చేయలేకపోతున్నారు. పట్టణం పుట్టి 400 సంవత్సరాలయింది. సెలిబ్రేట్ చేసుకొందామని అంటున్నారు. ఈ సందర్భంలో కనీసం ఏదోవిధంగా కొంత ఎమౌంట్ అదనంగా ఇవ్వండి. రోడ్లమీదున్న మ్యాన్‌హోల్స్‌ను కప్పడానికి ప్రయత్నం చేస్తారా? వర్షము వస్తే, మహాపట్టణం వెళ్లితే, ఎక్కడికి వెళ్లినా కాలువలు, మనుషులు మునిగేటంతటి మ్యాన్‌హోల్స్ రోడ్లమధ్యలో ఉన్నాయి. వాటికిగాను ఎక్స్‌ట్రా గ్రాంటు కనీసం 3 కోట్లయినా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఇంతకుముందే చెప్పాను. ఎం.సి.హెచ్. రాబడి 35 కోట్లు ఉంది. 23 కోట్లు జీతభత్యాలకు సరిపోతుంది. 3–4 కోట్లు రోడ్లమీద ఖర్చుపెట్టడం జరుగుతుంది. అంటే అడ్మినిస్ట్రేషన్ క్రింద 60శాతం ఖర్చు అవుతున్నది. నార్మల్‌గా 30 శాతంకు మించరాదు

(ఇంటరప్షన్)

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అందుకు ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

(ఇంటరప్షన్)

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఇంతకుముందే చెప్పాను. ప్రభుత్వము తీవ్రంగా ఆలోచన చేస్తూ వుంది. మ్యాన్‌హోల్స్ గాని, రోడ్లు బాగాలేకపోతే రీకార్పెటింగ్ చేయడానికి మేము తొందరలో రిపోర్టు తెప్పించుకొంటున్నాము. త్వరలో దీనిని గురించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు:– ఈ విధంగా అడ్మినిస్ట్రేషన్ మీద కార్పొరేషన్ ఖర్చు పెడుతూ వున్నప్పుడు, ప్రభుత్వము ఎందుకు చర్యలు తీసుకోలేదు? దీనికి ప్రయారిటీ ఇచ్చి కాస్త ఎక్కువ డబ్బు రోడ్లకు ఖర్చు పెట్టాలి. దీనికి పెట్టవలసిన డబ్బు దానికి పెట్టడం జరిగింది. అవి అన్నీ ఇంటర్ రిలేటెడ్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– డైరెక్టు క్వశ్చనుకే మనకు చాల టైముపడుతూ ఉంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఎం.సి.హెచ్. మళ్లీ స్టాఫ్ కోరినా కూడ ప్రభుత్వం సాంక్షన్ చేయడం లేదు. ఎందుకంటే గైడ్‌లైన్సు ప్రకారం ఇంతకుముందుచేశారు. కాబట్టి వారే ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ స్టాఫ్ చేయడం జరిగింది కాని వాళ్లు ఎక్కువ కోరినా ఎం.సి.హెచ్. వారు మళ్లీ స్టాఫ్ మాకు కావాలి అంటే ప్రభుత్వం శాంక్షన్ చేయడం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– గౌరవనీయులు శ్రీ ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా రాష్ట్రములో ఫిలిమ్ ఫెస్టివల్ జరిగినప్పుడు దానికి 5 కోట్లు స్పెషల్ గ్రాంట్సు ఇచ్చి ప్రధాన రోడ్లు అంతా కూడ మరమ్మత్తు చేశారు. అదేవిధంగా ఇప్పుడు హైదరాబాదు, సికిందరాబాదుకి 400 సంవత్సరం పూర్తి అవుతుంది కాబట్టి దానిని పురస్కరించుకుని 15 కోట్ల రూపాయలు స్పెషల్ గ్రాంటు గవర్నమెంటు ఇవ్వడానికి ఏమైనా ఇబ్బంది ఉందా? ఎందుకంటే ఇంతకుముందు 5 కోట్లు గ్రాంటు ఇవ్వడం జరిగింది ఫిలిమ్ ఫెస్టివల్ అప్పుడు. అన్నిరోడ్లు వెడల్పు చేసి వాటిని అంతా కూడ తారు రోడ్సు చేయడం జరిగింది. ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా, అదే విధంగా ఇప్పుడు 400 సంవత్సరాలు పూర్తి అయింది కాబట్టి, ఈ సంవత్సరం కూడ ఆ 15 కోట్లు ఇచ్చి, లేదూ రాష్ట్రప్రభుత్వం అయినా చేపట్టి ప్రత్యేకంగా రోడ్లు అయినా మరమత్తు చేయడానికి, కనీసం ప్రధానమైన రోడ్లు అయినా సరే మరమత్తు చేయడానికి ఏమైనా ప్రభుత్వం ఉద్దేశ పడుతుందా? రెండవది ప్రభాకరరావుగారు చెప్పారు. ఎడ్మినిస్ట్రేటివ్ ఖర్చులు 60 పర్సంటు మించినట్లుగా మంత్రిగారు చెబుతూ 30 పర్సంటు కంటే మించకూడదు అని అన్నారు. దానికి ఏమైనా ఏక్షను తీసుకుంటారా అని ప్రభాకరరావుగారు అడిగారు. అట్లా అంటే రాష్ట్రప్రభుత్వం మీద కూడ ఏక్షన్ తీసుకోవాలి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వాలు 60 పర్సంటుకన్న మించిపోయింది ఎడ్మినిస్ట్రేటివ్ ఖర్చులు, అట్లాంటప్పుడు రాష్ట్రప్రభుత్వాన్ని కూడ రద్దు చేయడానికి ఏమైనా అవకాశం ఉందా? ఏమైనా మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాదును రద్దు చేయడానికి అవకాశం ఉందా? కాంగ్రెస్ సభ్యులు అది ప్రస్తావించారు. ఎం.సి.హెచ్.ని రద్దు చేయాలి అని ప్రభుత్వానికి ఏమైనా ఉద్దేశం ఉందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఎం.సి.హెచ్.ని రద్దు చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. వారు ఎందుకు అడుగుతున్నారో ఎం.సి.హెచ్.ని రద్దు చేయమని. కాని ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు. మిగతావారు అడిగారు. ఏదో ఫిలిమ్ ప్రదర్శన చేసిన తరువాత గత ప్రభుత్వం 5 కోట్లు ఖర్చు పెట్టాము అని అన్నారు. అధ్యక్షా, నేను ఇదివరలో చెప్పాను. 400 సంవత్సరాలు సెలిబ్రేషన్సులో ముఖ్యమంత్రిగారు వారితో, ప్రభుత్వ అధికారులతో సంప్రదించి దీనికి ఏ విధంగా చేయాలోకూడ ఆలోచన చేయడం జరుగుతుంది. తగు నిర్ణయం తగు సమయంలో తీసుకోవడం కూడ జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఎసంబ్లీలో చెప్పడం మంచిది. ఎసంబ్లీ జరుగుతూ ఉండగా ముఖ్యమంత్రిగారు ఎక్కడో చెప్పడం మంచిది కాదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఈ ప్రభుత్వం తప్పక రోడ్లు రిపేర్ చేస్తుంది. దానికి నిధులు సమకూరుస్తుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఎన్ని కోట్ల రూపాయలు ఇస్తారో చెప్పమనండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- 7 సంవత్సరాలలో 5 కోట్లు ఖర్చుపెట్టి ఆందోళనగా ఉంది అంటే నాలుగుమాసాలలో 15 కోట్లు, 20 కోట్లు అంటూ అర్థము లేకుండా మాట్లాడితే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, జంట నగరాలకు సంబంధించినంతవరకు రోడ్లు విశాలం చేయడం గాని, ఈనాడు ఉన్న స్థితికి తీసుకురావడానికి గాని ఇది గత ప్రభుత్వం చేసినటువంటి కృషి అనేది సర్వ విదితం.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఈ పద్ధతిలో అయితే మీరు ఒక్క నిమిషం మాట్లాడలేరు.

శ్రీ డి. శివరామరాజు:- మీ ముఖ్యమంత్రిగారుకూడ మాట్లాడలేరు. మేమూ అడ్డు వస్తాము.. (ట్రెజరీ బెంచెస్‌ని చూపుతూ), మీ సంగతి అందరికి తెలుసు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, మీ సంగతి తెలుసు అని వారి విప్‌గారు అంటున్నారు. దానికి వారు క్షమాపణ చెప్పుకోవాలి....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవ ప్రతిపక్ష నాయకులతో నాది ఒక మనవి. మీరు సభ్యులను కూర్చోమని చెప్పండి. కంట్రోలు చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నిన్న అనుకున్నాము. నిశ్శబ్దముగా ఉండి ఇంటరప్టు చేయకుండా ఉండాలని. ముఖ్యమంత్రిగారు కూడ ఆందోళన వెలిబుచ్చారు. మరి ఇప్పుడు సీనియర్ మెంబరు ప్రభాకరరావుగారు కూడ ఈ విధంగా ఆలోచించడం మంచి పద్ధతి కాదు. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడేప్పుడు కూడ ఎవరూ ఇంటరప్టు చేయ కూడదు. గౌరవ ఆర్థికశాఖామాత్యులు కూడ చెప్పారు. మేము మాట్లాడేప్పుడు వారు అడ్డు రాకూడదు అట్లాగే ప్రతిపక్ష నాయకులు మాట్లాడేపుడు కూడ మేమెవరము అడ్డురాము అని చెప్పారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటు ప్రక్కవారు అటుప్రక్కవారు అనేది కాదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడినపుడు వారు మాట్లాడడానికి ప్రిఫరెన్సు యివ్వాలి. అట్లాగే ప్రతిపక్ష నాయకులు మాట్లాడినపుడు కూడా సభ్యులు అడ్డం రాకూడదు. వారి ప్రసంగం అయిపోయిన తరువాత సభ్యులు మాట్లాడవచ్చును. ఇక్కడ సభ్యులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు తాము ఏమీ

లేవకుండా ఉంటామన్నారు. అందుకు వారికి ధన్యవాదాలు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడినపుడు యిక్కడ సభ్యులు కూడా ఏమీ మాట్లాడదు. కాని యీ సందర్భంలో నేను మనవి చేసేది ఏమిటంటే గౌరవనీయులైన ముద్దుకృష్ణమనాయుడుగారు ఒక మాట అన్నారు. 'ఇలా అయితే మీ ముఖ్యమంత్రిగారు కూడా ఒక నిముషం మాట్లాడలేరని, రాజుగారూ అన్నారు. అట్లాగే మీ సంగతి చూస్తాను అన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు అందరూ కూడా మాట్లాడుతూ దానికి అభ్యంతరం చెప్పారు అంటున్నారు. మరల నేను మాట్లాడుతున్నపుడు లేచి మాట్లాడడం మొదలుపెట్టారు. మేము కొడతామని బెదిరించినట్లు మాట్లాడారు. కాని మేము కొట్టగలమా? ఇది సబబు కాదు మమ్మలను బెదిరిస్తారా, అన్నారు. బెదిరించి అమ్మమ్మో మిమ్మలను కొడతామా? ఇపుడు రాజుగారికి, ముద్దు కృష్ణమనాయుడుగారికి నేను చెప్పేది ఏమిటంటే రామారావుగారు ప్రతిపక్ష నాయకులుగా మాట్లాడినపుడు అడ్డు రాకుండా చూస్తాము. కాని మీ సంగతి చూస్తాము అని అనకూడదు. తరువాత మీ ముఖ్యమంత్రిగారు ఒక నిముషం మాట్లాడగలరా అని అనడం కూడా గౌరవప్రదంగా ఉండదు. ఇపుడు పెద్దలు రామారావుగారిని నేను కోరేది ఏమిటంటే దయచేసి వినండి. ఇది క్వశ్చన్ అవర్ కాబట్టి నేరుగా ప్రశ్నవేస్తే బాగుంటుంది కాని వారు ఏదో పాత ప్రభుత్వంలో వారు సాధించిన విజయాలు, ఘనకార్యాలు చెప్పకూడదు. ఆ విధంగా చెప్పడానికి వేరే సమయం ఉంది. కాబట్టి రామారావుగారికి నేను అప్పీలు మాత్రం చేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు యిపుడు ఒక ప్రశ్న వేసారు. దానికి నేను సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మరల యీ సబ్జెక్టుమీద మాట్లాడి కొత్తగా కాంప్లికేషన్స్ తేవద్దు.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– పెద్దలు రోశయ్యగారు ఇపుడు మాట్లాడారు. కాని వారంటే మాకు గౌరవం లేక కాదు. కాని యీ సభలో ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు యిక్కడ మొత్తం ప్రతిపక్ష నాయకులలో ఎవరైనా లేచారా? ముఖ్యమంత్రిగారిని డిస్టర్బ్ చేసారా? కాని ప్రతిపక్షనాయకులు మాట్లాడినపుడు ట్రెజరీ బెంచెస్‌లోనివారు ఏ విధంగా ప్రవర్తిస్తున్నది పత్రికలవారికి తెలుసు. ఇక్కడ ఉన్న సభ్యులందరికీ కూడా తెలుసు. మాకు బాధ్యతలు తెలుసు. ప్రజలకు కూడా మేము ఏవిధంగా యిక్కడ వ్యవహరిస్తున్నది తెలుసు. వారు కూడా చూస్తున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, యీ గొడవలలో అసలు నేను ప్రశ్నే వేయలేదు. ఇపుడు నేను అడుగుతున్నది ఏమిటంటే యీ ప్రభుత్వంవారు ఏ రీజియన్‌కు ఎంతడబ్బు వారి అభివృద్ధికి గాను కేటాయిస్తున్నారు అనేది చెప్పాలి. రెండవది ఇదివరకు ఫైనాన్స్ కమిషన్‌వారు వచ్చినపుడు ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జీల క్రింద 27 శాతం కంటే ఎక్కువ ఉండకూడదని గత ప్రభుత్వం సలహా యిచ్చింది. కాని యీ ప్రభుత్వం నుంచి అటువంటి సూచన వచ్చిందా? ఈ విషయంలో గత తెలుగుదేశం ప్రభుత్వం యిచ్చిన సలహా బాగుందని భారతప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్‌వారు శ్లాఘించారు. కాబట్టి యిపుడు యీ ప్రభుత్వం ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జీలు 27 శాతం కంటే ఎక్కువ ఉండకుండా చూస్తారా? మూడవది యూనిట్ సర్వీసు పెట్టారు. నేను రోడ్లు, కాల్వలు మరమ్మత్తులకు వేరుగా ఇంజినీర్లు ఉండకుండా టెక్నికల్ స్టాఫ్ యూనిట్ ఒకటిగా ఉంచి ఇంజినీరింగ్ స్టాఫ్‌ను అభివృద్ధి చేయాలనే నిబంధనను అనుసరించాను. దానిని యీ ప్రభుత్వం పాటిస్తుందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ రోడ్ల వైడెనింగు విషయంలో, ఎంక్రోచ్‌మెంట్స విషయంలో వారి ప్రభుత్వం గట్టి శ్రద్ధ తీసుకున్నదని అన్నారు. కాని 1981 సంవత్సరంలోని యీ పరిస్థితి ఉంటే అప్పటి ప్రభుత్వం వీటి అభివృద్ధికి తగుచర్యలు తీసుకోంది. ఇపుడు యీ విధంగా రోడ్లు ఉండ డానికి వారే బాధ్యులని అందరికి తెలుసు. ఇపుడు ఈ ప్రభుత్వం ఏమైనా డబ్బు రోడ్లు వైడెనింగుకు, రిపేర్సుకు శాంక్షన్ చేసారా అంటే యీ విషయంలో ముఖ్యమంత్రిగారు అధికారులతో సంప్రదిస్తున్నారు. త్వరలోనే మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదువారు తమ పరిపాలన మొదలుపెట్టి 400 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంలో సెలబ్రేషన్స చేసుకుంటున్నారు కాబట్టి ఈ రోడ్ల రిపేర్, వైడెనింగు చేయడానికి తప్పక డబ్బు శాంక్షన్ చేయడం జరుగుతుంది. ఇక ప్రతిపక్షనాయకులు యునైటెడ్ సర్వీసుల విషయం ప్రస్తావించారు. అది యునైటెడ్ సర్వీసు కాదు. యూనిఫైడ్ ఇంజనీరింగు సర్వీసు. దానిని ఏర్పాటు చేయడానికి యీ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఇక ప్రభుత్వ ఖర్చుల విషయంలో తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇపుడు ఎం.సి.హెచ్. వారు పోస్టులు శాంక్షన్ కొరకు వ్రాస్తే యింతవరకూ మేము శాంక్షన్ చేయలేదు.

شری محمد علی شبیر: ۔ جناب اسپیکر صاحب کچھ دنوں بعد حیدرآباد میں ایک عظیم الشان ۴سو سالہ جشن منایا جانے والا ہے۔ لیکن
افسوس کی بات ہے کہ روڈس اور فٹ پاتھ پر چلنے کے موقف میں نہیں ہے۔ ۷ سال سے تلگودیشم حکومت حیدرآباد میونسپل کو پیسہ نہیں دیکر شہر کو
تباہ و تاراج کردیا۔ میں حکومت سے خواہش کرتا ہوں کہ شہر حیدرآباد کے فٹ پاتھ کو بنانے کیلئے زیادہ سے زیادہ پیسہ دینا چاہیئے۔ عزت مآب
چیف منسٹر شہر حیدرآباد کے ایک حلقہ سے نمائندگی کرتے ہیں۔ اسپیکر صاحب میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہتا ہوں کہ حیدرآباد میں روڈس اور
فٹ پاتھ بنانے کیلئے کوئی تیقن دیں۔

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- నాకు అర్థం అయినంతవరకూ మస్కతిగారికి సమాధానం యిస్తాను. వారు కులీ కుతుబ్‌షా పాతబస్తీ రోడ్లను వైడెన్ చేయడానికి అడుగుతున్నారు. కులీ కుతుబ్‌షావారికి దీనికొరకు 4 కోట్ల రూపాయలు యివ్వడానికి నిశ్చయించి అందులో రెండు కోట్ల రూపాయలు యివ్వడం జరిగింది. ఇందులో యీ రోడ్ల రిపేరింగు, వైడెనింగు కూడా తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ ఇబ్రహీం-బిన్-అబ్దుల్లా మస్కతి (యాకుత్‌పురా):- ఇపుడు యీ పాతబస్తీ మొత్తం పాడైపోయి ఉంది. రోడ్ల రిపేర్ లేదు. వైడెనింగు లేదు. ఫిలిమ్ ఫెస్టివల్ అయినపుడు రామారావుగారు సిటీలో రోడ్ల వైడెన్ చేసుకున్నారు. అంతేకాకుండా గండిపేట వరకూ రోడ్ల వేయించుకున్నారు.

(ట్రెజరీ బెంచీల నుంచి చప్పట్లు)

ఎందుకు చప్పట్లుకొడుతున్నారు. మీమీదకు కూడా వస్తున్నాను. ఇపుడు చెన్నారెడ్డిగారు కూడా తార్నాకాలో వారి బిల్డింగు, రోడ్ల బాగు చేయించుకుంటున్నారు.

(కాంగ్రెసు-ఐ పార్టీ గౌ. సభ్యులు కొందరు బల్లలు చరిచారు).

ఇప్పుడు ఏమైంది? అక్కడ కొడుతున్నారు. వారిమీదకు వస్తున్నాను నేను. ఇప్పుడు ఏమవుతున్నది. ఇప్పుడు చెన్నారెడ్డి సాబ్ తార్నాకా నుంచి అసెంబ్లీకి వచ్చేదానికి ముషీరాబాదు మొత్తం రోడ్డు వైడెనింగ్, మొత్తం రోడ్లు కంప్లీట్ అయ్యాయి. ఏ రోడ్డుమీద ఆయన వస్తున్నారో అవి ఫస్ట్‌క్లాస్ అవుతున్నాయి. ఈ రెండు చీఫ్ మినిస్టర్స్ ఎక్కడ పోతూ ఉంటే ఆ రోడ్డు మంచిగా అవుతున్నాయి. నేను ఏమి చెపుతున్నాను అంటే మా కాంగ్రెస్ వారికి – ప్రతి ఆరు నెలలు ఒక సి.ఎమ్. అవుతూ ఉంటే ఆయన ఎక్కడ ఉంటే ఆ రోడ్స్ మొత్తం క్లియర్ అవుతాయి. మా ఓల్డ్ సిటీకి ఎవరయినా చీఫ్‌మినిస్టర్ అక్కడ ఉంటే కూడా మా ఓల్డ్‌సిటీ రోడ్లు క్లియర్ అవుతాయి. ఇప్పుడు ఏమైంది అంటే మా ఓల్డ్ సిటీలో ఎక్కడా రోడ్లు సరిగా లేవు. ఎక్కడా చేయడం లేదు. వారు ఏమంటున్నారు అంటే మేము పైసలు పెట్టినాము అన్నారు. ఏమి ఇస్తున్నారు. కులీ కుతుబ్‌షా కంప్లీట్ చేస్తుంది అంటే కులీ కుతుబ్‌షా సిటీలోఎక్కడ ఉన్నారు. యీ ఓల్డ్ సిటీ అధ్వాన్నమై పోయింది. న్యూ సిటీకే చేసుకుంటారు. మొత్తం సిటీకి కావాలి – ఓల్డ్ సిటీ కాని న్యూసిటీ కాని, ఎందుకు అంటే ఓల్డ్ సిటీ ఫస్ట్‌క్లాస్ అయిపోతే న్యూ సిటీ అయిపోతుంది. ఇప్పుడు మీరు ఓల్డ్ సిటీకి ఎంత కేటాయిస్తున్నారు? కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీకి రు. 4 కోట్లు కేటాయిస్తున్నారు అంటే బడ్జెట్‌లో ఏమీ లేదు. మీరు రోడ్లకోసం ఓల్డ్‌సిటీకి, న్యూ సిటీకి ఎంత కేటాయిస్తారు?

శ్రీ కె. రోశయ్య:– గౌరవనీయులైన మస్కతిగారు మంచి తెలుగు మాట్లాడారు. ఆయన తెలుగులో రోజూ మాట్లాడితే మంచిది.

شری ابراہیم بن عبداللہ مسقطی:- آپ کی بات سننے اور سمجھنے کی کوشش کر رہا ہوں۔

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– గౌరవసభ్యులు చెప్పారు. తార్నాకా నుంచి ముషీరాబాదు దాకా రోడ్డు వైడెన్ చేశారు. పక్కా చేశారని చెప్పారు. అధ్యక్షా, పాపం ఆయన చూశారో లేదో చార్‌మినార్ నుంచి షాలిబండవరకు రోడ్డు వైడెన్ చేయడం జరిగింది.

شری ابراہیم بن عبداللہ مسقطی:- یہ آپ کے زمانے میں نہیں ہوا۔

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఇది కూడా ఇప్పుడు చేయలేదు. కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీ తరపున రు. 4.50 కోట్లు సంవత్సరానికి ఖర్చుపెట్టడం జరుగుతోంది. లిస్టు ఆఫ్ రోడ్స్ కంప్లీటెడ్ 9 ఉన్నాయి. ప్రోగ్రెస్‌లో ఉన్న రోడ్లు 7 ఉన్నాయి. ఓపిక ఉంది అంటే చదువుతాను. వద్దంటే నిలుపుకుంటాను. లిస్టు ఆఫ్ రోడ్స్ కంప్లీటెడ్ – మాదన్నపేట రోడ్డు, తలాబ్‌కట్ట రోడ్డు, మిశ్రిగంజ్ రోడ్డు, అలియాబాద్ రోడ్డు, చాష్మి అలీబేగ్ రోడ్డు, పురానాహూల్ టు టప్పచబుత్రా రోడ్డు, లంగర్‌హౌస్ టు మొగల్‌ఖానా రోడ్డు, మీరాలమండి రోడ్డు, ఉప్పుగూడా రైల్వేస్టేషన్....

شری ابراہیم بن عبداللہ مسقطی:- یہ جھوٹ ہے منسٹر صاحب جھوٹ بول رہے ہیں۔ عوام کو دھوکہ دے رہے ہیں۔

(ఇంటరప్షన్స్).

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఎందుకు తొందరపడతారు? లిస్టు ఆఫ్ రోడ్స్ ప్రోగ్రెస్‌లో ఉన్నవి చెపుతున్నాను. నేనూ మీతోనే వస్తాను. చూస్తాను. ఇది నిజం కాకపోతే ఆఫీసర్స్‌ని సస్పెండ్ చేస్తాను.

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Mr. Masqati, let him reply.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– లిస్టు ఆఫ్ రోడ్స్ ఇన్ ప్రోగ్రెస్ చెపుతున్నాను. కందికల్‌గేట్ టు ఛత్రినాక, టప్పాచపుత్రా టు అసిఫ్‌నగర్, పురానాపూల్ టు మంగళ్‌హాట్, నయాపూల్ టు ముస్లింజంగ్ పూల్, మొగల్‌పురా రోడ్డు, ఈడిబజార్ – కుమ్మరివాడి రోడ్డు, ఉస్మాన్ గంజ్ రోడ్డు. ఇవన్నీ కూడా ఇప్పుడు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. కావాలంటే ఓల్డ్ సిటీలో ఎంత ఖర్చు పెట్టామన్నది కావాలంటే మీకు తరువాత తెలియపరుస్తాను. ఇప్పుడు మీ మిత్రపక్షాలను అడగండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– మంత్రిగారు ఇప్పుడు చాలా అభివృద్ధి చేశామని చెప్పారు. ఇది తెలుగుదేశం ప్రభుత్వం హయాములో జరిగిందా లేక ఈ మూడు నెలల్లో ఏమైనా మాజిక్ చేశారా? ఇంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వం ఏమైనా చేసిందా, లేదా? మేము అభివృద్ధి చేశామా లేక ఈ మూడు నెలల్లో ఏమైనా మేజిక్ చేశారా? చేయ లేదని చెప్పారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– ఈవేళ కార్పొరేషన్‌లో ఉన్నటువంటి రోడ్లు అన్నీ అధ్వాన్నం అయిపోయాయి. దీనిలో ఎవరికీ కూడా భేదాభిప్రాయాలు లేవు. 2 ఇంచెస్, 3 ఇంచెస్, 4 ఇంచెస్ గోతులు పడ్డాయి. దానివలన ఏక్సిడెంట్స్ అయి ప్రాణాలు కూడా పోతున్నాయి. కాని కార్పొరేషన్‌లో మజ్లిస్ అధికారంలోకి వచ్చాక బడ్జెటును దుర్వినియోగ పరుస్తోంది. ఏ పనీ కూడా మంచిగా చేయడం లేదు. అంతో ఇంతో కులీ కుతుబ్‌షా అథారిటీయే బాగా చేస్తోంది. నేను కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలచుకొన్నాను. ఈవేళ బి.టి. రోడ్డు వేస్తే, హార్డ్ మిక్సింగ్ వేస్తే అవి కొట్టుకుపోతున్నాయి. నీళ్ళు పోవడానికి స్ట్రైడ్ డ్రెయిన్స్ లేకపోవడంవల్ల కొట్టుకుపోతున్నాయి. ఈవేళ మహారాష్ట్రలో కాని, మిగతా స్టేట్స్‌లో కాని సి.సి. రోడ్డు అనేటటువంటిది స్లాబ్12 ఇంచెస్ వేస్తున్నారు. మరి పర్మనెంట్‌గా ఉండడానికి రోడ్లు ఇలా చేస్తున్నారు. ఇలా వేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? మీరు ఇచ్చే బడ్జెట్‌ను కులీకుతుబ్‌షా అథారిటీకి సాలీనా రు. 10కోట్లు, రోడ్ల గురించి కార్పొరేషన్‌కు ప్రత్యేకంగా రు. 10 కోట్లు ఇవ్వాలని మీద్వారా డిమాండ్ చేస్తున్నాను. ప్రభుత్వం ఇస్తుందా, లేదా స్పష్టంగా చెప్పాలి. మాస్టర్ ప్లాన్ విషయములో తెలుగుదేశం, కాంగ్రెస్‌వారు కొట్లాడుకుంటున్నారు. 100 సంవత్సరాల నుంచి మాస్టర్ ప్లాన్ ఉంది. ఇదివరకు సక్రమంగా అది పని చేయలేదు. ఇప్పుడయినా ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందా అని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– గౌరవసభ్యులు బాల్‌రెడ్డిగారు చక్కగా చెప్పారు. కులీకుతుబ్‌షా అథారిటీ బాగా పనిచేస్తోందని అన్నారు. నేను కూడా చెప్పడం జరిగింది. రోడ్లు తీసుకోవడం కూడా జరుగుతోంది. ఎమ్.సి.హెచ్.లో ఎక్కడా పని చేయడం లేదని మాకు కూడా రిపోర్టులు వచ్చాయి. వాటిని మేము కూడా పరిశీలన చేయడం జరుగుతుంది. దానిమీద ఏక్షన్ తీసుకోవడం జరుగుతుంది. వారు సి.సి.రోడ్డు అని చెప్పారు. అది ప్రభుత్వం ఆలోచన చేస్తుంది

శ్రీ బి. బాల్‌రెడ్డి:- డబ్బు కేటాయింపు విషయం...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇచ్చే డబ్బు గురించి ఇప్పటికిప్పుడే చెప్పమంటే ఎట్లా చెపుతారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఎగ్జామిన్ చేస్తాము. రు. 10 కోట్లు కాదు. ఎంత డబ్బు వస్తుందో ఆర్థిక పరిస్థితిని బట్టి చూస్తాము.

Smt. Mary Ravindranath (Secunderabad):- Mr. Speaker, Sir. As you are aware, the Hyderabad and the Secunderabad Cities are completing 400 years. But, still the roads are in a very bad shape. Though, the roads by now should have been metallic roads, we ae still finding the roads in a highly deplorable state and the reason for this is only one person or some persons cannot be blamed. For the last seven years the roads have been lying with all the pit-holes and trenches dug all over the roads. And because for the past few years nothing was done, today we are coming across this problem.

I would like to know from the Hon'ble Minister what is the allocation for Secunderabad and Hyderabad separately, because the funds allocated commonly for both the twin cities are being used for Hyderabad and for the development of the Hyderabad city. Secunderabad is neglected. Since I am a Legislator from Secunderabad I feel that a separate budget should be allocated for Secunderabad. I would like to know as to how much is allocated for the city of Secunderabad exclusively.

Sri R. Changa Reddy:- Sir, I do not have the figures at present. If the Hon'ble Member wants, we will provide those figures to her.

Smt. Mary Ravindranath:- Sir, there is one more question. For the Quli Qutub Shah Authority in the Old City funds were allocated. But, these funds were not utilised for the improvement of the roads in the Old City. When I had been to Falaknama as it is my in-laws place - in the Old City I saw the road-widening programme was going on. But, still the roads are not laid properly. Though the money.....

Mr. Deputy Speaker:- You have already put one question and the Minister has answered it. You are now asking another question.

Smt. Mary Ravindranath:- Sir, this is a relevant question. Though the money was paid to the contractors the roads are not done. Why is the Municipal Corporation of Hyderabad paying the contractor before the work is done?

Mr. Deputy Speaker:- You put the question.

Smt. Mary Ravindranath:- This is a very relevant question, Sir. I would like to request the Hon'ble Minister to clarifyto the House why the contractors are paid by the Municipal Corporation of Hyderabad even before the roads are not done?

Sri R. Changa Reddy:- Sir, we will get it examined. If necessary, we will take action against those persons.

ఎల్.పి.జి. గ్యాస్ సిలెండర్ల విడుదల

245-

*1432-సర్వశ్రీ పి. శంకరరావు (షాద్‌నగర్), టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల) సి.దాస్, (సత్యవేడు), ఎ. వీరప్ప (నల్లమడ):- పౌరసరఫరాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఒక్కొక్క డీలరుకు కేటాయించిన కనెక్షన్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలలోని డీలర్లకు ప్రతినెలా ఎల్.పి.జి. గ్యాస్ సిలెండర్ల కోటాను విడుదల చేస్తున్నారా;

(ఆ) చౌకధరల దుకాణాలలో విక్రయించే చక్కెర, కిరోసిన్‌ల మాదిరిగా, డీలరువద్ద నమోదు చేసుకున్న ప్రతి వినియోగదారునికి విడుదల సమయంలో ఒక సిలెండరును పొందే హక్కుగల విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) డీలర్లు కార్యపద్ధతిని పాటించకుండా తమ యిష్టం వచ్చినట్లుగా గ్యాస్ సిలెండర్లను సరఫరా చేస్తున్న విషయము ప్రభుత్వానికి విదితమేనా;

(ఈ) అయినచో, ప్రతి విడుదల సమయంలోనూ ప్రతి వినియోగదారునికి కనీసం ఒక సిలెండరును సరఫరా చేయవలసిందిగాను, అట్టి విడుదల సమయాలలో తమకోటాను తీసుకున్నట్టి వినియోగదారులను, ముందు వచ్చినవారికి ముందు అనే ప్రాతిపదికపై కాకుండా నిరీక్షణ జాబితాలో వుంచవలసిందిగానూ ఎల్.పి.జి. డీలర్లకు ప్రభుత్వం తగు ఆదేశాలను జారీ చేస్తుందా?

పౌరసరఫరాల శాఖామంత్రి (శ్రీ ముద్రగడ పద్మనాభం):- (అ) లేదండీ.

(ఆ) లేదండీ, వినియోగదారులకు అవసరమైనప్పుడల్లా సిలెండర్లను సరఫరా చేయడం జరుగుతున్నది.

(ఇ) లేదండీ, సిలెండర్ల కోసం వచ్చే అభ్యర్థనల సీనియారిటీ జాబితా ప్రాతిపదికగా పంపిణీ చేయడమవుతున్నది.

(ఈ) కొరతగా వున్న సమయాలలో, 15 రోజుల లోపల రీఫిల్ సిలెండర్ల నిమిత్తం నమోదుచేసుకోవడానికి వినియోగదారులను అనుమతించడం జరుగదు. లేనట్లయితే, సిలెండర్లను ఎట్టి నిర్బంధాలు లేకుండా వినియోగదారులకు సరఫరా చేయడం జరుగుతున్నది.

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, వెయిటింగ్ లిస్ట్ సీనియారిటీని మెయింటెయిన్ చేస్తారా? ఫస్ట్ వచ్చిన వారికి ఫస్ట్ సర్వ్ అని కాకుండా వెయిటింగ్ లిస్ట్ సీనియారిటీని మెయింటెయిన్ చేస్తారా? ఇక రెండు సిలిండర్స్ వున్నవారికి ఇబ్బంది వుండదు. కాని సింగిల్ సిలిండర్ వున్నవారికి గేస్ అయిపోతే ఇమీడియట్‌గా సప్లయి కాక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి సింగిల్ సిలిండర్ వున్నవారికి గేస్ అయిపోగానే వెంటనే ప్రయారిటీ మీద సిలిండర్ సప్లయి చేయడానికి ఆలోచిస్తారా? ఒక వెయిటింగ్‌లో వున్నవారి సీనియారిటీ లిస్టును డీలర్లు షాపుల్లో డిస్‌ప్లే చేసేందుకు ఆదేశాలు ఇస్తారా? ఇక ఎవరైతే ఇర్రెగ్యులారిటీస్‌కు పాల్పడుతున్నారో వారిపై చర్య తీసుకొనేందుకు, వారి డీలర్‌షిప్‌ను కేన్సిల్ చేసే విషయం ఆలోచిస్తారా?

శ్రీ ఎం. పద్మనాభం:- తప్పుచేసిన వారిపై చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇక వారు అన్నప్రకారం వెయిటింగ్ లిస్ట్ ప్రకారం ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఇక రెండవ సిలిండర్ సీనియారిటీ ప్రకారం ఇవ్వడం జరుగుతోంది.

డాక్టర్ పి. శంకరరావు:- అట్లా కాకుండా ఎవరైతే డబ్బు ఇస్తున్నారో వాళ్ళకు ముందు ఇస్తున్నారు. సీనియారిటీని పాటించడం లేదు. కాబట్టి సీనియారిటీ లిస్టును షాపుల ముందు డిస్‌ప్లే చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. పద్మనాభం:- చేయిస్తాము.

నిత్యావసర వస్తువుల కోటాలో తగ్గింపు

246—

*1581—సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, మహ్మద్ రజబ్ అలీ, డి. చినమల్లయ్య, కె. భిక్షం (బూర్గుంపహాడ్):- పౌర సరఫరాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆకుపచ్చ, పసుపుపచ్చ రేషను కార్డులున్న వారికి చక్కెర, బియ్యం, నూనె, గోధుమలు వంటి నిత్యావసర వస్తువుల కోటాను తగ్గించడానికి ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకున్నదా;

(ఆ) అయినచో అందుకు కారణాలేమిటి?

శ్రీ ముద్రగడ పద్మనాభం:-(అ) బియ్యం, గోధుమను 4:2 దామాషాన ఆకుపచ్చ కార్డుదారులకు ఇవ్వాలని ప్రతిపాదించడమైంది. ఇతర సరుకుల విషయం తగ్గింపు లేదు.

(ఆ) గోధుమ సంపూర్ణ ఆహారం, పౌష్టికాహారం. దీనిని వినియోగించడం వల్ల సమతుల్య ఆహారాన్ని తీసుకున్నట్లవుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, గతంలో గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌కు మాగ్జిమం 25 కిలోల బియ్యం ఇచ్చేవారు. దానిని కొనసాగిస్తారా? ఇక ఉద్దేశపూర్వకంగా బోగస్ కార్డ్సు అనే పేరుతో కార్డ్సును ఏరివేస్తున్నారు కాబట్టి ఆ విధంగా ఏరివేసిన కార్డ్సును ఫుడ్ ఎడ్వయిజరీ కమిటీ ముందు వెరిఫికేషన్‌కు పెడతారా?

శ్రీ ఎం. పద్మనాభం:– బోగస్ కార్డ్సు ఏరివేసినప్పుడు ఫుడ్ ఎడ్వయిజరీ కమిటీలో అన్ని పార్టీలవారు ఉంటారు కాబట్టి వారి దృష్టికి తేవడం జరుగుతుంది. అందులో ఏమైనా లోపాలు వుంటే వారు సలహా ఇస్తే తప్పక సరిచేయడం జరుగుతుంది. ఇక రెండవది 4:1లో బియ్యం, గోధుమలు ఇవ్వాలని ఉంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– నేను అన్నది ఏమిటంటే గతంలో ప్రతికార్డుకు మాగ్జిమం 25 కిలోల బియ్యం ఇచ్చేవారు. అది కొనసాగిస్తారా, లేదా?

శ్రీ ఎం. పద్మనాభం:– అదే చెపుతున్నాను. 4:1 దామాషాలో 20 కిలోల బియ్యం, 5 కిలోల గోధుమలు ఇవ్వాలన్న అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అందుకు నెలకు అవసరమయ్యే 40వేల టన్నుల గోధుమలను సప్లయి చేయాలని కేంద్రప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగింది. వారినుంచి సమాధానం వచ్చాక ఈ పథకం ఇంప్లిమెంట్ చేయాలా, వద్దా అన్నది ప్రభుత్వం పరిశీలిస్తుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

నూనె, గ్యాసులపై భారతప్రభుత్వం చెల్లించిన రాయల్టీ

247–

*667–సర్వశ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల), బద్దం బాల్‌రెడ్డి, సిహెచ్. విద్యాసాగర రావు:– రోడ్లు, భవనాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నూనె, గ్యాసులపై భారతప్రభుత్వం రాష్ట్రానికి చెల్లించిన రాయల్టీ రేటెంత;

(ఆ) అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెల్లించిన రేట్లలో వ్యత్యాసం ఏమైనా వున్నదా; అయినచో, అందుకు గల కారణాలెవ్వి?

(ఇ) అస్సాంతో సమానంగా రాయల్టీని సవరించునట్లు చూడటానికై తీసుకున్న చర్య ఏమిటి?

రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):– (అ) భారత ప్రభుత్వం నిర్ణయించిన విధంగా చమురు, సహజవాయువుల కమీషను ఒక మెట్రిక్‌టన్ను చమురుకు రూ. 192/–ల ఒకే మాదిరి రేటుతో రాయల్టీని, ప్రతి 1,000 క్యూబిక్‌మీటర్ల సహజవాయువుకు బావివద్ద రేటులో 10 శాతం రేటును రాష్ట్రప్రభుత్వానికి చెల్లిస్తున్నది.

(ఆ) లేదండీ. రాయల్టీ రేట్లలో వ్యత్యాసం లేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, రాయల్టీమీద రాష్ట్రప్రభుత్వానికి సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తున్నది? ఇక ఎక్కడైతే నూనె, గ్యాస్ వెలువడినచోట రాయల్టీ వస్తున్నదో ఆ ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా; ఏవిధమైన చర్యలు తీసుకొంటుంది?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- అధ్యక్షా, ఆయిల్‌మీద వచ్చిన రాయల్టీ 1986-87లో రూ.36,752-74 పైసలు, 1987-88లో రూ.3,21,122-88 పైసలు, 1988-89లో రూ, 3,44,753-08 పైసలు, ఏప్రిల్ 1989 నుంచి జనవరి 1990 వరకు రూ. 5,67,096 రూపాయలు. అదేవిధంగా నేచురల్ గ్యాస్‌మీద రాయల్టీ ఫిబ్రవరి, మార్చి 1988లో రూ. 74,415-60 పైసలు, ఏప్రిల్ 1988 నుంచి మార్చి 1989 వరకు రూ. 72,17,700-90 పైసలు, ఏప్రిల్ 1989 నుంచి ఆగస్టు 1989 వరకు రూ.12,12,619-40 పైసలు. అక్కడ ఓ.ఎన్.జి.సి. వారికి చెందిన హెవీ వెహికల్స్ పోతున్నందున రోడ్లు పాడైపోతున్నాయి. ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాలలో ఇలా జరుగుతున్న విషయం ఓ.ఎన్.జి.సి. దృష్టికి కూడా తేవడం జరిగింది. ఆ రోడ్స్ మెయింటెనెన్స్‌కు, ఇంప్రూవ్‌మెంట్‌కు కూడా ఖర్చు భరించవలసిందిగా ఓ.ఎన్.జి.సి.ని కోరాము. దానిని పర్స్యూచేస్తున్నాం.

వంశధార నదిపై రెండవ వంతెన

248-

*399-సర్వశ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ (సోంపేట), కె. ఎర్రన్నాయుడు(హరిశ్చంద్రపురం, సిహెచ్. రామచంద్రరావు (తాళ్లరేవు):- రోడ్లు, భవనాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీకాకుళం జిల్లాలో, జాతీయ రహదారిపై వంశధార నదిమీద రెండవ వంతెనను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయినచో,దానిని ఎప్పటిలోగా చేపట్టే అవకాశం కలదు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (అ) అవునండి.

(ఆ) నిర్మాణం పనిని ఇదివరకే మెసర్స్ ఉత్తరప్రదేశ్ స్టేట్ బ్రిడ్జి కార్పొరేషన్‌కు అప్పగించడం జరిగింది. పని చాలా చురుకుగా జరుగుతున్నది. దీనిని 1991 ఆగష్టునాటి కల్లా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకోబడింది.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస):- అధ్యక్షా, అది నేషనల్ హైవే. నేషనల్ హైవే పైనవున్న ఒక బ్రిడ్జి కొలాప్స్ అయిపోయింది. దానిప్రక్కనే మరొక బ్రిడ్జి కడుతున్నారు. అయితే మేము ఈ ప్రశ్నలో కోరింది ఏమిటంటే వంశధారపై రెండవ వంతెన గురించి. ఇప్పుడు కూలిపోయిన వంతెన స్థానే వంతెన కడుతున్నారు తప్ప రెండవ వంతెన కట్టడంలేదు. అందువల్ల బొమ్మనాపల్లి, శాన్విలపేట వద్ద జె.జె.రోడ్డులో వంశధార నదిపై రెండవ వంతెన కావాలని కోరాము. ఈ వంతెనను కట్టే ప్రతిపాదన ఉందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- సార్. ఇప్పుడు మేము చెప్పిన విషయం వంతెనకు సంబంధించి ఒక హోల్ పడడం వైడన్‌కావడం, ఇటీవల ట్రాఫిక్‌కు సంబంధించి

ఇబ్బంది కలగడం దానిమీద ఒక స్టేట్‌మెంటు కూడా చేశాను· ఇప్పుడు కడుతున్నటువంటి కొత్త బ్రిడ్జి అంటే ఉన్నదాని ప్రక్కనే కొత్త బ్రిడ్జి కడుతున్నాము·మరొక బ్రిడ్జిని ప్రస్తావిస్తే అది వేరేప్రశ్న వేస్తే చెప్పుతాను· మీరు ఒక రిప్రజెంటేషన్ ఇస్తే ప్రపోజల్స్ కాల్ఫర్‌చేసి గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు తప్పకుండా పంపిస్తాను· ఈ బ్రిడ్జికి రు·371 లక్షల 52 వేలు అవుతుంది· 17·8·90 నాటికి పూర్తి చేయడానికి ప్రయత్నిస్తాము· దీనికి, ఎప్రోచెస్‌కు సంబంధించి అది కూడా 5·11·1991 నాటికి పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాము· ఎప్రోచెస్‌కు రు· 156 లక్షల 11 వేలు ఖర్చు అవుతుంది· ఇది రెండు కూడా వర్క్ ఎంట్రస్టు చేయడం జరిగింది· యం·పి· బ్రిడ్జి కార్పొరేషన్‌కు అప్పగించడం జరిగింది· సెవెన్ హిల్స్ కార్పొరేషన్ విశాఖపట్నం వారికి ఎప్రోచెస్ వర్క్ అప్పగించబడింది· 1991 నాటికి పూర్తిచేయాలని గట్టిగా లక్ష్యం పెట్టుకున్నాము·

SWINDLING OF FUNDS IN PURCHASE OF TYRES BY R.T.C.

249-

*1597-Q-Sri M. Omkar:- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that there is a large scale swindling of funds in the matter of purchase of tyres by R.T.C;

(b) the cost of the tyres purchased by R.T.C. during 1988-89. 1989-90 together with the agency from whom they were purchased; and

(c) whether it is also a fact that new tyres are replaced with retraded ones and the new tyres are sold away in the open market?

Minister for Transport (Sri G.V. Sudhakara Rao):- (a) No Sir.

(b) A statement showing the details of tyres procured by the Andhra Pradesh State Road Transport Corporation from various Agencies during the years 1987-88, 1988-89, and 1989-90 is placed on the table of the house.

STATEMENT SHOWING THE DETAILS OF TYRES PROCURED BY RTC FROM VARIOUS AGENCIES DURING 1987-88, 1988-89 & 1989-90

(Answer to Part (b) of L.A.Q. No. 1597 (Starred)

Procurement of tyres 9.00 x 20 size 14 PR Nylon

Sl. No.	Manufacturer	Brand	Pattern	1987-88		1988-89				1989-90			
						1st half		2nd half		1st half		2nd half	
				Quan-tity in Nos.	Rate (nett) (Incl.) ST @ 10.99%)	Qty.	Rate (basic) (ST @ 10.99% extra)	Qty.	Rate (basic) (ST @ 11.67% extra)	Qty.	Rate (basic (ST @ 10.32% extra)	Qty.	Rate (basic) (ST @ 10.32% extra)
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)	(14)
					Rs.		Rs.		Rs.		Rs.		Rs.
1.	M/s. Apollo Tyres Ltd.	VC	Semilug	3000	4218-17	—	—	—	—	—	—	—	—
		Amar	Universal	3000	3977-33	—	—	—	—	—	—	—	—
2.	M/s. Ceat Tyres of India Ltd.	HT80	Semilug	3000	4187-10	5300	3772-50	3000	3958-00	6000	4017-50	1500	4178-00
		FMS	Universal	—	—	—	—	—	—	—	—	1500	3923-00
3.	M/s. Dunlop India Ltd.	RTM	Semilug	6000	4187-65	3000	3773-00	2500	3773-00	9000	3958-50	6000	4138-00
		RM	Universal	—	—	—	—	—	—	—	—	1500	3930-00
4.	M/s. Goodyear India Ltd.	HMS&G	Semilug	2500	4373-01	2100	3940-00	4000	3940-00	1000	4103-00	1500	4178-00
		HMCB	Universal	2500	4013-40	2600	3616-00	3000	3616-00	6000	3788-00	3500	3923-00
5.	M/s. JK India Ltd.	SJ	Semilug	3000	4333-60	1000	3904-50	2500	3904-50	1000	4268-00	1500	4599-00
6.	M/s. Modi Rubber Ltd.	RL8	Semilug	4500	4404-64	2700	3968-50	15000	3968-50	12000	4104-50	14000	4115-30
		414	Universal	4500	4080-56	2400	3676-51	—	—	—	—	1000	3870-00
7.	M/s. MRF Ltd.	M77	Semilug	4250	*4190-98	2000	3776-00	2000	3775-50	1000	4077-50	1500	4250-00
		MML	Universal	6750	**4006-18	—	—	—	—	—	—	2000 (SML)	3945-00

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)	(14)
					Rs.		Rs.		Rs.		Rs.		Rs.
8.	M/s. Premier Tyres Ltd.	DT	Semilug	4500	4353-03	2700	3922-00	5000	3922-00	1000	4018-00	2000 (IM)	4192-00
		SM	Universal	4500	3980-10	2700	3586-00	—	—	—	—	—	—
		HR	Universal	3000	4064-45	—	—	—	—	—	—	—	—
9.	M/s. TCI	TC 105	Semilug	600	4205-41	3600	3789-00	—	—	1000	4015-00	1000	4181-00
		TC 101 to 102	Universal	—	—	—	—	1000	3549-50	—	—	—	—
10.	M/s. Vikrant Tyres Ltd.	VTL234	Semilug	—	—	1800	3780-00	5900	3780-00	1000	4166-00	1000	4185-00
			Radial	—	—	—	—	----	2000	4502-50		2000	4878-00
			Radial	—	—	—	—	—	—	2000	4502-50	2000	4878-00
IMPORTED TYRES:													
11.	M/s. DMIB, Berhad, Malaysia (As per the decision taken by ASRTU)	SIMEX ST 6	Universal	—	—	—	—	—	—	5210 (2800+ 1600+ 810)	4523-94 (Average nett rate)	—	—

* Out of 4250 tyres 2750 are @ Rs. 3856-90

** Out of 6750 tyres 2250 are @ Rs. 3684-87

శ్రీ ఎం. ఓంకార్:– ఇలాంటి సరుకులు కొనేదగ్గర కంపెనీవారు 10 శాతం, 20 శాతం, 25 శాతం వరకు కూడా కమీషన్ ఇస్తుంటారు. ఆ ఇస్తున్నటువంటి కమీషన్ ఇందులో వాడారా? అది సంస్థకు ఉపయోగించారా, లేక ఏమి చేశారనేది. రెండవది – మీరు టైర్లు కొనుగోలు విషయం చూస్తే 1987–88, 1988–89 ఫస్టు రన్, సెకండ్ హాఫ్‌లో 1989–90 చూస్తే రేట్లలో చాలా తేడా ఉన్నది. 1987–88లో చాలా ఎక్కువ రేట్లు పెట్టి కొన్నట్లుగా టేబుల్‌లో ఉన్నది. సబ్సిక్వెంట్‌గా అది ఎక్కువగా లేదు. అంత పెద్ద తేడా ఉండడానికి గల కారణాలు ఏమిటి? మూడవది – ఇదివరకు ఇందులో చాలా అవకతవకలు జరిగినట్లుగా పత్రికల్లో వచ్చింది. ఆడిటర్ ఆఫ్ కంట్రోలర్ అండ్ జనరల్ వారు కూడా అబ్జెక్షన్ చేశారు. పి.ఎ.సి. వారు కూడా చేశారు. దానిమీద మీరు ఏమైనా ఏక్షన్ తీసుకున్నారా? తీసుకుంటే వాటి వివరాలు ఏమిటి?

శ్రీ జి.వి. సుధాకరరావు:– అధ్యక్షా, ఓంకార్‌గారు అడిగిన ప్రశ్నలో డ్విండ్లింగు అనే శబ్దం ఉన్నది. కమీషన్ వస్తుందా, రాదా? ఎంత కమీషన్ వస్తుందని వివరాలు అడుగలేదు. డ్విడ్లింగు అంటే – మోసం, అపహరణ. నేను అపహరణ లేదని చెప్పాను. ఇప్పుడు ఓంకార్‌గారు కమీషన్ గురించి అడుగుతున్నారు. నాకు తెలిసినంతవరకు, ఏ టైర్ కంపెనీ వారుకూడా అధికారపూర్వకంగా కమీషన్ ఇచ్చినట్లు నా దగ్గర లేదు. ఒకవేళ బిల్లులో వారు ఇంత డిస్కౌంటు ఇస్తున్నామని వ్రాసినట్లయితే ఆ డిస్కౌంటు తప్పకుండా ఆర్.టి.సి. వారి లెక్కల్లో వస్తుందని మనవి చేస్తున్నాను. రెండవది – టైర్ల ధరల గురించి చెప్పారు స్టేటుమెంటు చూసి. గౌరవనీయులు ఓంకార్‌గారికి తెలిసి ఉండాలి. ఏ ధర ఉంటే ఆ ధరకే కొనడం జరుగుతుంది. తక్కువ ధర, ఎక్కువ ధరపోయిన సంవత్సరం ఎక్కువ అయింది అంటున్నారు, తక్కువ ఎందుకు ఇస్తున్నాము. ఎక్కువ .....

శ్రీ ఎం. ఓంకార్:– కరెక్షన్ అండీ. ఆటంకపరచడం కాదు... ఒకసారి ఎక్కువ ఒకసారి తక్కువగా ఉన్నాయి. 1987–88లో, 1988–89లో చాలా ఎక్కువ, 1989–90లో దానికన్నా తక్కువగా ఉన్నాయి. 1988–89 కంటే, 1990లో ఎక్కువ ఉండాలి. రివర్సులో ఉన్నది ఏమిటి?

శ్రీ జి.వి. సుధాకరరావు:– చెప్పుతా, టైర్ మాన్యుఫాక్చరర్స్ ఎవరు అయితే ఉత్పత్తి చేస్తున్నారో, ఒకటి, రెండు, మూడు కంపెనీలు ఉన్నప్పుడు వారి ఇష్టానుసారంగా ధరలు వేసుకుంటారు. కాని కంపెనీలు ఎక్కువ అయినకొద్దీ పోటీలు పడి ధరలు తక్కువ చేస్తుంటారు. 1986–87, 1988 అంటే ప్రతి మాన్యుఫ్యాక్చర్ విషయంలో చరిత్ర ఉంటుంది. ఏ సంవత్సరంలో ఎంతమంది మాన్యుఫ్యాక్చరర్సు వచ్చారని దానిప్పైన ఆ మాదిరిగా పోటీ పడుతుంటారు. మంచిదే తక్కువ ధరకు వస్తే సంతోషమే. తక్కువ ధరకు ఎందుకు ఇస్తున్నారు అడిగే ప్రశ్నకు సమాధానం కాదు. మూడవది – కొత్త టైర్లు అమ్మి పాత టైర్లు వాడడం అనేది మా దృష్టికి రాలేదు. పి.ఎ.సి. రిపోర్టు వచ్చింది అంటున్నారు, నేను చూడలేదు. నిర్దుష్టమైన ఆధారాలతో ఏదైనా ఇన్ని టైర్లు ఫలానా నెంబర్లు కలవి మార్కెట్‌లో అమ్ముడుపోయాయి, కొత్తవాటి బదులు పాతవి వాడుతున్నారని అన్నారు; దయచేసి, ఓంకార్‌గారు నా దృష్టికి తెస్తే దానిప్పై తగిన చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను.

PAYMENT OF LIFE TAX ON TWO WHEELERS

250-

*104-Q.- Sarvasri Ch. Jayaram Babu(Guntur II), K. Lakshminarayana (Pedakurapadu), K.V. Narsi Reddy (Gurazala), G. Muddukrishnama Naidu, Md. Ali Shabbir and Baddam Bal Reddy:- Will the Minister for Transport be pleased to state:

(a) whether there are any relaxations for the payment of life tax system on two wheel vehicles; and

(b) if so, what are they?

Sri G.V. Sudhakara Rao:- (a) Yes, Sir.

(b) The Government reduced the rates of Life Tax on two-wheelers upto 60 C.C., capacity (Mopeds), in G.O.Ms.No. 647, T.R. & B. (Tr. II) Dept., dated 30-11-1988, from Rs. 700/- to Rs. 500/-

శ్రీ సిహెచ్. జయరాంబాబు:- గత ప్రభుత్వం టూ వీలర్స్ పైన జీవితపు పన్నును ప్రవేశపెట్టి వారి దగ్గర వేలాది రూపాయలు వసూలు చేయడం జరిగింది. గత ప్రభుత్వం చేసిన తప్పులను కొత్త ప్రభుత్వం దిద్దుతున్నది కనుక జీవితపు పన్నును రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తారా? అలాగే, చిన్న చిన్న వాహనాలు, 5, 6 వేలు ఖరీదు చేసే మోపెడ్స్ వాటికి పన్ను రూపంలో వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. క్వార్టర్లీ పన్ను కట్టుకునేటటు వంటి విధానాన్ని మళ్ళీ ప్రవేశపెడతారా?

శ్రీ జి.వి. సుధాకరరావు:- మొదటిది, యీ సందర్భంలో గత ప్రభుత్వం తప్పు చేసిందని మా ప్రభుత్వం అనుకోవడం లేదు. ఒకవేళ శాసనసభ్యులు గత ప్రభుత్వం తప్పు చేసింది అనుకుంటే అవి మా దృష్టికి తేవచ్చు. గత ప్రభుత్వం ఈ సమస్యపై తప్పు చేయలేదు కాబట్టి, దాన్ని సవరించవలసిన అవసరం లేదని మేము అనుకుంటున్నాము. మిగతా విషయాలు చెప్పారు; ఇందులో కొన్ని మంచివి ఉన్నాయి, కొన్ని చెడ్డగా ఉన్నాయి. ఆర్థిక భారం పడే సమయంలో - పోలీసువారు లైసెన్సు రెన్యువల్ చేసుకోలేదు అని అడుగుతారనే ఆవేదన ఇవన్నీ లేకుండా ఒకేసారి డబ్బు కట్టేస్తే నిశ్చింతగా ఉండవచ్చు. పోలీసువారు ఆపకుండా లైసెన్సు కట్టామా, కట్టలేదా అని ఆలోచించవలసినప్పుడు సాఫీగా జరిగిపోతోంది. అందుకు పెద్దగా మార్పు తేసుకురావలసిన అవసరంలేదు. మూడవది - మా దృష్టికి ఈ టాక్సేషన్ వల్ల ప్రజలపై అపారమైన భారం పడింది అనే విషయం రాలేదు. దీనిలో మార్పు చేయాలని చెప్పి మా దృష్టికి రాలేదు. చివరకు చెప్పాలంటే, దీనిలో ఆదాయంలో కూడా ప్రజలు ఏమంత దెబ్బ తినడం లేదు. ఆదాయం కూడా అధికంగానే వస్తుంది కాబట్టి, ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం చేసిన ఒక మంచి పనిగా మేము భావిస్తున్నాము.

RAISING OF FRUIT PLANTATION

251-

*588-Q.- Sri L.B. Dukku (Singavarapukota):- Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether there is any proposal to raise fruit plantations in the lands under 'Podu' cultivation in the Girijan Areas through the I.T.D.A.;

(b) if so, the varieties of fruit plants to be raised in the areas of Vijayanagaram and Visakhapatnam Districts; and

(c) the time by which this scheme will be taken-up?

Minister for Social Welfare (Dr. J. Geetha Reddy):- (a) Yes, Sir. There are two schemes under implementation for tackling Podu cultivation (i) Rehabilitation of Podu Cultivators and (ii) Control of Shifting Cultivation.

(b) Scheme No. (i) is being implemented in Integrated Tribal Development Agency of Seethampeta, Parvathipuram, Paderu, Rampachodavaram, K.R. Puram, Palwoncha, Utnoor and Scheme No. (ii) is being implemented in Integrated Tribal Development Agencies of Rampachodavaram and Paderu only. The varieties of fruit plants raised are as follows:

1. Mango
2. Cashew
3. Kamala
4. Seethaphal
5. Pomegranate
6. M.F.P. Plants

(c) Scheme (i) = 85-86 to 89-90 -- 5 years
Scheme (ii) = 87-88 to 91-92 -- 5 years

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):- అధ్యక్షా, మంత్రిణిగారు అధికారులు యిచ్చిన సమాచారం చదివారు. రంపచోడవరం, పాడేరు, ఈ రెండు ప్రదేశాలను గురించే చెప్పారు. ఏజన్సీ ఏరియాస్‌లో, ఈ ప్రశ్నలో ఎడ్మిట్ అయిన కూరగాయలు, పండ్ల విషయమే కాకుండా, అటవీ సంపదనంతా, బయట మార్కెట్ వారు యిష్టం వచ్చిన ధరలకు కొంటున్నారు. గిరిజన కార్పొరేషన్‌కు సంబంధించినటువంటి....

Dr. J. Geetha Reddy:- He has got the wrong question Sir.

శ్రీ ఎం·టి· చౌహాన్:- పండ్ల తోటల విషయం కూడా చెబుతున్నాను·

డాక్టర్ జె· గీతారెడ్డి:- వారు అడిగిన క్వశ్చన్ వేరుగా వుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అడిగిన క్వశ్చన్ ఐ·టి·డి·పి· ద్వారా పండ్ల తోటల పెంపకం గురించి మాత్రమే·

శ్రీ ఎం·టి· చౌహాన్:- ఐ·టి·డి·ఎ· నుండే యిచ్చారు కదా· ఐ·టి·డి·ఎ· ద్వారా పండ్ల కొనుగోలు చేయడానికి ఏర్పాటు చేస్తారా? లేదా? దీనితోబాటు మిగతావి కూడా చెబుతాను· ఈ రకంగా వారిని దోపిడీ చేస్తున్నారు· ఐ·టి·డి·ఎ· వారి ద్వారా అటవీ సంపదను కొని అమ్మవచ్చు కదా·

డాక్టర్ జె· గీతారెడ్డి:- ఆయనను మరలా చెప్పమనండి· As far as I know, I am answering regarding Podu Cultivation. Fruits and Vegetables is a separate question.

PURCHASE OF FRUITS AND VEGETABLES BY MIDDLE MEN IN TRIBAL AREA

252-

*1672-Q.- Sri T. Purushothama Rao (Warangal):- Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that the fruits and vegetables grown by tribals in Visakhapatnam and other districts are being purchased by the middle men at a lower price due to non-availability of market facilities; and

(b) if so, the steps taken by the Government to curb such activities?

Dr. J. Geetha Reddy:- (a) Yes, so far as vegetables from tribals in Visakhapatnam District is concerned.

(b) The Girijan Co-operative Corporation has taken steps to assist tribals in marketing the fruits and vegetables grown by tribals in limited way in Visakhapatnam District. Vegetables and fruits are quickly perishable in nature and as such vegetables would be disposed off at the prevailing market rate when they become ripen and ready for harvest. During 1990 the Girijan Co-operative Corporation also announced support price for potato @ Rs. 150/- per quintal at

Munchingput, Araku and Paderu Areas whereas wholesale market rate was ranging from Rs. 120/- to 130/- in Visakhapatnam and Vizianagaram Areas. In order to help tribals who are growing fruits and vegetables the Girijan Co-operative Corporation is considering to construct Cold Storate Godowns and to open retail outlets in Urban Areas for sale of vegetables.

శ్రీ టి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, గిరిజనులకు ఉపయోగపడడానికి కోల్డ్ స్టోరేజి కట్టిగల ప్రాంతాలలో కూరగాయల చిల్లర దుకాణాలను తెరవడానికి వసతి కల్పిస్తామన్నారు. ఎప్పటి నుండి ప్రారంభిస్తారు? రెండవది - ఇదే అవకాశం తెలంగాణా, ఇతర గిరిజన ప్రాంతాలకు కూడా, ఆ పద్ధతిని ప్రవేశపెట్టడానికి ఆలోచిస్తారా?

డాక్టర్ జె. గీతారెడ్డి:- తప్పకుండా ఆలోచిస్తామండీ. Proposals have already been sent to the Finance Department. కోల్డ్ స్టోరేజ్ రాగానే మిగతా వాటికి ఆన్సర్ యిస్తాము. Action will be initiated in 1991.

హైదరాబాద్, చాదర్‌ఘాట్, ఆర్య ఉన్నత పాఠశాల

253-

*1692-(ఎస్)- సర్వశ్రీ డి. రాజగోపాల్ (ఆచంట), ఎన్.రాఘవరెడ్డి (నక్రేకల్), టి. వెంకటేశ్వరరావు (మధిర), కె. రాములు (ఇబ్రహీంపట్నం), పి. రామయ్య (నిడుమోలు):- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, చాదర్‌ఘాట్, ఆర్య ఉన్నత పాఠశాల ప్రత్యేకాధికారిని పనిచేయనీయని విషయం వాస్తవమేనా;

(ఆ) 1989, సెప్టెంబరు నుంచి ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) డి.ఈ.ఓ. ఉత్తర్వులున్నప్పటికీ సస్పెండు చేసిన ఉపాధ్యాయులను తిరిగి ఉద్యోగాలలో చేర్చుకొనని విషయం కూడా వాస్తవమేనా;

(ఈ)అయినచో, ప్రత్యేకాధికారి సమర్థవంతంగా పనిచేయుటకు, జీతాలను చెల్లింపుకు, ఉపాధ్యాయులను తిరిగి ఉద్యోగాలలో చేర్చుకొనుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి;

(ఉ) సదరు పాఠశాలను స్వాధీనం చేసుకునే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

స్త్రీ, శిశు సంక్షేమ, సెకండరీ విద్యా శాఖా మంత్రి (శ్రీమతి పి.శమంతకమణి):- (అ) ప్రత్యేక అధికారి ప్రస్తుతం పనిచేస్తున్నారు.

(ఆ) అవునండీ. పూర్వపు యాజమాన్యం వేతనాలను చెల్లించని మాట వాస్తవమే. డెప్యూటీ విద్యాశాఖాధికారి ప్రత్యేక అధికారిగా ఛార్జి తీసుకొన్న తరువాత, బ్యాంకు ద్వారా వేతనాలను పంపిణీ చేయడానికి సత్వర చర్య తీసుకొన్నారు.

(ఇ) సంబంధించిన అప్పీళ్లు హైదరాబాదులోని విద్యా శాఖ ప్రాంతీయ జాయింటు డైరెక్టరు వద్ద పెండింగులో ఉన్నాయి. ఈ అప్పీళ్లను చట్ట ప్రకారం సత్వరమే పరిష్కరించడం జరుగుతుంది.

(ఈ) డెప్యూటీ విద్యా శాఖాధికారి ప్రత్యేక అధికారిగా సమర్థవంతంగా పనిచేస్తున్నారు.

(ఉ) లేదండీ.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, మంత్రివర్యులు సమాధానంలో ఎ.కి ప్రత్యేక అధికారి ప్రస్తుతం పని చేస్తున్నారు అని అన్నారు. కానీ 17.3.89 తారీఖు నాడు అక్కడి మేనేజ్‌మెంట్ స్పెషల్ ఆఫీసర్‌ను థ్రెటెన్ చేసి, పని చేయకుండా చేసిన మాట వాస్తవమా? అట్లా చేసినట్లయితే వారి మీద డిపార్ట్‌మెంట్ ద్వారా ఏమి చర్య తీసుకున్నారు? సంబంధించిన అప్పీళ్లు హైదరాబాదులోని విద్యా శాఖ ప్రాంతీయ జాయింట్ డైరెక్టరు వద్దే పెండింగ్‌లో వున్నాయని చెప్పారు. ఆ యొక్క స్కూలులో వెయ్యి మంది విద్యార్థులకుగాను 15 మందే టీచర్సు వున్నారు. మేనేజ్‌మెంట్ వారు ఫీజులు ఎక్కువ వసూలు చేయడం మొదలగు కరప్షన్స్ జరుగుతున్నాయి. జీతాలు సక్రమంగా యివ్వకుండా టీచర్సును యిబ్బంది పెడుతున్నారు. 27.1.89 తేదీ గల ఎంక్వయిరీ రిపోర్టు విద్యాశాఖ అధికారి దగ్గర వున్నది. అప్పీళ్ల విషయంలో ఎంతకాలంలో చర్య తీసుకుంటారు? మేనేజ్‌మెంట్ వారు అనేక కరప్షన్స్‌కు పాల్పడుతున్నారు. ఎక్కువ ఫీజు విద్యార్థుల నుండి వసూలు చేస్తున్నారు. ఈ స్కూలును వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎక్కువ ఫీజులు చెల్లించలేక యిబ్బందులు పడుతున్నారు. అప్పీళ్ల విషయంలో ఎంత కాలంలో చర్య తీసుకుంటారు? థ్రెటెన్ చేసిన మేనేజ్‌మెంట్ మీద ఏమి చర్య తీసుకుంటారు? ఈ స్కూలును ప్రభుత్వం టేక్ ఓవర్ చేసుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. సమాధానం చెప్పవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. శమంతకమణి:- అధ్యక్షా, యాజమాన్యం వారికి, ఉద్యోగస్థులకు మధ్య గల తగాదా. ఇరువురు అప్పీల్ చేసుకోవడం జరిగింది. ప్రస్తుతం యాజమాన్యం ఆటంకం ఏమీ చేయడం లేదు. హైకోర్టులో కేసు నడుస్తోంది కనుక హైకోర్టు తీర్పు ప్రకారం ఏదయినా ఆలోచన చేయడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ డి. రాజగోపాల్:- ఆ స్కూలుని టేకోవర్ చేసుకోవాలి. డిమాండ్ చేస్తున్నాను. 1,000 మంది విద్యార్థులున్నారు. ఎక్కువ ఫీజులు కలెక్టు చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- టేకోవర్ చేసే ఉద్దేశం ఉందా?

శ్రీమతి పి. శమంతకమణి:- లేదు.

వర్షాభావ పీడిత ప్రాంతాలలో విద్యా సంస్థల స్థాయిని పెంచుటకు కార్పస్ నిధి

254-

*219- శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు):- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని దీర్ఘకాలంగా వర్షాభావ పీడిత ప్రాంతాలలోను, వెనుకబడిన ప్రాంతాలలోను విద్యాసంస్థలను నెలకొల్పడానికి, వాటి స్థాయిని పెంచడానికి కార్పస్ నిధిని డిపాజిటు చేయవలసిందిగా ప్రభుత్వం పట్టుబడుట లేదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రభుత్వం ఇందుకు సంబంధించి మినహాయింపు నిచ్చి, జి.ఓ.ను జారీ చేశారా;

(ఇ) అట్టి కార్పస్ నిధి మినహాయింపుక్కై గుర్తించిన ప్రదేశాలెవ్వి?

శ్రీమతి పి. శమంతకమణి:– (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, ఈ ప్రశ్న హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారికి చెందవలసింది. కార్పస్ ఫండ్ గురించి ప్రశ్న. వారు లేకపోతే రేపటికి వాయిదా వేయండి.

శ్రీమతి పి. శమంతకమణి:– స్కూల్స్‌కి కూడా ఉంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– హయ్యర్ ఎడ్యుకేషన్‌ది. వాయిదా వేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రేపటికి అని కాదు కానీ వాయిదా వేద్దాం. క్వశ్చన్ ఈజ్ పోస్ట్‌పోన్డ్.

శ్రీమతి పి. శమంతకమణి:– వాయిదా అవసరం లేదు. నేను సమాధానం ఇస్తాను. స్కూల్స్‌కి కూడా ఉంటుంది. విద్యాసంస్థలన్నిటికి సంబంధించినదే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హయ్యర్ ఎడ్యుకేషన్ యాస్పెక్ట్ కూడా ఉంది. పోస్ట్ పోన్ చెయ్యమంటారా?

శ్రీమతి పి. శమంతకమణి:– అన్నిటికి కలిపే ఉంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు సమాధానం చెప్పగలరు. వాయిదా అవసరం లేదు. వారికి ఎన్‌ట్రస్ట్ చేశారు కనుక చెబుతారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– వాయిదా వేస్తేనే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రోశయ్యగారు వస్తే, ఎక్కువ సమాచారం వస్తుందని ఆశిస్తున్నారా; ఎవరయినా ఇంతే. ఆమెవద్ద సమాచారం ఉంది. చెబుతారు. సమాచారం తెప్పించారట.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– ఆన్సర్ తృప్తికరంగా లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇన్‌ఫర్మేషన్ ఎలిసిట్ చేయడానికి ఏదయినా మరొక ప్రశ్న వేయండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, గత 5 సంవత్సరాల నుంచి ఫూల్ అవుతున్నాము. ఈ హౌస్‌లో గతంలో ఉన్న ముఖ్యమంత్రిగారు చాలాసార్లు హామీ ఇచ్చారు. డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు కార్పస్ ఫండ్ తక్కువగా కలెక్టు చేయడం జరుగు తుందని అన్నారు. మంత్రిగారి సమాధానంలో అటువంటి ప్రతిపాదనే లేదు. ఎవరి సమాచారం కరెక్టు అని అనుకోవాలి? ముఖ్యమంత్రుల హామీలు కరెక్టా? హౌస్‌లోఎస్యూరెన్స్‌లు కరెక్టా? ఇప్పటి మంత్రిగారి సమాధానం కరెక్టా? మంత్రిగారు వివరించాలి. ఇంతకంటె అడిగేదేమీ లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గతంలో డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు కార్పస్ ఫండ్ తగ్గిస్తామన్నారు. అటువంటి ప్రపోజల్ ఉందా?

శ్రీమతి పి. శమంతకమణి:– అటువంటి ప్రపోజల్ ఏమీ లేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, మీకు తెలుసు. ఇదే సభలో చాలాసార్లు చెప్పారు. మాజీ ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో చెప్పారు. గత 5 సంవత్సరాలుగా మమ్మలిని మభ్యపెడుతూనే ఉన్నారా?

శ్రీమతి పి. శమంతకమణి:– గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు ఉంటే, పరిశీలిస్తాము. ఏం హామీలు ఇచ్చారో తెలియదు. కావాలంటే పరిశీలిస్తాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అటువంటివి ఇచ్చి ఉంటే చేస్తారా?

శ్రీమతి పి. శమంతకమణి:– కావాలంటే పరిశీలిస్తాము.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– కరువు ప్రాంతాల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, ప్రశ్న వాయిదా వేయండి. ఇది చాలా ముఖ్యమైనది. రేపటికి వాయిదా వేయండి. ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాలలో కార్పస్ ఫండ్ ఎగ్జెంప్షన్ విషయంలో జి.వో. ఇష్యూ చేయడానికి గవర్నమెంట్ తయారుగా లేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– గత ప్రభుత్వం హామీ ఇచ్చింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అటువంటిది ఉంటే, వారు పరిశీలిస్తామన్నారు కదా? రేపటికి వాయిదా వేసినా ఇదే ఆన్సర్ వస్తుంది. బిజినెస్ చాలా ఉంది. సాధ్యం కాదు. ప్లీజ్ లీవ్ ఇట్ దేర్. ఎస్.ఎన్.క్యు తీసుకుందాము.

(ఇంటరప్షన్)

ఎస్యూరెన్స్ ఉంటే ఎస్యూరెన్సెస్ కమిటీకి రిఫర్ చేయవచ్చు. అక్కడ పరిశీలన చేసుకోవచ్చు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ ఉంది. కాదంటే ఎట్లా?

శ్రీమతి పి. శమంతకమణి:– గత ప్రభుత్వం చాలా విషయాలలో హామీలిచ్చారు. వాటిలో మంచివయితే పరిశీలిస్తాము. ఇచ్చిన హామీలన్నీ ఇంప్లిమెంట్ చేయడం కష్టం.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- గతంలో కూడా కాంగ్రెస్ సభ్యులు అడిగితేనే హామీ ఇచ్చారు. మేము అడిగింది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతిదానికి రిప్లయి చెప్పమంటే ఎట్లా? వదిలేయండి.

స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానము.

సాగునీరు, ఆయకట్టు అభివృద్ధిశాఖలో సూపరింటెండింగ్ ఇంజనీర్ల పదవులను భర్తీచేయుట.

1701-(ఎల్) శ్రీ సి. నర్సిరెడ్డి(మక్తల్):- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

(అ) సాగునీరు, ఆయకట్టు ప్రాంత అభివృద్ధిశాఖలోని స్పష్టమయిన ఖాళీలలో గత 2, 3 సంవత్సరాలుగా 60 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అదనపు చార్జి సూపరింటెండింగు ఇంజనీర్లుగా పనిచేస్తున్న విషయం నిజమేనా;

(ఆ) అయితే గత 20 సంవత్సరాలనుండి ఒకే పదవిలో పనిచేస్తున్న 1969-70 బ్యాచ్‌కి చెందిన 60 మంది డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల విషయంలో అదే పద్ధతిని పాటించకపోవడానికి కారణాలు ఏమిటి;

(ఇ) అదనపు చార్జి సూపరెంటెండింగు ఇంజనీర్లుగా పనిచేస్తున్న పై 60 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఉద్యోగాలకు అదనంగా ఇంకా 80 స్పష్టమైన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఉద్యోగ ఖాళీలు, అంటే మొత్తం 140 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఉద్యోగ ఖాళీలున్న విషయం నిజమేనా?

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):- (అ) సాగునీరు ఆయకట్టు ప్రాంత అభివృద్ధిశాఖలో 31.3.1990 నాటికి 53 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఖాళీగా వున్న సూపరెంటెండింగు ఇంజీర్ల ఉద్యోగాలకు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

(ఆ) 53 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఖాళీగా ఉన్న సూపరెంటెండింగు ఇంజనీర్ల ఉద్యోగాల అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నందున వారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల అసలు పదవులను ఖాళీ చేయడం జరగలేదు. సూపరెంటెండింగు ఇంజనీర్ల విషయం మాదిరిగానే డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు అదనపు ఛార్జీలను అప్పగించినందువలన పై 53 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఉద్యోగాలు భర్తీ చేయడానికి వీలులేకుండా పోయింది. పదవీ విరమణ మొదలయినవాటివల్ల ఏర్పడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఖాళీలను స్థానిక డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు అదనపు చార్జి ఇవ్వడంద్వారా భర్తీ చేయడమవుతున్నది.

(ఇ) పైన పేర్కొన్న 53 ఎగ్జిక్యూటివ్ ఇంనీర్ల ఉద్యోగాలకు అదనంగా 31.3.1990 నాటికి 74 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న 74 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలలో ఇతర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లేదా డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రస్తుతం అదనపు ఛార్జిలో ఉన్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ సమాధానం వింటూ ఉంటే, ఇదేనా ఈ ప్రభుత్వ విధానం అనిపిస్తోంది. పోస్టులను ఖాళీగా పెట్టి, అన్నిటికి ఎడిషనల్ ఛార్జెస్ పెట్టి,

ప్రమోషన్స్ రాకుండా, ఉద్యోగులను నిరుత్సాహ పరిచే పద్ధతా ఇది? ఏదో ఒక పోస్టు, రెండు పోస్టులు, నాలుగు పోస్టులు అనుకుంటే సరే. 53 పోస్టులు ఎస్.ఇ.లకు చెందినవి, 74 పోస్టులు ఇ.ఇ.లకు చెందినవి ఖాళీగా ఉన్నాయి. ఇది ఎంతకాలం నుంచి ఖాళీగా ఉన్నాయి. ఇంకా ఎంతకాలం అడిషనల్ ఛార్జెస్ క్రింద పెడతారు? ఖాళీలను త్వరగా పూర్తి చేయడానికి చర్య తీసుకుంటారా? ప్రమోషన్స్‌కు అవకాశం కల్పిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– 24.4.84న డి.పి.సి. లాస్టు మీటింగ్ జరిగింది. అప్పటి వరకూ ఉన్నవారికి ప్రమోషన్స్ అందరికీ ఇచ్చాము. ఆ తరువాత డి.పి.సి. మీట్ కాలేదు. రెండు సంవత్సరాలుగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటికి సంబంధించి కొందరు కోర్టుకు వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ ట్రిబ్యునల్‌కి కానీ సుప్రీంకోర్టుకి కానీ వెళ్లడం జరిగింది. ఆ తీర్పు వచ్చిన తరువాత పరిశీలించి, త్వరగా పూర్తి చేయడం జరుగుతుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:– నాకు కొంత క్లారిఫికేషన్ కావాలి. ఎంతో వర్క్ సఫర్ అవుతున్నది. ఎంతకాలం ఖాళీగా పెడతారు? 1984లో డి.పి.సి. జరిగిందని అన్నారు. ఇంత జాప్యానికి కారణమేమిటి? ఇప్పుడైనా డి.పి.సి. పెట్టి అర్హత గల వారికి ఇస్తారా? ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– డి.పి.సి. 1984 వరకే జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ రీజన్స్ వల్ల జరగలేదు. కొందరు కోర్టులలో స్టే తెచ్చుకున్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– డి.పి.సి. పెట్టవద్దని కోర్టు స్టే లేదు. డి.పి.సి. పెట్టి ఇవ్వవచ్చు కదా? పనికి ఆటంకం కలుగుతోంది. సర్వీస్ మేటర్స్‌లో కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– కోర్టు డైరెక్షన్స్ ఉన్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని వీలయినంత త్వరగా చేస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– మంత్రిగారు స్పష్టంగా చెప్పలేదు. 53 పోస్టులు ఎస్.ఇ.లకు సంబంధించి ఖాళీగా ఉన్నాయన్నారు. 53 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. 53 మంది ఇ.ఇ.లకు ప్రమోషన్ ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి? వెంటనే చర్య తీసుకుంటారా? అట్లాగే ఇ.ఇ. పోస్టులు 74 ఖాళీగా ఉన్నాయి. డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. కాబట్టి వీరికి ప్రమోషన్స్ ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం ఆలోచించడమే కాకుండా వెంటనే నిర్ణయం తీసుకుని చర్యలు తీసుకుంటారా? స్పష్టంగా చెప్పాలి. కోర్టు కేసెస్ కాదు. ప్రభుత్వం అన్యాయం చేస్తున్నది కనుకనేవారు కోర్టుకు వెళ్లారు. న్యాయం చేస్తే, ప్రమోషన్స్ సకాలంలో ఇస్తే, న్యాయస్థానాలకు వెళ్లడానికి అవకాశం ఉండదు. కనుక పరిశీలించి వెంటనే ప్రమోషన్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రభుత్వం అన్యాయం చేయాలని కాదు. జరిగిందేదో ఇంతకుముందే అన్యాయం జరిగిపోయింది. అందుకే ఇప్పుడు మేము, ప్రభుత్వం కూడా సంబంధిత అధికారులను సంప్రదించి దీనిని ఎగ్జామిన్ చేయడం జరుగుతోంది. నేను కూడా అక్కడ ఇంజనీర్ ఇన్ చీఫ్,–సెక్రటరీ గారితోసమావేశం ఏర్పాటు చేస్తున్నాను. వీలయినంత వరకూ వెంటనే ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది. వారు మొదటి ప్రశ్న అడిగారు; ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కొంతమందిని సూపరింటెండింగ్

ఇంజనీర్లుగా వేసారు. ఇ.ఇ.లు ఆ పదవిలో ఉండి అది ఖాళీ చేయలేదు. కాబట్టి వాళ్లకు ఎస్.ఇ.లుగా ఇన్‌ఛార్జ్ ఇవ్వడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అదనపు బాధ్యతలు స్వీకరింపారు. ఆ పదవులు వదలడం లేదు. ప్రమోషన్లు ఇచ్చేందుకు ఇబ్బందిగా ఉంది అంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తక్కిన వాళ్లు చెబుతారు మీరు కూర్చోండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– "సర్ ఐ మై సెల్ఫ్ అడ్మిట్". అదనపు బాధ్యత ఎస్.ఇ.లుగా ఇవ్వడం జరిగింది. ఇ.ఇ.లు వాళ్లస్థానం వాళ్లు ఖాళీ చేయడం జరగలేదు. అందుకని అదనపు బాధ్యత ఎస్.ఇ.గా ఇవ్వడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– మీరు అన్నట్లు అదనపు ఛార్జీలు ఇచ్చారు కదా. ఎస్.ఇ. పోస్టులలో అదనపు బాధ్యతగా ఇ.ఇ.లు పని చేస్తున్నారు. వాళ్లు ఆ పదవులు వదలడం లేదు. ప్రభుత్వం ఎంత నిస్సహాయ పరిస్థితిలో ఉంది? ప్రభుత్వం ఆదేశాలు ఇస్తే, ప్రమోషన్స్ ఇస్తే వదలని సమస్య ఏముంటుంది? దయచేసి వెంటనే 8, 10 రోజులలో టైంబౌండ్ ప్రోగ్రాం చేసి ప్రమోషన్స్ ఇచ్చి న్యాయం కలుగచేస్తారా? ఈ ప్రభుత్వం అయినా న్యాయం చేయండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అధ్యక్షా, నేను చెప్పాను. ఇ.ఇ.లుగా ఉంటున్న వారికే ఎస్.ఇ.లుగా అదనపుబాధ్యత ఇవ్వడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రభుత్వం అప్పగించింది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– పోస్టులను ఫిలప్ చేయడంలో ఉన్న ఇబ్బందులను కూడా చెప్పాను. కొంతమంది ఉద్యోగస్థులు ట్రిబ్యునల్‌కి వెళ్లారు. అక్కడ నుంచీ కొంతమంది సుప్రీంకోర్టుకు వెళ్లారు. అక్కడ నుంచి కొన్ని డైరెక్షన్స్ వచ్చాయి. అవన్నీ పరిశీలన చేయడం జరుగుతోంది. ఈ పోస్టులుకూడా ఈ ప్రభుత్వం త్వరగా ఫిలప్ చేస్తుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఎప్పటిలోగా, రెండు సంవత్సరాలా, మూడు సంవత్సరాలా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– వీలయినంత త్వరలో, యాజ్ ఎర్లీ యాజ్ పాజిబుల్. రెండు, మూడు ఏళ్లు అక్కరలేదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– పక్షపాత వైఖరి ఉంది. ప్రమోషన్స్ ఇస్తాము అంటున్నారు. నెలలా? సంవత్సరాలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విఠల్‌రెడ్డిగారూ కోర్టు లిటిగేషన్స్ వల్ల ఆగిపోయింది. కాబట్టి టైం కరెక్టుగా చెప్పలేరు. యాజ్ ఎర్లీ యాజ్ పాజిబుల్ అన్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ప్రధానంగా సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం ప్రమోషన్స్ తెలంగాణా ప్రాంతం వారికి ఇవ్వవలసి వస్తుంది. పై అధికారులు దీనిని కావాలని అట్టే పెట్టాలనే ఉద్దేశ్యంతో అట్టిపెడుతున్నారు. ప్రభుత్వం దానిని గమనించి వెంటనే చర్య తీసుకోకపోతే రీజినల్ ఇంబ్యాలెన్స్‌కు దారి తీస్తుంది. గొడవలకు దారి తీస్తుంది. దీనిని

దృష్టిలో పెట్టుకొని సక్రమమయిన పద్ధతిలో వెంటనే ప్రమోషన్స్ ఇచ్చే పద్ధతి అమలు చేస్తారా? తెలంగాణా వారికి పోతున్నాయనే ఉద్దేశ్యంతో దీనిని అట్లా చేసారు. దానివల్ల కోర్టులకు తిరగవలసిన పరిస్థితి వస్తున్నది. అందుకొరకు మీరు కేటగారికల్‌గా ఫలానా తేదీనుంచీ ప్రమోషన్స్ ఇస్తామూ అంటే కోర్టులు నుంచి ఇవన్నీ కూడా ఉపసంహరించు కొంటారు. ప్రభుత్వం ఫలానా తేదీలోగా ఈ ప్రమోషన్సు ఇస్తామని చెప్పండి. అట్లాగే ఖాళీలను ఎస్.ఇ. ఇ.ఇ., డి.ఇ.ఇ.ల పోస్టులను మేము ఇస్తామని అక్కడ చెప్పినట్లయితే తప్పనిసరిగా దానివల్ల ఉపయోగముంటుంది. చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- డి.ఇ.లను ఇ.ఇ.లుగా, ఇ.ఇ.లను ఎస్.ఇ.లుగా చేయాలని వారు చెప్పారు. అవన్నీ కూడా పరిశీలన చేసి, ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- సిక్స్ పాయింట్ ఫార్ములా అడ్డు కాదు. ఎందుకంటే వారు గజిటెడ్ ఆఫీసరు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ డి.పి.సి. రెగ్యులర్ పిరియడ్స్‌లో స్పెసిఫిక్ టైంలో కూర్చోవాలి. ఆ విధంగా కూర్చోవడానికి నిర్ణయం తీసుకోవడం లేదు. ఏ టైం ప్రకారం కూర్చోవాలి? ఎందుకు కూర్చోవడం లేదు? ఉద్యోగస్తులలో ముఖ్యంగా ఇ.ఇ.లు కానీ, ఎస్.ఇ.లు కానీ సి.ఇ.లు కానివ్వండి ట్రిబ్యునల్ తీర్పు కానీ, సుప్రీంకోర్టు తీర్పు కాని ఏ ఒక్క తీర్పును కూడా ప్రభుత్వం అమలు చేయడం లేదు. ఎందుకంటే గత ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వానికి కాన్ఫిడెన్షియల్ రూల్సు, ఈ ప్రభుత్వానికి ఒక రూల్సు. ఈ రూల్సు పేరిట ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రులకేకాదు, సి.ఇ.లను కూడా వాళ్లకు అనుకూలంగా ఉన్న ఇ.ఇ.లను ప్రమోషన్ చేయడం కోసం వాళ్లు డిలే చేస్తున్నారు. చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనిలో ఒక ఉద్యోగి ఫండమెంటల్ రైట్స్ ఎఫెక్టవుతున్నాయి. అది వెంటనే పరిశీలించాలని మనవి చేస్తున్నాను. ఎన్నో సందర్భాలలో ఒక జూనియర్ సి.ఇ. అయిన సందర్భాలు ఉన్నాయి. ఈ రాష్ట్రంలో, మేము ఎన్నో రిప్రజెంటేషన్స్ చూసాము. కులం పేరిట, పార్టీ పేరిట ఇవన్నీ ఉన్నాయి. ఇది మంచి పద్ధతి కాదు. వీటిని అధిగమించడానికి ఏదయినా ఒక పద్ధతి ఎవాల్వ్ చేయండి. డి.పి.సి. గురించి స్పెసిఫిక్‌గా మంత్రిగారు చెప్పాలి. ముఖ్యంగా తెలంగాణా అని రాఘవరెడ్డిగారు చెప్పారు. సిక్స్ పాయింట్ ఫార్ములాను ఎమెండు చేయాలి. దానిని అధిగమించేలా ఏదయినా చేయక పోతే తెలంగాణా పేరిట ఉన్నటువంటి ఉద్యోగస్థులను సాక్ చేసే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం దీనిని గురించి స్పష్టంగా ప్రకటన చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరు తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- డి.పి.సి. గురించి నేను ఇంతకు ముందే చెప్పాను. ఎందుకు మీట్ కాలేదూ అని కూడా చెప్పాను. గౌరవసభ్యులు తిరిగి అదే ప్రశ్న వేసారు. ఈ ప్రభుత్వం డి.పి.సి. మీట్ కావడానికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతోంది. త్వరగా ఆ ఖాళీలను భర్తీచేయడం జరుగుతుంది. సిక్స్‌పాయింట్ ఫార్ములా వీటి అన్నిటినీ కూడా ఈ ప్రభుత్వం పరిశీలన చేసి త్వరగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఇంతవరకూ ఎవరూ వేయని ప్రశ్నను నేను వేస్తున్నాను. ఇందులో జాప్యం జరగడానికి ఉన్నటువంటి కొన్ని వాస్తవాలు ఇబ్బందులూ మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. రెండు ముఖ్యమయిన ఆటంకాలు దీనిలో

ఉన్నాయి· డబ్బు ప్రధానం అవుతోంది· ఎస్·ఇ· ప్రమోషన్‌కు లక్షా, ఇ·ఇ· ప్రమోషన్‌కు రు·50 వేలు, డి·ఇ·ఇ· ప్రమోషన్‌కు రు· 25 వేలు, ఫిక్సడ్ రేట్లున్నాయి· ఇది ఒక కారణం· ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా? రెండవది· ప్రాంతీయ విబేధాలు· కుల వైషమ్యాలు ప్రధానమయినవిగా పనిచేస్తున్నాయి· ఈ రెండు కారణాలు అడ్డుపడుతున్నాయి వీటిని అధిగమించడానికి కనీసం రెండు నెలల లోపల మీరు ఖాళీలను భర్తీ చేస్తారా?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– గౌరవసభ్యులు చేసిన ఆరోపణలకు నిజంగా విచారం వ్యక్తం చేస్తున్నాను· వెనుకటి ప్రభుత్వంలో ఏవయినా ఉంటే ఉందేమో· వారు ఇప్పుడు చెబుతున్నారు కానీ ఈ ప్రభుత్వంలో అటువంటి అవకాశం ఇవ్వదు· వారు రేట్లు చెప్పారు· సి·ఇ·, ఇ·ఇ·, ఎస్·ఇ· లకు రేట్లు చెప్పారు· అలాంటి వాటికి ఈ ప్రభుత్వం చాలా దూరంగా ఉంటుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అది కాన్ఫిడెన్షియల్·

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– వారు గత ప్రభుత్వ అనుభవాలు చెబుతున్నారేమో కానీవీటికి మాత్రం ఈ ప్రభుత్వం చోటు ఇవ్వదు· కులతత్వం అన్నారు· కుల తత్వం కానీ, ప్రాంతీయతత్వం కానీ వీటికి తావు లేదని మాత్రం చెబుతున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– ఈ ప్రమోషన్సు ఇవ్వకపోవడం వల్ల చాలామంది అధికారులకు అన్యాయం జరుగుతోంది· కేవలం అన్యాయం అనే కాదు ఈ మధ్యలో కొంతమంది రిటైర్ అయిపోయే వాళ్ళు ఉన్నారేమోనని అనుమానం వస్తోంది· డి·పి·సి· జరపడానికి కోర్టు స్టే ఎక్కడా లేదు· ఎవరికయినా ఇవ్వమని కానీ ఇవ్వవద్దు అని కానీ కోర్టు ఆర్డరు ఏమయినా ఉంటే ఆ మేరకు పరిశీలించవచ్చు· కానీ సాధారణంగా ఎవరికయితే ప్రమోషన్సు వస్తాయో దానిని ఆపకుండా డి·పి·సి· జరిపి రెండు, మూడు నెలల్లో చేస్తామని మంత్రిగారు వాగ్దానం చేస్తారా అని అడుగుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎంతసేపు అడిగినా అదే ప్రశ్న· 10

శ్రీ సి· నర్సిరెడ్డి:– దానికి జవాబు రావాలిగదా· ఉ·

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– డి·పి·సి· 1984 లో జరిగింది· 1989వరకు డి·పి·సి· ఎందుకు జరుగలేదో నావద్ద వున్న సమాచారమునుబట్టి చెప్పాను· అంతకంటే ఎక్కువ చెప్పలేను· గౌరవసభ్యులకు వదలి వేస్తాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– ఏదో అన్యాయం జరిగింది· జరిగిన అన్యాయాన్ని కంటిన్యూ చేస్తామంటారా?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– ఈ ప్రభుత్వము మాత్రము ఎంత త్వరగా డి·పి·సి·ని కన్వీన్ చేయాలో అంత త్వరగా కన్వీన్ చేసి ఆ ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుంది·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానములో, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం యివ్వకుండా పరిశీలిస్తామని తప్పించుకోవడం జరుగుతుంది· స్పెసిఫిక్‌గా రెండు క్వశ్చన్సు అడుగుతాను· ఇరిగేషను డిపార్టుమెంటులో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నవి? ఎన్ని సంవత్సరాల నుండి ఖాళీగా వున్నవి? ఆ ఖాళీలను భర్తీ చేయడానికి ఎన్నిరోజులు తీసుకుంటారు? అదేవిధంగా

సిక్స్ పాయింటు ఫార్ములా విషయానికి వచ్చినప్పుడు, ఇది ఈనాడే కాదు, కె. ఇ. కృష్ణమూర్తి గారు ఇరిగేషను మినిస్టరుగా వున్నసందర్భములో సిక్స్ పాయింటు ఫార్ములా అమలు చేయడంలో అధికారులు అవకతవకలు చేస్తున్నారు. యిక్కడి ప్రాంతం వారికి అన్యాయం జరుగుతుందని రిప్రజంటేషన్సు ఎన్నోసార్లు యివ్వడం జరిగింది. సిక్స్ పాయింటు ఫార్ములాను సరైన పద్ధతిలో యింప్లిమెంటు చేస్తారా? తెలంగాణా ఉద్యోగులకు అన్యాయం జరగకుండా చూస్తారా? స్పెసిఫిక్‌గా యీ రెండు ప్రశ్నలకు మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు పోస్టులు ఖాళీలు ఏవీ లేవు. అవి అన్ని కూడా ఫిలప్ చేయడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు విషయము సమాధానంలో చెప్పడం కూడ జరిగింది. మిగిలిన విషయం - సిక్స్ పాయింటు ఫార్ములా గురించి చెప్పారు. తెలంగాణాకు గాని, ఆంధ్రకు గాని, యింకొక రీజియన్‌కు గాని అన్యాయం జరిగే ప్రశ్నే లేదు. ప్రభుత్వం అవి అన్ని దృష్టిలోకి తీసుకొని పరిశీలన చేసి తగు న్యాయం చేస్తుంది.

శ్రీ యం. బి. చౌహాన్:- అధ్యక్షా, ఇందాక గౌరవసభ్యులు అడిగిన దానికంటే కొత్త విషయం చెబుతాను. ఈ ప్రాజక్టులు, కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ చేయవలసిన అధికార్ల ప్రమోషన్సులో అవకతవకలు ఏమైనా జరిగి వుంటే గతములో జరిగి వుండవచ్చు అని మంత్రిగారు అన్నారు. మీరు వచ్చిన తరువాత 2-1-90నాడు 948 సర్క్యులర్ మెమో నెంబరు ప్రకారము 12 సంవత్సరాల జూనియర్ సీనియర్ అయినాడు. సీనియర్ జూనియర్ అయినాడు. కోర్టుకు పోయి తీసుకువచ్చిన వాటిలో మీరు కొన్ని ఇంప్లిమెంట్ చేశారు. మీరు ఇప్పుడు ప్రాజెక్టులకు ఎక్కువ నిధులు కేటాయించారు. అవి అమలు జరగాలంటే, ముందు గౌరవసభ్యులు చెప్పినట్లుగా సిక్స్ పాయింటు ఫార్ములా అమలు జరిగేట్లు చూడాలి. ప్రాజక్టుల పని త్వరగా చేయాలంటే ప్రమోషన్సులో ఎలాంటి గొడవలు చేయకండి. డి. పి. సి. ని త్వరగా మీట్ చేయించండి. కోర్టుతీర్పు ప్రకారము, సీనియారిటీ వున్నవారికి యివ్వమని చెప్పినా ఇంకా యింప్లిమెంటేషను జరుగలేదు. ఒక రిపోర్టు నావద్ద వుంది. మీద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను. ఆ ప్రభుత్వం చేసింది, అప్పుడు, యిప్పుడు అనే తగాదాల్లోకి వెళ్ళవద్దు మంత్రివర్యా. ప్రాజక్టుల నిర్మాణం సక్రమంగా జరుగాలంటే యీ అసమానతలు, యింటర్నల్ స్ట్రగుల్స్ వుంటే జరుగవు. డి. పి. సి. ని త్వరగా మీట్ చేయించి ఇంప్లిమెంట్ చేయిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఏదో వారు స్పెసిఫిక్‌గా తీసుకువచ్చారు. దానిని పరిశీలన చేయడం జరుగుతుంది. ఏదైనా అన్యాయం జరిగివుంటే, కోర్టు జడ్జిమెంటు అమలు చేయకుండావుంటే, తప్పకుండా అమలు చేయడం జరుగుతుంది. వారు నా దృష్టికి తెచ్చారు. We will take action.

శ్రీ యం. బి. చౌహాన్:- అధ్యక్షా, అలాంటిది ఏమైనా గతములో జరిగివుంటే అన్నారు. 2-1-90 గతములో వున్న కాలమా? మీరు చెప్పండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- గతములో పోస్టులు ఫిలప్ చేయడములో డి. పి. సి. మీట్ కాలేదని చెప్పాను. కాని ప్రమోషన్సు యిచ్చే విషయములో చెప్పలేదు. కావాలంటే మీరు చూసుకోండి. డి. పి. సి. 1984లో మీట్ అయిన తరువాత మళ్ళీ మీట్ కాలేదని చెప్పాను.

దానికి కారణాలు నావద్ద వున్న సమాచారము ప్రకారము - కొన్ని అడ్మినిస్ట్రేటివ్ రీజన్స్ వున్నవి. కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. గతములో అంటే యీ విధంగా ప్రమోషన్సు యిచ్చారని నేను చెప్పడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చౌహాన్‌గారు, మీరు చెప్పిన స్పెసిఫిక్ కేసు పరిశీలిస్తారు.

శ్రీ యం.టి. చౌహాన్:- మీ డిపార్టుమెంటు మెమో నెంబరు 948 యిచ్చారు. ఇప్పటిక్కైనా తెలుసుకొని దానిని సరిదిద్దుతారా? డి.పి.సి.ని త్వరగా మీట్ చేయిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- మా దృష్టికి తీసుకువస్తే సరిదిద్దుతాము అని చెప్పాను. సరిదిద్దం అని చెప్పలేదు. ఈ ప్రభుత్వం సరిదిద్దడానికే వుంది.

శ్రీ యం.టి. చౌహాన్:- 948 మెమో వుంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- 940 గాని 948 గాని, ఏదైనా అన్యాయం జరిగినప్పుడు When it is brought to our notice, we will definitely get it examined and take action.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):- డి.పి.సి. గత 1984 నుండి కూర్చోలేదు అన్నారు. డి.పి.సి. ఎదుకు కూర్చోలేదు? ఎందుకు క్లియర్ చేయలేదు? మంత్రిగారు దానిగురించి వివరించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఇంతకుముందే చెప్పాను. అడ్మినిస్ట్రేటివ్ రీజన్స్‌వల్ల, కామన్ గ్రేడేషను లిస్టు తయారు కానందున, కొంతమంది ట్రిబ్యునల్‌కు వెళ్ళినందున చాలా లేట్ అయిందని చెప్పాను. మళ్ళీ ఆ ప్రశ్నే వేశారు. దానికి సమాధానం అదే.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- గత ప్రభుత్వం తొక్కిపెట్టిన మాట వాస్తవమా? యీ డి.పి.సి. కూర్చోకుండా -

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఆ విషయము నేను చెప్పలేను. తొక్కిపెట్టారని - నావద్ద వున్న రిపోర్టు ప్రకారము 1984 తరువాత అది మీట్ కాలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎవర్కైతే తొక్కిపెట్టారో వారిమీద యాక్షను తీసుకుంటారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధికారులమీద తక్షణమే చర్య తీసుకుంటాము, ఎందుకు తీసుకోము?

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):- డి.పి.సి. కూర్చోకున్నా, 1984 నుండి కొందరు జూనియర్స్‌కు ప్రమోషను యిస్తూ వేరే వారిని తొక్కిపెట్టడం జరిగింది. డి.పి.సి. లేకుండా ప్రమోషన్సు దొరుకుతాయా? రెండవది, కొందరు జూనియర్స్ సి.ఇ.లు అయి రిటైర్ అయినారు. I have remembered one case. If the Minister do not take it otherwise, I will say. డి.ఎల్.ఎన్.శర్మ అని. వారు ఎప్పుడో 1956లో డైరక్టు అసిస్టెంటు ఇంజనీరుగా ఎపాయింటు అయినా కూడ ఆయనకు యివ్వకుండా ఆయనకన్నా జూనియర్స్‌కు యిస్తే వారు సి.ఇ.లు అయి రిటైరు

అయినారు. డి.పి.సి. కూర్చోకున్నా 1984లో కోర్టు జడ్జిమెంటు వచ్చినా కూడా ఆయనకు ప్రమోషను యివ్వకుండా మిగతావారిని సి.ఇ. కేడరుకు తీసుకుపోయిన మాట వాస్తవమా? డి.పి.సి. 1986-87లో కూర్చున్న ఇన్ఫర్మేషను వారివద్ద ఉందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- వారు చెప్పిన ఇన్ఫర్మేషను నావద్ద లేదు. దానిని మళ్లీ పరిశీలన చేయడం జరుగుతుంది.

Sri D. Sripada Rao:- Sir, shall I send these papers to the Minister through you?

Mr. Deputy Speaker:- 'Questions and Answers' are over. Now Zero Hour.

సభా కార్యక్రమము.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I want to bring to your notice Rule 136 which reads thus:

" (1) The Minister shall furnish to the House an explanatory note regarding the working of the department during the year atleast one day before the day on which he moves the demand for the grant and he may make a statement explaining the policy underlying the demand while moving the demand for a grant."

"(2) Any member may then make a motion to reduce the demand, by a specified sum. No motion shall however be made which will have the effect of increasing or altering the destination of the demand."

Sir, The Revenue Minister may make a statement explaining the policy underlying the demand while moving the demand for grant. Tomorrow, the revenue demands are coming. Till now, the Revenue Minister has not been placed all the demands including Commercial taxes, Endowments etc., We should not be drprived of it.

Sri D.K. Samarasimha Reddy:- We are already at it. They will be given within a short time.

Sri P. Ashoka Gajapathi Raju:- We have only 24 hours time. We should ahve an opportunity to go through them. We should not be deprived of.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవాళ యిస్తారు. అఫ్కోర్స్ డిమాండు డిస్కషన్‌కు రీచ్ అయ్యేవరకు చాలా టైము పడుతుంది.. Anyhow, he will furnish today.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్. తెలుగుదేశం పార్టీవారిని ఉద్దేశించి – మీ పార్టీనుంచి ఒకరు రెయిజ్ చేయండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా,.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాధవరెడ్డిగారూ, దయచేసి కాంట్రవర్షియల్ మాటర్ కాకుండా ఉంటే మరీ మంచిది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మాకు ఆ అలవాటు లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాంట్రవర్షియల్ మాటరు అయినా ప్రొవొకేటివ్ లాంగ్వేజిలో కాకుండా Please see that the House proceeds calmly.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నిన్న మీరు ఇచ్చిన ఆదేశాల మేరకు నోటీసు ఇవ్వడం జరిగింది. ఒక బాధ్యతగల మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభంగారు ప్రభుత్వాన్ని నమ్మించి, మోసంచేసి పెన్షను తీసుకోవాలని ఒక డిక్లరేషను ఆదేవిధంగా .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నాకు సబ్జక్టు అర్థం అయింది. దానిమీద మీరు నిన్న నోటీసు ఇచ్చారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, చెప్పనీయండి. మీరు తొందరపడితే ఎలాగ? ఉన్న విషయం చెబుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సబ్జక్టు ఏమిటో నాకు అర్థం అయింది. మీరు చెప్పబోయే సబ్జక్టు చెప్పారు కదా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- చెబుతున్నానండీ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ సబ్జక్టు మీద నిన్న మీరు నోటీసు ఇచ్చారు కదా.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- చెప్పనీయండి అధ్యక్షా. మీరే డిస్టర్బెన్సు చేస్తే ఎట్లాగ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ ఇష్టం వచ్చినట్లు చెప్పనివ్వము. మీ ఇష్టం వచ్చిన విషయంగా. మీరు చెప్పబోయే సబ్జక్టు ఏమిటో అర్థం అయింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సబ్జక్టు కూడా చెబుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నా సలహా ఏమిటంటే – ఆ సబ్జక్టుమీద మీరు నోటీసు ఇచ్చారు. ఆ నోటీసును రెగ్యులర్ కోర్సులో రూల్సు ప్రకారం...

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, వివరాలు చెప్పవద్దా? పెన్షను తీసుకొనడానికి ఒక డిక్లరేషను, ఆదేవిధంగా ప్రజలను నమ్మించడానికి నీతి నిజాయితీ పరుడని చెప్పుకొనడానికి రెండవ డిక్లరేషను ఇచ్చిన సంగతి మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అందులో ముఖ్యంగా పెన్షనుకోసం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ, మైకులు విత్ డ్రా చేస్తే చేసారు అంటారు. నేను చెప్పేది వినకుండా ఆయన ఇష్టం వచ్చినట్లు ఆయన చెప్పుకొని పోవచ్చా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నేను విషయాలు చెబుతున్నాను అధ్యక్షా.

శ్రీ కె. విద్యాధరరావు:- తమకు, మంత్రిగారికి తమద్వారా నోటీసు ఇవ్వడం జరిగింది. స్పెసిఫిక్‌గా ఎలిగేషను చేయబోతున్నాను అని చెప్పి. ఆ ఎలిగేషను చేసిన దాని మీదట ఈవేళ నోటీసు ఇవ్వడం జరిగింది. ఇది బహిర్గతం కూడా అయిపోయింది. మంత్రిగారు కూడా ఏదో ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టారు. తరువాత మేము ఆరోపణలు చేసిన వారం కూడా చేసాము. ఇవన్నీ చెప్పనిచ్చి దానికి సమాధానం చెప్పనీయండి. మళ్లీ

హౌసును డిస్‌ఆర్డరులోకి, పాండిమోనియంలోకి వెళ్ళనివ్వే దానికన్నా - నోటీసు ఇవ్వాలని అన్నారు. నోటీసు ఇచ్చారు. Let him explain the matter to the August House. Then let the Government reply on it.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ...

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, తమరు చూసారు. ఆనాడు జరిగింది. I am not taking it as a precedent. రూలు 281 ఉల్లంఘించి కూడా ఆనాడు క్లియర్ కట్‌గా పత్రికలలో ఉన్నదంతా చదివారు. ఆధారాలు లేకుండా చదివారు. Only on hear-say which came in the paper. Let him explain and let the Government reply to it. We have given documents. 24 hours notice is also given. Why should there be another controversy. Let the allegation be made. Let the Government explain to it.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నిన్నటి రోజున ప్రస్తావన చేయడం జరిగింది. ఆ తరువాత సభను మనం ఎడ్జర్న్ చేసుకోవలసిన అగత్యం కూడా ఏర్పడింది. ఆ తరువాత పెద్దలందరూ మాట్లాడుకొని ప్రోపర్ నోటీసు ఇచ్చిన తరువాత అవసరమైతే ప్రస్తావన చేయవచ్చు అన్నారు. నేను తమద్వారా సభకు మనవి చేస్తున్నాను. నిన్న విషయాలు ప్రస్తావన చేయడం జరిగింది. ఈవేళ నోటీసు ఇచ్చామని అన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈవేళ కాదు. నిన్నే ఇచ్చారు.

శ్రీ కె. రోశయ్య:- నిన్నే ఇచ్చి ఉంటారు. నాకు దానిలో డిస్‌ప్యూట్ లేదు. నోటీసు తమకు వచ్చిన తరువాత మళ్ళీ ఆ విషయాన్ని వారు ప్రస్తావనచేసి మళ్ళీ టైం అయ్యేకన్నా ముందు నేను సబ్‌మిట్ చేసేది Hon'ble Member is here. He has heard what all he said yesterday. ఆయన ఏమైనా చెబుతారేమో అడిగి ఆయన దగ్గరనుంచి స్టేట్‌మెంట్ చేయిస్తే లేదు. ఆయన నేను వింటాను అని అంటే ఆయన దగ్గర నుంచి మళ్ళీ రిపిటిషను అవుతుంది. I am submitting it to the Hon'ble Chair.

Sri K. Vidyadhara Rao:- Let the Member make a total allegation first, since he Member is also here. Later he can explain to it and there ends the matter.

(Interruptions)

చెప్పనీయండి. విషయం చెప్పనీయకుండా చెప్పారని ఊహించుకుంటే ఎలాగ? నిన్న ఏమీ చెప్పలేదు. ఈవేళ విషయాలన్నీ పూర్తిగా చెప్పనీయండి. మంత్రిగారిని విషయాలన్నీ తెలుసుకోనీయండి. వారు సభలోనే ఉన్నారు కదా, వారు చెబుతారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు గౌరవసభ్యులు ఒక అంశాన్ని లేవనెత్తాలంటే నిన్న జరిగిన విషయాన్ని దృష్టిలో ఉంచుకున్నా వారు ఒక నోటీసు ఇచ్చామని చెప్పారు. ఆ నోటీసును మీరు పరిశీలన చేయండి. దానిమీద మీరు ఎప్పుడు డేట్ పెడతారో, మీరు ఏమి రూలింగు ఇస్తారో అది చెప్పండి. కాని జీరో అవర్‌లో పర్పస్ ఏమిటంటే

అంశాన్ని లేవనెత్తినప్పుడు They just brought it to your notice. It need not go on for discussion. వారు రెయిజు చేసారు. మీరు ఆ నోటీసు ఏమి చేసారనేది It is totally your privilege to decide. మీరు డిస్పోజ్ చేసిన తరువాత సభాసాంప్రదాయాల ప్రకారం, సభ రూల్సు ప్రకారం We will go to the next item on the Agenda. Before that, as my other friend had put it, the Hon'ble Member against whom a specific allegation has been made which has also come in the Press, let him give his explanation. Let us hear him.....

(Interruptions)

Afterwards, if you feel appropriate that a discussion should take place, according to the Rules, we will go on. There is nothing wrong in it. Let him give his explanation.

I think, this will be accepted by one and all.

(Interruptions)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నేను ఎలిగేషను చెప్పిన తరువాత మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, గౌరవనీయ శాసనసభా వ్యవహారాల మంత్రిగారు అన్నట్లు సభ్యులు ఉన్నారు, చెప్పాలి, నేను కాదనడం లేదు. కాని విషయం పూర్తిగా చెప్పనీయండి. Let him make all allegations. Let him place the facts. Let him provide all the documentary evidence before you. Without knowing the facts, how can we go further? Let the Member make all the allegations and produce all the documentary evidence here. Let the total allegations be made by the Member. ఆనాడు వారే కోరారు. మళ్లీ శ్రీరామచంద్రారెడ్డిగారిని పూర్తి చేయనీయండి, 2 నిముషములలో పూర్తి చేస్తారు అని అన్నారు. ఇప్పుడు ఆ 2 రెండు నిముషములలో పూర్తి చేయనీయండి, అప్పుడు అడగండి. మేము ఎక్స్‌ప్లనేషను ఇయ్య వద్దని అడగడం లేదు, ఎక్స్‌ప్లనేషను కావాలని అడుగుతున్నాము. తప్పకుండా ఇవ్వాలి. అందరికీ ఒకేరకమైన చట్టం ఉండాలి కనుక Let him make the total allegations.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టరుగారు చెప్పారు కదా. I have not taken any decision.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శ్రీ మాధవరెడ్డిగారూ, మీరు ఆగండి. శ్రీ విద్యాధర రావుగారూ చెప్పారు. ఈ మాటర్ నిన్న రెయిజు చేస్తే జీరో అవర్‌లో కాదు, రెగ్యులర్ నోటీసు ఇమ్మని అన్నాము. నోటీసు ఇచ్చారు. దానిని మన రూల్సు ఆఫ్ ప్రొసీజరులో ఉన్నటువంటి

8వ ప్రొవిజను క్రింద మీకు అవకాశం ఇవ్వడం అవసరం. మీరు ఎలిగేషన్స్ ఉన్నాయి. మీ దగ్గర మెటీరియల్ ఉందని అంటున్నారు కనుక మీకు అవకాశం ఇచ్చి, వారు చెప్పే స్టేట్‌మెంటుకు వారికి అవకాశం ఇచ్చి, ఇంకా అవసరం అనుకుంటే ఇంకా ఫర్దర్ మెంబర్స్ పార్టిసిపేట్ చేయడానికి అవకాశం ఇవ్వడం అది ప్రొపర్. అట్లాగ కాకుండా జీరో అవర్‌లో మీరు ఆదరాబాదరాగా రెయిజు చేయడం, వారు ఆదరాబాదరాగా చెప్పడం బాగుండదు. రెగ్యులర్ కోర్సులో We will admit that notice under some provision and give an opportunity. ఫుల్ అపర్చ్యునిటీ ఇచ్చి థరోగా డిస్కస్ చేద్దాము. నిన్న జీరో అవర్‌లో ఏదైతే చెప్పానో It must be a recent occurence and urgent matter. It is neither recent nor urgent. It does not fit-in in Zero hour. నోటీసు ఒక్కటే అనేది కాదు. 281 క్రింద నోటీసు కావాలనేది ఒకటి అని ఆ కారణాలతో నిన్న నేను రిజక్టు చేయడం జరిగింది. రీసెంట్ కాని అర్జంటు కాని దానిని జీరో అవర్‌లో కాకుండా మరొక రకంగా తీసుకొని వచ్చి డిస్కషను చేయవలసిన అవసరం ఉంటుంది. కనుక మరొక రకంగా దీనిని తీసుకొని వచ్చి డిస్కస్ చేసేఅవసరం ఉందని నేను ఫీల్ అవుతున్నాను. It is neither recent nor urgent matter. అని నిన్ననే చెప్పాను. 281 ఈవేళ మీరు కంప్లయి చేయాలి. 281 కంప్లయి చేయలేదు. కాని It is not a recent occurence or it is not an urgent matter. ఇది పబ్లిక్ ఇంపార్టెన్సు ఉన్న ఇస్యూ కనుక We will give a regular opportunity for an irregular matter in Zero Hour. Please consider this.

శ్రీ కె. సుబ్బారెడ్డి(కోయిలకుంట్ల):- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సుబ్బారెడ్డిగారూ, మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పండి.

శ్రీ కె. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు తమకు నోటీసు ఇచ్చారు కదా.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి:- ఏ రూల్ క్రిందో చెప్పండి.

Sri K. Subba Reddy:- Sir, under Rule 181, when an allegation is made against a Minister, no Notice is necessary; only intimation is enough.

I will read our Rule 281.

"281. No allegation of a defamator or incriminating nature shall be made by a member against any person unless the Member has given intimation to the Speaker and also to the Minister concerned."

So, my submission is, only intimation is enough, and Notice is not necessary. రూల్ 281 చదవండి, సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను చెప్పేదానికి ఏమి చెప్పారు? This is not of recent occurance.

Sri K. Subba Reddy:- He can make allegation. You please allow him to speak. Speaker need not prohibit any Member.

Mr. Dy. Speaker:- Mr. Subba Reddy, your point of order is...

Sri D.K. Samarasimha Reddy:- Sir, may I invite your attention to the point, the Hon'ble Member has raised the Point of Order u/r 281. The rule reads like this:

"281 No allegation of a defamatory or incriminating nature shall be made by any member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned;

PROVIDED that the Speaker may at any time prohibit any member from making such allegation if he is of the opinion that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation."

The emphasis is on the proviso, the thumb rule. My submission is no allegation of a defamatory or incriminating nature shall be made unless the Member gives intimation to the Minister concerned.

Now, the allegation has been made against a particular Minister. To the best of my information, the Hon.Member has not served any notice on the Minister. So the ~~point of order~~ does not hold good. Inspite of that we are not shirking. The Minister volunteered to make a statement. He may be allowed to make a statement. He can do so.

(Interruptions)

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ఇక్కడ రెండు అంశాలు ఉన్నాయి· తమరు ఒకటి అడిగారు· ఇది···

Sri K. Subba Reddy:- The entire thing, the Speaker intervenes. The notice is not necessary. Please let him hear. If the Speaker allows he may do it.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ఇక్కడ రెండు విషయాలు ఉన్నాయి· ఒకటి గౌరవ మంత్రిగారు అర్జంటు మేటర్ లేదు అన్నారు· రెండవది, మంత్రిగారు మినిస్టరుకు నోటీసు ఇవ్వలేదు ఎలిగేషన్స్ గురించి అన్నారు·

It is not an allegation but documentary proof which the Minister has taken cognizance of and said in the Press that he has signed. It is an accepted fact. చెప్పవలసింది ఏదో చెప్పనివ్వండి· చెప్పాక అప్పుడు విని చేయండి· We are not stopping the Minister to make a statement. చెప్పనివ్వకుండా మంత్రిగారు· He is not going back. He will make a statement. అంటారు ఏమిటండి? Let the total allegation be made. రెండవది, అర్జన్సీ-ఏమిటని మీరు అడిగారు నిన్న· The Secretary, Legislature has held a Press Conference along with the Minister which is against the rules and procedure of business.

He cannot address a Press Gonference along with the Minister. When House was in session, the Secretary has gone on record. Let the Government reply. This is the urgency of the matter. అది అర్జన్సీ మేటర్. దయచేసి మెంబర్‌కు అవకాశం ఇవ్వండి – ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది. The Hon'ble Minister is also very eager to make a statement. We have given it to you. The Minister has gone to Press. The Minister has not been taken by surprise.

This is not an allegation but fact because, it is supported by documentary evidence. Please give an opportunity to the Member(Sri Madhava Reddy) to make the whole matter clear. Then the Government may respond.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆల్‌రైట్. ఉండండి. ఇంతవరకు సాల్వ్ చెయ్యనివ్వండి. (శ్రీ ఎన్.వి. కృష్ణయ్య లేచి మాట్లాడడానికి ప్రయత్నించడం చూసి) కృష్ణయ్యగారూ.. దయచేసి..

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):– అధ్యక్షా, ఈ అసెంబ్లీలో రోజుకు ఒక సాంప్రదాయమా ఈ అసెంబ్లీకి మేము కొత్తగా వచ్చాము. మేము రోజూ చూస్తున్నది ఏమంటే – మాకు ఈ పుస్తకాలు సప్లయ్ చేశారు. ప్రొసీజర్ గురించి. కాని ఈ ప్రొసీజర్ ప్రకారం ఇటు ట్రెజరీ బెంచెస్ గాని ఇటు అపోజిషన్ బెంచెస్ గాని, ఎవరైనా పాటిస్తున్నారా? వీటిని పాటించడానికి, మీరు స్పీకర్‌గా అక్కడ కూర్చుని, వీరిని ఏ రూపంలో కంట్రోల్ చేస్తున్నారు. నిన్న చంద్రబాబునాయుడిగారి మీద వచ్చినప్పుడు, అదే రెవిన్యూ మినిస్టర్‌గారు ఈ సాంప్రదాయాన్ని ధ్వంసం చేసి, అప్పుడు మాట్లాడినప్పుడు మీరు ఏమి చేశారు; అందువల్ల మీకు రోజుకు ఒక సాంప్రదాయమా? మీరు, స్పీకర్‌గారు, మీరు ఎంతైనా స్ట్రిక్ట్‌గా ఉండవకపోతే ఈ జీరోఅవర్ కాలం, చాలా అమూల్యమైన కాలం, అనేకమైన ముఖ్యమైన విషయాలు మేము తమ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తేసుకురావలసి ఉంది. ఎంతోమంది చాలా నష్ట పడుతున్నారు. కష్ట పడుతున్నారు. బాధలు అనుభవిస్తున్నారు. అందుకని మీరు స్ట్రిక్ట్‌గా రూల్స్ అమలుపరచాలని, అది నేను మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆల్‌రైట్. చంద్రబాబునాయుడిగారి ఇష్యూ వచ్చిన తరువాత – ఆల్ పార్టీ లీడర్స్‌తో స్పీకర్‌గారు ఒక మీటింగు ఏర్పాటుచేసి, ఒక నిర్ణయం తీసుకున్నారు. అలాంటివి నోటీసు లేకుండా రైజ్ చేయకుడదని, ఆల్‌పార్టీస్ కాన్సెంట్‌తో నిర్ణయం తీసుకున్నారు...

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీరు కాపాడండి.. We are waiting for the last 10-15 days.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి..

శ్రీ ఎమ్. నరసింహారెడ్డి:– అధ్యక్షా,...

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నరసింహారెడ్డిగారూ, దయచేసి కూర్చోండి. మాధవరెడ్డి గారూ మీరు కూడా కూర్చోండి. నా అభిప్రాయంలో రెగ్యులర్ కోర్సులో డిస్కస్ చేయడానికి అవకాశం ఉన్న విషయం. ఇది రీసెంట్ అక్కరెన్స్ కాదు, అర్జంట్ నేచర్ కాదు, అని చెప్పి నిన్ననే. This is not a matter of recent occurence. I heard it yesterday itself. I do not change my views today. పోతే, ఏదైనా అన్నిపార్టీలు కలిసి కూర్చుని నిర్ణయం తీసుకున్నాక దానిని పరిగణనలోనికి తీసుకొనకుండా ఉ అవుట్ ఆఫ్ ది వే పోదామంటే - నాకేమీ అభ్యంతరం లేదు. It was my opinion yesterday and I hold the same opinion today.

శ్రీ యం. రఘుమారెడ్డి:- మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకైతే అవుట్ ఆఫ్ ది వే పోయి అవకాశయివ్వమంటారా? వారికైతే రీజనబుల్‌గా ఉన్నా వారికి వద్దు అని అంటారా? ఇది ఎక్కడ న్యాయమండి. జీరో అవర్‌లో మీకు పూర్తి అవకాశం ఇవ్వమంటారా? మంత్రిగారికి స్టేటుమెంటు యిచ్చే రైట్ ఎప్పుడూ ఉంది. స్టేటుమెంటు యిచ్చిన తరువాత మీరు మాట్లాడండి. మంత్రిగారిని స్టేటుమెంటు యివ్వవద్దని అంటే ఎట్లాగు? This is not a regular feature - the zero hour.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రఘుమారెడ్డిగారూ ముందు మంత్రిగారిని స్టేటుమెంటు యివ్వనివ్వండి. వారు స్టేటుమెంటు యిచ్చిన తరువాత ఎలిగేషను చెప్పవచ్చు. మరల రిప్లయి యిస్తారు. రెగ్యులరు కోర్సులో డిస్కషన్‌కు ఎలా చేస్తారు. కాని జీరో అవర్‌లో ఆ విధంగా యివ్వడానికి వీలు లేదు. అవుట్ ఆఫ్ ది వే యివ్వడానికి వీలు లేదు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- తమరు ప్రశాంతంగా ఉంటే మాటరు ఎండ్ అయిపోయేది. తమరు మా దృష్టికి రావాలి. దురదృష్టవశాత్తూ మరల వచ్చినది. ఏదో రకంగా ఎండ్ అయ్యేది. ఒకరికి ఒక సూత్రము. మరొకరికి యింకో సూత్రము కాదు. ఇప్పుడు అంతా బహిరంగ రహస్యమే. మంత్రిగారిని ఆన్సరుచేయమనడంలో అర్థం లేదు. శూన్యములో చెబుతారా? గతములో రామచంద్రారెడ్డిగారిని చెప్పనివ్వాలంటే చెప్పనిచ్చాము. తిరిగి హౌస్ మీట్ అయ్యాక కూడా రెండవసారి చెప్పనివ్వాలంటే చెప్పనిచ్చాము. ఆయన చెప్పిన తరువాతనే వారికి అవకాశం ఇచ్చాము. యిప్పుడు అంతా బహిరంగ రహస్యమే. వారిని ముందు ఎలిగేషన్సు గురించి ఒకటి రెండు మాటలు చెప్పనివ్వండి. వారి ఎలిగేషన్సుకు మినిష్టరుగారు ఆన్సరు చేస్తారు. శ్రీరామచంద్రారెడ్డిగారికి మాట్లాడే అవకాశం కల్పించ డానికి తమరే ఆనాడు కూర్చుని ప్రశాంత వాతావరణం తీసుకుని వచ్చేందుకు చేసిన కృషి మరచిపోలేను. చాలా మంచి పని చేశారు. రామచంద్రారెడ్డిగారికి అవకాశం యిచ్చారు. ముందు వారిని మాట్లాడనివ్వండి. అక్కడితో ఎండ్ అయిపోతుంది.

శ్రీ కె. రోశయ్య:- వారు చెప్పిన సలహా విషయంలో మాకేమీ అభ్యంతరం లేదు. యిదే పద్ధతిగా జీరో అవర్‌లో ఏదైనా యిదే టైప్ ఆఫ్ మాటరు వస్తే మాట్లాడడానికి అవకాశం వుంటుందనేది మన నిర్ణయం అయితే మాట్లాడుకుందాము. వారిని మాట్లాడ మనండి. ఈ పద్ధతి ఈ ఒక్కరోజే కాదు. నోటీసు యిచ్చిన తరువాత ఈ పద్ధతిలో మాట్లాడే పద్ధతి పెట్టండి రోజూ. బాగుంటుంది. We dont have any objection. We welcome it.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- గౌరవనీయులైన మంత్రిగారు చెప్పిన సూచనతో ఏకీభవిస్తున్నాను. మరల బి.ఎ.సి.లోకూర్చుని నిర్ణయం చేద్దాము.

శ్రీ కె. రోశయ్య:- బి.ఎ.సి. మరల కూర్చోవడం ఎందుకు. రోజూ ఈ రకమైన పద్ధతి అవలంభించుదాము. మాకేమీ అభ్యంతరం లేదు. మనం జీరో అవర్‌లో రోజూ యిట్లాంటి నోటీసు వచ్చిందా లేదా అనే విషయంలో టాప్ ప్రియారిటీ యిచ్చి చూచిన తరువాతనే మనం వేరే పోదాము.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను ఏకీభవిస్తున్నాను. నోటీసు వచ్చినప్పుడు కన్‌సర్న్‌డ్ మెంబరుకు పాన్ ఆన్‌చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో యిట్లాంటివి చాలా యిబ్బందికరంగా పరిగణిస్తుంది. అందువల్లనే నేను అందరికి కూడా అపీల్ చేశాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- శాస్త్రప్రకారంగా న్యాయ కోవిదులు చెప్పనవసరం లేదు. మంత్రిగారు పద్మనాభంగారు ఏమి చెబుతారో మన అందరికి తెలుసు. తెలిసి ఉండి కూడా - సమయాన్ని వృధా చేయడంలో ఎవరు కారకులు. అయిదు నిముషాలలో అయిపోయేది 15 నిముషాలైనా అయితే The House is going to prevent the Minister. I am not accusing the Minister. Let the Member (Sri Madhava Reddy) for a few minutes, then we can go to other business.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సమయం వృధా అవుతున్నదనే బాధ నాకూ ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- యిప్పుడే కృష్ణయ్యగారు చెప్పారు. దానిని ప్రెసిడెంట్ చేయండి. వారికి ఒక నిముషం ఎలో చేయండి. యింకా ఎక్కువగా మాట్లాడితే కట్ చేయండి. ఎక్కువగా మాట్లాడితే రికార్డ్సులోకి పోకుండా మీరు చేయవచ్చు. వారిని ఎక్స్‌ప్రెస్ చేయనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మన చాంబరులో కూర్చుని....

శ్రీ కె. రోశయ్య:- మావైపు నుంచి అయితే మాకేమీ అభ్యంతరం లేదు. విద్యాసాగర రావుగారు చెప్పినట్లు అనుమతి యివ్వండి మాట్లాడడానికి. రిప్లయి యిస్తారు. రేపు నోటీసు వస్తే - జీరోఅవర్‌లో అంతా ప్రక్కకుపెట్టి నోటీసు వచ్చిందా లేదా అని చెక్ చేసుకుని తరువాతనే బిజినెస్ టేక్అప్ చేద్దాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ ప్రొసీజరు మార్చుకుందామని అనుకున్నాము. మార్చుకోకపోతే అదే పరిస్థితి వస్తుంది.

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, ఒక బాధ్యత గల మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం ప్రభుత్వాన్ని మోసము చేసి పెన్షను చేసుకోవడానికి గత నెల 12వ తేదీన ఒక డిక్లరేషను యివ్వడం జరిగింది· అదేమిటంటే·

"I, M. Padmanabham, aged 38 years of Village Kirlampudi, Pattipadu Mandal, East Godavari District, do hereby declare that my annual income from all sources is Rs. 5,600/- only."

అదేవిధంగా మంత్రిగారు ప్రజలను మోసము చేయడానికి ప్రజల దగ్గర తాను నిజాయితీ పరుడని చెప్పుకోవడానికి గత నెలలో – డిక్లరేషను 12వ తేదీన యిచ్చారు· 13వ తేదీన ఆస్తులు వివరాలు యివ్వడం జరిగింది· అందులో చరాస్తులు, 1· రెండు కార్లు, స్థిరాస్తులు శ్రీ పద్మనాభ బ్రిక్ ట్రైల్స్ వర్క్స్·

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నన్ను మాట్లాడనివ్వడం లేదు· 2· కిర్లంపూడిలో పద్మనాభ పిక్చరు పేలెస్· 3· వీరరాఘవ రైస్ మిల్· 4· కాకినాడలో పత్మనాభ టాకీసు· 5· కిర్లంపూడిలోఒక యిల్లు· 6· కిర్లంపూడి ఇంద్రపాలెంలో 630 గజాల యిండ్ల స్థలము· 7·8 ఎకరాలు 25 కుంట్ల వ్యవసాయ భూమి· అదేకాకుండా వీటితో పాటుగా చరాస్థిలో తమ సోదరికి సమాన వాటా ఉందని శ్రీ పద్మనాభం తెలిపారు· అప్పులు విషయంలో ప్రభుత్వానికి చెల్లించ వలసిన 13 లక్షల రూపాయలు పన్నులు, రెండవ వైపు ప్రయివేటు వ్యక్తుల నుంచి ఆరు లక్షల రూపాయలు అప్పు ఉన్నదని అన్నారు· కేబినెట్‌లో మంత్రిగా ఉంటూ ఆయన స్వార్థం కోసము పెన్షను తీసుకోవడానికి ఒక డిక్లరేషను, నిజాయితీపరుడని పేరు తెచ్చు కోవడానికి డిక్లేరుచేసిన సందర్భములో ప్రభుత్వాన్ని మోసముచేశారు కాబట్టి వారిని మంత్రిపదవి నుంచి తప్పించాలని కోరుతున్నాను· ముఖ్యమంత్రిగారిని వారిని డిస్మిస్ చేయాలని కోరుతున్నాను· నిన్న ప్రెస్ కాన్ఫరెన్సులో వారు చెప్పడం జరిగింది· తాను ఏదో చూడకుండా సంతకం పెట్టానని· అది క్లియరుగా పెన్షను కోసము ఉద్దేశించబడిన ఫారము· అదేకాకుండా ఆరువేల రూపాయలు పరిమితి ఉంటే ఆ పరిమితి నాకు తెలియదు అని అన్నారు· వారు ఆరువేల రూపాయల పరిమితి అనే విషయం తెలియకుండా మంత్రి ఎట్లాగు చేశారు· అట్లాంటి బాధ్యత కలిగిన మంత్రి డిక్లరేషను యిచ్చి ప్రభుత్వాన్ని మోసముచేసే విధంగా ఉన్నదని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను· బాధ్యత కలిగిన సెక్రటరీగారు కూడా మంత్రిగారు ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టిన సందర్భంలో, బాధ్యత కలిగిన సెక్రటరీ అక్కడకు వెళ్లడం జరిగింది· 12వ తేదీనాడు చేసిన మోసము డిక్లరేషను మీద 13వ తేదీన మంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చినారు· 12వ తేదీన డిక్లరేషను యిచ్చినా యింతవరకు ఏమీ చర్యలు తీసుకోకుండా బాధ్యత కలిగిన సెక్రటరీ ఎవరి పర్మిషను లేకుండా ప్రెస్ కాన్ఫరెన్సులో పాల్గొనడానికి – నిజంగా చెప్పాలంటే అనుచితమైన విషయం అని భావిస్తున్నాను· సెక్రటరీగారి మీద యాక్షను తీసుకోవాలని కోరుతున్నాను·అదేవిధంగా 11 సెక్రటరీగారిమీద యాక్షన్ తీసుకోవలెనని కోరుతున్నాను· వ్రాతమూలకంగా ఇప్పటివరకు ఉ పద్మనాభంగారు ఎలాటి విత్‌డ్రా చేసుకోడానికి లెటరు ఇవ్వలేదు· అయినప్పటికి సెక్రటరీగారు ఏదో స్టేట్‌మెంట్ ఇచ్చారు· వారిమీద యాక్షన్ తీసుకోవలెను· నిన్న మేము నోటీసు ఇచ్చిన సందర్భంలో కావలెనని సెక్రటరీగారితో ఇదే స్టేట్‌మెంట్ ఇప్పించడం జరిగింది· కాబట్టి, మీరు వారి నీతి, నిజాయితీ నిరూపించుకోవలెనంటే, వారు మంత్రిపదవికి రాజీనామా చేయాలి· సెక్రటరీగారిమీద తగు చర్యలు తీసుకోవలెనని కోరుతున్నాను·

Mr. Deputy Speaker:- So far as the Secretary is concerned. నేనే వారు క్లారిఫయి చేయాలా అని అడిగితే వున్న ఫ్యాక్ట్సుని క్లారిఫయి చేయమని, ఏమీ ఇబ్బంది లేదని అన్నాను. సెక్రటరీగారికి చెప్పాను. I gave that permission. I have given all the particulars to the Secretary, just clarifying the facts relating to the records. That is all. ఆయన .....

(ఇంటరప్షన్స్)

మంత్రిగారు మాట్లాడుతారు చెప్పనివ్వండి.

(ఇంటరప్షన్స్)

విద్యాధరరావుగారు మీకు అనుమానముంటే చివర పర్మిషన్ ఇస్తాను. వారిని ఇపుడు మాట్లాడనివ్వండి.

Sri K. Vidyadhara Rao:- Sir, as the Opposition leader I have got every right to seek clarification.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- ఇపుడు సూచన ఏమి చేశారు అంటే, వారు మాట్లాడిన తరువాత వారికి పర్మిషన్ ఇస్తానని అన్నారు ఆ ఒప్పందం ప్రకారం మంత్రిగారిని స్టేట్‌మెంట్ చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎం. పద్మనాభం:- అధ్యక్షా, నేను పెన్షన్‌కి అప్లయి చేసిన మాట వాస్తవమే. నిన్న కూడా చెప్పాను. సీలింగ్ వున్న విషయం నాకు తెలియదు.

(ఇంటరప్షన్స్)

(Loud noises - shame, shame from T.D.P. Benches).

శ్రీ కె. రోశయ్య:- బయట అన్ని మాటలు చెబుతారు. లోపలకు వచ్చి అన్ని వేదాంతాలు చెబుతారు. ఇది ఎక్కడి పద్ధతండి? ఇందాకా ఏమన్నారంటే మీరు మాట్లాడే టప్పుడు మేము అడ్డురామని అన్నారు. ఇపుడు మంత్రిగారు మాట్లాడుతూ ఉంటే షేమ్, షేమ్ అని అంటూ ఇదేమిటండీ? ఇదేమి పద్ధతి? ఇది పద్ధతేనా?

శ్రీ ఎం. పద్మనాభం:- సీలింగ్ వున్న విషయం నాకు తెలియదు. నేను పెన్షన్‌కు అప్లయి చేశాను. పదిరోజుల క్రితమే సెక్రటరీగారి దగ్గరకు నేను స్వయంగా వెళ్ళి, సెక్రటరీగారు 6 వేల రూపాయల ఆదాయం లోపల వున్నవారు ఎలిజిబుల్ అని అన్నారు. దానికి పైన ఆదాయం వున్నవారికి లేదని అంటున్నారు. నిజమేనా అని అడిగితే వారు నిజమేనని అన్నారు. అప్పుడు, నేను పెన్షన్ తీసుకోడానికి ఎలిజిబిలిటీ లేదు, 6 వేలకు పైన ఆదాయం వున్న వ్యక్తిని నేను, అందువల్ల నాది క్లోజ్ చేయమని ఆ రోజు అడగడం జరిగింది. లెటరు ఇవ్వాలా అంటే లెటరు అవసరం లేదు. మీ మాటగా నేను ఫయిల్ క్లోజ్ చేస్తాను అని సెక్రటరీగారు చెప్పడం జరిగింది. అందువల్ల 10 - 20 నిముషాలు సభను వాయిదా వేసి, ప్రతిపక్ష నాయకులతో తమరి రూములో సమావేశమును ఏర్పాటు చేసి, సెక్రటరీగారిని పిలిపించి అడగండి. నేను చెప్పిన మాటలు నిజమా? అబద్ధమా? తెలుసుకోండి.

(ఇంటరప్షన్స్)

తెలుసుకొని, నేను తప్పు చేసినట్లు తమరూ, ప్రతిపక్ష నాయకులు భావిస్తే, మంత్రి పదవికే కాకుండా, ఎం.ఎల్.ఎ. పదవికి రాజకీయాల నుండి కూడా తప్పుకొనడానికి సిద్ధంగా వున్నానని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

నేనొక రూపాయి కూడా డ్రా చేయలేదు. గతములో మార్చి 28న నేను రాజీనామా చేసిన తరువాత, ఏప్రిల్ 19న నా రాజీనామాను ఆమోదించారు. ఆ 19 రోజులు కూడా నాకు జీతానికి ఎలిజిబిలిటీ వున్నప్పటికీ, నేను పుచ్చుకోలేదు. కారణం ఆ 19 రోజులు నేను పని చేయలేదు. కాబట్టి తీసుకోవడం న్యాయం కాదని ఆ రోజు మానివేశాను.

రెండవది, నేను ఇంటికి వెళ్ళిపోతూ, ట్రెయిన్ టికెట్టుకు ఎలిజిబిలిటీ వున్నప్పటికీ, రు. 950 లు ఆ రోజు నా గన్‌మేన్‌తో రిటర్న్ చేసిన సందర్భాన్ని కూడా తమరికి గుర్తు చేస్తున్నాను. సెక్రటరీగారితో నేను అన్నమాట నిజమా, కాదా? అడగండి. నేను చెప్పింది అబద్ధమైతే చెప్పండి. నేను ఏ కోర్టుకు ఎపీలుకు పోను. నేను అన్నది అబద్ధమయితే, శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకొనడానికి సిద్ధంగా ఉన్నాను. మీ తీర్పును శిరసావహిస్తాను. రెండవది అదేవిధంగా తప్పుడు పనులు చేసేవాడినయితే, కోట్లాది రూపాయలు సంపాదించి వుండేవాడిని. 1978లో నేను రాజకీయాల్లోకి వచ్చాను. మా తండ్రి నీతి నిజాయితీగా బ్రతకమని తీర్పు చెప్పారు. నేను ప్రజలకోసము – నేను మా కుంటుంబ గౌరవాన్ని కాపాడడం కోసము, ఈ రోజు నీతికి కట్టుబడి వున్నాము. ఏదయినా తప్పుంటే చెప్పండి., రాజకీయాలనుండి విరమించుకొనుటకు సిద్ధంగా ఉన్నాను. కనుక పది నిముషాలు సభను వాయిదావేసి, సెక్రటరీగారిని పిలిపించి, నేను చెప్పినమాట నిజమా, కాదా తెలుసుకోండి. నేను సంతకం పెట్టినమాట వాస్తవమే. నేను ఫారాలను పూర్తి చేయలేదు. మీరు ఏ తీర్పు ఇస్తే, ఈ తీర్పుకు కట్టుబడి వుంటానని మనవి చేస్తున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- Sir, with the explanation given by the Hon'ble Minister, there shall be no debate over it. We will go to the next business. Sir, I am invoking Rule 284. Under Rule 284.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను పెన్షన్ పుచ్చుకోవడం లేదు. నా పేపర్సును డ్రాప్ చేయమని మంత్రిగారు చెప్పిన విషయంలో ఎవరికయినా ప్రతిపక్ష సభ్యులకు అనుమానముంటే, సెక్రటరీగారితో వెరిఫయి చేసుకోవలెనని అన్నారు. సెక్రటరీగారి దగ్గరకు వచ్చి తెలుసుకోవచ్చు.

శ్రీ ఎ. పద్మనాభం:- తమరు తమ ఛాంబరులో అపోజిషన్ నాయకులతో సమావేశమును ఏర్పాటుచేసి, సెక్రటరీగారిని పిలిపించి, తమరు తెలుసుకోండి. వారికే వదలి పెట్టడం భావ్యం కాదు. పది నిముషాలు కావాలంటే సభను వాయిదా వేసి, తెలుసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతిపక్ష నాయకులు అవసరం ఉందని అనుకుంటే, సెక్రటరీగారు ఇదివరకే ప్రెస్‌కు క్లారిఫయి చేశారు. దానికి నేను అనుమతి ఇచ్చాను. అది అక్కర లేదని అంటే క్లోజ్ చేద్దాం.

Sri D.K. Samarasimha Reddy:- Sir, with the explanation given by the Hon'ble Minister, there shall be no debate over it. We will go to the next business. Sir, I am invoking Rule 284. Under Rule 284.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను పెన్షన్ పుచ్చుకోవడం లేదు, నా పేపర్సును డ్రాప్ చేయమని మంత్రిగారు చెప్పిన విషయంలో ఎవరికయినా ప్రతిపక్ష సభ్యులకు అనుమాన ముంటే, సెక్రటరీగారితో వెరిఫయి చేసుకోవలెనని అన్నారు. సెక్రటరీగారి దగ్గరకు వచ్చి తెలుసుకోవచ్చు.

శ్రీ ఎం. పద్మనాభం:- తమరు తమ ఛాంబరులో అపోజిషన్ నాయకులతో సమావేశ మును ఏర్పాటుచేసి, సెక్రటరీగారిని పిలిపించి, తమరు తెలుసుకోండి. వారికే వదలి పెట్టడం భావ్యం కాదు. పది నిముషాలు కావాలంటే సభను వాయిదా వేసి, తెలుసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతిపక్ష నాయకులు అవసరం ఉందని అనుకుంటే - సెక్రటరీగారు ఇదివరకే ప్రెస్‌కు క్లారిఫయి చేశారు. దానికి నేను అనుమతి ఇచ్చాను. అది అక్కరలేదని అంటే క్లోజ్ చేద్దాం.

Sri K. Vidyadhara Rao:- Sir, this is not a policy matter. It is a matter which you cannot say that it should not be discussed here.

Sri D.K. Samarasimha Reddy:- Sir, for your kind consideration, under Rule 284, "A Member may with the permission of the Speaker make a personal explanation although there is no question before the House but in this case no debatable matter may be brought foward and no debate shall arise."

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విఠల్‌రెడ్డిగారూ చెప్పండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, చర్చ సమస్య లేదు. వారు స్టేటుమెంటు ఇచ్చారు. మళ్లీ మీరు ప్రతిపక్ష నాయకులను "మీరు ఎంక్వయిరీ చేయండి" కూర్చోమని అన్నారు. అది కూడ అవసరం లేదు. వారు అసలు డబ్బులు పుచ్చుకోలేదు. సమస్య లేదు. కాబట్టి మీరు దీనిని డ్రాప్ చేయవలసిందిగా నా కోరిక.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ, మీకు ఏమైనా అనుమానం వుంటే సెక్రటరీగారితో ఛాంబరులో కూర్చుని, అపోజిషన్ లీడర్సు, తెలుసుకోండి.

Sri D.K. Samarasimha Reddy:- Sir, may I appeal to the Hon'ble Dy. Speaker - let us go to the next business.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు అనుమానం ఉంటే వెరిఫై చేసుకుందాము. No debate or discussion on this.

Sri K. Vidyadhara Rao:- Please listen sir, this is not a policy statement. This is an allegation.

Mr. Deputy Speaker:- Again you are provoking and you are unnecessary wasting the time of the House. Complete reply is given. Everything is made crystal clear. No further discussion is needed. You are wasting the time of the House.

Sri K. Vidyadhara Rao:- Sir, let there be 101 demands. When there is a specific allegation..

mr. Deputy Speaker:- Specific reply is given.

Sri K. Vidyadhara Rao:- Sir, once a reply is given, is it not debatable?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు ఆ రెండు పేపర్లు చూసిన తరువాత చెప్పారు కదా·

శ్రీ కె· విద్యాధరరావు:- రెండు పేపర్లు చూసే క్వశ్చన్ లేదు సర్· వారు ఏదో చెబుతారు, వారిని చెప్పనివ్వండి· వారు చెప్పిన తరువాత మేము మాట్లాడుతాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏదో మాట్లాడం అంటే ఇష్టము వచ్చినట్లు చెప్పడమా· ఇక దీనిమీద డిబేట్ కుదరదు· Rules do not permit him to say something. I request Mr. P. Ashok Gajapathi Raju to please sit down. Rules do not permit you to say anything in this regard.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, one submission please.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అశోకగజపతి రాజుగారు, మీరు కూర్చోండి· ప్రతిపక్ష నాయకులు అందరు కూడ చెప్పారు· ఇక సెక్రటరీగారితో వెరిఫై చేయవలసిన అవసరం లేదు· I am closing the matter. The allegations are disproved and the Minister has established his honesty.

శ్రీ కె· విద్యాధరరావు:- ఈ విధంగా చేయకూడదు సర్· ఇక్కడ రెండు విషయాలు· వినండి సర్· ఈ విధంగా బుల్‌డోజ్ చేయడానికి వీలులేదు· ఆ రోజున చంద్రబాబునాయుడు విషయంలో చెప్పారు·

Mr. Deputy Speaker:- Mr. Vidyadhara Rao, I am once again telling you - there is no question of further discussion on this. The matter is closed once for all. Please co-operate. Let us not waste time. Let us go to other business of the House.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈ సమస్యని ఇంతటితో వాయిదా వేయడం మంచిదని మా విజ్ఞప్తి· ఆపుచేయండి·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి వారి సలహా అయినా వినండి. గజపతిరాజుగారు దయచేసి వెంకటేశ్వరరావుగారి మాట అయినా వినండి. విద్యాధరరావుగారూ, మిత్రపక్షాల నాయకుల సలహాలను అయినా పాటించండి.

శ్రీ కె. విద్యాధరరావు:- వాళ్ళ పాలసీ వాళ్ళది, మా పార్టీ పాలసీ మాది.

Sri D.K. Samarasimha Reddy:- Sir, once the Hon'ble Speaker gives the Ruling, it is binding on everybody here. Nobody has a right to question the Hon'ble Speaker's ruling here.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, కొన్ని క్లారిఫికేషన్సు కావాలి. అధ్యక్షా, తమరు ఇచ్చిన రూలింగులో కొన్ని క్లారిఫికేషన్సు కావాలి. నాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్, విద్యాధరరావుగారూ కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మా పార్టీ అభిప్రాయాలు చెప్పే కూర్చోవాలి. తాము చెప్పినప్పుడు కూర్చోడానికి రాలేదు ఇక్కడికి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, నా పాయింట్ ఆఫ్ ఆర్డరు నేను చెబుతున్నాను. గౌరవసభ్యులు కూర్చోవాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- సంతకము పెట్టానని ఆయన ఒప్పుకున్నారు.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):- విఠల్‌రెడ్డిగారికి ఛాన్సు ఇచ్చారు కదా ఒకసారి విద్యాధరరావుగారికి మైకు ఇవ్వండి, డిస్కషన్ కాదు. సబ్‌మిషన్ అంటున్నాడు.

(TDP Hon.Members were on their legs and shouting)

Mr. Deputy Speaker:- This is not the way they have to behave please. I request the T.D.P. Members to resume their seats.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, నా పాయింట్ ఆఫ్ ఆర్డరు మీరు వినండి. తరువాత వారికి అవకాశం ఇవ్వండి. ఇది 298 ప్రకారం గౌరవ ప్రతిపక్ష సభ్యులు అందరూ ఇచ్చిన సూచనప్రకారం గౌరవసభ్యులకు మీరు అవకాశం ఇచ్చారు. గౌరవ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. రూలు 298 ప్రకారం మినిష్టరుగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దానిమీద ఫర్‌దర్ డిస్కషన్ లేదు.

శ్రీ డి. శివరామరాజు:- విఠల్‌రెడ్డిగారికి ఇచ్చారు. మాకెందుకు ఇవ్వరు అవకాశం.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారు, దీనిమీద డిస్కషన్ లేదు. అది కాకుండా ఏమి చెబుతారో చెప్పండి. That matter is closed once for all.

Sri K. Vidyadhara Rao:- Sir, how can you close the matter once for all? You cannot take a stand Sir. తమరే అన్నీ చెప్పిస్తే, ఇక మేము ఎందుకు సర్· తమరే అన్నీ మాట్లాడండి· ఉపన్యాసం ఇవ్వండి సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ ఇష్టము వచ్చిన ఉపన్యాసము మీరు ఇవ్వడానికి కాదండి· రూలు ప్రకారం - Yes, I have closed. I have closed justly and properly. Rightly, justly and properly I have closed it. I have closed it.

Sri K. Vidyadhara Rao:- Sir, we have here to make our opinion and observations of the political parties. Sir, you cannot restrain us.

Mr. Deputy Speaker:- I have given more opportunities to you time and again.

Sri K. Vidyadhara Rao:- No Sir, you have not given us.

Mr. Deputy Speaker:- You have abusing and misusing the opportunities given to you.

Sri K. Vidyadhara Rao:- Sir, nobody is abusing anyone. When the Opposition Party is being overlooked, we are fighting for our right.

Mr. Deputy Speaker:- More than anybody you have been enjoying here.

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- మీరు ఆ సబ్జెక్టు క్లోజు చేసినట్లుగా రూలింగు ఇచ్చినారు· రూలింగు ఇచ్చిన ప్రకారం అడగడానికి వారికి ఏమీ హక్కు లేదు·

(Interruptions)

(Bell).

Sri K. Vidyadhara Rao:- How did you give the mike? Can he dictate the house? వారి జాగీరా సర్ ఈ హౌసు?

Sri D.K. Samarasimha Reddy:- Sir, I would appeal to him that this type of loud voice will not do anything here. This type of things will not work here. I am telling the Hon'ble Members (through you Sir), let us conduct the business as per Rules. The Hon'ble Speaker has given a Ruling. Sir, you have given a ruling and that must be respected by one and all. Nobody can question the Ruling of the Hon'ble Speaker.

(Interruptions and Loud Noices by T.D.P. Hon. Membrs Uproar in the House

(Bell)

Sir, is this the culture Sir? If so many persons are standing while I am making my submission. That is not proper way. That is not the proper way Sir. I would appeal with the Hon'ble Deputy Speaker, let us proceed with the next business.

(There was again uproar in the House. Many Opposition Hon. Members were on their legs).

శ్రీ కె. విద్యాధరరావు:- నీతులు చెబుతారు. నీతులు చెబుతారు, నీతులు చెబుతారండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ....

(ఇంటరప్షన్స్)

శివరామరాజుగారు మీ ఇష్టము వచ్చినట్లు రెటిల్ వేయడానికి స్థలము కాదు. ఆ గెస్టికుక్ష లేషన్స్ ఏమిటండి? ఇది దానికి స్థలము కాదు. ఇక్కడ కొంత డీసెన్సీ, డిగ్నిటీ, డికొరమ్ పాటించి మాట్లాడాలి. మీ పద్ధతి మార్చుకోరేమిటి మీరు? పార్లమెంటరీ ఎటికెట్స్ నేర్చుకోండి. విద్యాధరరావుగారూ? I want you to pay attention. So far as that matter, relating to Sri Padmanabham, Minister, I have out of the way, given you to make the allegation and I followed the advice given by you. And the Minister has thoroughly, completely and satisfactorily explained it. The matter is closed there. I have given my Ruling. It cannot be opened again. Please reconcile with that. Unfounded cases of scandals only are disturbing the time; and responsible for wasting time of this House. Important matters are being left over. You are wasting time on unfounded scandals. Therefore please leave the matter there. I appeal to you to co-operate to go to other businss. If you do not want to co-operate, you please go out. I need not suggest that. But you cannot disturb the House like this by remaining in the House. You hae no right to be here and disturb the House. If you want to be here and disturb the House, further action will be followed. Please kindly note it.

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు నాకు అవకాశం ఇచ్చారు. అప్పుడే మళ్ళీ లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టరుగారు లేచి ఇంటరప్టు చేస్తే మేము వ్యాలెటు వేస్తున్నాము అని అంటే ఎట్లా? సరే అధ్యక్షా, ఇక్కడ రెండే రెండు విషయాలు అధ్యక్షా, ఒకటి రూ. 5,600/- అని డిక్లరేషన్ ఇచ్చారు.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I take an objection.

Mr. Deputy Speaker:- That topic is closed. The mike of Mr. K. Vidyadhara Rao is withdrawn. The mike given to him is withdrawn. That topic cannot be re opened. Whenever I give you mike, you are misusing the indulgence given to you. In this way you are confronting to give the mike time and again.

(Sri K. Vidyadhara Rao and other Hon. Members from the Telugu Desam Party were on their legs trying to speak).

Please resume your seats, otherwise I will have to name you. I am observing time and again. You are misuing the indulgence shown to you.

Sri P. Ashoka Gajapathi Raju:- It is a disgrace to the High Office. You are behaving in a disgraceful manner to the High Office.

(Interruptions from the Treasury Benches with shouts of 'No, No')

Mr. Deputy Speaker:- I name Mr. Ashoka Gajapathi Raju for the words uttered by him. I name Mr. Ashoka Gajapathi Raju to leave the House for today.

(All the Members of the Telugu Desam Party were on their legs protesting against the Chair while Sri P. Ashoka Gajapathi Raju was sitting).

Sri D.K. Samarasimha Reddy:- Once you have named him, the Hon. Members must adopt the parliamentary practice.

Mr. Deputy Speaker:- I am naming him.

Sri K. Vidyadhara Rao:- We are not going to be moved by....

Sri D.K. Samarasimha Reddy:- I would appeal to the Dy. Speaker to take recourse to the Rules. Action has to be taken as per the Rules.

(Repeated Interruptions from the Telugu Desam Party Hon. Members).

Sri K. Vidyadhara Rao:- We are not going to be moved by the motivated rulings.

Mr. Deputy Speaker:- You have got to respect the House and the Chair.

(Interruptions from the Hon. Members of the T.D.P.)

You have uttered unparliamentary words in this House (To Sri P. Ashoka Gajapathi Raju). అసలు మీ బెదిరింపులు ఏమిటి?)

(Shouts of 'No, No' from the T.D.P. Hon. Members).

Sri N. Chandrababu Naidu (Kuppam):- No unparliamentary words.

Mr. Deputy Speaker:- You have uttered words derogatory to the dignity of the House. హౌస్ సక్రమంగా నడవాలంటే ఛైర్ నుంచి వచ్చిన ఆర్డర్సును పాటించాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను ఒకదానిమీద క్లారిఫికేషన్ అడగదలచుకున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- మంత్రిగారు సరిగా సమాధానం యిస్తే సరిపోయేది.

Mr. Deputy Speaker:- Mr. Ashoka Gajapathi Raju must leave the House, otherwise further action will be taken against him.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తమరు ఒక సభ్యుని షేమ్ చేశారు. ఆయన అపాలజీ అయినా చెప్పుకోవాలి. లేకపోతే ఆయన అన్నమాటలు విత్‌డ్రా చేసుకోవాలి. ఇక్కడ పాటిస్తున్న సాంప్రదాయం ప్రకారం ఆ సభ్యుడు సభనుంచి వెళ్ళిపోవాలి. He must immediately go out of the House.

(All the Telugu Desam Party Hon.Members were on their legs).

Sri K. Vidyadhara Rao:- All of us are prepared to be named. ఇక్కడ పొలిటికల్ స్టాండు ఏమిటో నాకు చెప్పవలసిన అవసరం లేదు.

(Loud protests from the Treasury Benches).

Mr. Deputy Speaker:- Please resume your seats. I have named Mr. Raju and he has to leave the House.

(Interruptions from the Opposition Benches).

If he does not obey the orders of the Chair, I have to implement it. అట్లా వారు హౌస్ వదలి వెళ్ళకపోతే రూల్సుప్రకారం ఏది చేయాలో అది చేయడం జరుగుతుంది. He must leave the House. He has to respect the House and the Chair. I have suspended him, otherwise I would have taken further unfortunate step.

(Mr. Speaker in the Chair).

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, సభలో యింతవరకూ జరిగినటువంటి విషయాలు తమరు విసే ఉంటారు. అయినా తమ దృష్టికి తెస్తున్నాను. అధ్యక్షా, సభలో ఒక అంశంపై సభ్యుడు లేవనెత్తినపుడు తదుపరి ఎవరు అయితే ఎలిగేషన్ పెట్టారో దానిమీద గౌరవమంత్రిగారు సమాధానం యిచ్చారు. ఇట్లాగ పెర్సనల్ ఎక్స్‌ప్లనేషన్స్ అయిన తరువాత 284 రూలు పాయింటు ఆర్డర్ లేవనెత్తడం దానికి డెప్యూటీ స్పీకరుగారు రిజెక్టు చేయడం జరిగింది. No debate will arise. We will go to the next business.

(Interruptions from the T.D.P. Hon. Members).

Mr. Speaker:- I appeal to you. Let me hear. Let us hear.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తదుపరి ప్రతిపక్ష నాయకులు కూడా ఒప్పుకున్నారు. కాని ప్రతిపక్షంలోనివారు డెప్యూటీ స్పీకరుగారిని అమర్యాదగా ఉన్న పదజాలంతో మాట్లాడడంతో డెప్యూటీ స్పీకరుగారు సభ్యుడిని నేమ్ చేసారు. Now the respect of the House, the dignity of the House and the respect of the Chair are all the stake. The ruling of the Speaker is being violated and defied. Against the Speaker all sorts of allegations are made from the Opposition side, the main opposition side. That lead to the naming of one Member. Even that is being defied. I would appeal to the Hon'ble Speaker to intervene in the matter immediately and see that the ruling of the Speaker is implemented.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the Minister is placing the things not in the right perspective.

Mr. Speaker:- You may put forth your contention.

Sri P. Ashoka Gajapathi Raju:- The question is neither the Membrs of the major opposition, nor the leader was given a chance to talk. While we are not getting mike, the other Opposition Party Members are being given an opportunity. The problem arose out of a simple thing like declaration the Hon. Minister has given for pension stating that his income was Rs. 5,600/-. That is the declaration. He himself has stated in the House that his income is more than that amount.

Sri D.K. Samarasimha Reddy:- Sir, on a point of order.

Mr. Speaker:- Has he given self-explanation or not?

(Interruptions)

Already zero hour is over Rs. 9.30. We have to do business. Let us resolve and find some way out.

Sri P. Ashoka Gajapathi Raju:- You have mentioned that the concerned Member has given an explanation, but his declaration and his explanation have become to different......

Mr. Speaker:- Merits and De-merits do not arise.

Sri P. Ashoka Gajapathi Raju:- There is another dimension to the problem. Yesterday the Secretary of the Legislature...

Mr. Speaker:- I will tell you. I have come at a stage -- In fact I ought not to have come. The Deputy Speaker has given a Ruling. I have straight away to the Assembly from my journey. Suppose he has named you, my personal appeal to you is to express regrets. Let us do business. Without interpretation, what has all happened రిగ్రెట్స్ అంటే సరిపోతుంది· so that we may do the valuable business

(Interruptions)

Sri P. Ashoka Gajapathi Raju:- Allow me to complete. I would not go into the details.

Mr. Speaker:- Are you ready to accept this suggestion or not?

Sri P. Ashoka Gajapathi Raju:- I want to place before you the particular fact. Allow me to place it.

Mr. Speaker:- Leave it there. It led to the naming of a Member, whether it is myself or my colleague. The best solution is to express regrets if anybody is hurt.

Sri P. Ashoka Gajapathi Raju:- My intention is not to hurt anybody.

Mr. Speaker:- Intention is not the criteria. Is it acceptable to your or not?

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, allow me to ....

(Interruptions)

Iam not going into the merits. Allow me to make a submission.

Mr. Speaker:- Please help me to conduct the House. I will suggest to you Mr. Raju, what all has happened has happened. If it is taken as disobeying the Chair or an insult to any Member.....

Sri P. Ashoka Gajapathi Raju:- I have no intention to insult any Member.

Mr. Speaker:- Are you ready to .....

Sri P. Ashoka Gajapathi Raju:- I am ready in a particular way. Allow me to make my submission in my own way.....

Sri D.K. Samarasimha Reddy:- I am on a Point of Order, Sir. Once a Member has been named and still he is being allowed to enter into a discussion.

Mr. Speaker:- If you are interested in doing the business, please cooperate with me. మీరు దయచేసి రిగ్రెట్స్ అంటే ఎక్స్‌ప్రెస్ చేయగలుగుతామండి. ఏదో జరిగి పోయినాది. ఎందుకండీ పట్టుదల. మీకు అంత పట్టుదల ఉంటే వద్దండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, దయచేసి వినండి. మన కార్యక్రమం జరగాలి. మీరు వీరిని పిలిచారు. వీరు మాట్లాడుతున్నారు. వీరు ముగించక ముందే రెవిన్యూ మినిస్టర్‌గారు ఎందుకు లేవాలి? మన కార్యక్రమం ఏ విధంగా జరగాలి? దీనిని వారు పాటించాలి. దయచేసి మీరు మీ కార్యక్రమం నడిపించండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగాయి. ఆయన చెప్పేది కూడా తమరు వినండి.

Mr. Speaker:- You make it short.

Sri P. Ashoka Gajapathi Raju:- I am also willing to express my regrets, but you have got to understand the situation.

Mr. Speaker:- Don't go into the merits.

Sri P. Ashoka Gajapathi Raju:- I am not going into the merits.

Mr. Speaker:- My request to you is, we have to do very important business. I once again repeat my suggestion for your consideration. It is one way out to run the business. Express regrets for what all has happened without going into the details.

Sri P. Ashoka Gajapathi Raju:- I just want to submit to you one thing.

Mr. Speaker:- Many times you have done it in this House without going into the merits.

Sri P. Ashoka Gajapathi Raju:- I have been a legislator for 12 years. I know what is parliamentary and what is

unparliamentary. My own legislative record is for all to see. I have also held office as the Minister in the Government. I never behaved like a jack in the box. The question here is...

Mr. Speaker:- If stringes are attached, the importance of regrets will go.

Sri P. Ashoka Gajapathi Raju:- The question here is, we, in the opposition have been denied to put our words side-ways or edge-ways. This has created the situation, of course, probably out of anger. I did not say anything unparliamentary What all I said to the Deputy Speaker is that he should behave to the levels of that high office. He should not lower the level and the dignity of that high office. If this has hurt the Deputy Speaker or anybody, I am sorry. My intention is not to hurt anybody but to set the record straight.

Mr. Speaker:- I request the Hon. Minister for Legislative Affairs to note this development and move a motion for....

Sri D.K. Samarasimha Reddy:- He was named by the Hon. Deputy Speaker.

Mr. Speaker:- I agree, but in the given circumstances many times we have done like this.

Sri D.K. Samarasimha Reddy:- I did suggest that course to him, but he was hell bent to create some sort of thing on the floor of the House. They were not interested in the business and on the contrary, I am surprised to hear glittering moral codes from him.

Mr. Speaker:- Let us cool down. Let us go to the business.

Sri D.K. Samarasimha Reddy:- Did he say regrets? We did not hear. తమరు విన్నారా? రిగ్రెట్స్ తమరు విన్నారా? మీరు విన్నారంటే మాకు అభ్యంతరం లేదు· మీ స్థానాన్ని అవమానపరిచే విధంగా వారు మాట్లాడారు కాబట్టి మీరు విన్నారు అంటే మాకు అభ్యంతరం లేదు· We will leave it to the Hon. Speaker to decide.

శ్రీ కె· విద్యాధరరావు:- వారు చెప్పడం అయిపోయింది·

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు, వెంకటేశ్వరరావుగారు చెప్పండి ఎవర్నైనా ఒకరు లేచి, వారు అన్నారో లేదో చెప్పండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- మీరు విని ఉంటే మాకు అభ్యంతరం లేదు· తమ స్థానాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడారు· తమరు ఒప్పుకుంటే మాకు అభ్యంతరం లేదు·

(Smt. Vangaveeti Rathnakumari and some other Hon.Member rose waving newspapers to raise a matter under zero hour).

Mr. Speaker:- I request all the Members, tomorrow I will allow one more. ఎజెండా కంప్లీట్ చేయకుంటే మన కర్తవ్యాన్ని నిర్వహించినవారం కాదు. జీరో అవర్ అయిపోయింది. దయచేసి కూర్చోండి.

(Many Hon. Members from the Treasury Benches were on their legs to raise matters in zero hour).

I will only repeat the rule position. I would appeal to you to resume your seats. I have to say something. నేను రేపు ఎలా చేస్తాను. ఈవేళ వద్దండి. రేపు రెండు రెండు ఎలా చేస్తాను.

(Sri K. Vidyadhara Rao interrupted the Speaker and tried to speak)

When the Chair requests the House, your duty is to allow me to complete. I have not completed. That is applicable to everybody here. Your duty is to resume your seats and hear me. నేను చెప్పేది ఉన్నది. దయచేసి కూర్చోండి. ఛెయిర్ చెప్పే దానికి సిద్ధం అయినప్పుడు దయచేసి కూర్చోండి. నేను చెప్పిన తరువాత మిమ్ములను పిలుస్తాను. 9-30కు క్వశ్చన్ అవర్ అవ్వాలి. క్వశ్చన్ అవర్ తరువాత జీరో అవర్. ఇప్పుడు 12-00 అవుతున్నాది. విద్యాధరరావుగారు ఛెయిర్ నుంచి మాట్లాడేటప్పుడు కూడా మీరు ఒక నిముషం, రెండు నిముషాలు, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే ఎట్లా?

(అంతరాయము)

బిజినెస్ నడవాలంటే మీపై ఆధారపడి వుంటుంది. తొమ్మిదిన్నరకు క్వశ్చన్ అవర్ అయిపోయింది. ఒక 'జీరో అవర్' అరగంట మించి వుండకూడదని అనుకొన్నాం. 'జీరో అవర్' మీ చేతులలో ఉంది. 11 గంటల తరువాత ఎజెండా ప్రకారం బిజినెస్ నడవవలసింది- దానిని ప్రక్కకు పెట్టి ఇంకా 'జీరోఅవర్' అంటే అది చెడు సాంప్రదాయం అవుతుంది. మీరు దయచేసి కోఆపరేట్ చేయండి.

(Interruptions)

Mr. Speaker:- Please sit down. You are not bigger than the Chair. You are not supposed to answer me unless I complete. Is it the discipline?

(Interruptions from Treasury Benches)

Mr. Speaker:- Let us do business. I know it is a murder case. Just now, it is told to me that it is a murder matter. I will allow you tomorrow. What is the wrong in it if I will allow you tomorrow?

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- స్పీకర్ సర్, మీరు రూలింగ్ ఇచ్చినదానిని కాదనడం లేదు.

మిస్టర్ స్పీకర్:- నేను రూలింగ్ ఇవ్వలేదు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- మీ ఎడ్వైజ్‌ను మేము కాదనడం లేదు. కాకపోతే ఈరోజు 'జీరోఅవర్' లో ప్రతిపక్ష పార్టీలవారికి ఒక ఛాన్స్ ఇచ్చారు. అలాంటప్పుడు మాకు ఇవ్వకపోతే ఇబ్బంది అవుతుంది.

Mr. Speaker:- Tomorrow, I will give two opportunities to those who have not availed today.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- రేపు రెండు ఇస్తారు కదా?

మిస్టర్ స్పీకర్:- యస్. ఈరోజు ఎవరైతే ఛాన్స్‌ను ఎవెయిల్ చేసుకోలేదో వారికి రేపు రెండు ఛాన్స్‌లు ఇస్తాను.

(ప్రతిపక్ష మరియు అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయము)

మిస్టర్ స్పీకర్:- రేపు అవకాశం ఇస్తాను. కోఆపరేట్ చేయండి. బిజినెస్‌కు పోదాం.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మేము మంత్రిగారిపై ఆరోపణ చేస్తే వారు సరైన సమాధానం ఇవ్వకుండా, ఫైల్స్ చూపిస్తామని కూడా చూపించనందుకు మా పార్టీ తరఫున నిరసన తెలుపుతూ మేము వాకౌట్ చేస్తున్నాం.

(టి.డి.పి.కి చెందిన గౌ.సభ్యులు వాకౌట్ చేశారు).

మిస్టర్ స్పీకర్:- (గౌరవసభ్యులను ఉద్దేశించి) ఇప్పుడు రూల్ 304, రూల్ 74 మేటర్స్ తీసుకొందామా లేక డిమాండ్స్‌పై డిస్కషన్ చేద్దామా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- 304 మేటర్స్ తీసుకొందాము.

Mr. Speaker:- Now, 304. Mr. Mysoora Reddy, about 304 No. 1 we received a letter from various Departments that they seek some more time toget correct information. If you agree, I will postpone this 304 No. 1 regarding 'Misappropriation of amount in Foods Factory, Proddatur, Cuddapah District.' పూర్తి ఇన్‌ఫర్మేషన్ ఇచ్చేందుకు ఇంకా కొంత టైం కావాలని అడిగారు. ఇది ఎల్లుండికి పోస్ట్ చేస్తాను. విఠల్‌రెడ్డిగారు ఒక 304 నోటీసు ఇచ్చారు. పొద్దుటూరుకు సంబంధించిన అంశం చర్చించడానికి మూడురోజులలో ఒక డేట్ ఫిక్స్ చేస్తాను. దీనికి సంబంధించి ఇంకా ఇన్‌ఫర్మేషన్ రావలసివుందని లెటర్ వ్రాయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- సరే.

Mr. Speaker:- Now, let us take up 304 No. 2 to raise the issue regarding 'Lock-up death in Husnabad Police Station.' There are many names. I will call Mr. Jeevan Reddy first. Mr. Jeevan Reddy, be brief and co-operate.

రూల్ 304 క్రింద సభాదృష్టికి తేసుకువచ్చిన విషయము: హుస్నాబాద్ పోలీసు స్టేషనులో లాకప్ మృతిని గూర్చి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషనులో గత నెల 9వ తారీఖున ఉప్పులేటి చంద్రయ్య అనే హరిజన యువకుడిని పోలీసువారు విపరీతంగా కొట్టి హత్యచేయడం జరిగింది. ఇందులోవాస్తవం ఏమిటంటే ఒక స్కైకిల్ దొంగతనం చేశారనే నేరారోపణపై అతనిని 7-3-89న అరెస్టు చేసి ముందుగా ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్‌కు తెచ్చి అక్కడ 24 గంటలకు పైగా అతనిని ఇంటరాగేట్ చేసి, అక్కడ చేసిన ఇంటరాగేషన్ సరిపోదని రెండు పోలీస్ స్టేషన్లపై ఆధిపత్యం వహిస్తున్న మొగిలయ్య అనే పోలీస్ ఇన్స్పెక్టర్ అతనిని ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ నుంచి హుస్నాబాద్ పోలీసు స్టేషనుకు తరలించి అక్కడ కూడా అతనిని 24 గంటలకు పైగా ఇంటరాగేట్ చేయడంలో అతను స్పృహ తప్పడం, స్పృహ తప్పాక అతనిని వదలిపెట్టడం జరిగింది. తరువాత మరుసటి రోజు పోలీస్ లాకప్ సెల్ డోర్ తెరిచేవరకు అతను శవంగా మారిపోవడం జరిగింది. మొగిలయ్య అనే ఇన్స్పెక్టరు అతనిని కొట్టినప్పుడు, ఇంటరాగేట్ చేసినప్పుడు పోలీసు స్టేషనులో బందీలుగా ఉన్న నాగెళ్ల దూర్వాసులు, చంద్రయ్య, బక్కయ్య, కొమరయ్య అనేవారు ప్రత్యక్షంగా చూసి వారు కూడా పోలీసు వారికి రిపోర్టు చేయడం జరిగింది. ఈ సంఘటన జరిగాక దీనిని ఆత్మహత్యా ప్రయత్నంగా చిత్రీకరించేందుకు పోలీసులు ప్రయత్నించారు. దానితో రెచ్చిపోయిన హుస్నాబాద్ ప్రజలు పోలీస్‌స్టేషనుపై రాళ్లతో దాడిచేయడంతో వారిని కంట్రోల్ చేయడానికి వేలుకాక పోలీసులు ఫైరింగ్‌కు పాల్పడడం, ఫైరింగులో కూడా ఒకరు గాయపడడం జరిగింది. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో ఈ విధంగా అత్యాచారాలు జరగడం ఇది మొదలు కాదు. మొగిలయ్య అనే ఈ పోలీసు ఇన్స్పెక్టరు గతంలో కోరుట్ల పి.ఎస్.లో ఉండగా అక్కడ మెట్‌పల్లి మున్సిఫ్ మేజిస్ట్రేట్ రిమాండ్ షీట్ సక్రమంగా లేదని చెపితే అక్కడే రివాల్వర్ తీసి నిన్ను కాల్చివేస్తే ఎవరు అడ్డం వస్తారో అని అనడం జరిగింది. ఆ మున్సిఫ్ మేజిస్ట్రేటు ఆ విషయాన్ని డిస్ట్రిక్టు జడ్జికు తెలియజేస్తే, అతను డిస్ట్రిక్టు ఎస్.పి.కి వ్రాస్తే అతను ఒకవేళ మీరు ఈ కేసు ఇన్వెస్టిగేషన్ కావాలని కోరితే రేపు జుడీషియరీకి మా పోలీసు ప్రొటెక్షన్ వుండదు అని చెప్పడంతో జుడీషియరీవారు తలవంచుకొని ప్రక్కకుపోవడం జరిగింది. ఆ తరువాత వేములవాడ పోలీస్‌స్టేషనులో వుండగా సుజాత, వసంత అనే ఇద్దరు అమ్మాయిలను అరెస్టు చేస్తే ఇంతవరకు వారి వివరాలు తెలియలేదు. దీనిపై హైకోర్టువారు విచారణ జరిపించాలని ఆదేశించడం జరిగింది. డిస్ట్రిక్టు జడ్జి మొగిలయ్యపై విచారణ జరుపుతున్నారు. అతను జగిత్యాలలో ఉండగా జగిత్యాల పి.ఎస్.కు వచ్చిన మరాఠీ లక్ష్మినారాయణ అనే అతను ఈ ఇన్స్పెక్టర్‌నుంచి తప్పించుకోలేక, అతని దెబ్బలకు తట్టుకోలేక విధిలేని పరిస్థితిలో ఆత్మహత్యకు పాల్పడడం, అదృష్టవశాత్తూ బ్రతికిబయట పడడం జరిగింది. అతను ఇప్పుడు హుస్నాబాద్ పోలీస్ స్టేషనుకు వచ్చాక ఈ విధమైన కార్యక్రమాలనే చేయడం జరుగుతోంది. ఈ మొగిలయ్య అనే ఎస్.ఇ.ని సేవ్ చేయడానికి యెల్లెందు పోలీస్‌స్టేషనులో సబ్ ఇన్స్పెక్టరును సస్పెండు చేయడం జరిగింది. తమరు కూడా న్యాయవేత్తలు, మీకు తెలియంది లేదు. హుస్నాబాద్ పోలీస్ స్టేషనులో అరెస్టుచేసిన పర్సన్‌ను యెల్లెందు పోలీసు స్టేషన్‌కు తరలించడంలో ఎస్.ఐ.కు ఎటువంటి అధికారాలు ఉండవు. ఎప్పుడు అయినా గాని ఇన్స్పెక్టరు అధీనంలో తీసుకుని జూరిస్‌డిక్షన్‌లో షిఫ్టుచేయడం జరుగుతుంది. అప్పుడు మాత్రం చేయడం జరుగుతుంది. ఇక్కడ పోలీసువారు ఆత్మహత్యా అంటున్నారు. నేను అంటున్నాను హత్యయని. ఆత్మహత్య అయినా ముఖ్యంగా, హత్య కంటే చాలా

తీవ్రమైనది ఆత్మహత్య. ఆనాడు ఏ పరిస్థితుల్లో ఒక మనిషి ఆత్మహత్యకు పాలుపడతారో కూడా ఆలోచన చేయండి? శారీరకంగా, మానసికంగా ఎంత హింస, బాధ అనుభవిస్తే తప్ప ఆత్మహత్యకు పాల్పడడానికి అవకాశం ఉంటుంది. ఒక కిటికీ చువ్వలకు లుంగీతో ఉరిపెట్టుకుని చనిపోయారంటున్నారు. ఆ కిటికీ చువ్వలు నాలుగు ఫీట్ల ఎత్తుపై కూడా లేదు. ఐదు ఫీట్ల పైన పొడుగు ఉంటే ఉరిపోసుకోవచ్చు. 4 ఫీట్ల ఎత్తున కిటికీ లుంగీతో ఉరి పెట్టుకొని ఏ విధంగా చనిపోతారో మీరు ఆలోచించండి. పేద హరిజనుడు, ఒక సైకిల్ దొంగతనం చేశాడని, 400 రూపాయలు విలువగల సైకిలును దొంగతనం చేశాడనే నేరారోపణపై పోలీసులు ఇంటరాగేట్ చేసి ఇంకో పోలీస్ స్టేషన్‌కు తీసుకుపోయి అక్కడ కూడా విపరీతంగా కొట్టడంతో చివరికి చనిపోవడం జరిగింది. ఇందులో ఆ ఇన్‌స్పెక్టరును సస్పెండ్ చేస్తూ, జుడీషియల్ ఎంక్వయిరీ చేయాలని కోరుతున్నాను. పోలీసువారు చేస్తున్న చర్యలతో మీరు బదనాం అయ్యే అవకాశం ఉంది. ఇటువంటి వాటిలో ఖచ్చితంగా మసలుకొని, ప్రజలకు ఒక విశ్వాసం కల్పించే బాధ్యత మంత్రిగారిపై ఉన్నది. దీనిపై తప్పకుండా మంత్రిగారు ఆ ఇన్‌స్పెక్టరుపై చర్య తీసుకుంటూ జుడీషియల్ ఎంక్వయిరీకి ఆర్డరు చేసి ఇందులో నేరస్థులపై కఠినచర్యలు తీసుకోవాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, చాలా రోజుల తరువాతనైనా యీ రోజు దయతో మీరు అవకాశం ఇచ్చారు. దీనికి న్యాయం చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు శ్రీ జీవన్ రెడ్డిగారు చెప్పారు. ఇది ప్రధానంగా నా నియోజకవర్గంలో జరిగిన సంఘటన. దుర్మార్గంగా, అన్యాయంగా, ఆరోజు వాస్తవంగా ఒక తల్లి కడుపుకోత, మరో ఇద్దరు భార్యల మంగళ సూత్రాలను తెంచిన రోజు అధ్యక్షా ఈయన ఒక సైకిలును దొంగతనం చేశాడనే అనుమానంతో ఈయనను తీసుకొచ్చి ఆయన ఏరియా కానప్పటికీ, ఇతడు ఉన్నటువంటి ఏరియా బెజ్జంకి మండలం పోలీస్ స్టేషనులోకి వస్తుంది. అదేకాకుండా, యెల్లందు పోలీస్ స్టేషనులో పెట్టారు. రెండురోజులు అక్కడ ఇంటరాగేట్ చేసి ఆ తదుపరి ఇప్పుడు జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ కూడా ఇంటరాగేట్ చేసిన తరువాత ఆ రోజు రాత్రి ఆయన శవమైపోయాడు. ఆ శవాన్ని శవంగా ఉంచితే బాగుండదని పోలీసువారి కథనం ప్రకారంగా కిటికీ చువ్వలకు తన దగ్గర ఉండే బట్టలతో వేలాడదీశారు. తెల్లవారేసరికి మా కార్యకర్తలు, ఆ ప్రాంతంలో ఉన్నవారికి తెలియడం వల్ల జనం అంతా గుమిగూడి పోలీస్ స్టేషన్‌వైపు పోవడం జరిగింది. అక్కడ ఉండే ఎస్.పి. పోలీసువారిని కూడా కంట్రోలుచేసి, జనానికి శవాన్ని చూపించడం జరిగింది. తల్లిదండ్రులను రప్పించి ఆ శవాన్ని అప్పగించండని కోరితే దానికి వ్యతిరేకంగా వారికి పోలీసుకు మధ్య ఘర్షణ జరిగింది. ఆ ఘర్షణలో పోలీసువారు కనీసం క్షమాపణ లేకుండా జనంపై కాల్పులు జరిపారు. కాల్పుల్లో ఎరుకల పోచయ్య అనునతనికి కాలికి గాయం పడింది. ఆయనను హాస్పిటల్‌లో చేర్చారు. తరువాత శవపంచాయతీ అయింది. శవ పంచాయతీలో కూడా ఆయన దెబ్బలవల్ల చనిపోలేదు. ఉరిపెట్టుకుని చనిపోయాడని నిర్ణయించినట్లు తెలిసింది. ఎంతో అన్యాయాన్ని వక్రీకరించినట్లు కనిపిస్తున్నది. దీన్ని చూసిన జనం, అన్ని పార్టీలవారు కూడా గగ్గోలు మంటున్నారు. అంతేకాకుండా ఆ ప్రాంతంలో కలెక్టరుగారు తనచేతిలో ఉన్న న్యాయాన్ని చేశారు. వెంటనే రు. 10 వేలు కుటుంబానికి ఇచ్చారు. ఆయన మేజిస్ట్రేటుతో ఎంక్వయిరీ పెట్టాడు. జనం కోరుతున్న దేమిటి అంటే ఆయనకు రు. 10 వేలు చాలదు. హరిజనుడు, పేదవాడు, ఇద్దరు భార్యలు,

తల్లిదండ్రులు ఉన్నారు. అమ్మాయికి ఉద్యోగం కల్పించాలి. రు. 20 వేలు ఇవ్వాలి. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ వల్ల న్యాయం జరగదు. అదివరకే చౌటుపల్లిలో బూటకపు ఎన్‌కౌంటర్ జరిగింది. దానిపై మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ వేస్తే ఇంతవరకు రిపోర్టు రాలేదు. రిపోర్టు సరిగా రావాలి. న్యాయం జరగాలంటే జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. ధర్నాలు చేశారు. బంద్‌లు చేశారు, జనం అక్కడ గగ్గోలు పెడుతున్నారు. భయోత్పాత వాతావరణంలో ఉన్నారు. న్యాయం చేకూర్చాలి. దానికి జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. కాలుకు దెబ్బ తగిలిన ఎరుకలాయన కోలుకోలేదు. వారికి నష్టపరిహారం ఇప్పించాలి. ఆ ప్రాంతంలో వాతావరణాన్ని ప్రశాంతం చేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, లాకప్‌డెత్‌లు కరీంనగర్ జిల్లాలో చాలా జరిగాయి. లాకప్ డెత్‌లో హరిజనుడు అయితే 10వేలు ఇంకెవరో అయితే 20 వేలు యీ విధంగా ఒక వ్యక్తి ప్రాణానికి ధరలు నిర్ణయించి పెడుతున్నాము. ఈ విధంగా కొనసాగితే లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఇంకా క్షీణించిపోతుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఈనాడు హుస్నాబాదు పోలీస్ స్టేషన్‌లో జరిగిన లాకప్ డెత్ కాకుండా, ఈనాడు ప్రభుత్వంగాని, కలెక్టర్‌గాని, ఆర్.డి.వో.గాని, మిగతా పోలీసు పై అధికారులు మొదలు పోస్టుమార్టం చేయించండి. అలా చేయించకపోతే సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సంబంధిత అధికారులు పూడ్చిపెట్టి, లాకప్ డెత్ కాదని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రజల ఒత్తిడివల్ల పోస్టుమార్టం చేయడం జరిగింది. రిపోర్టు మంత్రిగారికి వచ్చి ఉండవచ్చు. దానిని స్పష్టంగా చదివి వినిపించండి. అక్కడ జరిగినటువంటి హత్యను కేవలం ఉరిపోసుకున్నాడు అనడం కాదు. పోలీసు అధికారులు చాలా దారుణంగా హింసించడం వల్ల ఆ అమాయకుడు ప్రాణాలు కోల్పోయారు. భవిష్యత్తులో ఇటువంటి హత్యలు లేకుండా చూడడానికి ఏమి ఆలోచన చేస్తున్నారు? పోలీసువారు ప్రజలకు ఒక సహకారంగా, పోలీసు డిపార్టుమెంటు అంటే ప్రజలకు విశ్వాసపాత్రమైన డిపార్టుమెంటుగా అభిప్రాయం క్రియేట్ చేయాలి. ఎవరిని అయినా రాత్రివరకు పోలీసుస్టేషన్‌లో ఉంచితే మేజిస్ట్రేట్ పర్మిషన్ గాని, కలెక్టరు పర్మిషన్‌గాని తీసుకునే ఒక విధానాన్ని ప్రప్రథమంగా ఆలోచించాలని కోరుతున్నాను. ఈ సజెషన్ ఎవ్వరూ ఇవ్వలేదు. వి హేవ్ టు ఫైండు సొల్యూషన్. మీరు ఇచ్చిన ఎక్స్‌గ్రేషియా ఇన్‌సఫిషియంట్‌గా ఉన్నది. కాబట్టి 25 వేలకు పెంచాలి. దీనిమీద వారు రిపోర్టును స్పష్టంగా చదవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- దాని కాపీ యిచ్చారు కదా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కాపీలో పోస్ట్‌మార్టమ్ రిపోర్టు ఏమీ మెన్షన్ చేయలేదు. దానిలో డాక్టర్ రిపోర్ట్, విచారణ పెండింగ్‌లో వుండగా, అందులో ఏమన్నారంటే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరిగింది. మెడచుట్టూ బట్టతో బిగించి కట్టిన గుర్తులు, చర్మం రాపిడికి అయిన పుండ్లు వున్నట్లు మెడికల్ ఆఫీసర్ శవపరీక్షలో చెప్పారు. మెడికల్ ఆఫీసర్ శవపరీక్ష ఎక్స్‌టర్నల్ కాదు. ఈ రిపోర్టులోనే కంప్రహెన్సివ్‌గా వుండవలసి వుంది. పోస్టుమార్టం రిపోర్టులో పేకర్సికాని, లివర్ కాని, మిగతావి బోన్, వెర్టిబ్రల్ కాలం బాగానే వుంది. ఎలాంటి ఇంజురీస్ లేవని చెప్పే ధైర్యం పోలీస డిపార్టుమెంట్‌కు లేదు. So, we can easily infer that there is something fishy.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిందంతా నేను రిపీట్ చేయదలచుకోలేదు. వారు చెప్పిందంతా వాస్తవం. రెండవ యాస్పెక్టు ఏమిటంటే పోలీసువారు మరుసటి రోజు ఫైరింగ్ చేశారు. ఫైరింగ్‌లో గాయపడిన వ్యక్తి యస్.టి.కి చెందిన నిరుపేద వాడు. ఫైరింగులో ఆ వ్యక్తి కాలు దెబ్బతిన్నది. కానీ ప్రభుత్వం తరఫున అతనికి ఆర్థిక సహాయం లభించలేదు. గౌరవ మంత్రిగారిని తమద్వారా ఆర్థిక సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. మరుసటి నాడు అక్కడ వున్న ఉద్రిక్త పరిస్థితిని కంట్రోల్ చేయడానికి అక్కడున్న ఆర్.డి.వో. డి.యస్.పి. మరియు మిగతా వారితో సంధానం చేయడానికి అక్కడున్న మండలాధ్యక్షులు, సర్పంచ్‌లు కూడా మండలాఫీస్ నుండి పోలీస్ స్టేషనుకు వెళ్ళినప్పుడు పోలీసులు ఫైరింగ్ చేసిన తరువాత, ప్రజా ప్రతినిధులకు వ్యతిరేకంగా 307 కేస్ ఒకటి రిజిస్టర్ చేయడం జరిగింది. ఇది చాలా అన్యాయం. వాళ్ళ ఎలాంటి పొరబాటు చేయలేదు. కేవలం సంధానం చేయడానికి వెళ్ళారు. ఉద్రిక్తతను సడలింప చేసి అక్కడ ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి ప్రయత్నం చేసిన వారిమీద 307 కేస్ పెట్టడం జరిగింది. ఈ కేసును విత్‌డ్రా చేసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను గౌరవసభ్యులు వ్యక్తపరచినటువంటి చాలా అభిప్రాయాలతో ఏకీభవిస్తాను. కొన్నింటిలో ఏకీభవించకున్నా, ముఖ్యమైనటువంటి అంశాలమీద వారు చేసిన సూచనలు, వారు వ్యక్తపరచిన అభిప్రాయాలు చాలా చక్కగా ఉన్నాయి. అధ్యక్షా, నేనుఒక వివరణను గౌరవసభ్యులందరికీ యిచ్చాను. అయినా చాలామంది సభ్యులకు అది అందలేదు. కాబట్టి, ఎవరయితే క్వశ్చన్ వేశారో, నోటీసులో సంతకం పెట్టారో, వారికే అందించి, మిగతా వారికి అందలేదు కాబట్టి నేను చదివి వినిపిస్తాను. దానిలో కొన్ని మార్పులు వుంటాయి. గౌరవసభ్యులు సహృదయంతో స్వీకరించవలసిందిగా కోరుతున్నాను.

వచనూర్ నివాసి, సుమారు 27 సంవత్సరాల వయసుగల మైసయ్య కుమారుడు అయిన ఉప్పులేటి చంద్రయ్యకు కరీంనగరు, ఎల్.ఎమ్.డి. కాలనీలో పోలీసు స్టేషనులో ఐ.పి.సి. 394 సెక్షను క్రింద నేరం నెంబరు 16/90లో ప్రమేయమున్నందున 7-3-1990 తేదీన 0230 గంటలపుడు ఎల్.ఎమ్.డి. కాలనీ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, అయనను, అయన అత్తగారి ఇంటినుంచి కస్టడీలోకి తీసుకెళ్ళారు. 8-3-1990 తేదీన సుమారు 1130 గంటలపుడు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఆయనను హుస్నాబాద్ పోలీసు స్టేషనుకు తీసుకొచ్చి లాకప్‌లో వుంచారు. 9-3-1990 తేదీన సుమారు 0430 గంటలపుడు పోలీసు కానిస్టేబులు-313 లాకప్‌ను తనిఖీ చేయగా సదరు ఉప్పులేటి చంద్రయ్య తన సొంత లుంగీతో కిటికీ చువ్వలకు ఉరివేసుకుని మరణించి వున్నట్లుగా ఆయన అభిప్రాయపడుటలో కనుగొనడమైంది. పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు సెలవుపైన, హెడ్ కానిస్టేబులు ప్రధాన కార్యస్థానం వెలుపల వున్నందున, పోలీసు కానిస్టేబులువెంటనే పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరు వద్దకువెళ్ళి ఈ సంఘటన గురించి ఆయనకు తెలియజేశారు. పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరు వెంటనే పోలీసు స్టేషనుకు వెళ్ళారు. మరణం పోలీసు కస్టడీలో సంభవించినందున క్రిమినలు ప్రొసీజరు కోడు 174 సెక్షను క్రింద నేరం. 24/90 ప్రకారం ఆయన ఒక కేసును రిజిస్టరు చేసి దర్యాప్తును చేపట్టారు. హుస్నాబాదు మండల రెవెన్యూ అధికారి ప్రధాన కార్యస్థానం వెలుపల వున్నందున కరీంనగరు రెవెన్యూ డివిజనలు అధికారి, సబ్-డివిజనలు మేజిస్ట్రేటు ఆదేశాల ప్రకారం మృతదేహంపై శవపంచాయతీని కోహెడ మండల రెవెన్యూ అధికారి నిర్వహించారు.

అక్కడకు చేరిన ప్రజల, పంచనామాదారుల ఒత్తిడిపై మృతదేహాన్ని శవపరీక్షకోసం కరీంనగరు ప్రధాన కార్యస్థానం ఆసుపత్రికి పంపించాలని కోహెడ మండల రెవెన్యూ అధికారి నిర్ణయించారు· ఈలోగా గుంపు అదుపు తప్పి హుస్నాబాద్‌లో తమ సమక్షంలో శవపరీక్షను నిర్వహించాలని ఒత్తిడిచేసి, మృతదేహాన్ని తీసుకెళ్ళుతున్న వ్యానును చుట్టుముట్టి, దానిని వెళ్ళనివ్వలేదు· గుంపు రాళ్ళను విసిరారు· ఫలితంగా కరీంనగరు రెవెన్యూ డివిజనలు అధికారి, కరీంనగరు అదనపు పోలీసు సూపరింటెండెంటు, ఇద్దరు పోలీసు అధికార్లు గాయపడ్డారు· అక్కడినుంచి వెళ్ళిపోవలసిందిగా చేసిన పోలీసుల హెచ్చరికను గుంపు లక్ష్యపెట్టలేదు· పోలీసులు లాఠీఛార్జికి పాల్పడినపుడు గుంపు తాత్కాలికంగా వెనుకకు తగ్గారు· మృతదేహాన్ని తీసుకెళ్ళుతున్న వ్యాను అక్కడి నుంచి కరీంనగరుకు వెళ్లిన తరువాత కూడ గుంపు రాళ్ళు విసురుతూ పోలీసు స్టేషను వైపు వెళ్ళడం ప్రారంభించారు· పరిస్థితి అదుపు తప్పుతుండగా పెద్దపల్లి పోలీసు సబ్ఇన్‌స్పెక్టరు రెండు రౌండ్లు కాల్పులు జరిపారు· ఫలితంగా పందిల్ల నివాసి, యల్లయ్య కుమారుడు అయిన శ్రీ బండి పోచయ్యగారికి కుడికాలికి గాయం తగిలింది· ఆ పిమ్మట, గుంపు అక్కడి నుంచి చెదిరి పోవడంతో పరిస్థితిని అదుపులోనికి తీసుకురావడమైంది· గాయపడిన పోచయ్యకు హుజూరాబాదు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరిగింది· మెడచుట్టూ బట్టతో బిగించి కట్టిన గుర్తులు, చర్మం రాపిడికి అయిన పుండ్లు ఉన్నట్లుగా మెడికల్ ఆఫీసర్ శవపరీక్షలో కనుగొన్నారు· ఉరిపోసుకుని వ్రేళ్ళాడడం వల్ల ఊపిరి ఆగిపోయిన కారణంగా మృతుడు మరణించినట్లు మెడికల్ ఆఫీసర్ అభిప్రాయపడ్డారు·

విచారణ పెండింగులో ఉండగా, మృతుడిని 24 గంటలకు పైగా అక్రమంగా నిర్బంధించినందుకు గాను పోలీసు సబ్ఇన్‌స్పెక్టరు శ్రీ మహమ్మద్ ముషీరుద్దీన్‌ను, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపినందుకు పోలీసు కానిస్టేబులు శ్రీ గాలయ్యలను సస్పెన్షనులో వుంచడం జరిగింది·

కరీంనగరు కలెక్టరు ఈ సంఘటన గురించి మెజిస్టీరియల్ విచారణకు ఉత్తరువు చేశారు· విచారణ చురుకుగా సాగుతున్నది· మృతుని భార్యకు కలక్టరు రూ· 10,000/-ల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేశారు· అధ్యక్షా, ఈ వివరణతోబాటు గౌరవసభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలను అన్నింటిని చూసినప్పుడు, I wanted to go a little deep into the subject Sir. I looked into the inquest report as well as the post-mortem report. A perusal of both the reports does not satisfy me also on this subject. But yet, there has been a Magisterial Enquiry. Already two officers - one - Sub-Inspector and one Constable - have been suspended. We have given ex gratia also. I would like to go on record that I am not satisfied. I am not interested in shielding anybody. When an enquiry is going on, let us await the Enquiry Report. అని సవినయంగా మనవి చేస్తున్నాను·

Mr. Speaker:- Are any Magisterial Sittings held?

Sri D.K. Samarasimha Reddy:- It is in progress, Sir.

మిస్టర్ స్పీకర్:- మొదటి మీటింగ్ అయినా అయిందా? You kindly find out.

(Interruption)

Let the Minister say.

Sri D.K. Samarasimha Reddy:- I will gather information and submit. నేను తమతో మనవి చేశాను· ఇంక్వెస్టు రిపోర్టు, nature ఆఫ్ ఇంజు రీస్, పోస్టుమార్టం రిపోర్టు వివరాలు చూసిన తరువాత, I have my own suspicion on this. విద్యాసాగరరావుగారు చెప్పినట్లు Why it is happening in Karimnagar District is the point. It is a wide subject which will be opening up. అక్కడున్న పోలీసు వ్యవస్థలో, అక్కడున్న పరిస్థితులు చూసి నప్పుడు, ఇది ఎప్పటి నుండో అక్కడ ఈ ర్యాంక్ ప్రమోటీస్‌తో, అక్కడితోనే ఈ వ్యవస్థ చాలా వరకు కొనసాగడం, దీనికి కారణభూతం అయినట్లు నాకు అభిప్రాయం కలుగుతుంది· It requires a thorough shake up. I will definitely look into the matter for a thorough shake up in the Police Administration in the District అని కూడా గౌరవసభ్యులతో సవినయంగా మనవిచేస్తున్నాను· ఇంజురీస్ తగిలిన పోచయ్య అనే వ్యక్తికి సహాయం అందించడానికి తగు చర్యలు తీసుకోవల సిందిగా అధికారులను ఆదేశిస్తాను· ఎంక్వయిరీ పూర్తి కానివ్వండి· నాకున్న యిన్‌ఫర్మేషన్ ప్రకారం, It was to be commenced on 31st March at 8-00 A.M. It was adjourned to 28-4 Sir. This Magisterial Enquiry is posted to 28-4 of this month Sir. అని గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను· Let the enquiry go on and we are not interested in protecting or shielding any of the officers. Two people have already been suspended and ex-gratia we have paid and the enquiry goes on. On the doubts, I have made it clear. That is my submission to the House.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారికి ఒక విషయం మనవిచేయదలచు కున్నాను· పోలీసు వారు తమ ప్రతిభను చూపవలసిన వారి మీద చూపకుండా పిల్లుల్లాగా వెనక్కు వస్తారు· హరిజనులు, గిరిజనులు తదితర పేద వర్గాల పైన రెండు కాళ్ళతో దూకడం వాళ్ళకు అలవాటు అయింది· ఈ విధంగా తీసుకుపోయి రోజుల కొద్దీ, నెలల కొద్దీ పోలీసు స్టేషన్లలో పెట్టుకొని, చిత్రహింసలు పెట్టే పద్ధతి, సాంప్రదాయంగా ఏర్పడింది· దయచేసి దాన్ని నివారించవలసిందిగా కోరుతున్నాను· ఎక్కడో ఒకచోట ఇది ఆపవలసి వుంటుంది· అందుకని ప్రత్యేకంగా ఒక హరిజనుడిని ఒక అనుమానంపై అరెస్టు చేసినప్పుడు ఆ వ్యక్తిని కన్‌సెర్న్డ్ పోలీసు స్టేషన్ వుండగా, ఇంకొక పోలీసు స్టేషనుకు ఎందుకు తీసుకుపోవలసి వచ్చింది? అక్కడ వుంచవలసిన అవసరం సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు ఎందుకు కలిగింది? ఇందులో కేవలం కానిస్టేబుల్‌ను, సబ్ యిన్‌స్పెక్టర్‌ను మాత్రమే శిక్షించడం సబబు కాదు· అసలు బాధ్యుడైన వ్యక్తి, తనకు బాధ్యత లేనట్లుగా

తప్పించుకున్నాడు· అందుకని ఇందులో కొంచెం లోతుగా వెళ్ళవలసిన అవసరం వుంది· జీవన్‌రెడ్డిగారు కోరినట్లుగా, ఇంకా మెజిస్టీరియల్ ప్రారంభం కాలేదు కనుక జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయడం న్యాయంగా వుంటుంది· ఆ విధంగా ఎంక్వయిరీ వేసి ఫైండిగ్స్ సరిగా తీయండి· నాకు తెలిసినంతవరకు – ఇలా అంటున్నందుకు క్షమించాలి – మెజిస్టీరియల్ ఎంక్వయిరీ ఇప్పటివరకు ఎక్కడైనా పోలీసులకు అనుకూలంగానే వచ్చింది· ఎక్కడో ఒకటి ఆరా తప్ప ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనే వరకు, వారికుండే సంబంధాలు వారికుంటాయి· ఆ విషయం తమకూ తెలుసు· నేను దీని గురించి పెద్దగా చెప్పనక్కరలేదు· జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తేనే న్యాయం జరుగుతుంది·

Sri D.K. Samarasimha Reddy:- I agree with some of the views expressed by Mr. Raghava Reddy. రాఘవరెడ్డి గారు మాట్లాడుతూ, సబ్ యిన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేశారంటే ఎలా? ఇంకా లోతుకు వెళ్ళి, కూలంకషంగా పరిశీలన చేయాలని అన్నారు· నేనూ ఎగ్రీ అవుతాను· వారు మెజిస్టీరియల్ ఎంక్వయిరీ మీద నమ్మకం లేదన్నప్పుడు, let us see; let the enquiry go on; let us see how the enquiry goes on; అని మనవి చేస్తున్నాను· ఆ సబ్ యిన్‌స్పెక్టర్ విషయంలో సస్పెన్షన్‌తో ఆపలేదు అధ్యక్షా· A case has been registered against him and he has been arrested; he has been produced and later he was released on bail. అధ్యక్షా, నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను· He has been arrested under IPC 342 of L.M.D. Police Station అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను· Crime Number is 25 of 90 We have not spared అని మళ్ళీ ఒకసారి గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఒకవైపు రిపోర్టుతో తృప్తి చెందడం లేదు అంటూనే చాలా తెలివిగా ఇన్‌స్పెక్టర్‌ను షీల్డ్ చేస్తున్నారని చెప్పక తప్పదు· ఎస్·ఐ· పైన చర్య తీసుకోవడం జరిగింది, కేసు రిజిస్టర్ చేశారు· అతడు ఎల్·ఎం·డి· సబ్ ఇన్‌స్పెక్టరు· ఇక్కడ మనిషి చనిపోయింది, హుస్నాబాదు పోలీస్ స్టేషన్· ఎస్·ఐ· పైన, హెడ్ కానిస్టేబుల్‌పైనా, ఎవరిపైనా ఎటువంటి చర్యా తీసుకోలేదు· కారణం వారు ఆ సమయంలో ప్రెజెంట్ లేరు· ప్రెజెంట్ అయిన వారు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు· ఇతడికి రెండు పోలీస్ స్టేషన్స్‌పైనా కంట్రోల్ ఉంటుంది· ఏ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌కి అయినా కానీ, ఆ ప్రిజనర్ అతని వద్ద ఉన్నంత వరకే అతని కంట్రోల్ ఉంటుంది· ఎప్పుడయితే ప్రిజనర్ మరొక పోలీస్ స్టేషన్‌కు తరలించబడినాడో, అతని పర్మిషన్ లేకుండా తరలింపబడడం జరగదు· ఆ ఇన్‌స్పెక్టర్ ప్రత్యక్షంగా చనిపోయిన వ్యక్తిని కొట్టగా చూసిన వ్యక్తులు లాకప్‌లో ఉండి చూసిన వారు· వారు ఎవిడెన్స్ ఇచ్చారు·

మిస్టర్ స్పీకర్:- పాయింట్ ఏమంటే, మీరు జ్యుడీషియల్ ఎంక్వయిరీకి ప్రెస్ చేస్తున్నారా? మంత్రిగారు మెజిస్టీరియల్ ఎంక్వయిరీ ఉంది, రిపోర్టు రానివ్వండి అంటున్నారు·

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఈ విషయంలో ఏ రిపోర్టు రాదు. ఈ ఇన్‌స్పెక్టర్ ప్రతాపం ఈనాటిది కాదు. గత 5 సంవత్సరాల నుంచే చరిత్ర ఉంది. ఎక్కడెక్కడ ఏ ఏ పోలీస్ స్టేషన్స్‌లో ఇతడు ఉన్నా, అక్కడ చరిత్ర సృష్టిస్తున్నాడు. విద్యాసాగర్‌గారికి తెలుసు. వారి నియోజకవర్గంలో మెట్‌పల్లి మేజిస్ట్రేటుపైన, రివాల్వర్ తీసి, అతని ఇంటిలోనే కాల్చి వేస్తానని అంటే, ఇంతవరకూ ఆ రిపోర్టు తొక్కిపెట్టారు. వేములవాడలో ఇద్దరు అమ్మాయిలను కిడ్నాప్ చేసి, కనపడకుండా చేస్తే, ఇంతవరకూ బయటకు రాలేదు.

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ ఇంత లెంగ్తీగా ఉండకూడదు. మంత్రిగారు డిటెయిల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. కొన్ని ఫాల్ట్స్ ఉన్నట్లు వారు అంగీకరించారు. కొన్ని ల్యాప్సెస్ ఉన్నాయని వారే అన్నారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఈ పరిస్థితులలో ప్రజలకు విశ్వాసం కలిగించాలి అంటే న్యాయ విచారణ తప్ప, వేరే విచారణ తృప్తిపరచలేదు. మంత్రిగారికి తెలిసే ఉంటుంది. మొన్న మహదేవ్‌పూర్‌లో తీవ్రవాదులు మీటింగ్ జరిపినప్పుడు గద్దర్‌గారు మొగిలయ్య, సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు మరణశిక్ష వేశారు. మంత్రిగారు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోకుండా, తీవ్రవాదులు చర్య తీసుకోవాలని చూస్తున్నారా? ఏ పోలీసు అధికారి పొరపాటు చేసినా, శిక్షించడానికి వెనక్కిపోరాదు. మనమే చర్య తీసుకుని, తీవ్రవాదుల చేతికి పోకుండా చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. మంత్రిగారు అన్నారు. తాము తృప్తి చెందలేదని అన్నారు. అటువంటప్పుడు న్యాయవిచారణకు ఎందుకు వెనకాడుతున్నారు? దీనివల్ల వాస్తవాలు బయటికి వస్తాయి. తప్పుచేసిన వారు శిక్షించబడతారు.

శ్రీ ఎం. నర్సయ్య (నర్సిరెడ్డి):- అధ్యక్షా, జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లు బాధ్యులయిన ఇన్‌స్పెక్టర్‌మీద ఈ కేసు విషయంలో ఏ చర్యా తీసుకోవడం జరగలేదు. రాష్ట్రంలో చాలామంది పోలీసు అధికారులు జులుం తగ్గించాలంటే తప్పకుండా జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. మెజిస్టీరియల్ ఎంక్వయిరీ కాదు. జ్యుడీషియల్ ఎంక్వయిరీనే అనివాయితీగా తీసుకురావాలని కోరుతున్నాను. ఈ కేసు విషయంలో ఇన్‌స్పెక్టర్ మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- ఆత్మహత్య చేసుకునే వారు పోలీస్‌స్టేషన్‌లో అయితేనే బాగుంటుందని అనుకుని, అక్కడే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఉంది. దీనిలో అనుమానాస్పదంగా ఉంది.

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ అడగండి. మెజిస్టీరియల్ ఎంక్వయిరీనా?

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- కిటికీ చువ్వలకు వ్రేలాడదీసుకుని చనిపోయారన్నారు. దానికి కిటికీ చువ్వలను సపోర్ట్ చేసి ఆత్మహత్య చేసుకోవాలి. ఇక్కడ ఆ సపోర్ట్ ఉన్నట్లు కనిపించడం లేదు. ఇది క్లియర్‌గా ఉంది. హోమిసైడ్ అని తెలుస్తోంది. దానిని సూయిసైడ్‌గా పోలీసువారు చిత్రీకరించారు. 9వ తేదీన పోస్ట్‌మార్టం చేశారు. దాని ఫైండిగ్స్ వచ్చి ఉంటాయి. మంత్రిగారు వాటిని బయటకు చెప్పాలి. వాటిలో చనిపోయిన తరువాత ఏ ఫైండింగ్స్ ఉంటాయి. చనిపోక ముందు ఏ ఫైండింగ్స్ ఉంటాయి అనేది

డాక్టర్స్‌కు తెలుసు. సూయిసైడ్ కేసులో తెలుస్తాయి. అడిషనల్ ఎస్.పి., ఆర్.డి.వో కూడా ఉన్నారు. పక్షపాతం అవలంభించే అవకాశాలుంటాయి. కనుక మెజిస్టీరియల్ ఎంక్వయిరీ కాదు, జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. పోస్టుమార్టం ఫైండింగ్స్ ఏమిటో కూడా మంత్రిగారు చెప్పాలి.

శ్రీ కె. సాయిరెడ్డి:- నేను మాట్లాడినప్పుడే మంత్రిగారికి విజ్ఞప్తి చేశాను. ఇదంతా జరిగిన తరువాత, మండలాధ్యక్షులు, సర్పంచ్‌లు శాంతి నెలకొల్పడానికి ప్రయత్నం చేసిన వారిమీద 304 సెక్షన్ క్రింద కేసు రిజిస్టర్ చేశారని అన్నారు. అది వాస్తవమా కాదా అనేది చెప్పలేదు. చొరవ తీసుకుని, శాంతిని నెలకొల్పడానికి ముందుకు వచ్చిన వారిమీద ఈ రకంగా కేసులు పెట్టడం ఏం న్యాయం? ఆ కేసును వెంటనే విత్‌డ్రా చేసుకోవాలి.

డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి:- అధ్యక్షా, ఈ కేసులో అక్కడే పోస్టుమార్టం చెయ్యకుండా, వరంగల్ హాస్పటల్‌లో కానీ, ఫోరెన్సిక్ నిపుణులలో కానీ చేయిస్తే బాగుంటుంది. కరీంనగర్‌లోని హుస్నాబాద్‌లో చేయిస్తే, అక్కడ ఉండే పోలీసు అధికారులతో వారికి సంబంధాలుంటాయి కనుక కొన్ని ఫ్యాక్ట్స్ బయటకు రాకుండా దాచే ప్రమాదం ఉంటుంది. కనీసం ఈ ఆలోచన ఎందుకు రాలేదో? కనుక తిరిగి మరొకసారి అవసరమయితే రెవ్యూ చేయిస్తే బాగుంటుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మంత్రిగారి స్టేట్‌మెంట్ ప్రకారమే స్పష్టంగా హత్య అనేది తేలిపోతోంది. 7.3.90న 2.30 గంటలకు అత్తగారింట్లో....

మిస్టర్ స్పీకర్:- ఫ్యాక్ట్స్‌లోకి పోకండా. క్లారిఫికేషన్ అడగండి. చిన్నమల్లయ్య గారు వివరంగా చెప్పారు. మెజిస్టీరియల్ ఎంక్వయిరీ వేశారు. జ్యుడీషియల్ ఎంక్వయిరీ అవసరమా? కాంపెన్‌సేషన్ ఇచ్చారు. అది సరిపోతుందా అనేది చెప్పండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- 8.3.90న ఉదయం 11.30 గంటలకు హుస్నాబాదుకు తీసుకువచ్చారు. ఎస్.ఐ. లీవ్ పెట్టారు. చంపి, హత్యచేసి, లీవ్ పెట్టారు. ఆయనకి వ్యతిరేకంగా 302 సెక్షన్ క్రింద కేసుపెట్టి వెంటనే అరెస్టు చెయ్యాల్సిన అవసరం ఉంది. సి.ఐ. వెంటనే వచ్చాడట. హుస్నాబాదు ఎక్కడుంది? కరీంనగర్ ఎక్కడుంది? ఎంతదూరం? అంత త్వరగా ఎట్లా వస్తాడు? ఇందులో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇన్‌వాల్వ్ అయినాడు. ఎస్.ఐ. ఉన్నాడు. కాబట్టి 302 సెక్షన్ యాడ్ చేసి, అరెస్టుచేసి జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తేనే న్యాయం జరుగుతుంది. మంత్రిగారు ఎందుకు అంగీకరించడం లేదో? ప్రభుత్వం యొక్క ప్రిస్టేజ్ తగ్గదు. ఇంకా పెరుగుతుంది. కనుక వెంటనే అంగీకరించాలి. చిత్తశుద్ధి ఉంటే అంగీకరించండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మొగిలయ్య విషయం పదిహేను రోజుల క్రితమే పౌరహక్కుల సంఘంవారయిన కన్నాభిరాం, బాలగోపాల్ ఒక లెటర్ పంపారు. దానిలో ఏముందంటే, సుజాత అనే అమ్మాయిని అరెస్టుచేసి, కిడ్నాప్ చేసి, చంపేసిన తరువాత, హైకోర్టులో కేసు వేయగా, హైకోర్టు వారు కరీంనగర్ సెషన్స్ జడ్జిని విచారణ చెయ్యమని చెప్పారు. కన్నాభిరాం, బాలగోపాల్ కరీంనగర్‌కు వెడితే, వారిని ప్రొటెస్ట్ చేశారు. సాక్ష్యులను తీసుకురాకుండా చేశారు. సెషన్స్ జడ్జి వాయిదా వేశారు. ఆ వాయిదా రోజు నేరుగా....

మిస్టర్ స్పీకర్:– చనిపోయింది ఉప్పులేటి చంద్రయ్య. మీరు వేరే చెబుతున్నారు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– దానికే వస్తున్నాను. ఈ మొగిలయ్య చరిత్ర గత 5 సంవత్సరాల నుంచీ వింటున్నాము. చాలా హత్యకేసులలో ఇతడికి ప్రత్యక్షంగా సంబంధం ఉంది. కరీంనగర్ సెషన్స్ జడ్జి వ్రాసిన కామెంట్స్ చూడండి. "నేను ఇక్కడ విచారణ జరపలేను" అంటే హైకోర్టు సిటీ సివిల్ కోర్టుకు మార్చడం జరిగింది. ఈ మొగిలయ్యకు ఒక హత్యతో కాదు చాలా హత్యలతో సంబంధం ఉంది. హుస్నాబాద్‌లో జరిగిన హత్యలో నేరుగా సంబంధం ఉంది. జ్యుడీషియల్ ఎంక్వయిరీ కాదు. మరొకటి కాదు. తప్పకుండా ఐ.పి.సి. 302 క్రింద కేసు బుక్ చెయ్యాలి. ప్రభుత్వం వాస్తవంగా నిష్పక్షపాతంగా ఉండదలచుకుంటే ఎస్.ఐ.ని మాత్రమే కాదు. సి.ఐ.ని కూడా 302 సెక్షన్ క్రింద బుక్ చేస్తేనే కరీంనగర్ ప్రజలకు విశ్వాసం కలిగించినట్లు అవుతుంది. లేకపోతే కాదు.

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):– అధ్యక్షా, ఈ చంద్రయ్య హత్యకు సంబంధించిన విషయం మూడు పోలీసు స్టేషన్లకు సంబంధించి ఉంది. ఏ ఎస్.ఐ.ని సస్పెండు చేసారో అతను ట్రైనింగ్‌లో ఉన్నాడు. నిజంగా నేరానికి గురయిన మొగిలయ్యను అరెస్టు చేస్తారా? అదే విధంగా చంద్రయ్య కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా పెంచుతారా? గాయపడిన పోచయ్యకు ఎక్స్‌గ్రేషియా ఎప్పటిలోగా ఇస్తారు? శాంతి పరిస్థితులు నెలకొల్పడానికి వెళ్లిన నాయకుల పైన పెట్టిన కేసులను విత్‌డ్రా చేసుకొంటారా?

మిస్టర్ స్పీకర్:– శ్రీ డి. చినమల్లయ్యగారు రెపిటేషన్ వద్దు. మనం చూడవలసిన బిజినెస్ చాలా ఉంది.

శ్రీ డి. చినమల్లయ్య:– నేను మళ్లీ ఎందుకు కోరుతున్నానంటే, మంత్రిగారు చెప్పడం లేదు. అందువల్ల రెండు మూడు అంశాలు చెబుతాను.

మిస్టర్ స్పీకర్:– ఫాక్ట్స్ ముందుకు వచ్చాయి. రెండు పాయింట్ల మీద చెప్పవలసి ఉంది. దాని మీద చెప్పండి.

శ్రీ డి.చినమల్లయ్య:– చువ్వలకు ఉరి వేసుకొన్నవాడెవడూ చావడు. జగద్విదితమే. చచ్చిపోయిన తరువాత దానికి వేసారు. చూచిన వాళ్లు చెబుతున్నారు. ఆ రాత్రి ఇంటరాగేషన్ చేసిన తరువాత చచ్చిపోయాడని అక్కడ చూసిన వాళ్లు ఉన్నా భయానికి ఉన్నారు. వాళ్లు స్టేట్‌మెంట్ ఇచ్చారు. డాక్టర్లు, ఆర్.డి.ఓ.లు, ఏ.ఎస్.పీ.లు అక్కడ ఉన్నారు. వాళ్ల ముందు కాల్పులు జరిగాయి. అటువంటివి ఎంక్వయిరీ జరిపితే న్యాయం జరగదు. తప్పనిసరిగా జుడీషియల్ ఎంక్వయిరీ వేయడం న్యాయం అని మీ ద్వారా మనవిచేస్తున్నాను. రెండవది. దెబ్బ తగిలినతనికి కొంత ఇస్తాము అన్నారు. కొంత కాదు, ఎంత ఇస్తున్నారో మంత్రిగారు ప్రకటించాలి. పెంచుతారా? ఎంత పెంచుతారో ప్రకటించాలి. మూడవది. కార్యకర్తల మీద పెట్టిన కేసులు 100 మంది మీద ఉన్నాయి. జనం అంతా గగ్గోలు పెడుతున్నారు. న్యాయంగా జుడీషియల్ ఎంక్వయిరీ వేయకపోతే వారు నిరాహార దీక్ష చేయాలని ఉన్నారు. దానికి కూడా మీరు పశ్చాత్తాప పడవలసి వస్తుంది. అందుకొరకు తప్పకుండా జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి. పెట్టిన కేసులు రద్దు చేయండి. దెబ్బలు తగిలిన వానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి.

Dr. T. Venkaiah (Tadikonda):- Sir, I am speaking only on the technical aspect. It is on Postmortem Report.

Mr. Speaker:- Are you a Doctor?

Dr. T. Venkaiah:- Yes, Sir.

Mr. Speaker:- Very good.

Dr. T. Venkaiah:- According to the Medical Jurisprudence of Modi, when a hanging is there, it is very clear that there are some evidences. Symptoms are there. If the Minister goes through the Medical Report i.e., Postmortem Report it is very clear that whether there is murder, homicide or suicide. We need not go into the enquiry also. They must go for exhumation means taking of the body, re-examine and re do the postmortem of the body so that we know whether it is hanging, strangulation or external injuries are there. I would request the Hon. Minister to go through the signs and symptoms of the medical report about the external injury. If only external injury is there like rub of the neck. But there are other symptoms also protrusion of the trunk, passing of urine or motion. When there is hanging he must pass sperm. All these things are there. So, inspite of all the facts mention..... If the Doctor is true to himself, he must give all these symptoms. There is a solution. When there is hanging, there is break of the bone or ear. If you go for exhumation, it will be very clear and you can decide the facts.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఇన్స్పెక్టర్ ఇన్వాల్వ్‌మెంట్ గురించి డైరెక్టుగా ప్రత్యక్షంగా ఇంటరాగేట్ చేసినది చూసినవాళ్ళ స్టేట్‌మెంట్ ఇచ్చింది కూడా ఉంది. తమరి ద్వారా మంత్రిగారిని కోరేది - ప్రభుత్వం గౌరవం కాపాడడానికి, ప్రజలకు విశ్వాసం కలిగించడానికి జుడీషియల్ ఎంక్వయిరీ వేయవలసిన అవసరం ఉంది. దానికి సంబంధించిన వివరాలు నా దగ్గరున్నాయి.

మిస్టర్ స్పీకర్:- పాస్ చేయండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- జుడీషియల్ ఎంక్వయిరీ కాదు. డైరెక్టుగా 302 సెక్షన్ క్రింద బుక్ చేసి ప్రాసిక్యూట్ చేయవలసి ఉంది. ప్రజలకు కాన్ఫిడెన్స్, పోలీసు అధికారులకు కాన్ఫిడెన్సు కలుగజేయడానికి కనీసం జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని తమరి ద్వారా కోరుతూ, ఆ రెండు రిపోర్టులూ మీకు పంపుతున్నాను.

(రిపోర్టు పేపర్లు సభాపతికి అందజేశారు)

ఇందులో మొగిలయ్యగారి చరిత్ర చాలా ఉంది. వారు గత 5 సంవత్సరాల లోపల ఎన్నెన్ని చరిత్రలు సృష్టించారో, మున్సిఫ్ మేజిస్ట్రేట్ పైన రివాల్వర్ ఎక్కితే విచారణలో సాక్షులు ముందుకు వచ్చి చెప్పలేని పరిస్థితిలో ఉంటే ఎవరు చెబుతారు? కాబట్టి జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I definitely guage the intensity of the feelings of the Hon. Members which they have expressed in unequivocal terms. About the postmortem report, Sir, it will not be fair on my part to reveal the contents when a matter is pending before an enquiry. I have gone through the postmortem report, I have gone through the inquest report and I expressed my own suspicion about it and at the very outset I submitted to this House. As the Doctor Member has put it, I have also read the Medical Jurisprudence. I have read a number of books on Medical Jurisprudence by Taylor, Glaister, Modi. So many books I have gone into and that is the reason why at the very outset I have submitted that I am not convinced and I am not happy about the way things have happened. అని కూడా నేను మొదటనే మనవి చేసాను· But the circumstances of the case and keeping in view the totality of the circumstances of the case makes me feel that the Magisterial enquiry which has been ordered, when it is in progress, it may not be fair on our part to interfere with it, at this stage అని కూడా గౌరవ సభ్యులతో మనవిచేస్తున్నాను· Still, taking the consensus of the opinion of the Members of this House, if they feel that there is lot of suspicion about the entire thing yet, I would appeal to them suspicion however strong it may be, still it cannot take the place of proof is the accepted principle. The material on record before me does not create anything against the Circle Inspector. To that extent, let me be fair enough. Sir, for that a lone enquiry has to be conducted. Now, the point boils down to whether the enquiry should be confined to the magisterial enquiry. As has been sought by the Hon. Members, the enquiry must be made by a judicial officer. Sir, I would like to go on record that under such circumstances when the Hon. Members express suspicion on the integrity or the nature of the enquiry to be conducted by the very same Sub Divisional Magistrates who have been involved there at the time of opening a fire and being injured, justice will not be done is one of the grievances that has been put forward by the Hon. Members. In view of it, I accept the suggestion given by the Hon. Members and I accept for the matter to be enquired into by a Judicial Officer

అని కూడా గౌరవసభ్యులతో నేను సవినయంగా మనవి చేస్తున్నాను. Now this enquiry, we will ask it to be conducted by a Retired Sessions Judge and we will fix up a time to submit his report within three months from the taking up of the enquiry and about 307 cases which the Hon. Members have pointed out, I will definitely look into it and see that action is taken that unnecessarily the public representatives are not harassed under such circumstances when the situation was tense there.

Sri Ch. Vidyasagara Rao:- What about exhumation of the body?

Sri D.K. Samarasimha Reddy:- About the exhumation of the body, it is quite unnecessary. The post mortem report and the inquest report are very clear. That is the reason why I submitted that it will not be fair on my part to reveal the contents of the post mortem report in the interest of the investigation. అని గౌరవసభ్యులతో మనవిచేస్తూ, ఇంక దెబ్బలు తగిలిన వారికి కాంపెన్సేషన్ ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలి అంటే Compensation, according to the norms we will give him Rs. 1,000 rupees.

ప్రభుత్వదృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు:-
(1) హైదరాబాదు సనత్‌నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌పరికరాల సంస్థ లాకౌట్‌ను గూర్చి

కార్మిక, ఉపాధికల్పన, పర్యటనశాఖ మంత్రి (శ్రీ జె. చిత్తరంజన్‌దాస్) :- అధ్యక్షా,

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటు కార్పొరేషను ఉద్యోగుల యూనియను వేసిన డిమాండ్ల గురించి చర్చలు జరుగుతుండగా, ఆ కార్పొరేషను యాజమాన్యం 8-11-1989 తేదీనుండి లాకవుట్ ప్రకటించింది. వివాదాన్ని పరిష్కరించే నిమిత్తం తీసుకున్న చర్యలు సఫలీకృతం కానందున, రాష్ట్రప్రభుత్వం, 29-12-1989 తేదీగల ఆర్.టి.నెం.2460 జి.ఓ.ద్వారా న్యాయనిర్ణయం కోసం వివాదాన్ని పంపించి, 29-12-1989 తేదీగల ఆర్.టి.నెం. 2461 జి.ఓ.ద్వారా లాకవుట్ నిషేధించింది. ఆ యాజమాన్యం వారు లాకవుట్ ఎత్తివేయనందున, యాజమాన్యంపై ప్రాసిక్యూషను దాఖలు చేయాలని ప్రభుత్వము 15-3-1990 తేదీన ఉత్తరువులు జారీచేసింది. కోర్టులో 30-3-1990 తేదీన కేసును దాఖలు చేయడమయింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు యీ ఫ్యాక్టరీ లాకౌట్ అవడానికి కారణము వర్కర్సు డిమాండ్సు అని చెప్పడం జరిగింది. మరియు డిమాండ్సు కొరకు డిస్ప్యూట్ వుందని చెప్పడం జరిగింది. ఆ డిస్ప్యూట్‌ను కోర్టు ఎడ్జుడికేషనుకు రిఫర్ చేయడం జరిగిందని, జి.ఓ.నెంబరు, చెప్పడం జరిగింది. ఈ సందర్భములో కొన్ని

ఫ్యాక్ట్స్ చెబుతాను. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటు కార్పొరేషను అనేది మీటరు ఫ్యాక్టరీగా ప్రసిద్ధి చెందివుంది. ఈ ఫ్యాక్టరీలో సుమారు 1300 కార్మికులు పని చేస్తున్నారు. 25 సంవత్సరాల నుండి యీ ఫ్యాక్టరీ ప్రొడక్షనులో ఉంది. బిర్లా యాజమాన్యం – ప్రతి మూడు సంవత్సరాలకు వేజ్ అగ్రిమెంటు జరుగుతూ ఉంటుంది. పోయినసారి 1985–86లో వేజ్ అగ్రిమెంటు సమయంలో కూడ మేనేజిమెంట్ యిదేవిధంగా లాకౌట్ చేయడం జరిగింది. కొత్తగా అగ్రిమెంటు చేసేముందు యాజయాన్యం అదేవిధంగా చేస్తుందనే ఉద్దేశముతో – ఒక సంవత్సరము డిమాండ్స్ అయిపోయినప్పటికీ, యాజమాన్యం డిమాండ్సు యివ్వడం లేదనే ఉద్దేశముతో – ఒక నోటీసు ఇవ్వడం జరిగింది. మేనేజ్‌మెంటుకు, మీరు 15 రోజుల్లో సెటిల్‌మెంటు చేయాలి లేకపోతే మేము యాక్షన్‌లోకి పోతామని. నోటీసు యిచ్చినా కూడ యాజమాన్యం ఏమీ చర్య తీసుకోకుండా అక్కడ పనిచేసే 400 మంది అప్రెంటిసెస్‌ను అక్టోబరులో తీసివేయడం జరిగింది. అంతేగాకుండా, ప్రతి సంవత్సరం దసరా, రంజాన్ పండుగలకు ఎడ్వాన్స్ యివ్వడం జరుగుతూ ఉంటుంది. కాని యీసారి అక్టోబరు 10వ తేదీనాడు దసరాపండుగ వచ్చినప్పటికీ, ఎడ్వాన్స్ యివ్వకుండా వుండడమే గాకుండా, అక్టోబరు 7వతేదీన జీతాలు యివ్వవలసివుంటే అవి కూడ యివ్వకుండా అక్కడ పనిచేసే 89 మంది క్యాజువల్ లేబరును – వారికి 6, 7 సంవత్సరాల సర్వీసు ఉంది, వారి సర్వీసును – టర్మినేట్ చేయడం జరిగింది. క్యాంటీన్‌లో భోజనం రేటు ఒక్క రూపాయి వుంటే మూడు రూపాయలు చేయడం జరిగింది. ఇవి అన్నీ చేస్తున్నా, మేము గమ్మున ఉంటే, యాజమాన్యం ఏ విధంగా అయినా వర్కర్సును హైరాన చేయాలని, వారి న్యాయమైన హక్కులను యివ్వకూడదనే ఉద్దేశంతో వారికి జీతాలు యివ్వకుండా పోస్ట్‌పోన్ చేస్తూ, తనంతట తాను 8–11–89 తేదీనుండి లాకౌట్ డిక్లేరు చేసింది. జనరల్ ఎలక్షన్సు ముందు – అక్టోబరు నెల జీతాలు, ఏడవ తేదీనాడు యిచ్చేవికూడ యివ్వలేదు. జీతాలు యివ్వకుండా కావాలని మేనేజ్‌మెంటు మొండి వైఖరితో వర్కర్స్‌ను వేధించాలని, భయపెట్టాలని, వారిలో భయాందోళన సృష్టించాలనే ఉద్దేశముతో ఎలక్షన్సు ముందు లాకౌట్ చేసింది. చేసిన తరువాత కూడ, వర్కర్సు జీతాలు యివ్వకున్నా, చాలామంది వర్కర్సును తీసివేసినా, శాంతంగా వుండి, ఎటువంటి గొడవలు చేయకుండా లేబర్ డిపార్ట్ మెంట్‌ను ఎప్రోచ్ కావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:– క్లుప్తంగా చెప్పండి. చాలా టైము తీసుకోకండి. దానికి మార్గం చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– వర్కర్సుపట్ల యాజమాన్యం మొండివైఖరితో వుంది. లాకౌట్ డిక్లేరుచేసి ఆరు మాసాలు అయింది.

మిస్టర్ స్పీకర్:– ప్రభుత్వాన్ని ఏమి చేయమంటారో చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– లేబరు మినిస్టరుగారు కోర్టుకు పంపించడం జరిగింది. ఎడ్జుడికేషన్‌కొరకు అన్నారు. అసలు డిమాండ్సు విషయములో ఏదీ కోర్టుకు పంపబడ లేదు. మినిస్టరుగారికి యిన్ఫర్మేషను ఏవిధంగా వచ్చిందో నాకు అర్థం కావడం లేదు.

89మంది క్యాజువల్ లేబరును తీసివేస్తే – జి.ఓ. నెంబరు 2460 ద్వారా కోర్టుకు పంపించడం జరిగింది. డిమాండ్సు విషయములో కోర్టుకు పంపించ లేదు. యాజమాన్యం మొండివైఖరితో వుందని ప్రభుత్వము 29–12–89 నాడు లాకౌట్‌ను ప్రొహిబిట్ చేయడం నిజమే – ప్రాసిక్యూషన్ చేయడం జరిగింది. నేను మనవి చేసేది – ఆ మీటరు ఫ్యాక్టరీలో సుమారు 10 లక్షల మీటర్లు – ఎనర్జి మీటర్లు – మాన్యుఫాక్చర్ చేస్తారు. అందులో నుండి సుమారు 4 లక్షల మీటర్లను మన ఎలక్ట్రిసిటీ బోర్డువారు తీసుకుంటారు. ప్రభుత్వము 50 పర్సంటు మీటర్లను తీసుకోవడం జరుగుతుంది. యాజమాన్యం కావాలని, మేము లాకౌట్‌కు కారకులము అన్నట్లు వర్కర్సు పేర్లుపెట్టి వాల్ పోస్టర్సు ప్రింటు చేయించడం జరిగింది. ఎవరైతే ఆ వాల్ పోస్టర్సును ప్రింటుచేయించారో, ఆ యాజమాన్యపు మనుష్యులను, ఆ ప్రెస్ వద్ద రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని పోలీసులకు హ్యాండోవరు చేయడం జరిగింది. దానిమీద ఎఫ్.ఐ.ఆర్. కూడ యిష్యూ చేశారు. ఆ యాజమాన్యమే యూనియన్ ప్రెసిడెంటును చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా ఉండుమని ఎడ్వర్టయిజ మెంటు యివ్వడం జరిగింది. నేను అక్కడ యూనియన్ ప్రెసిడెంటుగా వున్నాను. నన్ను చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా వుండుమని ఆ యాజమాన్యం చెబుతూ ఉందంటే – ఒక యూనియన్ ప్రెసిడెంటుకు, ప్రభుత్వానికి ఛాలెంజి చేస్తున్నది ఆ యాజమాన్యం. అక్కడ ఫ్యాక్టరీలో తయారయ్యే పదిలక్షల మీటర్లలో 4 లక్షలు ఎలక్ట్రిసిటీ బోర్డుకు అవసరము. ముఖ్యమంత్రిగారికి యింతకు ముందు మెమోరాండం యివ్వడం జరిగింది. ఈ ఇండస్ట్రీని ప్రభుత్వం ఎందుకు తీసుకోకూడదు? ఆరు నెలలు అయింది యిండస్ట్రీ మూతపడి. వేరే చాలా యిండస్ట్రీస్ కూడ మూతపడుతున్నాయి. ప్రభుత్వ పాలసీ ఏమిటి? 50 పర్సంటు ప్రొడక్షను ప్రభుత్వానికి అవసరం ఉంది. ప్రభుత్వానికి అవసరం వున్నప్పుడు, యాజమాన్యం వారు ఒక యూనియన్ ప్రెసిడెంటును చీఫ్ ఎగ్జిక్యూటివ్ కావాలని చెప్పి నప్పుడు, ముఖ్యమంత్రిగారికి కార్మికశాఖ మంత్రిగారికి లెటరు యివ్వడం జరిగింది. అక్కడ వున్న యాజమాన్యం వారు నన్ను చీఫ్ ఎగ్జిక్యూటివ్ అవమని అంటున్నారు. మీరు ఎందుకు ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను ప్రభుత్వం తరఫున ఎపాయింటు చేయరు అని – కోట్లకొలది రూపాయల లాభాలతో వుంది. యాజమాన్యం ఎడ్వర్టయిజ్‌మెంటు యిస్తున్నది. యిది సిక్ యిండస్ట్రీ కాదని. అటువంటి సమయములో ప్రభుత్వము ఎందుకు దానిని స్వాధీనము చేసుకోలేదు? అందుకని ఐ.ఎ.ఎస్. ఆఫీసరును ప్రభుత్వం తరఫున ఎపాయింటు చేసి వర్కర్సుకు సరైన న్యాయము జరిగేట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వానికి దాని ప్రొడక్షను అవసరముంది.

మిస్టర్ స్పీకర్:– జనార్ధనరెడ్డిగారు, అది ప్రైవేటు కంపెనీయా, అసిస్టెడ్ కంపెనీయా, జాయింటు వెంచరా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– కార్పొరేషను – పబ్లిక్ అండర్‌టేకింగ్.

మిస్టర్ స్పీకర్:– మొత్తానికి ఎసిస్టెడ్ యూనిట్ కాదు. గవర్నమెంటు షేర్సు లేవు. జాయింటు వెంచర్ కాదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– ప్రభుత్వ షేర్సు వున్నవి. బ్యాంకుసునుండి లోన్సు తీసుకుంటారు.

మిస్టర్ స్పీకర్:– అది వేరు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- యూనియన్ ప్రెసిడెంటును చీఫ్ ఎగ్జిక్యూటివ్ అవమని మేనేజ్‌మెంట్ అంటున్నది. ప్రభుత్వం ఎందుకు తీసుకోకూడదు? సుమారు ఆరు నెలలు అయిపోయింది. వారు పనిచేసిన దానికి జీతాలు ఇవ్వలేదు. లాకౌట్‌ను ప్రొహిబిట్ చేశారు. ప్రాసిక్యూషన్ ఏమి అయిందో తెలియదు. కనీసం పనిచేసిన దానికి జీతాలు యిప్పించకపోతే ఎట్లా? 400మందిని ఒకేసారి తీసివేశారు. ప్రభుత్వం ఏమి యాక్షను తీసుకుంటుంది? అటువంటి మేనేజ్‌మెంటు మీద ఎటువంటి చర్య తీసుకుంటారు? ఈ ఫ్యాక్టరీని టేకోవరు చేయాలి ప్రభుత్వం – ఎందుకంటే యాజమాన్యం యివ్వడానికి సిద్ధంగా వున్నప్పుడు – పేపర్లో ఎడ్వర్టయిజ్‌మెంటు ఇచ్చింది.

మిస్టర్ స్పీకర్:- అవి అన్ని మీరు చెప్పారు. చెప్పింది ఎందుకు చెబుతారు, దయచేసి కూర్చోండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులకు మంత్రిగారు తమ సమాధానంలో వివరాలు చెప్పారు. యాజమాన్యం 8-11-89 నుండి లాకౌట్ ప్రకటించింది. దురదృష్టము, వివాదాన్ని పరిష్కరించే నిమిత్తం తీసుకునే చర్యకు విరుద్ధంగా – జి.ఓ. ద్వారా పంపించినప్పటికీ లాకౌట్‌ను నిషేధిస్తూ – యాజమాన్యం ఆ విధంగా చేసింది. 400 మంది కార్మికులను తీసివేశారంటున్నారు. ఆరు నెలలు జరిగింది. మధ్యలో 15-3-90 తేదీనాడు మాత్రము ప్రాసిక్యూషన్ కొరకు ప్రభుత్వం చర్య తీసుకున్నట్లు మంత్రిగారు చెప్పిన సమాధానములో వుంది. చాలా తీవ్రమైనటువంటి సమస్య. అనేక పరిశ్రమలలో యీ రకంగా ముఖ్యంగా కార్మికులను వేధించే పరిస్థితులు వుంటున్నవి. దీనిని సానుభూతితో పరిశీలించి యీ కార్మికులకు జీతాలు యిప్పించడానికి, కేసును త్వరితగతిని పూర్తిచేసేందుకు ప్రయత్నం చేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, దీనిలో సుమారు 1500 మంది పని చేస్తున్నారని గౌరవసభ్యులు చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- శ్రీ విఠల్‌రెడ్డిగారూ పాయింట్సు మాత్రమే చెప్పండి. మనకు ఇంకా చాలా బిజినెస్ ఉంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- నేను పరిష్కారమార్గం చెబుతున్నాను. ఇంతకుముందు ప్రయివేటు పరిశ్రమలు అయినా, ఏ పరిశ్రమలు అయినా ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా పోతే ఆ పరిశ్రమలను తీసుకొని నడిపించిన ఉదాహరణలు ఉన్నాయి. కనుక ప్రభుత్వం వెంటనే ఈ పరిశ్రమను తీసుకోవలసిన అవసరం ఉంది. వెంటనే వారికి ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. వారికి జీతాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. వెంటనే ప్రొడక్షను కోసం ప్రయత్నాలు చేయవలసిన అవసరం ఉంది. ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరును వేసి ప్రొడక్షను జరిపించడం ముఖ్యమైనది. అది మనకు ఉపయోగకరంగా ఉంటుంది. ఇది మంత్రిగారు క్యాబినేట్ మీటింగులో పెట్టి ఈ సమస్యను చర్చించి రాష్ట్రప్రభుత్వం టేకప్ చేయవలసి ఉంటుంది. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ అగ్రిమెంటు అనేది 31-10-1988 నాటికి పూర్తి అయిపోయింది. 1-11-1988 కి మొదలు కావలసిన అగ్రిమెంటు ఈ రోజువరకు జరగలేదని అంటే అక్కడున్నటువంటి యాజమాన్యం ఎలాగ కార్మికులను మోసం చేస్తున్నదో స్పష్టంగా తెలుస్తున్నది.

మిస్టర్ స్పీకర్:- ఆ విషయాలన్నీ శ్రీ జనార్ధనరెడ్డిగారు చెప్పారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- నేను మా భారతీయ మజ్దూరు సంఘం విషయాలు కొన్ని సభ దృష్టికి తీసుకొని రావాలి. కార్మికులకు అన్యాయం జరగకుండా చూడాలి. కార్మికులకు అన్యాయం జరుగుతూ ఉంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నది? చిత్తశుద్ధి ఉందా? లాకౌట్ అయి 6 మాసాలు అయింది. అది తెరవడానికి ఏమి చేసింది? ఆ కార్మికులు నడిరోడ్డున పడ్డారు. తినడానికి తిండి లేదు. వారికి ప్రభుత్వం ఏమి రక్షణ కలగజేసింది. వారికి ఏమైనా జీవనోపాధి కల్పించిందా? ఈ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది? మీరు తెరవమని జి.ఓ. ఇచ్చారు. ఆర్.టి.నెం. 2461 జి.ఓ. ఇచ్చారు. అది వారు అమలు చేసారా? గతంలో – 1986లో ఇదే అగ్రిమెంటు సందర్భంలో వారు కోర్టుకు వెళ్లారు. అప్పటి ప్రభుత్వం స్వయంగా కోర్టులో ఆ పిటిషనును డిస్మిస్ చేయించింది. కోర్టు ఆదేశానుసారంగా ఆ ఫ్యాక్టరీని 5 రోజులలో తెరవడం జరిగింది. లాకౌట్ అయి ఇప్పటికి 6 మాసాలు అయినా ఈ ప్రభుత్వం ఎందుకు చొరవ తీసుకోవడం లేదు? ఒకప్పుడు భారతీయ మజ్దూరు సంఘ నాయకుడు, వైస్ ప్రెసిడెంటుగా శ్రీ రామచంద్రారెడ్డిగారు ఆమరణ నిరాహార దీక్ష చేసారు. 16 రోజులు చేస్తే ఆనాటి ముఖ్యమంత్రిగారు స్వయంగా వెళ్లి ఈ ఫ్యాక్టరీ తెరిపిస్తానని చెప్పి 5 రోజులలో తెరిపించారు. ఈ రోజున ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవడం లేదు. లేబరు మినిస్టరుగారు చొరవతీసుకోవడం లేదు. గతంలో 5 రోజులలో హైకోర్టునుంచి డిస్మిస్ చేయించి ఫ్యాక్టరీని ప్రభుత్వం తెరిపించడానికి సహాయపడింది. అలాగే ఈనాడు ఈ ప్రభుత్వం ఎందుకు సహాయపడలేదు? వారికి 6 మాసాలనుంచి జీతాలు లేవు. కనీసం వారు పనిచేసిన 2 మాసాలకైనా వారికి జీతాలు యిప్పించండి. వారు పనిచేసిన 2 మాసాలకు జీతం కూడా ఇవ్వలేదు. వారికి ఉన్నటువంటి పి.ఎఫ్. ఖాళీ చేసారు. వారు నడిరోడ్డున పడ్డారు. ఆ కార్మికులను ఆదుకొనడానికి ప్రభుత్వం ఏమి చేస్తుందో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. చిత్తరంజన్‌దాస్:- అధ్యక్షా, ఈ మేటరు ఫ్యాక్టరీ మూతపడడానికి అక్కడ మేనేజిమెంటు, లేబరు మధ్య అగ్రిమెంటు కుదరకపోవడమనే విషయం వారు చెబుతున్నారు

మిస్టర్ స్పీకర్:- టైము సేవ్ చేయడానికి ఒక సలహా చెబుతాను. డిమాండ్సు ట్రిబ్యునల్‌కు పంపించారా? లేకపోతే సస్పెన్షను అయిన కేసులు పంపించారా? గవర్నమెంట్ టేకోవర్ చేయడానికి సిద్ధంగా ఉన్నారా? యూనియన్‌వారు నడపడానికి సిద్ధంగా లేరని అన్నారు- ప్రెసిడెంటు ఇక్కడే ఉన్నారు. ఆ ఫ్యాక్టరీ రీఓపెన్ కావడానికి మీ దగ్గర ఏమైనా పజెషను ఉందా లేకపోతే ఏమైనా యోచన చేస్తున్నారా అనే విషయం చెబితే చాలా టైము సేవ్ అవుతుంది.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- లేబర్ డిపార్టుమెంటుకు సంబంధించినంతవరకు లాకౌట్ ఎత్తి వేయడంకాని ప్రాసిక్యూషన్‌కు పంపించడం కాని జరిగింది. జీతాల గురించి ఇతర విషయాల గురించి మేనేజిమెంటు, లేబరుయూనియన్ మధ్య అనేకసార్లు నా ఛాంబర్‌లో చర్చ జరిగింది. నిన్న కూడా చర్చలు జరిపారు. ఇంతవరకు అగ్రిమెంటు కుదరలేదు. అగ్రిమెంటు తొందరగా కుదురుతుందనే ఉద్దేశంతో డిమాండ్లు మేముకోర్టుకు పంపించలేదు. అయితే ప్రాసిక్యూషను మాత్రం చేయమని కోర్టుకు పంపించడం జరిగింది. ఈ ఇండస్ట్రీస్ టేకప్ చేయడం గురించి కాని, ఐ.ఏ.ఎస్. ఆఫీసరును అప్పాయింటు చేయడం కాని మా డిపార్టుమెంటు పని కాదు. అయినప్పటికీ మేము దీనిని పరిశీలిస్తాము అధ్యక్షా.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- మీరు ఏమి ప్రయత్నం చేస్తున్నారు?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- మేము ప్రయత్నం చేస్తున్నామో లేదో మేనేజిమెంటుకు తెలుసు. లేబర్ యనియన్ నాయకులకు తెలుసు. మేము అనేకసార్లు మీటింగ్సు పెట్టడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- నెగోషియేషన్స్ ఫైనల్ స్టేజిలో ఉన్నాయి. ఆ నెగోషియేషన్స్‌లో తాము కూడా భాగస్వాములు. నెగోసియేషన్స్‌లో కాంప్రమైజు అయి సెటిల్‌మెంటు అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు కదా.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- రిజల్ట్సు రాలేదు. 6 మాసాలు అయింది. వర్కర్సు రోడ్డుమీద ఉన్నారు, తినడానికి తిండి లేదు. స్కూలు పిల్లలకు ఫీజులు కట్టడానికి వారి దగ్గర డబ్బులేదు. వారిని స్కూళ్లనుంచి తీసివేస్తున్నారు. ఎగ్జామినేషన్సుకు అటెండు కావడం లేదు.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- వేజెస్ ఇప్పించడానికి మేము రోజూ చర్చలు జరుపుతున్నాము. ఆ విషయం వారికి తెలుసు. యూనియన్ లీడర్సు వస్తున్నారు. శ్రీ జనార్ధన రెడ్డిగారు వస్తున్నారు. మేనేజిమెంటువారు వస్తున్నారు. నిన్న కూడా చర్చ జరిగింది. కనీసం 10 సార్లు అయినా మేము చర్చ జరిపాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- చర్చలు జరిగినా రిజల్ట్సు రావడం లేదు.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- వారికి జీతాలు ఇప్పించాలనే ఉద్దేశంతో కమీషనర్‌గారి దగ్గర, నా దగ్గర కనీసం 5, 6 సార్లు మీటింగ్సు జరిగాయి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ప్రాసిక్యూషను చేసిన తరువాత తెరవకపోతే యాజమాన్యాన్ని అరెస్టు చేయించండి. గవర్నమెంటు టేకోవర్ చేయమనండి అధ్యక్షా. ఎన్నో ప్రయివేటు ఇండస్ట్రీస్‌ను తీసుకున్నారు. మేనేజిమెంటు ఇచ్చిన అడ్వర్‌టైజ్‌మెంటు మీకు పంపిస్తాను అధ్యక్షా. యూనియన్ ప్రెసిడెంటును చీఫ్ ఎగ్జిక్యూటివ్‌కమ్మని అన్నారు. ఓపెన్‌గా లెటరుద్వారా ఛాలెంజి చేసినప్పుడు నేను చీఫ్ మినిస్టరుగారికి లేబరు మినిస్టరుగారికి లెటర్సు ఇచ్చాను. గవర్నమెంటు తరఫున ఒక ఐ.ఏ.ఎస్. ఆఫీసరును అప్పాయింటు చేయమనండి.

మిస్టర్ స్పీకర్:- జనార్ధనరెడ్డిగారూ, మీరు చాలా విషయాలు సూచించారు. మీరు రూల్ 74 క్రింద నోటీసు ఇచ్చారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, మేనేజిమెంటు ఇచ్చిన అడ్వర్టైజ్‌మెంట్ మీకు పంపిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీసు ఇచ్చినప్పుడు అది మాకు ఇచ్చారు, అది మా దగ్గర ఉంది, అది మాకు అక్కరలేదు. అది నేను చదివాను. అందుకే అది లిస్టులో వచ్చింది.

శ్రీ టి. బాల్‌రెడ్డి:- మినిస్టరుగారు మాట్లాడుతూ ఇండస్ట్రీస్ టేకప్ చేయడం, ఐ.ఎ.ఎస్. ఆఫీసరును అప్పాయింటు చేయడం తమ డిపార్టుమెంటుకు సంబంధం లేదని అంటున్నారు.

శ్రీ డి. చిత్తరంజన్‌దాస్:- అధ్యక్షా, మా పరిధికి మించి మేము చర్చిస్తున్నాము. మేము మాట్లాడుతున్నాము. మేము ప్రయత్నం చేస్తున్నాము, మేము చర్యకూడా తీసుకొంటున్నాము. లేబరు డిపార్టుమెంటు నెగ్లెక్టు చేయలేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, మేనేజిమెంటువారిని అరెస్టు చేయమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- జనార్ధనరెడ్డిగారూ, ఇక చాలించండి. మీరు చాలా ప్రయత్నం చేసారు. ఇంకా కొంత ఆశాజనకంగా ఉంది. నెగోషియేషన్సు నడుస్తున్నాయి. Let us with good results out of the negotiations.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఆపరేషను బాగా జరిగింది కాని పేషెంటు చనిపోయినట్లు ఉంది.

మిస్టర్ స్పీకర్:- శ్రీ జనార్ధనరెడ్డిగారూ, మీరు మీ కేసును చక్కగా ప్లీడ్ చేసారు. నిర్ణయం ఏమి అవుతుందో చూద్దాము. ఓపిక పట్టండి. ఇంకా ఆశ ఉంది.

(2) మద్రాస్ రాయల్ ఏజన్సీవారు ప్రపంచ అట్లాస్ ముద్రించి వాటి ఖరీదును ఎస్.సి., బి.సి. విద్యార్థుల ఉపకార వేతనముల నుండి తగ్గించుకొనుటను గూర్చి.

Dr. J. Geetha Reddy:- Government in G.O.Ms.No. 295, Education (SSE.I) Department, dt. 22.7.1988 have issued orders directing the FEDCOM (Andhra Pradesh State Cooperative Consumers Federation Limited) and HACA (Hyderabad Agricultural Cooperative Association) to include Rayala Prapancha Atlas (Telugu) for their purchase and distribution compulsorily along with the prescribed text books to all the students from VI to X Standards in the State for the year 1988-89 and for the subsequent years to all the students in VI Standard in

the State. It is also instructed that along with their distribution, discount of 10 the Royalty of 10% on their net purchases due to the Government shall be deducted at source and then pay the balance amounts of their purchases due to the suppliers. The cost of Atlas was indicated at Rs. 16/- in the same order.

2. In G.O.Ms.No. 166, Social Welfare (Q1) Department, dt. 5.10.1989 orders were issued reiterating the orders issued by Government in Education Department, directing to include Rayala Prapancha Atlas, to purchase and distribute to the Scheduled Caste, Scheduled Tribe and Backward Classes students compulsorily along with the prescribed Natinalised Text Books from 6th to 10th standard in the State and also subsequent years for the students inthe 6th standard from the issue of G.O., subject to the condition that the purchase and distribution discount of 10% should go to the PEDCON and the Royalty of 10% on net purchases should be made available to Government.

3. It was also directed that the supply of Rayala Prapancha Atlas should be linked up with the supply of N.T. Books to the Scheduled Castes, Scheduled Tribes and Backward Classes students studying in 6th to 10th standards. It was also directed to purchase Atlas during 1989-90 if funds are available and in subsequent years to include the expenditure under the budget provision of N.T. Books for the purchase of Atlas.

The Royal Agencies have represented to enhance the cost of the Atlas from Rs. 16/- to Rs. 18/- per copy stating that the cost of superior map litho used in the Atlas and cost printed have gone up more than two folds. The matter is under the consideration of the Government in Social Welfare Department. However on the endorsement communicated by the Education Department along with a copy of the representation of Rayala Agencies requesting for enhancement of the rate

from Rs. 16/- to Rs. 18/- and for placing indents accordingly some of the Social Welfare Officers have purchased Royal Atlas at Rs. 18/- per copy. So far 3,89,518 copies of the Atlas hae been purchased involving an expenditure of Rs.56,366 lakhs.

5. Thus the allegation of alleged corruption amounting to Rs.1.65 crores indulged in by the officers of the Social Welfare Department in getting World Atlas printed by Royala Agencies, Madras through Guntur based Agent at Rs. 8/- per copy but printed as Rs. 18/- per copy and deducting the cost price from the scholarship amounts paid to Scheduled Caste and Backward Classes students and supplied them with copies of World Atlas is not correct.

6. However whether the Royala Prapancha Atlas which is a private publication should be continued to be prescribed for purchase by Government institutions at Rs. 18/- per copy will be reviewed by the Government and necessary action taken.

శ్రీమతి పి· శమంతకమణి:- అధ్యక్షా, 11-5-88న రాయల ఏజన్సీ ఆనాటి విద్యాశాఖా మంత్రికి తెలుగు ప్రపంచ అట్లాస్ నేషనల్ టెక్స్ట్ బుక్స్‌ద్వారా అమ్మకం జరగాలని ఫెడ్కాన్, హాకా తరఫున అమ్మకం జరగాలని ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది· తద్వారా పదిశాతం రాయల్టీ టు గవర్నమెంట్, పదిశాతం డిస్కవుంట్ ద్వారా ఫెడ్కాన్, హాకా వారు అమ్మకం జరపాలని వారు కోరారు· ఈ ఫైయిల్ 166/ఎన్·ఎన్·సి 1/88 ద్వారా 21-6-88న అప్రూవల్ చేయడానికి - ఎందుకో ఆనాటి విద్యాశాఖా మంత్రి ఎగ్జామిన్ చేసి దానిని క్లోజ్‌చేయడం జరిగింది· అయితే 13-7-88న ఆ విద్యాశాఖామంత్రి పి·ఎన్· ద్వారా తిరిగి ఈ ఫైల్ రీసర్క్యులేషన్ చేయమని కోరడం జరిగింది· తరువాత వెంటనే ఈ ఫైల్ రీసర్క్యులేట్ చేయబడింది· ఆ విద్యాశాఖా మంత్రి జి·ఓ·నెం·295 ఎడ్యుకేషన్ డేటెడ్ 22-7-88 గల జి·ఓ·ను జారీ చేశారు· ఈ నేషనల్ టెక్స్టట్ బుక్స్ - కంపల్సరీగా ఈ తెలుగు ప్రపంచ అట్లాసు అమ్మకం జరగాలని జి·ఓ· వేశారు· ఆనాడు తెలుగు పదానికి ప్రాధాన్యత చాలా ఉంది కనుక - ఈ తెలుగు ప్రపంచ అట్లాసు అమ్మకం కంపల్సరీగా రు·16/- చొప్పున అమ్మకం జరగాలని ఉత్తరువు జారీ చేయబడింది· అయితే 4-9-88న డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌వారు ఈ ప్రతిపాదన మేరకు పేద విద్యార్థులకు రు·16/- చొప్పున కంపల్సరీగా కొనడంవల్ల చాలా కష్టాలు ఎదుర్కొంటారని ఒక ప్రతిపాదన తిరిగి డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీకి ఒక రిప్రజెంటేషన్ పంపడం జరిగింది· అయితే ఈ కంపల్సరీ అనేది తీసివేస్తే తప్ప ఈ కష్టాలు ఎదుర్కొనలేరు అనే విషయం గమనించి 22-7-88 నాడు ఇచ్చిన జి·ఓ·ను సవరించకుండా కేవలం ఫెడ్కాన్, హాకా, డి·ఎ·సి·లకు

మాత్రమే ఈ ఉత్తర్వు జారీ చేయబడింది అంటూ ఈ కంపల్సరీ అనే ఉత్తరాంశం తీసివేసి 8-9-88న ఈ జి.ఓ. పాస్ చేయడం జరిగింది. అయితే ఈ జి.ఓ.ద్వారా సంబంధిత సోషల్ వెల్ఫేర్ వారికి ఉత్తర్వులు జారీచేయడం జరగలేదు. ఇది ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో జరిగిన పొరబాటు. ఈ సోషల్ వెల్ఫేర్వారు మా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారిని అడగకుండా కేవలం 22-7-88నాడు వేసిన జి.ఓ.ను అనుసరించి 26-8-89న ఒక సంవత్సరం తరువాత సోషల్ వెల్ఫేర్ వారు ఈ అట్లాసు కొనడం జరిగింది. అది ఇక్కడ జరిగిన విషయం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా,......

Mr. Speaker:- It is admitted. కొంటున్నామని చెప్పారు - ధర ఎక్కువ అయిందని చెప్పారు. ఇంకా ఏమి అడుగుతారు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రులు ఇద్దరు చాలా స్పష్టంగా చెప్పారు. కుంభకోణం జరిగింది. జరగలేదు అని చాలా స్పష్టంగా చదివినారు. దీనివెనుక ఉన్న అధికారులు శాసనసభలో మంత్రిచేత స్టేట్మెంట్ ఈవిధంగా చదివిస్తున్నారని మీదృష్టికి తెస్తున్నాను. ఈవిధమైన కుంభకోణం నుంచి గెటౌన్ అవడానికి ఒక ఆన్సర్వ్రాసి మంత్రితో శాసనసభలో చదివించడం సహించరాని విషయం. ఈ అట్లాసు అనేది - దిస్ ఈజ్ రాయల్ అట్లాస్ (అంటూ అట్లాసు చూపించారు) ఇంకొకరి అట్లాసు ఉంది వేరే గవర్నమెంట్ పబ్లిష్ చేసింది. పది రూపాయలు దాని విలువ - ఇది 18 రూపాయలు. 1986లో ప్రింట్చేశారు. మన ప్రభుత్వం, మన ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువారు ఈ రాయల్ అట్లాసు విధిగా ప్రతివిద్యార్థి కొనాలనే సదుద్దేశంతో తీసుకున్న ఆలోచన - ప్రతి విద్యార్థి విధిగా కొనాలని, ఒక ప్రయివేటు డీలర్ వారికి అప్లయ్ చేస్తే, వారు స్పందించి, ప్రతి విద్యార్థి ఆంధ్రప్రదేశ్లో విధిగా కొనాలని ఒక జి.ఓ. జారీచేశారు. దీనికి స్పందించి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటువారు వెంటనే కొనడం ప్రారంభించారు. మంత్రి ఒక విషయం స్పష్టం చేశారు. అట్లాసులో ఉపయోగించిన సుపీరియర్ మ్యాపు లిథో ధర, ముద్రణ ఖర్చులు రెండింతలకు పైగా పెరిగినందువలన ఒక్కొక్క అట్లాసు ధరను 16 రూపాయల నుంచి 18 రూపాయలకు పెంచవలసిందని రాయల్ ఏజెన్సీవారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయం ప్రభుత్వ, సాంఘిక సంక్షేమశాఖ పరిశీలనలో ఉంది. ధరను 16 రూపాయల నుంచి 18 రూపాయలకు పెంచాలని, ఆ ప్రకారంగా ఇండెంట్లు పంపాలని కోరుతూ రాయల్ ఏజెన్సీ వారు చేసుకున్న వినతిపత్రం ప్రతితోపాటు విద్యాశాఖ పంపిన ఎండార్స్మెంటును పురస్కరించుకుని కొంతమంది సాంఘిక సంక్షేమ అధికారులు రాయల్ అట్లాసును ప్రతి ఒక్కంటికి 18 రూపాయలు చొప్పున కొనుగోలు చేశారు. ఇప్పటివరకు 3 లక్షల 89 వేల 518 ప్రతులను కొనుగోలు చేయడం జరిగింది. వీటి వ్యయం రు. 56.366 లక్షలు, అని మంత్రిగారి స్టేట్మెంటులో వివరించారు. ఇన్ని లక్షల రూపాయలు సాంఘిక సంక్షేమ అధికారులు యస్.సి., యస్.టి., బి.సి. విద్యార్థుల డబ్బు దుర్వినియోగం చేశారు. 10 శాతము రాయితీ 10 శాతము డిస్కౌంటు మొదటనే యిచ్చారు. గుంటూరులో ఏజెన్సీ ఉంది. క్రిష్ణల్ క్లియరుగా ఉంది. జి.ఓ.లకు అతీతంగా ప్రభుత్వ ఆదేశాలను కూడా లెక్క

చేయకుండా సాంఘిక సంక్షేమ అధికారులు వ్యవహరించారు కాబట్టి వారిని వెంటనే సస్పెండు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. హౌస్ కమిటీని వేయండి. కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగిందని మేము అన్నాము. కాని లక్షల రూపాయలు అని చెబుతున్నారు. హౌస కమిటీని వేయడానికి మంత్రిగారు ఒప్పుకోవాలి. అధికారులను సస్పెండు చేయాలి. So I request that a House Committee be appointed.

శ్రీ డి. కిరణ్‌కుమార్ (అప్పంపేట):- రాయల్ ఏజెన్సీవారు చేసుకున్న వినతి పత్రముతో 8 రూపాయల నుంచి 18 రూపాయలు పుస్తకానికి ధర నిర్ణయించారు, అని గౌరవనీయులైన మంత్రులు చెప్పారు. ఇది ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు నుంచి, సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు నుంచి జి.ఓ.లు చేశారు. అప్పుడు ఎవరు మంత్రిగా ఉన్నారు. అప్పటి మంత్రిగారు జాతీయం చేసిన పుస్తకాలతో దీనిని కలపడానికి ప్రయత్నం చేస్తూ ఉంటే ప్రభుత్వము కూడా చూస్తూ ఊరుకుంది. 60 లక్షల రూపాయలకు సంబంధించిన కుంభకోణం. 60 లక్షల రూపాయల కుంభకోణంలో మంత్రిగారికి భాగము ఉందా?

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టుమీద చెప్పండి.

శ్రీ డి. కిరణ్‌కుమార్:- 60 లక్షల రూపాయల కుంభకోణం జరిగింది. దీనిమీద ఎంక్వైరీ చేయించండి.

శ్రీ కె. రామచంద్రరావు (కొల్హాపూర్):- రెండు గుర్రాలపై స్వారీ చేస్తున్నారు. ఒకటి సోషల్ వెల్‌ఫేరు డిపార్టుమెంటు. రెండు ఎడ్యుకేషను డిపార్టుమెంటు. 8 రూపాయల నుంచి 18 రూపాయల వరకు అట్లాసు ధర పెరిగింది. 16 రూపాయల నుంచి 18 రూపాయల వరకు ఎందుకు పెంచినారు అనే విషయం స్పష్టముగా లేదు. అమాత్యులు స్పష్టముగా సమాధానం యివ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మంత్రులు అన్సరు చేయడం కోసము వారిని ఫీడ్ చేయడం కోసము అధికారులు ఎంతో మేనిప్యులేట్ చేసి ఆన్సరు మన ముందు పెట్టారు. యింత స్పష్టముగా వారి అన్సరువలన ఇన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగితే అందుకు బాధ్యులైన అధికారులమీద చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుకాడుతున్నారు. వారిని వెంటనే సస్పెండు చేయాలి. మంత్రిగారు ఎందుకు హెజిటేట్ చేస్తున్నారు? ఎంత మంది బాధ్యులో అంతమంది మీద చర్యలు తీసుకోవాలి. శాసనసభ్యులతో హౌస కమిటీని వేయాలి.

డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- మీ నాయకులు మాట్లాడినారు రవీంద్రనాథ్‌గారూ. ప్రతిదానికి ఇన్‌సిస్ట్ చేయకండి. యాక్షను తీసుకుంటారు. అప్పుడే ఒంటిగంట అవుతున్నది. దయచేసి కూర్చోండి రవీంద్రనాథ్ గారూ.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– 5–10–89న జి.ఓ. ఇష్యూచేశారు. రెండు నెలల లోపు ఎలక్షన్స్‌కు ముందు జి.ఓ. చేశారు. మొత్తం 56.366 లక్షల రూపాయలు యస్.సి., యస్.టి., బి.సి. విద్యార్థుల డబ్బునుంచి ఖర్చు పెట్టారు సాంక్షిక సంక్షేమ అధిరాకులు. పుస్తకం ధర 8 రూపాయల నుంచి 16 రూపాయలకు పెంచమని వారు కోరారు. ప్రభుత్వ ప్రెస్‌కు యిస్తే సప్లయి చేసేది. సాంఘిక సంక్షేమ అధికారులు విద్యార్థుల నుంచి 18 రూపాయలు వసూలు చేయడం జరిగింది. దీనిమీద హౌస్ కమిటీని వేయండి.

Dr. J. Geetha Reddy:- The Government have stopped further purchase of atlas and payment will be made after the enquiry at our departmental level is completed. It has already started on the Officers who have bought the atlas for the studens from VI to VIII standard.

Pending the outcome of the enquiry the payment has been stopped. The endorsement was by the then Minister (Sri P.Indra Reddy) for Education.

I would suggest that we entrust this case to the Commissioner for Enquiry, headed by Sri V.P. Rama Rao.

శ్రీమతి పి. శమంతకమణి:– అధ్యక్షా, అప్పటి విద్యాశాఖామాత్యులు శ్రీ పి. ఇంద్రారెడ్డి గారు ఎండార్స్‌మెంటుద్వారా వారు స్వయంగా ఆర్డర్సు వేయడం జరిగింది. హౌస్ కమిటీని వేయమంటున్నారు. హౌస్ కమిటీని వేయడం ద్వారా చాలా లేట్ అవుతుంది కాబట్టి సీనియర్ ఆఫీసరు ద్వారా ఎంక్వైరీ చేయించుతాము. ఎంక్వైరీ కమీషను ఏర్పాటు చేస్తాము. ఎంక్వైరీ చేయించుతాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, వారు యిచ్చిన సమాధానంతో మీరు శాటిస్‌ఫై అయ్యారా? ప్రింటింగు ప్రెస్‌కు యిచ్చి చేయిస్తే సరిపోయేది. 8 రూపాయల పుస్తకం ధరను 18 రూపాయలు చేసి ఒక కోటి 65 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారన్నాము మేము. కాదు 56 లక్షల రూపాయలు అని వారు ఒప్పుకున్నారు. I am requesting the Hon'ble Speaker that as a matter of abundant precaution files must be sealed. ఇంద్రారెడ్డిగారు సంతకం పెట్టివచ్చు. మరొకరు సంతకం పెట్టివచ్చు. ఏ ప్రభుత్వం చేసినా యాక్షను తీసుకోండి. సాంఘిక సంక్షేమ శాఖాధికారులు బి.సి., యస్.సి., యస్.టి., విద్యార్థులు పొట్టకొట్టి ఈ పుస్తకం కొనే విషయంలో కంపల్సరీ చేశారు.

మిస్టర్ స్పీకర్:– కమిషను ఎంక్వైరీ చేసి రిపోర్టు యిస్తారు.

ప్రభుత్వదృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల విషయములు:-(2) మద్రాస్ రాయల్ ఏజన్సీవారు, ప్రపంచ అట్లాస్ ముద్రించి వాటి ఖరీదును ఎస్·సి·, బి·సి· విద్యార్థుల ఉపకార వేతనములనుండి తగ్గించు కొనుటను గూర్చి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ప్రతి విద్యార్థి దగ్గరనుంచి కంపల్సరీగా పుస్తకము కొనిపించి డబ్బు వసూలు చేశారు· ఈ డబ్బునువారు దుర్వినియోగం చేశార· హౌస్ కమిటీ వేయండి· శాసనసభ్యులతో ఒక హౌస్ కమిటీని వేయండి· అధికారులను శిక్షించడానికి చర్యలు తీసుకోండి· మీరే నిర్ణయం తీసుకోండి·

మిస్టర్ స్పీకర్:- మినిస్టరుగారూ హౌస్‌కమిటీని వేస్తారా?

డాక్టర్ జె· గీతారెడ్డి:- హౌస్ కమిటీ అక్కర లేదు·

Sri Ch. Vidyasagar Rao:- It is not at all a commission. Why do you not take action against officials, and think of appointing a House Committee? ముఖ్యమంత్రిగారికి విన్నవించుకుంటున్నాను· యిది జరగకుండా ఉండడానికి ప్రివెంట్ చేయడానికి, సేవ్ చేయడానికి మీరు you may concede the demand of a House Committee.

Mr. Speaker:- I cannot force the Minister to have a House Committee.

Sri Ch. Vidyasagar Rao:- It is something supporting the Government.

Mr. Speaker:- I am not supporting anybody. Knowingly or unknowingly, you say some such things. Let us stop at that.

Sri Ch. Vidyasagar Rao:- The Minister has to take action and punish the officials. They have spent huge amounts unauthorisedly.

I want the Hon'ble Speaker to come to our rescue, when there is misappropriation of such a huge amount.

Mr. Speaker:- The Members may show me some provision where I can compel the Minister.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ముఖ్యమంత్రిగారు స్పందించాలి· మా రెస్క్యూకు రావాలి·

Dr. J. Geetha Reddy:- I do agree it is a serious matter. Disciplinary action is being taken against the erring officials. No purchases are being made now. The matter will goto the Commissioner for Enquiry.

డా· ఎం· చెన్నారెడ్డి:- కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీ ఆలస్యం చేయడం కాని లేక తోసిపుచ్చడం కాని కాదు· నిజంగా మీరు క్షమిస్తే, హౌస్‌కమిటీకి ఎంత టైం పడుతుందో దానికన్నా తొందరలోనే నెలలోపల విచారణ పూర్తి చేయిస్తాను·

మిస్టర్ స్పీకర్:- భవిష్యత్తులో కొనవద్దన్నారు For everything we cannot compel, Mr. Vidyasagar. Anything Chief Minister wants to say on the suggestion of Mr. Sagar.

Dr. M. Channa Reddy:- After the enquiry is completed necessary action will be taken and no one spared.

Mr. Speaker:- Now, the Chief Ministr is going to make a statement on Textile Policy.

ముఖ్యమంత్రి ప్రకటన: టెక్స్‌టైల్ పాలసీ గురించి·

Dr. M. Channa Reddy:- I invited the Chairman, National Textiles Corporation, New Delhi for discussion as to modernisation of the Ajamjahi Mills at Warangal, shifting and modernisation of Netha Spinning Mills in the twin cities and modernisation of other four spinning mills at Tadipatri, Adoni, Nirmal and Renigunda under the control of the National Textiles Corporation in the State. The officers of the Industries, Finance and Revenue Department and the APSEB attended the meeting. Government have considered the issues deliberated between the representatives of the Governent and the National Textiles Corporation and approved the following:

1. The National Textiles Corporation is to invest about Rs. 100 crores in three years for modernisation of Ajamjahi Mills, establishing a new Spinning Mill of 25,000 spindles capacity on the outskirts of Hyderabad, shifting it from its present location at Secunderabad and modernisation of other four spinning mills under the control of the National Textiles Corporation in the State. The modernisatioin will be on the basis of the technical studies made by the NTC.

2. Subject to legal feasibility, the State Government are to permit the NTC to dispose of surplus land in the premises of the Ajamjahi Mills at Warangal in open public auction for construction of housing colony and also to permit sale of the land at the lower tank bund where the Netha Spinning Mill is situated while the said mills is shifted to the out-skirts of the city. The NTC is to utilise the sale proceeds both at Warangal and Hyderabad for modernisation/ esblishment of its units within the State.

3. In the event of the looms in the composite Ajamjahi Mill are to be withdrawn and the Mill is to be converted as a major Spinning Mill, the looms are to be handed over to the workers at the depreciated cost which is to be paid in instalments to the management. There is to be no retrenchment of the workers at the Netha Spinning Mill on its shifting to the outskirts of the city and the present workers are to be provided free transport from the city to its new premises. The N.T.C. is to arrange for purchase of Cotton from the local farmers in Warangal District for use in its Spinning Mills. It is also to supply seed to the farmers the produce of which is used in the Spinning Mills of the N.T.C.

4. The State Government is to grant exemption to the Mills of the NTC from power cut for a period of five years.

5. The State Governent ae to defer payment of sales tax by the units of the NTC for a period of three years.

6. If any Government or Quasi-Government Department or Corporation or Federation or any other institution under the control of the State Government is to purchase any mill cloth, the said institution is to give priority to purchase the cloth of the NTC.

The Commissioner of Handlooms and Textiles is to sign the Memorandum of Understanding with the authorised representative of the National Textiles Corporation for implementation of the above decision.

శ్రీ టి. పురుషోత్తమరావు:– గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన స్టేట్‌మెంట్ అజంజాహి మిల్స్‌పై – నేను ఆ మిల్లు యూనియన్ అధ్యక్షుడిని కాబట్టి వారు ఆ ఇన్‌స్టిట్యూషన్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో తీసుకొన్న శ్రద్ధాశక్తులకు, వారికి నా హృదయపూర్వక థాంక్స్ తెలియజేస్తున్నాను. అజంజాహి మిల్లు అది చాలా క్రయిసిస్‌లో వున్న పరిస్థితులలో దాదాపు మిల్లుకు 30కోట్ల రూపాయలు ప్రత్యేకంగా ఇచ్చే ఏర్పాటు ఎన్.టి.సి.తో చేసి, స్పిన్నింగ్ మిల్లును మాడర్నయిజ్ చేసి, కాంపోజిట్ కల్చర్‌ను కాపాడుతూ, వివిధ భాగాలను ఇంప్రూవ్ చేసి, ఈ విధంగా చరిత్రాత్మకంగా, అజంజాహి మిల్లుకు ఎన్.టి.సి. ఛైర్మన్ వారు ముందే వాగ్దానము చేసినారు. ఇపుడు 1500 వున్న కార్మికులను మరల 6 వేలు కార్మికులుగా తీసుకొనిపోయే విధంగా ఒక ప్రాతిపదిక ఏర్పాటు

చేస్తానన్న విషయాన్ని తమద్వారా సభదృష్టికి తెస్తూ, ముఖ్యమంత్రిగారికి మరొకసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ బి.బాల్‌రెడ్డి:- ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. హైదరాబాదు నగరంలో వున్న డి.బి.ఆర్. మిల్లు ఏదయితే వుండెనో అందులో 3 వేల మంది....

మిస్టర్ స్పీకర్:- దీనిలో కవర్ అయింది. మీకు కాపీలు సప్లయి చేస్తారు.

Sri M. Raghuma Reddy:- I also offer my heartfull thanks to the Chief Minister for this gesture.

సభా కార్యక్రమము.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమ పర్మిషన్‌తో ఒక చిన్నిమాట చెప్పాలి. జిల్లాల వారీగా సమావేశాన్ని ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేశారు. ఈ రోజు సాయంత్రం 4-30 అనంతపూర్ జిల్లా దాని తరువాత 6-00 గంటలకు కడప, ఈ రెండూ ఏర్పాటు చేశారు. ఒరిజనల్‌గా సభ్యులందరికి కూడ సెక్రటేరియట్ అని ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం జరిగింది. ఈవినింగు సెషన్ ఉన్నటువంటి కారణాన ఇక్కడనే కమిటీ రూం నంబరు 2 లో ముఖ్యమంత్రి గారితో సమావేశము జరుగుతుంది కనుక దానిని అనంతపూర్ జిల్లా, కడప జిల్లా శాసన సభ్యులు దయచేసి గమనించి ఈ మార్పుని కొంచెము సహించాలి. కొంచెము ఇన్‌కన్వీని యన్సు అయినప్పటికి కూడా సాయంకాలం కూర్చుంటే తప్ప మన గవర్నమెంటు బిజినెస్ అవ్వదు. 1.30 మ.

Mr. Speaker:- The lists of Demands of today's agenda are postponed for tomorrow, but the other business meant for evening will be taken up at 4.00 p.m.,

Now the House is adjourned till 4.00 p.m. today.

(The House then adjourned at 1.31 p.m. to meet again at 4.00 p.m.)

ప్రభుత్వ బిల్లులు:
(1) 1990, తెలుగు విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు.
(1990 సం.పు. 3 నెం. ఎల్.ఎ. బిల్లు).

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, తెలుగులో బిల్లు ప్రవేశపెడితే మంచిది.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, 1990, తెలుగు విశ్వవిద్యాలయం సవరణ బిల్లు (1990 సంవత్సరపు మూడవ నెంబరు ఎల్.ఏ. బిల్లు)ను పరిశీలనలోకి తీసుకొనుటకు ప్రవేశపెట్ట కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మోషన్‌మూవ్డ్. ఈ సభ పరిశీలనకు బిల్లు ప్రవేశపెట్టబడినది. డిస్కషన్ నేను కరెక్ట్ ట్రాన్స్‌లేషన్ చేసినానా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కరక్ట్ ట్రాన్సలేషన్ చేసినాను గాని చివరన డిస్‌కషన్ అనే ఇంగ్లీషుపదం మరల వాడినారు.

(నవ్వులు)

అధ్యక్షా, ఈ తెలుగు విశ్వవిద్యాలయంకు సంబంధించి ప్రవేశపెట్టిన బిల్లు, నాకు అర్థం కానిది ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు ఛాన్సలర్‌గా ఉండే బదులు, గవర్నర్‌ను పెడుతూ ఒక ఆర్డినెన్సును తెచ్చారు. అసలు యీ రకంగా ఆర్డినెన్సులు తీసుకురావద్దని చెప్పడం జరిగింది. ఇప్పుడు రోశయ్యగారు చెప్పేది ఏమిటంటే యు.జి.సి.వారు ఇట్లానే చేస్తే మార్జినల్ గ్రాంటుయిస్తామని చెప్పినట్లు అంటున్నారు. ఇది డెమొక్రటిక్ కంట్రీ. అందువల్ల యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌వారు కూడా నామినేట్ చేయబడినవారినే పెట్టమనడం భావ్యంగా లేదు. అంతేకాకుండా యీ విధంగా ఆర్డినెన్సు ప్రవేశపెట్టడం, త్వరలో శాసనసభ సమావేశం జరగబోతూ ఉండగా యీవిధంగా ఆర్డినెన్సు తీసుకురావడం ఏమీ బాగాలేదు. ఇక్కడ ఒకసారి వాగ్దానం చేసినది ఏమిటంటే యీ ఆర్డినెన్సులు వీలైనంతవరకూ తగ్గించుకుంటామని ప్రభుత్వం తరఫునుంచి హామీలు యిచ్చారు. కాని యీ 4-6 నెలల్లో 4, 5 ఆర్డినెన్సులు యిస్యూ చేసారు. గతములో ఏదైనా అర్జెన్సీ ఉంటే కౌన్సిల్ ఉండేది కాబట్టి ఆలస్యం కావచ్చని యీ ఆర్డినెన్సులు యిస్యూ చేయడం జరిగేది. కాని యీవిధంగా యిప్పుడు అవసరం లేదు. మా పార్టీ తరఫునుంచి యీ విధంగా నిరంకుశంగా చేసే పద్ధతికి, యీ ఛాన్సిలర్‌గా గవర్నర్‌గారిని నామినేట్ చేసే పద్ధతిని వ్యతిరేకిస్తూ మంత్రిగారిని యీ విశ్వవిద్యాలయం బిల్లును ఉపసంహరించుకోవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- ఇపుడు యిస్యూ ఏమిటంటే ఒక యూనివర్సిటీకి ముఖ్యమంత్రి ఛాన్సలర్‌గా ఉండడం కొత్త ఏమీ కాదు. తమకు బాగా తెలుసు, నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీకి ఏ మదన్‌మోహన్‌గారు ఛాన్సలర్‌గా ఉన్నారు. అయితే ఏదో అత్తమీద కోపం బిడ్డమీద చూపించినట్లు ఎన్.టి.రామారావుగారిమీద, తెలుగుదేశం పార్టీవారిమీద ఉన్న కోపంతో యీ పని యీ కాంగ్రెసు ప్రభుత్వంవారు చేసారు. అయితే ఈ సందర్భం పురస్కరించుకొని తమద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, యీ తెలుగు విశ్వవిద్యాలయం అన్ని రకాలుగా సర్వాంగసుందరంగా చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మొట్టమొదటిది ఏమిటంటేఅసలు సైన్సు, మెడిసన్ కానివ్వండి. ఫిజిక్స్ నేచురల్ సైన్సు కానివ్వండి అన్నీ కూడా తెలుగు భాషలోనే అన్ని గ్రంథాలు తర్జుమా చేసి మొత్తం మన సిలబస్, పి.జి.కోర్సులలో కూడా తెలుగులో ఉండేటట్లుగా చేయవలసిన అవసరం ఉంది. అలా లేకుంటే ఇది మొక్కుబడిగా మాత్రమే ఉండిపోతుంది. తెలుగు అకాడమీని ఎంతో బలపరచవలసి ఉంటుంది. అదిఎలా తయారయింది అంటే అది పూర్తిగా నిర్వీర్యమై పోతూ ఉంది. ఏదైనా తెలుగు భాషను అన్నిరకాలుగా అభివృద్ధి చేయాలి. ఇదివరకు మనం చూశాము. ఉరుదూలోనే లా, మెడిసన్, సైన్సు, ఇంజనీరింగ్ వగైరా ఉన్నాయి. కాని మన తెలుగుభాష దగ్గరకు వచ్చేసరికి ఎలాంటి అభివృద్ధిని సాధించలేకపోతున్నాము. అది

చేయవలసిన అవసరం ఉంది. దానికో టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌పెట్టి కనీసం ఒక ఏడాది లోపల అన్ని రకాల సబ్జక్టులు తెలుగులో తీసుకువచ్చేలా పని చేయవలసిన అవసరం ఉంది. రెండవది, తెలుగు భాషలో ఉత్తీర్ణులైన వారికి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రకాల స్థాయిల్లో ఉద్యోగాలలో ప్రిఫరెన్స్ ఉంటుందని గ్యారంటీ ఇచ్చి దానిని అమలుపరిస్తే తప్ప లేకపోతే తెలుగుభాష ఇలాగే ఉంటుంది. మన మంత్రుల పిల్లలు, ఇతరులు అందరూ కూడా తమ పిల్లలను ఇంగ్లీషు మీడాయమ్ స్కూల్సుకే పంపుతారు. ఇంగ్లీషు, హిందీలలో పాసవుతేనే ఉద్యోగాలు దొరుకుతాయి. భవిష్యత్తు బాగా ఉంటుంది. వాతావరణం బాగా ఉంటుంది అంటే ఈ తెలుగు యూనివర్శిటీ పద్యాలు, నాటకాలు, నాటికలు వ్రాసుకొనే దానికి పనికి వస్తుంది. అది మంచిది కాదు, ఆ వాతావరణాన్ని మార్చండి. తెలుగులో ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగాలలో ప్రాతినిధ్యం ఇవ్వండి. అది ఆచరణలో రుజువు చేసుకోవలసిన అవసరం ఉంది. యూనివర్శిటీ సెనేట్‌లకు ఎలక్షన్స్ గురించి ఏమిటి? విద్యార్థి యూనియన్స్ ఉన్నాయి. వాటి గురించి ఎలక్షన్స్ జరుపుతాము అన్నారు. మరి ఇంతవరకు వేటి గురించి స్పష్టముగా ఏమి నిర్ణయం చేయలేదు. వాటి గురించి కూడా చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరంతా ఓపెన్ యూనివర్సిటీస్ గ్రాడ్యుయేట్స్ అయితే ఎట్లాగ - నిజమైన గ్రాడ్యుయేట్స్‌ను రానివ్వండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆర్డినెన్స్ అయితే తొందరపడి ఇచ్చిన వారు సిండికేట్, సెనేట్‌లకు ఎన్నికలు ఇందులో చేర్చవచ్చు కదా. అది ఎందుకు చేయలేదు? అది చేయకుండా ఆదరాబాదరా మీరు చేయడంవల్ల డెమోక్రసీకి ఎంత విలువ ఇస్తున్నది తెలుస్తోంది.

శ్రీ కె. ప్రభాకరరావు:- గౌరవ మంత్రివర్యులు ప్రప్రథమంగా చీఫ్‌మినిస్టర్ బదులు గవర్నర్‌ను పెట్టవలసిన అవసరం ఎందుకు వచ్చిందో, యు.జి.సి.వారు ఏ పోలసీ మేటర్ ప్రకారంగా ఆ విధంగా ఉండాలని చెప్పేసి వారు ఇన్‌సిస్ట్ చేస్తున్నారు అన్న విషయాన్ని ఒకసారి సభకు ఎప్రయిజ్ చేసి ఉన్నట్లయితే ఈ వేరియస్ లీడర్స్ అనుమానాలు వ్యక్తంచేసే దానికి ఆస్కారం ఉండదు కాబట్టి ఒకసారి సభకు తెలియపరిస్తే బాగుంటుందేమోనని అనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- రిప్లయిలో చెపుతారు.

శ్రీ కె. ప్రభాకరరావు:- అది చెపితే డౌట్స్ ఉండవు. తరువాత నాకు ఉండేటటువంటి వ్యక్తిగతమైన అభిప్రాయం ఏమిటంటే ఒక ఇంగ్లీషు లెక్చరర్ ఆక్స్‌ఫర్డులో చదివాడని, కేమ్‌బ్రిడ్జిలో చదివాడని లేకపోతే డబల్ ఎమ్.ఏ., ట్రిబుల్ ఎమ్.ఏ. అని చెప్పి వారికి సేలరీస్ ఎంతో బ్రహ్మాండముగా పెడతారు. బేసిక్ సేలరీ బాగా ఇస్తారు. అదే ఒక తెలుగు పండితుడు ఉన్నప్పుడు 12, 14 సంవత్సరాలు చదివి ఒక ప్రత్యేకమైన సబ్జక్టులో నిష్ణాతుడు అయితే వారికి ఇచ్చే సేలరీస్ ఏమిటంటే ఆఫ్టర్ ఆల్ తెలుగు పంతులు, తెలుగు మాష్టారు అనేటటువంటి తేలిక భావముతో చూసేటటువంటి పరిస్థితి కనపడుతోంది. ఆ విధంగా కాకుండా మన మాతృభాష తెలుగులో నిష్ణాతులైన వ్యక్తులకు వారికి ఇచ్చేటటువంటి భృతిని బాగా పెంచాలని చెప్పేసి నేను ఈ సందర్భముగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- తెలుగు విశ్వవిద్యాలయమును ప్రారంభించిన ఉద్దేశం ఏమిటంటే తెలుగు భాష అభివృద్ధి కావాలని. తెలుగుభాష కూడా శాస్త్రీయ, సాంకేతిక,

ఇతర రంగాలలో కూడా ఇంగ్లీషులో ఉన్నదానిని అనువాదం చేసి శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం కలిగించాలని విద్యార్థులకోసం ప్రత్యేకంగా ఈ తెలుగు యూనివర్శిటీని స్థాపించడం జరిగింది. ఈ స్థాపించినప్పటి నుంచి ఎన్ని కోర్సులలోమార్పులు జరిగాయి? ఎంత అనువాదం జరిగింది? పుస్తకాలు తెలుగులో కూడా ప్రింట్ వేశారా? వాటిని విద్యార్థులకు అందజేస్తున్నారా? మన భాష శాస్త్రీయ, సాంకేతిక, ఇతర రంగాలలో ఏమి అభివృద్ధి అయింది అని మంత్రిగారిని అడుగుతున్నాను. తెలుగు విశ్వవిద్యాలయం యొక్క ప్రధాన ధ్యేయం, ఆశయం శాస్త్రీయ, సాంకేతికపరంగా ఉన్న పుస్తకాలు అన్నీ ఇంగ్లీషులోనే ఉన్నాయి కాబట్టి వాటిని తెలుగులోకి అనువాదం చేసి తెలుగులోనే నేర్చుకునే దానికి విద్యార్థులకు వాటిని అందించాలని, తెలుగులోనే బోధన జరగాలన్న ఉద్దేశముతో ఈ విశ్వవిద్యాలయం స్థాపించడం జరిగింది. కాని ఎంతవరకు సాధించగలిగాము, ఎంతవరకు పురోగమించాము అనేది స్పష్టముగా మంత్రిగారు చెప్పవలసిప అవసరం ఉంటుంది. కాని తొందరపడి ఈ ఆర్డినెన్స్‌ను తీసుకురావలసిన అవసరం ఏమి ఏర్పడిందో నాకు అర్థం కావడం లేదు. మనదేశానికి అత్యవసర పరిస్థితి వచ్చిందా? మన రాష్ట్రానికి అత్యవసర పరిస్థితి వచ్చిందా – తెలియడం లేదు. కాబట్టి ఈ ఆర్డినెన్స్ తీసుకురావలసిన అత్యవసర పరిస్థితి కూడా ఏమీ లేదు. మరి సమగ్రమైన చట్టం తీసుకువస్తే మేము ఆహ్వానించే వారం కాని ఇది ముఖ్యమంత్రిని తీసేసి గవర్నర్‌ని పెట్టడం ఈ రెండు వర్డ్స్ తప్ప బేధం లేదు. సిండికేట్‌కు మన శాసనసభ నుంచి కూడా ఎన్నిక చేయవలసి ఉంది. విద్యార్థుల నుంచి ఎన్నిక చేయవలసిన ఉంటుంది. విద్యావేత్తల నుంచి నామినేట్ చేయవలసి ఉంటుంది. చీఫ్ మినిస్టర్‌కు బదులు గవర్నర్ అని పెట్టి మేము బ్రహ్మాండమైన, సాహసోపేతమైన చర్య తీసుకున్నామని చెప్పేటందుకే ఇది ఉపయోగపడుతుంది. కాబట్టి ఇది సరయినది కాదు. సమగ్రమైన చట్టము తీసుకువచ్చేదానికి మీరు ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ఇది గతములో ఉండేది. దానివిధంగా చేయాలని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ఇది హడావిడితో చేయవలసిన అవసరం లేదు. కాని ఈ చట్టం గతములో వచ్చినప్పుడు ముఖ్యమంత్రిని పెట్టడానికి మా పార్టీనుంచి మేము వ్యతిరేకించాము. ఎందుకంటే ముఖ్యమంత్రిగారికి అత్యధిక పనులు ఉంటాయి. వారికి కార్యక్రమాలు ఉంటాయి. ఇది ఒక పద్ధతి ప్రకారంగా ఉంటుంది కాబట్టి మేము అప్పుడు మా పార్టీవైపు నుంచి వ్యతిరేకించాము. ప్రజాస్వామ్య పద్ధతిలో ఈ చట్టం తీసుకురావాలని మేము కోరినాము. కాని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం సమగ్రమైన చట్టము తీసుకురానందుకు, హడివిడిగా ఆర్డినెన్స్‌ద్వారా అమలుచేసినందుకు మా పార్టీ వ్యతిరేకిస్తూ ఉంది.

శ్రీ వై. రామకృష్ణుడు(తుని):– స్పీకర్ సర్, తెలుగు యూనివర్శిటీ బిల్లును మా పార్టీ వ్యతిరేకిస్తోంది. ఎందుచేతనంటే రెండివిధాలుగా చూసినట్లయితే–మొట్టమొదటగా, గవర్నమెంట్ మారినప్పుడు ఎవరి పాలసీలు వారికి ఉంటాయి కాని, ఆ పాలసీలు ఇంప్లిమెంట్ చేయాలనే ఆతృత ఉన్నప్పటికి కూడా దగ్గరలోనే శాసనసభ సమావేశం అవుతూ ఉండగా వెళ్ళిపోయిన గవర్నరుచేత కావాలని సంతకం పెట్టించుకోవడం మరి ఎంతో ఆతృతతో ఎంతో తొందరగా ఆర్డినెన్స్ ఇస్యూ చేయవలసిన అవసరం, లేదని కూడా ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే ముఖ్యంగా మిగతా యూనివర్శిటీస్ కంటె తెలుగు యూనివర్శిటీకి ఒక ప్రత్యేకతను సృష్టించడం జరిగింది. ఇది మొట్టమొదటగా పెట్టినటువంటి తెలుగు యూనివర్శిటీ. దీనియొక్క ఆశయం, ఆదర్శం తెలుగుభాషను పెంపొందించాలని, అభివృద్ధి చేయాలని, అదేవిధంగా తెలుగుభాషకు, తెలుగు సంస్కృతికి సంబంధించిన కళలు, నాట్యం ఇవన్నీ అభివృద్ధి చేయాలనే ఉద్దేశముతో చేసినటువంటి

చట్టం. దీనిలో మరి రాష్ట్రప్రజలచేత ఎన్నుకోబడినటువంటి, తెలుగుభాషకు సంబంధించినటువంటి ఒక వ్యక్తి ఉన్నట్లయితే మన తెలుగు సంస్కృతి, తెలుగుభాష అన్నివిధాలుగా ఆయనకు తెలిసి ఉంటాయి కాబట్టి అదేవిధంగా రాష్ట్రప్రజలచేత ప్రజాస్వామికంగా ఎప్పుడయితే ఎన్నుకోబడ్డారో ఆయనకు ఎక్కువగా రెస్పాన్స్‌బిలిటీ ఉంటుంది. ఆ రెస్పాన్సిబిలిటీ కాకుండా గవర్నమెంటులో చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా కూడా ఆయన సరయిన నిధులు కేటాయించడం ద్వారా దానికి ప్రాముఖ్యత చూపించి యూనివర్సిటీని, భాషను, సంస్కృతిని అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశముతో మరి తెలుగు యూనివర్శిటీకి ఛాన్సలర్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రిని ఉంచడానికి గత ప్రభుత్వం చేసినటువంటి చట్టానికి మార్పు తీసుకువచ్చారు. ఇది సరైన పద్ధతి కాదని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా గవర్నర్లను ఛాన్సలర్స్‌గా నియమించడం కన్‌వెన్షన్ అని అన్నారు. అయితే తెలుగు యూనివర్శిటీని మొట్టమొదటిసారిగా స్థాపించడం జరిగింది. దానికి ముఖ్యమంత్రిని ఛాన్సలర్‌గా పెట్టడం జరిగింది. ఈ కన్‌వెన్షన్ దీనితోనే ప్రారంభమైంది. అందువల్ల తెలుగు యూనివర్శిటీ ఛాన్సలర్‌గా ముఖ్యమంత్రి వుండడం సబబు, ఏ వ్యక్తి ముఖ్యమంత్రి అయినా సరే అతనే ఛాన్సలర్‌గా వుండం సబబు. గవర్నర్లను ఛాన్సలర్‌గా పెడితే బాగుంటుంది, ఎందుకంటే వారు రాజకీయాలకు అతీతంగా వుంటారని అన్నారు కాని ఈనాడు వారు రాజకీయాలకు అతీతంగా వుండడం లేదు. గవర్నర్లు ఇతర రాష్ట్రాలనుంచి రావడం, వారికి తెలుగు సాహిత్యం, భాషకు, సంస్కృతికి సంబంధించి సరైన అవగాహన వుండకపోవడంవల్ల తెలుగు యూనివర్శిటీకి గవర్నరును ఛాన్సలర్‌గా పెట్టం కన్‌వెన్షన్ కాకూడదు. అదేవిధంగా యు.జి.సి. గ్రాంట్స్ రావని చెప్పారు. అది మాత్రం నిజం కాదని నా అభిప్రాయం. యు.జి.సి. వారు పర్మిషన్ ఇచ్చి ఉందురు, కాని ఈలోగా ప్రభుత్వం మారింది. ఈ ప్రభుత్వం వచ్చింది. యు.జి.సి.వారు గ్రాంట్స్ ఇచ్చేటప్పుడు ప్రొస్ అండ్ కాన్స్ ఆలోచించి ఇచ్చి వుందురు, కాకపోతే కాస్త ఆలస్యం జరిగి వుండేదేమో తప్ప గ్రాంట్ మాత్రం వచ్చేదే. ఏదో ఈ కారణాలు పెట్టుకొని గవర్నరును ఛాన్సలర్‌గా పెట్టడం సమంజసంగా లేదని మనవిచేస్తూ, మా పార్టీ తరఫున ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను. తెలుగుభాషకు, తెలుగు సంస్కృతికి సంబంధించిన యూనివర్సిటీ తెలుగు యూనివర్సిటీ కాబట్టి దానికి తెలుగువాడైన రాష్ట్రముఖ్యమంత్రి ఛాన్సలర్‌గా వుండడం సమంజసమని భావిస్తున్నాను కాబట్టి మంత్రిగారు ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. నర్సింహారెడ్డి:- అధ్యక్షా, విద్యాశాఖ మంత్రి రోశయ్యగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మా నాయకుడు, ముఖ్యమంత్రి అయిన చెన్నారెడ్డిగారు పదవీ వ్యామోహం లేకుండా ఈ బిల్లును ప్రవేశపెట్టారు. గతంలో తెలుగు యూనివర్సిటీ ప్రారంభించినప్పుడు ఛాన్సలర్‌గా ముఖ్యమంత్రిగారు వుండాలని అనడం అధికార దాహంతో చేసిన పనే తప్ప మరొకటి కాదు, మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పదవి మాకు అవసరం లేదని ముఖ్యమంత్రిగారు ప్రప్రథమంగా గవర్నరుగారి ప్రసంగంపై ఇక్కడ మాట్లాడుతూ చెప్పడం జరిగింది. ఆ ప్రకారం ఈనాడు విద్యాశాఖామంత్రి రోశయ్యగారు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. గవర్నరుగా ఏ వ్యక్తివున్నా గవర్నరు ఇనిస్టిట్యూషన్‌కు డెమొక్రసీలో తగిన గౌరవం, తగిన ఇంపార్టెన్స్ ఇచ్చి గవర్నరుగారే యూనివర్సిటీకి ఛాన్సలర్‌గా వుండాలని ఈ బిల్లు తేవడం జరిగింది కనుక మీద్వారా రోశయ్యగారిని అభినందిస్తూ ఈ బిల్లును పాస్ చేయాలని సభకు మనవిచేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా ఈ రోజు తెలుగు యూనివర్సిటీ బిల్లును మంత్రిగారు సభలో ప్రవేశపెట్టడం జరిగింది. అయితే ఇందులోని అంశాలు పరిశీలించి నప్పుడు తెలుగు యూనివర్సిటీలో పాఠ్యాంశాల గురించిగాని, సాహిత్యాభివృద్ధికి సంబంధించిన అంశాలుగాని లేకుండా కేవలం గవర్నరును ఛాన్సలర్‌గా ఉంచాలని మాత్రం ఆ బిల్లు తేవడం జరిగింది. ఇంతకుముందు రోశయ్యగారు చెప్పింది ఏమిటంటే రాష్ట్రంలోని ప్రజలచేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి ఛాన్సలర్‌గా వుండడంవల్ల యు.జి.సి.వారు గ్రాంట్స్ ఇవ్వడం జరగదని చెప్పడం జరిగింది. అయితే పశ్చిమబెంగాల్‌లోని శాంతినికేతన్ యూనివర్సిటీకి ప్రైమ్ మినిస్టరుగారు ఛాన్సలర్‌గా వుండడం జరిగింది. డీమ్డ్ యూనివర్సిటీ స్టేటస్‌కూడా దానికి వుండడం జరిగింది. ఈ ప్రభుత్వం యూనివర్సిటీలకు స్వయంప్రతిపత్తి ఇవ్వడం జరుగుతుందనీ చెప్పడం జరిగింది. కాని ప్రజలచేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రికాకుండా గవర్నరును ఛాన్సలర్‌గా ఉంచినంతమాత్రాన యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి వుంటుందన్న ఆలోచన మాత్రం తప్పు. ఎందుకంటే మా సి.పి.ఎం. నాయకులు కూడా చెప్పడం జరిగింది. ఎందుకంటే సిండికేట్‌కు ఎన్నికలు జరపకుండా నామినేట్ చేస్తున్నారు. సిండికేట్‌లో సభ్యులను నామినేషన్ పద్ధతిప్కై నియమిస్తారా? లేక ఎన్నికలు జరుపుతారా? స్టూడెంట్స్‌కు, టీచర్స్‌కు అందులో ప్రాతినిధ్యం కల్పిస్తారా అనేది పొందుపరచకుండా కేవలం ముఖ్యమంత్రి బదులు గవర్నరును ఛాన్సలర్‌గా ఉంచడానికి మాత్రం ఈ బిల్లును తెచ్చారు. ఇది చేసినంత మాత్రాన స్వయంప్రతిపత్తి ఎలా వుంటుంది? మనదేశం ఇతర దేశాలతో పోల్చినప్పుడు 30, 40 సంవత్సరాల వెనుకబడి వుంది, అలాంటి పరిస్థితులలో ఏ పార్టీ ప్రభుత్వం వున్నప్పటికీ నాయకులు, అధికారులు డైరెక్టుగాగాని, ఇన్‌డైరక్టుగా గాని యూనివర్సిటీ ఫంక్షనింగులో ఇన్‌వాల్వ్ అయి బేక్‌డోర్‌లో గవర్నరును ఉపయోగించుకోవడం జరుగుతోందని మనకు తెలుసు. గత ప్రభుత్వం వుండగా ఎస్.వి. యూనివర్సిటీలో వారు ఒక పేనల్‌ను తయారుచేస్తే, చీఫ్ మినిస్టరుగారు ఇంకో పేనల్‌ను సజెస్ట్ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- మీరు ఫస్ట్‌టైం ఎం.ఎల్.ఏ. అనుకొంటాను. చీటికిమాటికి గవర్నరు పేరు తీయడంగాని, గవర్నరుకు అట్రిబ్యూట్ చేయడం గాని మంచిది కాదు. గవర్నరు తనంతటతాను ఏమీ చేయడు. ఏమైనప్పటికీ పేర్లు చెప్పడం మంచిది కాదు.

శ్రీ డి. రాజగోపాల్:- కేవలం గవర్నరు అని మార్చినంత మాత్రాన యూనివర్సిటీలలో స్వయంప్రతిపత్తి వుండదని చెపుతున్నాను. అందుకు ఉదాహరణ చెప్పాను. అంతేకాని గవర్నరు గురించి కాదు. ఈనాడు యూనివర్సిటీలకు స్వయంప్రతిపత్తి కల్పించడానికి, ఫైనాన్స్ విషయంలోగాని, ఇతర విషయాలలోగాని అన్ని అధికారాలను వైస్-ఛాన్సలర్లకే కల్పించి ప్రభుత్వం డైరెక్టుగాగాని, ఇన్‌డైరెక్టుగా గాని యూనివర్సిటీల ఫంక్షనింగ్‌లో జోక్యం కల్పించుకోవడం జరగదని హామీ ఇస్తారా అని అడుగుతున్నాను. ఎందుకంటే గత 30 సంవత్సరాలుగా యూనివర్సిటీలవారు ప్రతి చిన్న పనిని ప్రభుత్వం డైరెక్షన్‌మీద చేస్తున్నారు తప్ప ఇండివిడ్యువల్‌గా చేయడంలేదు. అలా చేస్తున్నవారికి అడ్డుకట్ట కట్టడం జరుగుతోంది. యూనివర్సిటీల అటానమీని రెస్టోర్ చేస్తామన్నారు, ఏవిధంగా చేస్తారు? మీరు సిండికేట్లకు ఎన్నికలు జరిపించండి, విద్యార్థులకు, లెక్చరర్లకు ప్రాతినిధ్యం కల్పించండి అని మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. అది చేయకుండా సిండికేట్ సభ్యులను నామినేషన్ప్కై నియమిస్తే స్వయంప్రతిపత్తి అనేది ఒక మాయ, మీరు చెప్పేది కబుర్లు తప్ప ఎందుకూ ఉపయోగపడవు. యూనివర్సిటీ అభివృద్ధికి ఫైనాన్స్ విషయంలోగాని

తదితర విషయాలలోగాని స్వతంత్రంగా వ్యవహరించే అవకాశాన్ని కలుగజేయండి తప్ప కేవలం ముఖ్యమంత్రిని తీసివేసి గవర్నరును ఛాన్సలర్‌గా నియమించినంత మాత్రాన మీరు అనుకొన్నది నెరవేరదు· గవర్నరును ఛాన్సలర్‌గా చేస్తూ ఈ బిల్లు తెచ్చినందుకు మా పార్టీ తరఫున మరొకసారి నిరసన తెలియజేస్తూ, అదేవిధంగా తెలుగు యూనివర్సిటీలో ఏవిధంగా సాహిత్యాభివృద్ధికి, భాషాభివృద్ధికి ప్రయత్నం చేస్తారో చెప్పనందుకు నిరసన తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు· అందులో కూడా ఒక ఆర్డినెన్సు రీప్లేస్ చేస్తూ తెచ్చిన బిల్లు· 4 – 5 నిముషాలు సమయంలో అయిపోతుందని అనుకున్నాను· కాని, ఇప్పటివరకు 7 మంది మాట్లాడారు· పెద్దలు శ్రీ రాఘవరెడ్డిగారు, శ్రీ ఓంకార్‌గారు, శ్రీ ప్రభాకరరావుగారు, శ్రీ విఠల్‌రెడ్డిగారు, శ్రీ రామకృష్ణుడుగారు, శ్రీ నర్సింహారెడ్డిగారు, శ్రీ రాజగోపాల్‌గారు మాట్లాడారు వారందరికి నా ధన్యవాదాలు·

అధ్యక్షా, కొందరు, యీ బిల్లును వ్యతిరేకిస్తూ సపోర్టు చేయనక్కరలేదు అన్నారు· ఏమి మాట్లాడినప్పటికీ కూడా ప్రధానంగా ఒక మాట చెప్పారు· ఆర్డినెన్సును జారీ చేయవలసిన అవసరం ఏమి వచ్చిందన్నారు· ఎందుకు తొందరపడ్డారనే మాట చెప్పారు· మేము ఆర్డినెన్సును పెట్టలేదు· పాత చరిత్ర లెక్కలు చూస్తే 1978 నుంచి 1983 వరకు కూడా యీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసిన 5 సంవత్సరాలలో ఎన్ని చేశారో చూస్తే తెలుస్తుంది· ఇప్పుడు మిత్రులు, మాట్లాడిన స్నేహితులు రెండు ఏళ్లలో రికార్డు బద్దలుకొట్టి, ఐదేళ్లకు మించిన ఆర్డినెన్సులను జారీ చేశారు· అయితే మీరు ఆర్డినెన్సులను జారీ చేశారు కాబట్టి, మీ దారిలో పోతామని చెప్పడం లేదు· కాని దయచేసి, మీరు కూడా ఎప్రిషియేట్ చేయవలసిందిగా మనవి చేస్తున్నాను· అధ్యక్షా, తెలుగు యూనివర్సిటీకి సంబంధించినంతవరకూ·····

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:–మేము ఆనాడు కూడా వారిని వ్యతిరేకించామండి· ఇదే శాసనసభలో ఆర్డినెన్సులను ఇష్యూచేస్తే ఖచ్చితంగా నిలబడి మాట్లాడాము· మానుకుంటామని మానుకున్నారు·

శ్రీ కె· రోశయ్య:– రాఘవరెడ్డిగారు అప్పుడప్పుడు చక్కగానే మాట్లాడుతుంటారు· సంతోషమే· బి·జె·పి· తరఫున 10 లక్షల పుస్తకాలు అచ్చువేశారు· ఇది ఆర్డినెన్సుల రాజ్యమా అని వారు కూడా అన్నారు· సంతోషం వారు ఆ మాట అన్నందుకు· వారు ఆర్డినెన్సులు ఇష్యూ చేశారు కాబట్టి, మేము కూడా ఇష్యూ చేస్తామని, ఆ దారిలో పోతామని కాదు· తెలుగు యూనివర్సిటీకి సంబంధించి దానికి ఛాన్సలర్‌గా ముఖ్యమంత్రి గారిని పెట్టుకున్న తరువాత 25 సెప్టెంబరు, 1987న యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ వారు మన రాష్ట్రానికి వ్రాసిన ఉత్తరాన్ని ఒకసారి చదివి వినిపిస్తాను·

Dear Sri Rao,

As you are aware, the two new Universities viz., the Telugu University, Hyderabad and the University of Health Sciences, Vijayawada have been established by the Acts of the State Legislature of Andhra Pradesh. While examining the action on these Universities, it has been observed that provision has been made in the Acts that the Chief Minister of

Andhra Pradesh shall be the Chancellor of these two Universities. In all the Acts of State's Universities including the Acts of other Universities in the State of Andhra Pradesh, the Governor of the State is the Chancellor of the Universities.

In the Report of the Committee to enquire into the working of the Central Universities it has been suggested that the Governor of the State, in which the Universities is located, may be the Chancellor of the University.

The recommendations made in the Report of the above Committee have been generally accepted by the University Grants Commission.

It may also be stated in this connection, that in the programme of action of the New Education Policy, 1986, it has been emphasized that one of the malices which has eaten into the educational system is unwarranted interference by political and administrative centres of power.

In view of the above, the Commission would appreciate, if you can take steps to modify the Acts of these Universities and include the Governor as the Chancellor of these Universities.

ఈ ఉత్తరం వచ్చిన తరువాత కూడా ప్రభుత్వం చర్య తీసుకోలేదు. యు.జి.సి. వారు గ్రాంట్సు ఇవ్వడానికి, రికగ్నిషన్ ఇవ్వడానికి అంగీకరించలేదు. తరువాత, 15 మే, 1987 తారీఖున మరొక ఉత్తరం వచ్చింది. యు.జి.సి. నుంచి. శ్రీ ఆర్. పార్థసారధి, సెక్రటరీ, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారికి దీనిలో వారు ఏమి వ్రాశారంటే The letter was written by the Unversity Grants Commission to Sri R. Partha sarathy, Secretary to Government, Education Department, Government of Andhra Pradesh.

I am directed to refer to your letter No. 69343/UE-3/85-2 dated 17.3.1988 on the subject mentioned and to say that in most of the Universities, the Governor is the Chancellor and as such, it is desirable that the Telugu University should also fall in line with the same. A major departure from the general practice would need wider discussions among academicians and Vice-Chancellors and by the Association of Indian Universities and the University Grants Commission, which can be done in the course of time. అధ్యక్షా, యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్‌వారు టైమ్ అండ్ ఎగైన్ సలహా ఇవ్వడమే కాకుండా గ్రాంట్సు కూడా ఆపివేస్తే, ఇది ఒక ప్రమాదమైన కార్యక్రమం అవుతుంది. యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ వారి అర్హత పొందాలి అనేటటువంటి ఆలోచన ఒక భాగం. ఎన్నికలు అయిపోయిన తరువాత నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రిగారు ఛాన్సలర్ అనే మాట విని, తరువాత ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. నేను ఒక్కరోజు కూడా ఏ యూనివర్సిటీకి ఆధిపత్యం వహించడం నాకు ఇష్టం లేదు. నేను ఉండాలని కోరుకోవడం లేదు. సహజంగా అందరమూ ఒక అధికారం

ఉంటే మరొకటి కావాలని కోరుకునే రోజుల్లో కూడా ఆ యూనివర్సిటీకి సంబంధించినంత వరకు మా ప్రమేయం ఉండకూడదని, వారి ఎడ్మినిస్ట్రేషన్‌లో జోక్యం ఉండకూడదు, ఇది వాంఛనీయం కాదనే ఉద్దేశ్యంతో ఆర్డినెన్సును ఇష్యూ చేయడం జరిగింది. రెండు ఏస్పెక్ట్సు ఉన్నాయి. యు.సి.సి. ఎలిజిబిలిటీ సంపాదించుకోవాలని ఒకటి. రెండవది – కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆలోచన ఏమిటంటే, వీటినన్నిటినీ జోడించి మేము ఉండకూడదు, దేశంలో అనేక యూనివర్సిటీలలో సర్వసాధారణంగా ఉన్న పద్ధతిలోనే గవర్నరును ఛాన్సలర్‌గా పెట్టాలనే బలమైన కోరిక, వీటన్నిటినీ కూలంకషంగా ఆలోచించడం, మనం ఎటు తిరిగీ త్వరలో యీ మార్పు తీసుకురావాలనే నిర్ణయానికి రావడం జరిగింది. మార్చి 31తో అంతమయ్యే ఆర్థిక సంవత్సరానికి మీరు మార్పులు తెస్తే ఎడ్మిట్ చేస్తామని సూచన ప్రాయంగా చెప్పినప్పుడు దీన్ని తీసుకురావడం జరిగింది. ఎప్రిషియేట్ చేస్తారు అనుకున్నాను. ఇలా తీసుకురావడం వల్ల యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ రికగ్నిషన్ ఇచ్చి, గత సంవత్సరానికి కూడా గ్రాంట్సు 20 లక్షల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. దీనివల్ల ప్రతి సంవత్సరం ఒక కోటి 20 లక్షల రూపాయలు పొందడానికి అవకాశం ఏర్పడింది. ఇదే కాకుండా నూతన భవనాల నిర్మాణం కోసం యు.జి.సి. నుంచి కొంత సహాయం పొందే అవకాశం ఏర్పడింది. అన్నిటికంటే మించి గౌరవనీయులైన కొందరు మిత్రులు చెప్పారు. మీరు దీనికి ఒక్కదానికే తీసుకుంటారా? మిగిలిన వాటికి కూడా మార్పులు తీసుకురాబడాలి అన్నారు. సెనేట్, సిండికేట్‌లకు ఎన్నికలు ఎప్పుడు జరిపిస్తారని అది కూడా త్వరలో తీసుకువస్తే బాగుంటుందని చెప్పారు. వారు కూడా పాతపద్ధతిలో యూనివర్సిటీలకు స్వయంప్రతిపత్తి కావాలని చెప్పారు. మేము ఏది అయితే ఆలోచిస్తున్నామో – ప్రభుత్వం ఉండకూడదని వారి విషయాలను వారే నిర్ణయించుకోవాలని, వారికి కావలసిన సహాయం మాత్రం ఇవ్వాలని, నూతన కార్యక్రమాలు చేపట్టాలి అని ఎడ్మినిస్ట్రేషన్‌లో వేలు పెట్టకూడదు, డిక్టేట్ చేసే పద్ధతిలో ఉండకూడదని చెప్పారు. మేము ఆలోచిస్తున్న ఆలోచన కూడా అదే. గౌరవసభ్యులు మద్దతు తెలియపరచినందుకు నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్రప్రభుత్వం యూనివర్సిటీల పద్ధతిలో సమగ్రమైన ఆలోచన చేసిన తరువాత సాధ్యమైనంత త్వరలో బిల్లురూపంలో శాసనసభలో తేవాలని అనుకుంటున్నాము. ఈ విషయంలో అప్పుడే చర్చలు ప్రారంభించాము. మార్చి 22వ తారీఖునాడు నేను యూనివర్సిటీస్ వైస్‌ఛాన్సిలర్స్ అందరినీ పిలిచి వారితో సమావేశం ఏర్పాటుచేసి వారిని నేను ఒక విషయం కోరడం జరిగింది. 'అయ్యా మిమ్మల్ని నేను పిలిచింది మీకు ఏదో ఉపన్యాసం చెప్పడానికి, లేదా సలహాలు చెప్పడానికి గానీ, లేదా మరొకందుకు కానీ కాదు. మీ నుండి మాకు ఏమీ సూచనలు చేస్తారు? మేము ఆలోచనలు చేస్తున్నాము. యూనివర్సిటీ మేనేజ్‌మెంట్‌లో మార్పులు తీసుకురావడానికి మేము ఆలోచిస్తున్నాము. మా ఆలోచనలు అలా వుండగా, మీ సలహాలు కూడా కావాలి. మీ సలహాలే కాకుండా దేశంలోని ఎడ్యుకేషనలిస్ట్సు, ఎక్సపర్ట్సుయొక్క సలహాలు కూడా కావాలి. ప్రత్యేకంగా యూనివర్సిటీస్‌కు అధిపత్యం వహించే ఉపాధ్యక్షుల సలహాలు కావాలి' అని మార్చి 22న కోరడం, వారు సూచనలు చేయడం జరిగింది. మరి కొందరిని అప్పటికప్పుడే కాకపోయినా వ్రాతపూర్వకంగా తరువాత జాగ్రత్తగా ఆలోచన చేసి మీ సలహాలు పంపించండి అని కోరడం జరిగింది. అధ్యక్షా, వీరందరి ఆలోచనలను తీసుకొని, శాసనసభ్యుల ఆలోచనలను కూడా తీసుకొని, ఇందులో ప్రావీణ్యం కలిగినవారి సలహాలు కూడా తీసుకొని త్వరలో ఒక స్వరూపం యిచ్చి

బిల్లును తీసుకువస్తాము. తప్పనిసరిగా బిల్లు మీ ముందుకు వస్తుంది. ఆనాడు మీ సూచనలు చేయవచ్చుననే మాట మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ ఆర్డినెన్సును రిపీల్స్ చేస్తూ ఈ చట్టాన్ని మనం చేసుకోవలసిన అవసరం వుంది. అందువల్ల దీనికి ఆమోదం తెలుపవలసిందిగా సభవారిని తమద్వారా కోరుతున్నాను. ఇదేమీ పెద్ద వివాదస్పదమైనది కాదు. ప్రయోజనకరమైన మార్పు. ఈ మార్పును మీరు సరిగా అర్థం చేసుకొని మీ ఆమోదాన్ని, మద్దతును యివ్వవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, నేను లేవనెత్తిన ఒక సమస్యను గురించి వారు ప్రస్తావించలేదు. మీరు విశ్వవిద్యాలయాన్ని పరిపుష్టి చేయవలసి వుంటుంది. తెలుగు భాషను కూడా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. దీనికోసం అన్ని రంగాల్లో, పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో కూడా అన్ని గ్రంథాలను తెలుగులోకి అనువదించవలసి వుంటుంది. దాన్ని కనీసం ఒక సంవత్సరం లోపల అయినా చేస్తారా? తెలుగు అకాడమీకి అప్పచెప్పిన ఈ పని నత్తనడక నడుస్తోంది. ఈ విషయంలో ఏమి చర్య తీసుకున్నారు? రెండు – తెలుగు భాష నిజంగా వికసించాలి. అభివృద్ధి చెందాలి అంటే తెలుగులో ఉత్తీర్ణులు అయిన వారికి మాత్రమే ఉద్యోగాల్లో ప్రిఫరెన్సు యివ్వబడుతుంది అనే హామీ యిచ్చి, అమలు జరిపినప్పుడే దీనికి ప్రోత్సాహం వస్తుంది. లేనట్లయితే అందరూ ఇంగ్లీషు మీడియం చదువుతారు. తెలుగు చదవరు.

శ్రీ కె. రోశయ్య:- వారి మొట్టమొదటి సూచన ఏదయితే ఉందో, అది తప్పనిసరిగా పరిశీలన చేయవలసినటువంటిది. ఎకాడమీల ద్వారా పని నత్తనడక నడుస్తోందని అన్నారు. పరిశీలన చేసి, దాన్ని సమర్థవంతంగా, యింకా తృప్తికరంగా వుండే విధంగా మార్పుచేసే ఆలోచన చేస్తాను. రెండు – ఉద్యోగాలకు అర్వాత విషయంలో తెలుగులో ఉత్తీర్ణులు అయినవారికి మాత్రమే ప్రాధాన్యత యివ్వాలి. ఇంగ్లీషులో చదివిన వారికి యివ్వకూడదు అన్నారు. ఇది ఒక ఉత్తర్వుద్వారా చేయగలగిన మార్పు కాదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేసి, ఎప్పుడైనా అవసరమైతే చర్చ కూడా చేసిన తరువాత దాన్ని గురించి ఆలోచించగలనని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పారు. వారు దేశవ్యాప్తంగా గవర్నర్స్ ఛాన్సలర్స్‌గా వుండాలని చెప్పారు. కొన్ని యూనివర్సిటీస్‌లో గవర్నర్స్ కాకుండా ఇతర వ్యక్తులు ఛాన్సలర్స్‌గా వున్నారు. నేను పాయింట్ అవుట్ చేసేది ఏమంటే, నేను విద్యాశాఖ మంత్రిగా వున్నప్పుడు ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. ప్రజలచేత ఎన్నుకోబడిన వ్యక్తి, ప్రజలకు బాధ్యత వహించే వ్యక్తి, ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి–వారు యన్.టి. రామారావుగారు కావచ్చు, చెన్నారెడ్డిగారు కావచ్చు – ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడిన వ్యక్తి ఛాన్సలర్‌గా వుంటాడు. వ్యక్తిగా యన్.టి. రామారావు అని పేరు పెట్టుకోలేదు. చీఫ్ మినిస్టర్ అని ఒక పోస్టు పెట్టాము. యు.జి.సి. తో ఫైట్ చేశాము. సత్యసాయిబాబా యూనివర్సిటీని పెట్టి అందులో ఆయన ఛాన్సలర్‌గా వున్నారు. పటేల్ యూనివర్సిటీలో హెచ్.యం. పటేల్ ఛాన్సలర్‌గా వున్నారు. శాంతినికేతన్‌కు ప్రైమ్ మినిస్టర్ ఛాన్సలర్. ఈ విదంగా చాలా వున్నాయి. మీరు ఎందుకు చేయకూడదు అని యు.జి.సి.తో ఫైట్ చేశాము. ఇదేమీ పెద్ద పొరబాటు కాదు. ఎలక్టెడ్ మ్యాన్, ఎవరు ముఖ్యమంత్రి అయితే వారు వస్తారు. వైస్–ఛాన్సలర్ యొక్క నియామకం విషయంలో ప్రభుత్వం ఎవరు చెబితే వారు రావాలని యిప్పుడు అపోజిషన్‌లో వున్నప్పటికీ మేము వాంఛిస్తున్నాము. ఎందుకంటే బాధ్యత వహించవలసింది ప్రభుత్వం. జవాబు చెప్పవలసింది

మంత్రి. అంతే తప్ప, ఏదో గవర్నర్‌కు యిష్టం వచ్చిన వ్యక్తిని అతను నియమించు కోవడం, గవర్నమెంట్ రికమెండ్ చేసిన వారిని కాకుండా యిష్టం వచ్చిన వారిని వైస్ ఛాన్సలర్‌గా నియమిస్తే ఏమి సబబుగా వుంటుంది? ప్రభుత్వం ప్రజలకు బాధ్యత వహించ వలసి వుంటుంది. శాసనసభలో శాసనసభ్యులకు జవాబు చెప్పవలసిన అవసరం వుంది. ఇది మంచిది అనే వుద్దేశంతో మేము చేయడం జరిగింది. రాజకీయాలంటారా, వాటిని రోజూ చూస్తూనే వున్నారు. యూనివర్సిటీలకు పోవడం, అక్కడ సన్మానాలను చేయించుకోవడం, అక్కడ రెచ్చగొట్టే స్పీచెస్ యివ్వడం ఈనాడు కూడా జరుగుతోంది. అందుకని మనం యూనివర్సిటీస్‌కు పోకుండా వుంటే సరిపోతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, మీరు కొంచెం వినండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– మీరు చెప్పిన మాటలు కూడా విన్నాము.

శ్రీ కె. రోశయ్య:– మేము తప్పుగా అనలేదు. స్పీకర్‌గారు వినడం కూడా అవసరం. ఆయన ఆలోచిస్తూ వుంటే 'దయచేసి మీరు కూడా వినండి' అన్నాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– స్పీకర్‌గారు ఎలర్టుగానే వుంటారు.

మిస్టర్ స్పీకర్:– దయచేసి టైమ్ సేవ్ చేయండి. పాయింట్ ఏమిటో చెప్పండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– రాజకీయాలు చేయకండి అని తమరు అన్నారు. రాజకీయాలతో ముడిపడకుండా, ఈ దేశంలో ఏమీ వుండదు. అది గుర్తు పెట్టుకుంటే చాలు. మేము అధికారంలో వున్నా, వారు అధికారంలో వున్నా రాజకీయాలతో సంబంధం లేకుండా ఏమీ వుండదు.

మిస్టర్ స్పీకర్:– నో క్వారల్ ప్లీజ్. క్లారిఫికేషన్ అడగండి ముద్దుకృష్ణమనాయుడు గారూ.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– రాజకీయాలకు అతీతంగా నడవాలంటే అది యింపాజిబుల్. కంట్రోల్ చేసేది గవర్నమెంట్. ఎంక్వయిరీ చేసేది గవర్నమెంట్. అందువల్ల గవర్నమెంటే.....

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వారు క్లారిఫికేషన్ అడుగుతున్నారా? చర్చ అయి పోయాక పునర్చర్చా?

మిస్టర్ స్పీకర్:– నేను రిప్లయ్ యివ్వండని అడగలేదు. Please watch the Speaker also.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి 36 సంవత్సరాలు దాటి పోయింది. అయినప్పటికీ తెలుగు పూర్తిగా అమల్లోకి రాలేదు. యూనివర్సిటీ పెట్టిన తరువాత కూడా రోశయ్యగారు తెలుగు సంగతి ఆలోచిస్తామని అన్నారు. మీకూ జ్ఞాపకం

వుండే వుంటుంది. ఆంధ్ర మహాసభ కాలంలో హైదరాబాదులో సదస్సు చేసినప్పుడు, ఆ మహాసభలో అందరూ ఉర్దూలో మాట్లాడుతూ వుంటే ఒక కవికి కోపం వచ్చి --

"అన్య భాషలు చాల నేర్చి
ఆంధ్రంబు రాదంచు, సకిలించెడి
ఆంధ్రుడా, చావవెందుకురా" అని తిట్టారు. అప్పటి నుండి యిప్పటిదాకా చూస్తే మనకు వచ్చిన జవాబు ఏమంటే ఇతర భాషలు మాట్లాడడం మోజుగా వుంటుంది. ఆంధ్ర భాష మాట్లాడడం తప్పు. ఈ విషయం స్పష్టం అవుతోంది. అందువలన వీలైనంత త్వరలో తెలుగు భాషను అన్ని స్థాయిలలో ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాను. నైజాం రాజు యిక్కడ ఉర్దూ భాషను అన్ని రంగాలలో డెవలప్ చేసిన విధంగా, యిన్ని సంవత్సరాలు గడచినా మీరు తెలుగు భాషను డెవలప్ చేయకపోవడానికి కారణాలు ఏమిటి? ఇప్పటికైనా త్వరగా చేయడానికి పూనుకోండి అని అంటే, పరిశీలిస్తాము అంటున్నారు. ఆ విధంగా తప్పుకుంటున్నారని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- నేను మిమ్మల్ని అడగలేదు. ప్రతి దానికీ సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. క్విండ్లీ నోట్ యిట్. ఇంకా మూడు బిల్సు వున్నాయి.

శ్రీ కె. రోశయ్య:- జవాబు చెప్పాలనే ఆతృత నాకేమీ లేదు. But, I will have to correct the record. వారు ఏమి అన్నారంటే, మంత్రిగా రోశయ్యగారు మాట్లాడుతూ, దేశంలోని అన్ని యూనివర్శిటీస్‌లో ఛాన్సలర్స్‌గా గవర్నర్సే వున్నారని చెప్పారు అని అన్నారు. నేను ఆ మాట చెప్పలేదు. I only read out what the University Grants Commission has said. వారు అర్థం చేసుకోలేదు. యు.జి.సి. చెప్పింది చదివి వినిపించాను.

Mr. Speaker:- You take suggestions only. రోశయ్యగారూ, దయచేసి వినండి. కొన్ని సజెషన్స్ వచ్చాయి. వాటిని సజెషన్స్‌గా భావించండి. ప్రతి దానికీ సమాధానం చెప్పనక్కరలేదు. ఇంకా మూడు బిల్సు వున్నాయి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, నాకు ఒక బలమైన సందేహం వుంది. అది ఏమిటి అంటే, చీఫ్ మినిస్టర్‌గారు వుండడంలో యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ మనకు ఎయిడ్ యివ్వడం లేదు అని అన్నారు. తెలుగు యూనివర్శిటీకి వారు డబ్బు యిచ్చారా, లేదా? మాకు జవాబు చెప్పవలసి వుంటుంది. రెండు - కొన్ని సబ్జెక్ట్సు యింగ్లీషులో వున్న వాటిని తెలుగులోకి అనువాదం చేశారా? ఇంగ్లీషులో వున్న శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం తెలుగులోకి అనువాదం చేసి, సబ్జెక్టు తయారు చేసి బోధిస్తున్నారా? ఏమైనా మార్పులు చేశారా?

మిస్టర్ స్పీకర్:- ఎడ్యుకేషన్ డిమాండ్ నాడు మిగతావి అడగండి. ఇప్పుడు కూర్చోండి.

Mr. Speaker:- Now, the question is:

"That the Telugu University (Amendment) Bill, 1990 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

<u>Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title:</u>

Mr. Speaker:- There are no amendments to Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title.

Now, the question is:

"That the Clauses 2, 3, Clause 1, Enacting Formula and LOng Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, 1990, తెలుగు విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లును ఆమోదించవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను·

Mr. Speaker:- Motion moved.

Now, the question is:

"That the Telugu University (Amendment) Bill, 1990 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(2) 1990, ఆంధ్రప్రదేశ్ విద్యాసర్వీసు (ప్రధాన అధ్యాపకుల, అధ్యాపకుల వేతన నిర్ధారణ క్రమబద్ధీకరణ) బిల్లు (1990 సం·పు 11 నెం· ఎల్·ఎ· బిల్లు)

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, 1990, ఆంధ్రప్రదేశ్ విద్యాసర్వీసు (ప్రధాన అధ్యాపకుల, అధ్యాపకుల వేతన నిర్ధారణ, క్రమబద్ధీకరణ) బిల్లును పరిశీలనలోనికి తీసుకోవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను·

Mr. Speaker:- Motion moved. Now, discussion.

శ్రీ డి· శివరామరాజు:- అధ్యక్షా, ఈ బిల్లును ఒక వ్యక్తికోసం తెచ్చారు· 4·50
రోశయ్యగారికి తెలుసు· అప్పలాచార్యులగారివల్ల, ఇంత పెద్ద బిల్లు తెచ్చి, ఉన్న సా·

అధ్యాపకుల పీక నొక్కడం ఎంత న్యాయమో ఆర్థిక శాఖ ప్లస్ విద్యాశాఖల మంత్రి రోశయ్యగారిని అడుగుతున్నాను. అప్పలాచార్యగారి విషయంలో ఆనాటి మేనేజిమెంట్ ప్రమోషన్ ఇచ్చింది. తరువాత ప్రభుత్వం తప్పు తెలుసుకుని, రివర్టు చేసింది. దానివల్ల యు.జి.సి. స్కేల్స్ ఇచ్చినప్పుడు, 1966వ సంవత్సరంలో ఆయన ప్రిన్సిపాల్‌గా ఉన్నందు వల్ల ఆ స్కేలు వర్తింప చేయబడాలి కనుక ట్రిబ్యునల్ నుంచి ఆయన తెచ్చుకుంటే ఇవ్వడం జరిగింది. ఆయన కంటే సీనియర్ లెక్చరర్స్ అదే స్కేలు కావాలని కోరడం తప్పా? వారు కోరారు. వారికీ ఇచ్చారు. దాని ప్రకారం ఇతర సబ్జెక్టు బోధించే లెక్చరర్స్ కూడా వారి కంటే తాము సీనియర్స్ కనుక అదే స్కేలు వారికి కూడా కావాలంటే ఇచ్చారు. న్యాయంగా ఎడ్యుకేషనల్ సర్వీస్ రూల్స్ ప్రకారం తమకుకూడా ఇవ్వాలని అంటే ఇచ్చారు. అప్పలాచార్య కంటే సీనియర్ అయిన ఇతర సబ్జెక్టులలో బోధిస్తున్న అధ్యాపకులు ఆ విధంగా కోరారు. దాని ఖర్చు రూ. 13 కోట్లు అవుతుంది. ఈ ప్రభుత్వం మాదిరిగానే గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా కొంత తప్పు చేశింది. జి.వో. తేదీ 27-10-1989 ప్రకారం ఆ డబ్బు ఇచ్చారు. అప్పుడు నేను ఎం.ఎల్.ఏ.గా లేను. ఉంటే, మా ప్రభుత్వంతో ఇప్పించేవాడిని కాదు. ఆ కోపంతో ఆ లెక్చరర్స్ టి.డి.పి.కి ఓటు వేయ కుండా, కాంగ్రెస్‌కు వేసి గెలిపించారు. అయితే మళ్ళీ ఈ ప్రభుత్వం కూడా మొదలు పెట్టారు. గౌరవ విద్యాశాఖ మంత్రిగారు కూడా అప్పుడు, ఇటువంటి అధ్యాపకులు కోరడంతో తమ కంచుకంఠం కలిపి, 1973 నుంచి 1980 వరకూ, తరువాత రామారావు గారి ప్రభుత్వం వరకూ మాతో ఏకదీక్షగా పోరాడిన వారు. పైగా వారు ఇప్పుడు ఆర్థిక శాఖతో పాటు విద్యాశాఖ కూడా నిర్వహిస్తున్న వారు. ఈ విధంగా వారి పీక నొక్కడం ఎంత న్యాయమో, ధర్మమో ఆలోచించాలి. ఇది కేవలం రూ. 13 కోట్లు ఖర్చు మాత్రమే. ఎంతో మంది లెక్చరర్లకు ఆర్థిక లాభం లేకుండా చేయడం కోసం, ఈ చట్టం ప్రకారం అధికారం పొందడానికి ప్రయత్నించరాదు. ఉద్యోగస్థులు తమ పక్షాన ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. వారికి ఇంత అన్యాయం చేయడం న్యాయం కాదు. దీనిని ఉపసంహరించుకుని రూ. 13 కోట్లు వారికి ఇస్తే, వారూ అభిమానంగా ఉంటారు. ఎడం చేతిది, పురె చేతిలో పెట్టి ఇస్తే, వారికి సంతోషంగా ఉంటుంది. లేకపోతే ఆలోచించుకోవాలి. మేము నష్టపోయాము అటువంటి పనిచేసి. వారు నష్టపోరాదు. దీనిని ఉపసంహరించుకొని, న్యాయం చేయాలని ఆర్థిక శాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, శివరామరాజుగారి వాదనలోని గాలిని రోశయ్యగారు బయటకు నెట్టడానికి ప్రయత్నించగానే, వారు కనిపెట్టి ప్లగ్ చేసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జి.వొ. నెం. 340, తేదీ 27, అక్టోబర్ 1989 నాడు తీసుకువచ్చి, అప్పుడు యు.జి.సి. స్కేల్స్ కేవలం సంస్కృత భాషలో ఒక ప్రత్యేకమైన తరగతిని సృష్టించి, వారికే వర్తించేట్లుగా మిగతా వారికి వర్తించకుండా ఉండేలా చేశారు. వారి అడుగుజాడలలోనే ఈ బిల్లును కూడా తెచ్చారు. మన వద్ద సంస్కృత భాష ఉంది. తెలుగు భాష ఉంది, ఉర్దూ భాష ఉంది. ఇంకా చాలా భాషలున్నాయి. ఈ రకమైన సెపరేట్ క్యాటగిరీని సంస్కృతం వరకే వేశారా? దాంతో పాటు ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ వంటి ఇతర సబ్జెక్టులకి కూడా సెపరేట్ కేటగిరీని పెట్టి, దానిలో ఒక వ్యక్తికి, ప్రిన్సిపాల్ అయితే ఆయనకే ఆ స్కేలు వర్తించేట్లు చేయాలనా? అదే కేటగిరీలో గల, ఆ సీనియారిటీ, అర్హత

గల లెక్చరర్స్‌కి కూడా అదే స్కేలు ఇవ్వడానికిగాను ఆలోచిస్తున్నారా? లేక ఈ ఒక్క గండం నుంచి బయటపడడానికి ప్రయత్నిస్తున్నారా? అర్థం కాలేదు. స్పష్టంగా చెప్పాలి. ఇప్పటి వరకూ గల స్కేల్స్‌ని మిగిలిని లెక్చరర్స్‌కు కూడా వర్తింపచేశారా లేదా? అమలు చేయలేదు. ఇస్తే రు. 13 కోట్లు ఇవ్వాలి కనుక ఇంత వరకూ ఇవ్వలేదు. కనుక వారి నుంచి వాపస్ తీసుకునే ప్రశ్న ఉత్పన్నం కాదు. నేను బలంగా ఒక విషయం చెప్పాలని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ రీసెర్చి ఇన్స్టిట్యూట్‌లో తెలుగు పండిట్స్, తరువాత ఓరియంటల్ లాంగ్వేజెస్ పండిట్స్ ఉన్నారు. వీరు మినిస్టీరియల్ కేటగిరీ క్రిందకు రారు. అనామకులుగా ఉన్నారు. కన్సాలిడేటెడ్ పేతో పని చేస్తున్నారు. వీరు పోస్టు గ్రాడ్యుయేట్స్. చాలా అర్హతలు గలవారే. సంస్కృత లెక్చరర్స్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇచ్చారు. వారికంటే వీరు అర్హత ఉన్న వారే. వీరి గురించి ఏం ఆలోచన చేస్తారు? వీరి గురించి కూడా పునరాలోచించి, న్యాయం చేస్తారా? హామీ ఇవ్వాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, "అపశబ్ద భయం నాస్తి, అప్పలాచార్య సన్నిధౌ" అన్నట్లుగా ఉంది. మంత్రిగారు ఈ బిల్లును అప్పలాచార్య కోసం తీసుకువచ్చినట్లుగా ఉంది. నాకు అర్థం కాలేదు. సంస్కృత లెక్చరర్స్ సీనియారిటీ గుర్తించి ప్రభుత్వం స్కేలు పెంచింది. మిగతా భాషలలో లెక్చరర్స్‌కు కూడా అదే సీనియారిటీ, క్వాలిఫికేషన్ ఉంటుంది. దీనికి ఎక్కువ డబ్బులు తగులుతాయి కనుక వారికి ఇవ్వడానికి వీలులేదు. వీరినే ఒక కేటగిరీ చేస్తామని చెప్పడంలో ఏ విధంగా న్యాయమో తెలియడం లేదు. ఇంతకంటే సీనియారిటీ గల వారు ఉన్నారని వారే చెబుతున్నారు. బిల్లు అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లోనే చెప్పారు. ఇంత కంటే సీనియారిటీ గల వారు కూడా తమకూ ఇవ్వాలంటున్నారు కనుకనే ఇక్కడ నుంచి ప్రక్కదోవ పట్టించాలంటే ఎట్లా న్యాయం అవుతుంది? సంస్కృతం చెప్పే వారికి ఒక నీతి, తెలుగు చెప్పే వారికి ఒక నీతి ఏమిటి? ఒకే పనికి ఒకే వేతనం అనే సూత్రం కూడా ఉంది. అది లేబర్ యాక్ట్‌లో కూడా ఉంది. అటువంటిది మేధావులకు కూడా ఎందుకు వర్తింప చేయ్యరు? డబ్బు ఇవ్వవలసి వుస్తుందంటే, ఈ రోజు కాకపోతే రేపు ఇస్తామనండి. టి.డి.పి. చట్టం తెచ్చింది కనుక ఈ ప్రభుత్వం కూడా తెస్తామంటే ఎట్లా? వారు కూడా ఎప్పుడు తెచ్చారంటే, రేపో, ఎల్లుండో అధికారానికి దూరం అవుతారనగా తెచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. వీరు వచ్చిన తరువాత, వారి కంటే బలంగా వార చేసిన దానికి కాంక్రిట్ సిమెంట్‌తో గట్టిగా చేస్తామంటే, ఎంతవరకూ సమంజసం? కనుక ఈ బిల్లు ఏ రూపంలోనూ న్యాయం చేయదు. అందరినీ చేరిస్తేనే బాగుంటుంది. మంత్రిగారు ఆలోచించి సవరించాలి. ఆ తరువాత బిల్లు తీసుకుందాము. తొందర లేదు.

శ్రీ ఎం. బి. చౌహాన్:– అధ్యక్షా, ఇది అడ్మినిస్ట్రేషన్ మాత్రం చూసుకోవలసిన విషయం. శాసనసభలో ఈ బిల్లును పెట్టడం నాకు క్వశ్చన్ మార్క్‌గా ఉంది.

అప్పలాచార్యుల వారిని ఈ సంస్కృత కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పెట్టారు. వీరికి 5.00 ఇవ్వమని కోర్టువారిచ్చిన 1971 లో డబ్ల్యు.పి. నెం. 4357లో గౌరవనీయ సా.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తరువుల ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ 1966 నుంచీ 700 నుంచీ 1100 ల స్కేల్‌లో కూర్చోపెట్టారు. ఈయనకంటే సీనియర్స్ మాకూ ఆయనతోబాటు సమానంగా వేతనం రావాలని ట్రిబ్యునల్‌కు వెళ్ళారు. హైకోర్టుకు వెళ్ళారు. ఆయనతో బాటు వీళ్ళకు కూడా ఇస్తున్నారు. కాబట్టి అదనపు భారం ప్రభుత్వం మీద పడుతోంది. పేజీ 15లో బిల్లులో చెప్పినట్లు 'సంస్కృతేతర పాఠ్య విషయం బోధించే ఆంధ్రప్రదేశ్ విద్యా సర్వీసులోని లెక్చరర్లందరికి క్లెయిములు ఈ చట్టము పారంభమైన తేదీ నుండీ సమసి పోవును' మరియు తదనుగుణంగా వీరందరికీ కూడా ఉత్తరువు రద్దగును అని 3 (ఏ) లో ఉంది. అప్పలాచార్యులుతో సమానంగా వేతన నిర్ధారణ చేయుచూ జారీ చేసిన అన్ని ఉత్తరువులు రద్దగును. అంటే సీనియర్సు మాకంటే జూనియర్ అయిన అప్పలాచార్యులు పెద్ద స్కేలులో కూర్చున్నాడని కోర్టుకు వెళితే – ఇప్పుడు దీనిని అమలులోకి రాదూ, రద్దు చేస్తున్నామని ఇప్పుడు బిల్ పెడితే ఇది కంటెమ్ప్ట్ ఆఫ్ కోర్టు క్రిందకు వస్తుందేమో – సీనియర్స్‌ను ప్రక్కకు పెట్టి జూనియర్ అప్పలాచార్యులకు ఇవ్వడం ఆనాడు ఎవరో తప్పుచేస్తే ఆ తప్పు పద్ధతిలో ఆయన కూర్చున్నాడు. సీనియర్స్‌ను ప్రక్కకు పెట్టి జూనియర్‌కు ఆ గౌరవం ఇవ్వడం కంటెమ్ప్ట్ ఆఫ్ కోర్టు అవుతుందేమో. వారికి సహాయం చేస్తూ ఈ రకమయిన బిల్‌ను సభలో తేవడం ఒక అడ్మినిస్ట్రేటివ్ మ్యాటర్‌ను ఒక ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్ చేసే పని ఈ శాసనసభలో చర్చకు వస్తుందని అనుకోలేదు. ఇది చాలా ఆశ్చర్యకరంగా ఉందీ ఈ బిల్లు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– రోశయ్యగారు ఎప్పుడయినా ఏదయినా చెప్పినా కూడా గత తెలుగుదేశం ప్రభుత్వం ఏదయినా చేస్తే – ఇది మంచిది కాదూ, ఇది ఆచరణ యోగ్యం కాదూ, తప్పు చేసింది కాబట్టి మెప్పు చేయడం కోసం చాలా కొత్త కొత్త ప్రతిపాదనలు తెస్తున్నామని చాలా సార్లు చెప్పారు. ఇప్పుడు 27.10.89 న వచ్చినా జి.ఓ.ను తు.చ తప్పకుండా ఆచరించడంలో వారి ఉద్దేశ్యం ఏమిటి? ఒక్కోసారి సిన్సియర్‌గా చేస్తే కూడా దురుద్దేశ్యం ఉంటుంది: సదుద్దేశంతో చేస్తున్నారా? దురుద్దేశంతో చేస్తున్నారా? ఒకవేళ ఇది చేసినట్లు ఉంటే మిగతావి కూడా – ఇదివరకు వైస్ ఛాన్సలర్ విషయంలో మాత్రం ఏదేదో చెప్పారు. ఇక్కడ ఇది ఎందుకు ఆచరించాలి? అంటే తనకు ఏది అనుకూలంగా ఎక్కడ ఉంటే అక్కడ పరిస్థితులను బట్టి చేసుకోవడమేనా? ఒక పద్ధతి ప్రకారం, నియమం ప్రకారం, పార్టీ ఐడియాలజీ ప్రకారం పోతున్నారా? పోతే సీనియర్స్ – వాళ్ళు తప్పు చేసి ఉండవచ్చు. మీ మిత్రులు చెప్పారు. సీనియర్ సభ్యులను ఓవర్‌లుక్ చేసి కొంతమందికి మాత్రమే సంస్కృత లెక్చరర్లకు మాత్రమే ఇస్తామూ అన్నదా? లేక ఇంకేదయినా ప్లాన్ ఉన్నదా? ఎందుకంటే ఇంకా రేపు అనుకూలమయిన వారు ఉంటే తెలుగులో అక్కడా ఉంటే ఈ జీ.ఓ. ఆధారంగా, ఈ బిల్లు ఆధారంగా చేసుకొని వాళ్ళకు అనుకూలమయిన జూనియర్లను తీసుకువచ్చి పైన పెట్టి మిగతా వాళ్ళకు ఇవ్వాలన్నదా కంపార్ట్‌మెంట్ వైడ్ చేయాలన్న సిస్టం ఏదయినా ఉందా? ఏ ఉద్దేశ్యంతో దీనిని ఇంత తొందరగా – ఇందాక చౌహాన్‌గారు చెప్పారు – ఎస్టాబ్లిష్‌మెంట్ యు.డి.సి. పని మంత్రిగారు చేస్తున్నారని. మీరు ఇంత త్వరగా దీనిని తీసుకువచ్చిన వివరాలు మంత్రిగారు చెప్పలేదు. ఇచ్చేటట్లయితే అందరికీ ఇస్తున్నారా అందరికీ ఇచ్చేటట్లయితే రు. 13 కోట్లు

అవుతుంది· అందరికీ చేయండి· కొంతమందికే చేస్తే ఇది అన్యాయం· మంచిది కాదు· ఈ బిల్లు విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉంది· ఇప్పుడే తొందర లేదు కాబట్టి తగురీతిలో కాంప్రెహెన్సివ్ బిల్ తీసుకురావలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు చెబుతారు· రోశయ్యగారూ····

శ్రీ పి· శ్రీరామమూర్తి:– అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్:– ఎవరూ చేయి ఎత్త లేదు· I was searching - I was hunting for a rising hand, but nobody raised his hand.

శ్రీ పి· శ్రీరామమూర్తి:– మాట్లాడమంటారా?

మిస్టర్ స్పీకర్:– చేయి లేపందే ఎలా తెలుస్తుంది? మీరు ఎవరూ చేయి లేప లేదు· మినిస్టరుగారిని పిలిచాను· చైర్‌ను మీరు దబాయించవద్దు· అది ఎదురు తిరుగుతుంది·

శ్రీ పి· శ్రీరామమూర్తి:– ఐ యామ్ సారీ సర్· అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టరుగారు ఈ బిల్లు ప్రవేశపెట్టి దానిలో చాలీ విషయాలు చెప్పారు· మిత్రులు ప్రతిపక్ష సభ్యులు కూడా ఒక వ్యక్తికోసం, మిగతా వ్యక్తులకు వారు ఇచ్చే స్కేల్స్ ఇవ్వకుండా ఉండాలని ఈ బిల్ ప్రతిపాదించారని, మిగతా లెక్చరర్లకు వర్తింప చేసేట్లయితే దీనిలో రావాలి కదా అన్నారు· సంస్కృతం సపరేట్ సబ్జక్టు· మామూలుగా ఇంగ్లీషు, సైన్సు, హిస్టరీ మొదలగు వాటికి ఎన్నో వందల మంది వేల మంది అవైలబిలిటీ ఉంది· ఈ సాంస్క్రిట్ అన్న దానిలో ఆంధ్ర సంస్కృతి, భారత సంస్కృతి ఉన్నటువంటి ప్రత్యేకత ఉంది కాబట్టి దీనికి ఆ స్కేల్‌లో అక్కడ నియమించడం జరిగింది· ఆ స్కేల్‌లో నియమించారు కాబట్టి అదే క్యాటగిరీలో ఉన్న లెక్చరర్లు ట్రిబ్యునల్‌కు వెళ్ళారు· ఒక ఆర్డరు తీసుకు వచ్చి ఆ రకంగా పే స్కేలు పెట్టాలన్నప్పుడు ప్రభుత్వంమీద విపరీతమయిన భారం పడుతుంది· అదే ఉద్దేశ్యంతో పెట్టిన బిల్ అనుకొంటాను· మంత్రిగారిని సమర్థిస్తున్నారు· ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా సక్రమంగా చేసిన బిల్లును బలపరుస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఇది ఒక వ్యక్తికి ఉద్దేశించి తెచ్చిన బిల్ కానీ లేదా మరికొందరి వ్యక్తులకు లాభం చేకూర్చాలని, దొడ్డిదారిన లేదా వెనకనుంచి అన్న ఆలోచనతో కానీ తెచ్చిన బిల్లు కాదు· పరిపాలనాపరమైన కొన్ని చిక్కులను సవరించేదానికి మాత్రం ఈ బిల్లును తీసుకురావడం జరిగింది· ఇందాక మిత్రులు చెప్పారు· ఇంతకు ముందు వారే కోట్ చేసారు· 27·10·89న ఒక జి·ఓ· ఇస్యూ చేయడం జరిగింది· ఈ జి·ఓ· మాత్రం చాలదని న్యాయపరమైన సలహా వచ్చినందువల్ల ఈ జి·ఓ· కూడా ఇవ్వాళ పరిస్థితిని చక్కదిద్దడానికి తోడ్పడదని ఇన్‌స్పెక్ట్ ఆఫ్ జి·ఓ· కూడా కొన్ని చిక్కులు వచ్చే ప్రమాదం ఉందని సూచన వచ్చిన దానిలో ఈ సూచన ప్రకారం ఈ బిల్లు తీసుకొని సభముందుకు వచ్చాను· ఇది వేరే సింపుల్ కేస్· 1966లో శ్రీ అప్పలాచార్యుల వారు సంస్కృత కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉండేవారుకానీ దరిమిలా వారు ఒక అసిస్టెంటు లెక్చరరుగా వెళ్ళారు· పే

స్కేల్స్ ఫిక్సేషన్‌లో వారు ప్రిన్సిపాలుగా ఉన్నప్పుడు యు.జి.సి. పే స్కేలు ఉన్న దానిని కంటిన్యూ చేసారు. దాని నుంచి వారికంటే సీనియర్ సంస్కృత లెక్చరర్లు అనేకమంది మాకు కూడా ఈ పే స్కేలు కావాలని సహజంగా కోరారు. కోర్టుకు వెళ్లినప్పుడు డైరెక్షన్సు వచ్చినందువల్ల ఆ పే స్కేల్సు చేయడం జరిగింది. అదే కాకుండా మిగిలిన సబ్జెక్టులో ఉన్నవారు కూడా మాకు కూడా ఇది రావాలని వారు కూడా సీనియర్సు అన్నప్పుడు – ఇదంతా ఆలోచిస్తే ప్రభుత్వానికి చాలా భారంగా అయిపోయింది. అధ్యక్షా, కావాలని చేసిన పొరపాటు కానీ తప్పిదం కానీ కాదనీ, యాదృచ్ఛికంగా ఒక సంఘటన జరిగింది. ఆ సంఘటన దరిమిలా అనేక పరిణామాలు రాష్ట్రప్రభుత్వ ఖజానా పైన – నా కంటే ముందుగానే ఇందాక మిత్రులు చెప్పారు. రమారమి రు. 13 కోట్ల భారం పడే ప్రమాదం ఉంది. ఆ భారం నివారించడానికి, ఆ ఉద్దేశ్యంతో ఇది తీసుకు రావడం జరిగింది. తెలుగుదేశం వారుచేసిన దానిని, వారు చేసారు కాబట్టి మేము రద్దు చేస్తామని చెప్పలేదు ఎప్పుడూ కూడా. ముఖ్యమంత్రి గారు అనేక ప్రసంగాలలో చెప్పడం జరిగింది. నేను ఈ సభలో కూడా చెప్పాను. మంచిచేస్తే చెయ్యెత్తి నమస్కరించి మీ మంచి కార్యక్రమాన్ని శ్లాఘిస్తాము. మీరు చూపించిన దారిలో నడుస్తాం. మీరు చేసిన కార్యక్రమం ఇది ప్రయోజనకరం కాదూ రాష్ట్రానికి నష్టదాయకం అని భావించినప్పుడు దానికి దూరంగా ఉంటాము. దానిని సవరించడానికి ప్రయత్నం చేస్తాము తప్ప – తెలుగుదేశం పార్టీ ఒక జి.ఓ. ఇష్యూ చేసింది. దానిని ఎందుకు సపోర్టు చేయాలని కానీ లేకపోతే ఇంకొకటి కూడా నేను అడగడం లేదు. మీరే జి.ఓ. ఇష్యూచేసి, మీరే ఇలా చేయాలని ప్రతిపాదించడం, ఇవ్వాళ మీరే ఎందుకు వ్యతిరేకిస్తున్నారన్న మాట కూడా నేను అడగడం లేదు. అడగబోను. అది వారికే వదిలివేస్తున్నాను. నాకు సంతోషం ఏమంటే – నేను రోజూ చూస్తున్నాను శాసనసభ సమావేశాలు ప్రారంభమైన దగ్గరనుంచీ శివరామరాజుగారు మిత్రులు, కోపం వచ్చినప్పుడు ఆగ్రహావేశాలతో ఊగిపోతూ కేకలేస్తున్నారు తప్ప ఈ టీచర్ల ప్రాబ్లమ్ ఒక్కటి కూడా మాట్లాడడం లేదు. ఏమి అన్యాయం ఇది?

శ్రీ డి. శివరామరాజు:– మీరు న్యాయం చెయ్యండి.

శ్రీ కె. రోశయ్య:– ఇంతవరకూ కూడా ఎదురు చూసాను. ఇన్ని రోజులుగా సభ జరుగుతుంటే – ఆ క్లాస్ నుంచీ వచ్చి ఇంత స్థాయికి వెళ్లినటువంటి మనిషి వాళ్ల సంగతే పట్టించుకోవడం లేదని అనుకొంటూ వచ్చాను. నాకు సంతోషం కలుగుతున్నది. ఇవాళ...

o మిస్టర్ స్పీకర్:– గత చరిత్ర అక్కరలేదు.

శ్రీ కె. రోశయ్య:– ఇవాళ మాత్రము వారికి న్యాయం చేయాలనే మాట చెప్పడం ద్వారా మరొకసారి ఆయన టీచర్సుకు నిజమైనటువంటి రిప్రజంటేటివ్ అనే మాట గుర్తు వచ్చేట్లు చేశారు. ఏమైనా యిది చాలా సింపుల్ యిష్యూ. మిగిలినటువంటి సబ్జెక్ట్సులో ఉన్నటువంటి సీనియర్ టీచర్సుకు పే చేశారనే మాట అన్నారు. అది కరక్టు కాదు. వారి క్లెయిమ్సు అయితే వున్నవి. వారి క్లెయిమ్స్ యాక్సెప్టు చేసే పరిస్థితి వస్తే 13 కోట్ల రూపాయల భారం పడుతుందనే అంచనాతో, యీ బిల్లును తీసుకురావడం జరిగింది. ఇప్పుడు వారి నుండి రికవరీ చేయవలసింది ఏమీ వుండదు. కాని భవిష్యత్తులో చిక్కులు రాకుండా న్యాయపరంగా వుండడానికి, జాగ్రత్తకొరకు యిది తీసుకురాబడిందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్:- నేను అడిగింది దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగింది వచ్చేవరకు వదలరా?

శ్రీ యం. ఓంకార్:- ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ అండ్ రీసర్చ్ యినిస్టిట్యూట్‌లో సంస్కృత పండితులు ఉన్నారు. వారు పోస్టు గ్రాడ్యుకేషను పండితులు అయినా, వారిపోస్టులు అటు టీచింగ్ కేటగరీ క్రింద రావడం లేదు. ఇటు మినిస్టీరియల్ కేటగిరి క్రింద రావడం లేదు. వారు కన్సాలిడేటెడ్ పే క్రింద దీసుకొని బ్రతుకుతున్నారు. వారి స్కేల్స్ చాలా తక్కువ. వారందరు కూడ ఓరియంటల్ ల్యాంగ్వేజెస్‌లో లెక్చరర్సు పోస్టులకు, ప్రిన్సిపాల్ పోస్టుకు విద్యార్హతలు కలిగి వున్నవారు. సీనియారిటీ వున్నవారు, 15 ఏండ్లుగా పని చేస్తున్నారు. వారి గురించి ప్రత్యేకంగా ఏద్చైనా ఆలోచించి న్యాయం కలగ జేస్తారా? వారిని అటు టీచింగుస్టాఫ్ కేటగరీ క్రింద గాని యిటు మినిస్టీరియల్ స్టాఫ్ కేటగరీ క్రింద గాని తీసుకురాకుండా అటు యిటు గాకుండా చేయకండి.

శ్రీ కె. రోశయ్య:- ఆ అనామలీ పరిశీలన చేయించి ఏమి చేయాలనేది ఆలోచన చేస్తాం.

Mr. Speaker:- The question is:

"That the Andhra Pradesh Education Service (Regulation of Pay Fixation of Principals and Lecturers) Bill, 1990 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Mr. Speaker:- There are no Amendments to clauses 2 & 3, Clause 1, enacting formula, preamble and long title.

the question is:

"That clause 2 and 3, clause 1, enacting formula, preamble and long title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 and 3, clause 1, enacting formula, preamble and long title were added to the Bill.

Sri K. Rosaiah:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Educational Service (Regulation of Pay fixation of Principals and Lecturers) Bill, 1990 be passed."

Mr. Speaker:- Motion moved.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, చెడ్డ సాంప్రదాయాన్ని సృష్టిస్తున్నది ప్రభుత్వము. ఒకేశాఖలో పనిచేస్తున్న ఒకే రకమైనటువంటి వారికి వేర్వేరువిధంగా చేస్తున్నది. ఇంకొక భాషకు యిస్తున్నారు, మన భాషకు వచ్చేసరికి దానిని హరిస్తున్నారు. ఈ సాంప్రదాయము ప్రతి డిపార్టుమెంటులో రేపు రానున్నది. ఒక దానికి వంకర తోవ పెట్టిన తరువాత ప్రతి డిపార్టుమెంటులో వస్తుంది. దానికి జి.ఓ. ఆధారము అంటున్నారు. ఆ జి.ఓ. కూడ నామినేషన్సు వేసేవాడు అదరా బాదరాగా పాసు చేసిన జి.ఓ. దానిని ఆధారముగా చేసుకొని చేయడం చెడ్డ సాంప్రదాయం అవుతుంది. రేపు అన్ని డిపార్టుమెంటులలో వుండే కేటగిరీస్‌లో యిట్లా వేరు చేసే అవకాశం వుంది. అలాంటిది జరగడానికి వీలు వుంది, కాబట్టి యిది మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, ఒక కాలేజీలో యిద్దరు లెక్చరర్సు వుంటే జూనియర్‌కు ఎక్కువజీతము వస్తున్నది, సంస్కృత లెక్చరరుకు - తెలుగు లెక్చరరు సీనియరు అయినా అతనికి రాదు. ఇది చాలా దారుణమైనటువంటి విషయము. ఇప్పటికైనా ఆలోచించండి. తర్వాత చూచుకుందాము. ఎందుకంటే ఒకే యినిస్టిట్యూట్‌లో పనిచేస్తున్న వారిలో, జూనియర్ లెక్చరరుకు 700-1100 స్కేలు యిచ్చి అతని ప్రక్కనవున్న అతనికి సీనియర్ అయినప్పటికీ తక్కువ ఇవ్వడం మంచిది కాదు. రాఘవరెడ్డిగారు చెప్పింది చాలా సమంజసము. అధ్యక్షా, తమరి యిన్‌ఫ్లూయెన్స్ అయినా వుపయోగించి చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :- వారు విన్నారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మేము వారి మధ్యన అవాంతరాలు సృష్టించడానికి తెచ్చిన బిల్లు కాదు. గతములో జరిగిపోయిన ఒక పొరపాటు అనండి, తప్పిదం అనండి - పరిపాలన సంబంధంగా, ఆ తప్పిదాన్ని సరిదిద్దడానికి తెచ్చిన బిల్లు. రాఘవరెడ్డిగారు చెప్పారు, ఎలక్షన్సు రోజున అదాబాదరాగా తెచ్చారని. ఏ ప్రయోజనము ఆశించి తెచ్చారో ఏమో నాకు తెలియదు. ఏమి తెచ్చినా, వారు తెచ్చారు గాబట్టి నేను యిది తీసుకురావడం లేదు. పరిపాలనకు బాధ్యత వహిస్తున్నప్పుడు, పరిపాలనలో వున్నటువంటి లొసుగులను, అనామిలీస్‌ను సరిదిద్దవలసిన బాధ్యత వుంది. ఆ బాధ్యత దృష్ట్యా యీ బిల్లును తీసుకువచ్చాము. దయచేసి యీ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker:- The question is:

"That the Andhra Pradesh Educational Service (Regulation of Pay fixation of Principals and Lecturers) Bill, 1990 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(3) 1990, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతంలోకి సరకుల ప్రవేశ పన్ను (రద్దు) బిల్లు: (1990 సం.పు 12 నెం. ఎల్.ఎ. బిల్లు).

దేవాదాయశాఖా మంత్రి (శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి):- అధ్యక్షా, 1990, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతంలోకి సరకుల ప్రవేశపన్ను (రద్దు) బిల్లును పరిశీలనలోకి తీసికోవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్:- పాయింటు ఆఫ్ ఆర్డర్ సర్. రూలు 93లో ఏముందంటే -

"Every Bill involving expenditure shall be accompanied by a financial memorandum which shall invite particular attention to the clauses involving expenditure and shall also give....."

Mr. Speaker:- Is it not there?

శ్రీ యం. ఓంకార్:- లేదు సర్. ఎంట్రీ టాక్స్ రద్దుబిల్లు. ఎన్ని కోట్లు పోతుంది? దయచేసి వాయిదా వేయండి. రేపు పెట్టండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దీనిని జాగ్రత్తగా ఆలోచించిన తరువాత ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌తో పని లేదని కన్వెన్షన్ చూచి ఇది తీసుకు వచ్చాము. తమకు తెలుసు. రూలు 93 ప్రకారమే గాకుండా There are two things. "Rules of Procedure and conduct of business in the A.P. Legislative Assembly and the A.P. Government Business Rules and Secretariat Instructions." వీటి అన్నిటిని కూడ పరిశీలన చేశాము. అంతేగాకుండా, నేను ఒక మాట చదివి వినిపిస్తే తెలుస్తుంది. ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ దేనికి వస్తుందంటే - రాష్ట్రప్రభుత్వం మీద ఎక్స్‌పెండిచర్ కమిట్‌మెంట్ వున్నప్పుడు తప్పనిసరిగా ఫైనాన్షియల్ మెమోరాండం కావాలి. ఎక్స్‌పెండిచర్ లేకుండా పేపర్ వున్నప్పుడు అవసరం లేదు.

Mr. Speaker:- This is a repealing measure. Any expenditure from the Consolidate fund, if it is there financial memorandum has to be attached. This is a repeal bill. I agree that the income of the Government exchequer will be affected.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, యిక్కడ రెండు ముఖ్యమైన విషయాలు వున్నవి. యాక్టు చేసేప్పుడు దానిద్వారా ఎంతడబ్బు వస్తుందనేది ఫైనాన్షియల్ మెమోరాండంలో చూపెట్టడం జరిగింది. నిజంగా వచ్చే ఆదాయం అంతా కూడ కన్సాలిడేటెడ్ ఫండుక్రిందకు పోతుంది. ఇప్పుడు వచ్చే ఆదాయం తగ్గుతుంది. అది కూడ కన్సాలిడేటెడ్ ఫండు నుండి తగ్గుతుంది. కాబట్టి దానికి ఒక రూలు, దీనికి ఒక రూలు అనేది వర్తించదు. మంత్రి గారికి ఎవరు సలహా యిచ్చారేమో గాని కొంప మునిగింది ఏమీ లేదు, యివాళ వాయిదా వేయండి. రేపు ప్రవేశపెట్టండి. మీరు ఒక పాలసీగా తీసుకొని - మీకు మెజారిటీ వుంది. మీరు వాయిస్ ఓటుతోఅయినా చేయవచ్చు.

మిస్టర్ స్పీకర్:- 93 చదవండి.

శ్రీ యం. ఓంకార్:- 93లో మీరు అనబోయేది ఏమంటే....

"...and shall also give an estimate of the recurring and non-recurring expenditure involved in case the Bill is passed into law," దానిమీద ఆధారపడి చెప్పబోతున్నారు మంత్రిగారు.

Mr. Speaker:- Secondly, Kaul and Shakder says: "A Bill involving expenditure from the Consolidated Fund of India is required to be accompanied by a Financial Memorandum which outlines the objects on which the expenditure is likely to be involved. The memorandum has to invite particular attention to the clause involving expenditure and also to give an estimate of the recurring and non-recurring expenditure involved in case the Bill is passed into law. Such clauses or provisions in the Bills are printed in so and so..." It is not from Consolidated Fund. It is repeal of an Act and it is not an expenditure.

శ్రీ యం. ఓంకార్:- స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో కూడ, మా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానం చేసింది గాబట్టి దాని ప్రకారము యిది తీసుకు వస్తున్నాము అన్నారు. కనుక, దీనిని తీసుకురావడం వల్ల ఎంత నష్టం వస్తున్నది? యీ నష్టాన్ని ఏ రకంగా పూడ్చుకుంటారు?

Mr. Speaker:- Yes, yes. You point out at the time of discussion.

శ్రీ యం. ఓంకార్:- ఇది టెక్నికల్ పాయింటు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- దీనిమీద తమరు రూలింగు యివ్వండి.

శ్రీ యం. ఓంకార్:- ఇది ఫైనాన్షియల్ బిల్లు అవుతుందా, కాదా? ఫైనాన్షియల్ బిల్లు - మనకు ఖర్చు ఎంత అవుతుందనేది ఒకవైపు చూస్తున్నారు, మనకు ఎంత నష్టం వస్తుంది, ఎంత ఆదాయం తగ్గుతుంది? ఎంత ఖర్చు క్రింద వస్తుంది, అది చూడవలసిన అవసరం వుంది. ఆ సాకుతో తప్పించుకోడానికి వీలు లేదు. మనము ఒక తప్పుడు సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టిన వారము అవుతాము.

శ్రీ కె. రోశయ్య:- తప్పుడు సాంప్రదాయం అనే ప్రశ్నే లేదు. Rules are very clear. వారు కోట్ చేసినటువంటి రూల్‌లో - మన రూల్ నంబరు 93 క్రింద "Every Bill involving expenditure shall be accompanied by a Financial Memorandum which shall invite particular attention to the clauses involving expenditure and shall also give an estimate of the recurring and non-recurring expenditure involved in case the Bill is passed into law." ఇదివరలో కూడా ఈ శాసనసభలో ఇటువంటి ప్రస్తావనలు రావడం జరిగింది. 5-2-1975వ తేదీన ఒక సందర్భంలో ఇలాగ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు వివాదం వస్తే స్పీకర్‌గారు ఇచ్చిన రూలింగు చదివి వినిపిస్తాను.

"When a Bill is being introduced, Government must satisfy itself whether it involves expenditure or not. It is open to the Government to hold that the Bill does not involve expenditure and that it is a categorical statement. In such a case, it need not be accompanied by any financial memorandum. Otherwise, every Bill involving expenditure shall be accompanied by a financial memorandum drawing particular attention to the clause involving expenditure and also give an estimate of the recurring and non-recurring expenditure involved in case a Bill is passed into law." అధ్యక్షా, తమరు కౌల్ అండ్ షక్దర్ కూడా చదివి వినిపించారు. It is now very clear.

మిస్టర్ స్పీకర్:- కన్సాలిడేటెడ్ ఫండు నుంచి ఎక్స్పెండిచరు అయితే ఫైనాన్షియల్ స్టేట్మెంట్ ఉండాలని అథారిటేటివ్‌గా ఉంది. వారు కూడా అదే అంటున్నారు. ఇది repealing the Act or repealing the schedule.

Sri K. Rosaiah:- On the other hand, this is a Money Bill. This is not a Bill where expenditure is booked.

Mr. Speaker:- The source, you are reducing. That is all.

శ్రీ కె. రోశయ్య:- ఎంత పోతుందనే మాట వారు అడిగారు. తప్పకుండా మంత్రిగారు జవాబు చెప్పేప్పుడు మనకు వివరిస్తారు. మీకు ఏమైనా సందేహం ఉంటే వారి దగ్గరనుంచి తెలుసుకోవచ్చు.

శ్రీ ఎమ్. ఓంకార్:- పోస్టుపోన్ చేయండి.

Mr. Speaker:- Leave it there. No postponement, please. Motion moved.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్మెంట్‌లో వారు ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానం మేరకు ఎంట్రీ టాక్సు రద్దు చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ విషయంలో మాకు కూడా ఎటువంటి అభ్యంతరం లేదు. కాని ఎన్నికల సందర్భంలోవారు ఎన్నో వాగ్దానాలు చేసారు. అవన్నీ కూడా అమలు చేయవలసిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి. ఈ ఎంట్రీ టాక్సు రద్దు చేయడంవల్ల ప్రభుత్వానికి రావలసిన ఆదాయం ఎంత తగ్గుతున్నది? కొన్ని పేపర్లలో చూసాము. వ్యాపారస్థులతో చర్చలు జరిపినట్లుగా చూసాము. ఎంట్రీ టాక్సు ప్లేస్‌లో అదనంగా నిధులు చేకూర్చడానికి ఎటువంటి టాక్సులు వేయబోతున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:- అధ్యక్షా, వాణిజ్య శాఖామాత్యులు శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు చాలా చారిత్రాత్మకమైనటువంటిదని

చెప్పవచ్చు. ఎందువల్లనంటే వేలాదిమంది వ్యాపారస్థులు దాదాపు ఒక సంవత్సర కాలంపాటు తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపిన పోరాటం ఇది. ముఖ్యంగా ఎంట్రీ టాక్సు ప్రవేశపెట్టే ముందు బట్టల షాప్సువరకు ఉంటుందని చెప్పి చివరకుఇతర ఐటమ్సునుకూడా దీని పరిధిలోకి తీసుకొని రావడం జరిగింది. దీనిద్వారా కోట్ల రూపాయలు వ్యాపారస్థులనుంచి - పరోక్షంగా ప్రజలనుంచి పన్ను వసూలు చేయాలని తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ పార్టీ ప్రజల నాడి తెలుసుకొని, వ్యాపారస్థులు ఎంత ఆందోళన చెందుతున్నారనే విషయం తెలుసుకొని తన ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఈనాడు ఈ బిల్లు ప్రవేశపెట్టి ఎంట్రీటాక్సు రద్దు చేయడంద్వారా ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకొంటున్నది. ఈ ఎంట్రీ టాక్సు రద్దు చేయడంద్వారా లక్షలాదిమంది వ్యాపారస్థుల యొక్క హృదయాలను కాంగ్రెస్ పార్టీ చూరగొంటుంది. ఇటువంటి బిల్లును ప్రవేశపెట్టినందుకు మంత్రిగారిని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఈ బిల్లును మేము మా పార్టీ తరఫున, నేను వ్యక్తిగతంగాను ఆహ్వానిస్తున్నాము. మేము దీనిని పూర్తిగా సమర్థిస్తున్నాము. ఇది తీసుకొని రావడానికి 3 మాసాలు ఆలస్యం జరిగిందని మేము భావిస్తున్నాము. ఎన్నికలు అయిన మరుక్షణమే దీనిని చేస్తారని ఆశించాము. ఈ ఎంట్రీ టాక్సును రద్దుచేస్తామని కాంగ్రెస్‌పార్టీ పెద్దఎత్తున ప్రచారం చేసింది. పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి వ్యాపారస్థులు పెద్దఎత్తున ఈ పార్టీకి అన్ని రకాలుగా సహాయం చేసారు. ఆ తరువాత ఎందుకో కొంత ఆలస్యం కావడంవల్ల వాణిజ్య వర్గాలలో కొంత అసంతృప్తి బయలు దేరింది. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ఒకచోట మాట్లాడుతూ మాకు 5 సంవత్సరాల సమయం ఉంది. మేము ఇవన్నీ చేయాలంటే కొంత టైము అవసరం అని అన్నారు. మేము 5 సంవత్సరాలు ఉండాలని అంటే అది అవుతుందో కాదో అని ఏ వర్గాలవారు అయితే ఈ ప్రభుత్వాన్ని సమర్థించారో వారు రెండవ అభిప్రాయానికి రావడం, వారిలో భయాందోళనలు చోటు చేసుకొనడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ ఇంకా ఆలస్యం కాకుండా - కొంత ఆలస్యం అయినప్పటికీ - ఒక నిర్ణయం తీసుకొని ఈ బిల్లును తీసుకొని వచ్చి తన్నమాట నిలబెట్టుకొన్నందుకు ఈ పార్టీని, ఈ ప్రభుత్వాన్ని మేము సమర్థిస్తున్నాము. ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు చేస్తామని ఏవైతే వాగ్దానం చేసారో అవన్నీ ఈ విధంగా అమలు చేయాలని, అలాగ చేస్తే ప్రజలమద్దతు పొందడానికి, ప్రజలమధ్య ఇంకా కంటిన్యూ కావడానికి అవకాశం ఉంటుందని చెప్పివారికి మీద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను. తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పులి వీరన్న (మహబూబ్‌నగర్):- అధ్యక్షా, భారతదేశంలో ప్రజల సమస్యలను అర్థం చేసుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. ప్రజల సమస్యలను గుర్తు చేసుకొని, ప్రజలమీద పడే భారాన్ని అర్థం చేసుకొని తమ ఎన్నికల ప్రణాళికలో ఈ ఎంట్రీ టాక్సును రద్దుచేస్తామని చెప్పడం జరిగింది. ప్రజాదరణతో ఎలక్షన్సులో నెగ్గిన తరువాత ఈ బిల్లును తీసుకొని రావడం ఎంతైనా అవసరమని భావించి ఇప్పుడు ఈ ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొని రావడం ఎంతైనా హర్షించదగిన విషయం. ఏ సమస్యలు అయినా,

ఏదైనా కూడా ప్రజలకు వ్యతిరేకంగా చేసే ప్రభుత్వం కాకుండా పోతుందనే ఆలోచనతో మా ముఖ్యమంత్రిగారు ఈ బిల్లును పెట్టడం హర్షించదగిన విషయం. కనుక నేను ఈ బిల్లను సమర్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టడం సంతోషం. కాని అదే సందర్భంలో ఈబిల్లుయొక్క స్వభావం అర్థం అవుతున్నది. ఎన్నికల ప్రణాళికలో రైతాంగానికి నీటితీరువా తగ్గిస్తామని వాగ్దానం చేసారు. ఎంట్రీ టాక్సు తగ్గిస్తామని వ్యాపారస్థులకు వాగ్దానం చేసారు. ఇప్పుడు మిత్రులు డాక్టర్ రాజేశ్వరరావుగారు చెప్పినట్లు వ్యాపారస్థులు అన్నివిధాలా సహాయం చేసారు కనుక ఎన్నికలలో వారికి తొందరగా ఇది అమలులోకి తెచ్చారు. రైతాంగం అన్నివిధాలా వేయలేదు, ఓట్లు మాత్రమే వేసారు కనుక వారికి సున్న చుట్టారు. రైతాంగం ఎడల ప్రభుత్వానికి ఉన్నటువంటి పక్షపాత వైఖరా ఏమిటనేది స్పష్టంగా దీనిలో కనిపిస్తున్నది. మెజారిటీ సెక్షనుగా ఉన్నటువంటి రైతాంగానికి మీరు ఎన్నికలలో వాగ్దానం చేసారు. 5, 6 సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాలకు గురై బాధ పడుతున్నటువంటి రైతాంగానికి ఇచ్చే రాయితీ కాదని ఇటువంటివేమో ముందుగా చేస్తున్నారు. చేయడం సంతోషమేనని ముందే చెప్పాను. కాని ఇదే సందర్భంలో అది కూడా తీసుకొని వచ్చి ఉంటే నేను సంతోషించే వాడిని. ప్రభుత్వం ఆ పక్షపాతం ప్రదర్శించుకోవడమైనేది బాగుండలేదు. ప్రభుత్వానికి రైతాంగం ఎడల ఇంత దుర్మార్గం ఉండకూడదు. దీనితోబాటు అది కూడా తీసుకొని వస్తే బాగుండేది. కనీసం ఈ సెషన్ లోపల అయినా తీసుకొని వస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. మీరు రైతుల ఎడల ఈవిధంగా వ్యవహరించడం బాగుండలేదని గుర్తుచేస్తూ ఈ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, ఈ సరుకులపై ప్రవేశపన్ను రద్దుచేసే చట్టాన్ని ఈ ప్రభుత్వంవారు ఏదైతే ప్రవేశ పెట్టారో దానికి మేము సహకరిస్తున్నాము. ఈ ప్రభుత్వాలు అనేవి ప్రజాస్వామ్య పద్ధతులలో పన్నులు వేసేప్పుడు, తీసేప్పుడు చాలా జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉంది. వేసేప్పుడు అనవసరమైన అదనపు పన్నులు రైతు కూలీలపైన, శ్రమజీవులపైన పడకుండా చూడాలి. అదేవిధంగా తీసివేసేప్పుడు రైతులపైన, కూలీలపైన, శ్రమజీవులపైన పడకుండా చూడవలసిన బాధ్యత ఉంది. దీనిని తీసివేసినందువల్ల వచ్చిన నష్టం ఎంత? ఈ నష్టాన్ని ప్రభుత్వం ఎలా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తుంది? ఏ పన్నువేసినా కూలీలపైన, శ్రమజీవులపైన పడకుండా చూడాలి. దీనిని బలపరుస్తూనే – రాఘవరెడ్డిగారున్నట్లు – రైతులు ఎట్లా ఉన్నారో మీకు తెలుసు, రైతుకు ఉన్న ఇబ్బందులు, వర్షంమీద, దేవుడిమీద ఆధారపడి ఉన్న పరిస్థితులు మీకు తెలుసు. రైతులపైన పన్ను పడటం అనేది విడ్డూరమైన విషయం. నీటితీరువా పన్ను కూడా రద్దుచేస్తూ, ఈ సెషన్‌లోనే బిల్లు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. పెంచలయ్య (సూళ్ళూరుపేట):– అధ్యక్షా, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాన్ని ఈ చట్టాన్ని రద్దు చేయడం ద్వారా నెరవేర్చుకొంటున్నది. కాంగ్రెసు పార్టీ చెప్పింది చేస్తూ, చేసేది చెప్పడానికి ఇది ఒక తార్కాణం. దీనివల్ల సామాన్య ప్రజల మీద భారం తగ్గుతుంది. ఈ చట్టం రద్దు చేస్తున్నందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ రద్దును పూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఇది 1987 సంవత్సరంలో 31వ చట్టంగా ఎంట్రీటేక్స్ ఏక్టు పెట్టినప్పుడు ఈ రాష్ట్రంలో ఉండే వస్త్ర వ్యాపారులు ఆందోళన చేసి ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. అయితే ఆ రోజు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోయినప్పటికి వెంటనే ఎన్నికలు వచ్చినందువల్ల కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలో చేర్చి, మొట్టమొదటి కేబినెట్ సమావేశంలోనే ఇది జరుగుతుందని చెప్పారు. కొద్దిగా ఆలస్యం అయినా దానిని రద్దుచేస్తూ ఈ బిల్లు తెచ్చినందుకు హృదయపూర్వకంగా అభినందనలు తెలుపుతున్నాను. ఈ ఎంట్రీటాక్స్ మూడురకాల గూడ్సులమీద వసూలుచేస్తూ ఉండేవారు. అయినా ఒక వస్త్ర వ్యాపారులే ఆందోళన చేశారు. అయినా ఈ రాయితీని మూడు వర్గాల వారాకి కూడా కల్పించారు. ఒక వస్త్రవ్యాపారులను మాత్రమే దృష్టిలో పెట్టుకుని ఆ మేరకే ఈ చట్టాన్ని రద్దుచేస్తే బాగుండేది. మీరు ఏ వాగ్దానం చేసి ప్రభుత్వంలోకి వచ్చారో, వాటిలో ప్రతొక్కటీ అమలుచేసి, ఈ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరుతున్నాను.

శ్రీ సి.వి. శేషారెడ్డి (సర్వేపల్లి):– అధ్యక్షా, ఈ ఎంట్రీటేక్స్ రద్దు చేయడంవల్ల ఆదాయం తగ్గినా అధికారవర్గాల దోపిడీనుంచి వ్యాపారులను, ప్రజలను కాపాడటం జరుగుతుంది. అందువల్ల ఈ ఎంట్రీటేక్స్ రద్దు చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. సన్నకారు, చిన్నకారు పేదరైతుల విషయంలో నీటితీరువా ఉండదు అని రెవిన్యూ మంత్రి చెప్పడం జరిగింది. బలహీనవర్గాల సంక్షేమానికి కాంగ్రెసు పార్టీ కట్టుబడి ఉంటుంది ఎప్పుడు పేదవారి పక్షం ఉంటుంది. ఈ టేక్స్ రద్దు చేస్తున్నందుకు రవీంద్రనాథ్ చౌదరి గారిని అభినందిస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:– అధ్యక్షా, ఈ ఎంట్రీ టాక్స్ బిల్లు మొత్తం చరిత్ర చూస్తే కరిమింగిన వెలగపండు కరిణిని సుమతీ అన్నట్లు ఉంది. ముందు ప్రవేశపెట్టినప్పుడు 80 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది అన్నారు. ఆ తరువాత 50 కోట్ల రూపాయలు అన్నారు. ఇప్పుడు ఎంత అంటారో తెలియదు. మొత్తంమీద అంచనాలు వేసేప్పుడు ఒక విధంగా, మార్పులు చేసేప్పుడు మరొక రకంగా లెక్కలు చెపుతున్నారు. ఎంట్రీ టేక్స్ రద్దు చేయడం అనేది చాలా తప్పుడు చర్య. ధనిక వర్గాలకు లాభంచేసే చర్య ఎవరు ఎంట్రీ టేక్స్‌కు గురయ్యేది? వారు సామాన్యులు కాదు వ్యాపారం చేసేవారు. మన ప్రభుత్వం ఎలా నడత చేస్తుంది – మామూలు షాహుకార్ల గొంతు నులిమి చంపే నిర్బంధం ప్రయోగిస్తారు– అధికారులు బడా షాహుకార్ల చేతిలో గిజగిజలాడిపోతారు. పోయినసారి తెలుగుదేశం ప్రభుత్వం ఏమి చేశారు – ఈ ఎసెస్‌మెంట్ గురించి రెండు లక్షల రూపాయల వరకు బిజినెస్ టర్నోవర్ ఉన్నవారి మీద ఎసెస్‌మెంట్ చేసే అధికారం సి.టి.ఓ.లకు ఉండే దానిని తీసివేసి, పదిలక్షల రూపాయల వరకు ఆ షాహుకారుయొక్క దయాదాక్షిణ్యాలమీద ఆయన ఎంత ఎసెస్‌మెంట్ ఇస్తే అంతవరకు ఖాయం చేశారు. దీనిప్రకారం ఎ.సి.టి.ఓ.లు డెప్యూటీ సి.టి.ఓ.లు ఎవరు కూడా ఆ షాహుకారు ఇంటిలో కాలు పెట్టడానికి వీలులేదు. ఎవరు పోవాలంటే కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టేక్సెస్ పోవాలి తప్ప ఇంకొకరు పోవడానికి వీలులేదు. ఏ షాహుకారు 10 లక్షల రూపాయల వరకు స్వచ్ఛందంగా తన టర్నోవర్ చెపుతాడు? దీనితో మనకు చాలా నష్టం వస్తున్నది. ఈ ఎంట్రీటేక్స్ సందర్భంలో అన్ని రకాల వర్తకుల బృందాలు వచ్చి చర్చించినప్పుడు, మేము అడిగాము – నిజంగా చెప్పండి, ఈ కమర్షియల్ టేక్స్ చట్టప్రకారం మీరు ఎంత కడుతున్నారు, ఎంత ఎగవేస్తున్నారు

అంటే – రూపాయికి పావలా కడుతున్నాము, మిగతా ముప్పావలా ఎగవేస్తున్నాము అని చెప్పారు· కొంతమంది ఇంకా ఎక్కువే ఎగవేస్తున్నామని చెప్పారు· ఆ రకంగా దీనిప్రకారం చూస్తే మన బడ్జెటులో 1990–91 అంచనాలో 19 కోట్ల రూపాయలు సుమారుగా ఆదాయం వస్తుందని చెప్పుకొన్నాము· అంటే మరొక 360కోట్ల రూపాయలు ఎగవేయబడు తున్నది· ఇదివరకు కంప్లయింట్ చేసినప్పుడు – తెలుగుదేశం ప్రభుత్వం ఉండగా – విద్యాధరరావుగారు ఛైర్మన్‌గా ఒక కమిటీవేశారు· ఆ కమిటీ పని పూర్తికాకముందే ఎన్నికలు వచ్చాయి, ఆ ప్రభుత్వం పడిపోయింది· ఇప్పుడు మంత్రిగారిని కోరేది ఏమంటే– ఈ ఎంట్రీటేక్స్ రద్దుచేసే పని ఉపసంహరించుకోండి· ఆ వచ్చే ఆదాయం మానుకోకండి – పకడ్బందీగా చేస్తే వందకోట్ల రూపాయలకు తక్కువ రాదు· పైగా ఈ కన్‌సైన్‌మెంట్ సేల్స్ పేరిట వర్తకులు మనల్ని ముంచేస్తున్నారు· ఈ కన్‌సైన్‌మెంట్ సేల్స్‌మీద సరైన అదుపు రావలంటే సెంట్రల్ ఏక్టులో మార్పురావాలి తప్ప రాష్ట్రప్రభుత్వానికి అధికారం లేదు· ఏదో ఉన్నంతలో కొద్దిగా అయినా మనం బాగుపడడానికి అందులోంచి బయటపడడానికి ఈ ఎంట్రీ టేక్సే మనకు కాస్త ఆయుధాన్ని కలిగించింది· ఆ ఉన్న ఒక ఆయుధాన్ని మీరు ఊడబెరుక్కున్న తరువాత – ఈ కన్‌సైన్‌మెంట్ సేల్స్‌మీద మనకు ఏవిధమైన అదుపు లేకుండా పోతుంది· దీనితో షాహుకార్లు విచ్చలవిడిగా ఇష్టంవచ్చినట్లు మనలను దగా చేయడానికి వీలు ఉంటుంది· అందువల్ల నేను కోరేది ఏమిటంటే – 1· ఈ ఎంట్రీటేక్స్ ఉపసంహరించుకోవడం మానుకోండి· రెండవది, వర్తకులమీద ఎసెస్‌మెంట్ చేయడానికి రెండులక్షల రూపాయల టర్నోవర్ ఉన్నవారికి వాళ్లను ఎసెస్‌మెంట్ చేయడానికి అధికారం ఇవ్వండి· అంతేగాని పది లక్షల రూపాయలవరకు పెంచిన దానిని ఉంచకండి, ఉపసంహ రించండి· అదేవిధంగా ఎ·సి·టి·ఓ·, డి·సి·టి·ఓ·లు వాళ్ళుపోయి ఎసెస్‌మెంట్ చేసే అధికారం వాళ్ళచేతికి ఇవ్వండి· ఒకే కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టేక్సెస్ అంటే ఎవరూ పోయే వీలులేదు· సాధ్యం కాదు· ఎవరైనా తప్పు చేస్తే తప్పుచేసిన వారిని శిక్షించండి· మరొక సలహా ఏమంటే – మీ ప్రభుత్వం అయినా నిపుణులలో కూడిన ఒక కమిటీ వేయండి· ఎగవేతలు అరికట్టాలి· 1200 కోట్ల రపాయలు వస్తూఉంటే ఎగవేసేది 3600 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా· యిందులో సగానికి సగము వచ్చినా మేలు అవుతుంది· దీనికి ప్రత్యేకమైన కమిటీని వేయండి· శాసనసభ్యులతో పాటు ఎక్స్‌పర్ట్స్‌ను కూడా యిందులో పెట్టండి· ఆ విధంగా చేసుకోవలసిన అవసరం ఉంది· నేను ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను· యిది పూర్తిగా వర్తకులకు అనుకూలమైనది·

శ్రీ సిహెచ్· రామచంద్రరావు:– ఈ బిల్లు రమారమి నాలుగు నెలలు పోయిన తరువాత ఎన్నికల వాగ్దానం అంటూ ప్రవేశపెడుతున్నాము అని ఒక ప్రక్కన చెబుతూ అది కూడా ఎన్నకలు అయిన నాలుగునెలలు తరువాత ఈ బిల్లును ప్రవేశపెట్టడంలో ఉద్దేశ్య మేమిటో నాకు అర్థము కావడం లేదు· మధ్యలో ఒకసారి ఎన్నికల వాగ్దానం రద్దు చేస్తున్నామని చెబుతూ ప్రత్యామ్నాయ వనరుల కోసము ఆలోచించారా? 1–4–1990నుంచి రాష్ట్రప్రభుత్వము ఎంట్రీటాక్సు రద్దు చేస్తున్నామని చెబుతున్నారు మీరు బిల్లులో· ప్రభుత్వానికి, వర్తకులకు ఏ రకమైన సంబంధాలున్నాయో అర్థము కావడములేదని మనవి చేస్తున్నాను· ఎన్నికలలో వాగ్దానాలు చేశారో ఆ వాగ్దానాలు అన్నీ కూడా నెరవేరుస్తారా? రైతాంగానికి భారమైన నీటితీరువా రద్దు చేస్తారా? అదికూడా ఎన్నికల వాగ్దానం

క్రింద రద్దు చేయవలసిందిగా కోరుతున్నాను. చేతివృత్తుల మీద ఆధారపడి బ్రతికేవారికి పన్ను రద్దుచేస్తారా? వారికి ఎంట్రీటాక్స్ ఏవిధంగా రద్దు చేస్తారు? జీవనోపాధి గురించి కష్టపడి పనిచేసే వారు ఎవరైతే ఉన్నారో, వారిమీదను, గ్రామీణ పరిశ్రమలు పెట్టాలని ప్రభుత్వము ఒకప్రక్కన ప్రోత్సహిస్తూనే వారికి టర్నోవరు రెండులక్షల రూపాయలు దాటితే పన్నులు వేస్తున్నారు. అటువంటి వారికి రద్దు చేస్తారా? పాండిచ్చేరి గవర్నమెంట్ యానాంలో 50 లక్షల రూపాయలు రాయితీ యిచ్చారో నష్టపోయిన వారికి – అటువంటి నష్టపోయిన వారికి యిక్కడ కూడా రాయితీ యివ్వడం న్యాయం. ఆ విధంగా యివ్వాలని కోరుతున్నాను. మూతపడిన పరిశ్రమలకు రాయితీలు యిస్తారా అని సభాముఖంగా వారిని కోరుతూ అవకాశం యిచ్చినందులకు తమరికి ధన్యవాదాలర్పిస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– కాంగ్రెసువారు అధికారములోనికి వచ్చిన తరువాత వారు చేసిన వాగ్దానాలలో మొట్టమొదటి వాగ్దానము అమలు పరచబోతున్నారు. అందుకు సంతోషం. చేసిన వాగ్దానాలు తీర్చే అలవాటు ఉండాలి. అందులో బేదాభిప్రాయం లేదు. వర్తకులపై, వ్యాపారులపై యింత ప్రేమ, అభిమానం యీ ప్రభుత్వానికి కొనసాగిస్తున్నట్లు గోచరిస్తున్నది.

శ్రీ కె. ప్రభాకరరావు:– వర్తకులపై కాకుండా యింక ఎవరిపైన ఉంటుంది? వర్తకులకు సంబంధించిన బిల్లు యిది.

శ్రీ సి. నర్సిరెడ్డి:– కేవలం ఈ బిల్లును చూస్తే వర్తకులు గురించి, వ్యాపారుల గురించి కాంగ్రెసువారు ఈ బిల్లును తీసుకుని వస్తున్నట్లుగా కనపడుతున్నది. ఎన్నికలలో చేసిన వాగ్దానము అని అన్నారు. ఎన్నికల వాగ్దానం వలన వచ్చిందో, వారిమీద ప్రేమతో యిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. బలమైన కారణాలు ఉంటే ఉండ వచ్చు. చాలామంది సభ్యులు ఈ భావాన్ని వ్యక్తము చేశారు. రైతులు గురించి ఎన్నెన్ని వాగ్దానాలు ఉన్నాయో వాటినన్నింటిని ప్రక్కకు పెట్టి దీనిని అమలు పరచడం చూస్తే యిది పక్షపాత వైఖరి అని చెప్పక తప్పదు. వర్తకులమీద వీరికి ప్రత్యేకమైన అభిమానం, ప్రేమ కలుగుతున్నదని అనుమానం వస్తున్నది. వర్తకులమీద రోశయ్యగారికి ప్రత్యేకమైన అభిమానం కలుగుతున్నదని అనుమానం వస్తున్నది. ఆర్థికమంత్రి రైతులుగా ఉండేవారు, అక్కడ ఆర్థికమంత్రిగా ఉండి ఉంటే బాగుండేది. అటువంటివారు ఆ పక్షాన్న లేకపోవడం రైతులకు తగిన సహాయాన్ని అందించలేకపోవడం అనేది చాలా విచారకరంగా ఉంటున్నది. నీటితీరువా గురించి చాలామంది సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తము చేరశారు. 10 వేల రూపాయలు అప్పుడు తీసుకున్నారో అది రద్దు చేస్తామని అటు కేంద్రప్రభుత్వము అంటున్నది లేకపోతే కాంగ్రెసువారే గుజరాతులోను, బీహారులోను, మధ్యప్రదేశ్‌లోను, 10 వేల నుంచి 12 వేల వరకు ఉన్న అప్పులను మాఫీ చేయడానికి ఎన్నికల వాగ్దానాలు చేశారు. 'యిప్పుడు కేంద్ర ప్రభుత్వము కమర్షియల్ బ్యాంకుల లోన్ల విషయంలో తాము సహాయం చేస్తామని ముందుకు వచ్చినప్పుడు రాష్ట్రప్రభుత్వము కోఆపరేటివ్ సొసైటీస్ లోన్లు, చిన్నకారు, సన్నకారు రైతుల రుణాలు మాఫీచేస్తామని రాష్ట్రప్రభుత్వము ఎందుకు ముందుకు రాదు. పత్రికలలో ప్రకటనలు చేస్తారు. మొన్న మేము ఢిల్లీకి పోయినప్పుడు ఆర్థికశాఖామాత్యులను, ప్రధానమంత్రిని కలిసినప్పుడు ఈ విషయం

చెప్పడం జరిగింది. మనప్రభుత్వం ఒక అడుగు ముందుకు వెళ్లకుండా మేము రైతులకు సహాయం చేస్తామని చెప్పే ధోరణులు అనుసరించడం ఎంతవరకు సమంజసం. వర్తకుల దగ్గర వసూలు చేయవలసిన డబ్బు వదలడానికి ముందుకు వస్తున్నారు. వారి దగ్గర డబ్బు వసూలు చేయవచ్చు. అయినా ఈ బిల్లును తీసుకుని వస్తున్నారు. బీదలు రైతాంగానికి సహాయం చేయడం మానావేసి వీరివలన ఓట్లు పడినాయని,, అదే కాకుండా పెద్ద మొత్తాలలో సహాయం చేయడానికి........

శ్రీ యన్. రాఘవరెడ్డి:- వారు అన్ని తీరులా సహాయం చేశారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- రాఘవరెడ్డిగారు అన్ని తీరులా సహాయం చేశారని అంటున్నారు. ఈ బిల్లును సపోర్టు చేస్తానా, అపోజ్ చేస్తానా అని చెప్పేముందు ఈ ప్రభుత్వము రైతులకు సహాయం చేయడానికి ముందుకువస్తున్నదా అని అడుగుతున్నాను. రైతులు, బీదలు గురించి ఆలోచించకుండా వారినందరిని ప్రక్కకు నెట్టి వ్యాపారులు గురించి, వర్తకుల గురించి మీరు ఈ బిల్లును తీసుకుని రావడం న్యాయం కాదు. మీరు చేసిన పద్ధతికి, దృక్పధానికి నేను బిల్లును వ్యతిరేకించక తప్పదని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఫైనాన్షియల్ మెమోరాండముతో బిల్లు ప్రవేశ పెట్టి నందువలన నష్టం ఎంత వస్తున్నదో చెప్పినారు కాని లాభము ఎంతవస్తున్నదో చెప్పలేదు. లాభము ఎంత వస్తున్నదో చెప్పాలి. ఎన్నికల వాగ్దానం ఫలితంగా మీరు ఈ బిల్లును తీసుకుని వస్తున్నామన్నారు.

మిస్టర్ స్పీకర్:- ఎయిమ్స్ అండ్ ఆబ్జక్టులలో వ్రాసి ఉన్నారు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఎన్నికల వాగ్దానం ప్రకారం చేస్తున్నామన్నారు. మొదటి కేబినేట్, రెండవ కేబినేట్, మూడవ కేబినేట్‌లో నిర్ణయం తీసుకోలేదు. నాలుగు నెలలు తరువాత దీనిని తీసుకుని వస్తున్నారు అంటే వారి కోరికలు తీరిన తరువాత తీసుకుని వస్తున్నారని భావించవచ్చునా......

మిస్టర్ స్పీకర్:- యిక్కడ నుంచి మీరు యిట్లాగు మాట్లాడితే - అటు నుంచి వారు మాట్లాడుతారు. నాకు పని పెట్టకండి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఈ పన్నుద్వారా ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చేది. ప్రభుత్వము దీనిని భర్తీ చేయడానికి ఏ రకమైన ఆలోచనలు చేస్తున్నది. ఒక వర్గానికి మీరు చేస్తున్నారు. మీరుచేసిన అన్ని వాగ్దానాలు తీర్చండి. ప్రభుత్వము దగ్గర ఉన్న డబ్బు ఎంత? రైతాంగానికి హరిజన, గిరిజన, బలహీన వర్గాల వారి గురించి యిండ్ల స్థలాలు గురించి 11 కోట్ల రూపాయలు యిచ్చినారు. అట్లాంటి పరిస్థితులలో ప్రభుత్వ ఆదాయం తగ్గిందా? మీరు పన్నులు వేయబోతున్నారా? ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఒక వర్గానికి మీరుచేసిన ఎన్నికల వాగ్దానం నెరవేర్చేందుకు పన్నులు వేయబోతున్నారా? మీరు ఈ లోటును ఏవిధంగా పూడ్చబోతున్నారో మంత్రిగారి సమాధానంలో చెప్పవలసి ఉంది.

o శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి:- అధ్యక్షా, ఇదివరకు ప్రభుత్వము బట్టలమీద ఎంట్రీటాక్స్ వేస్తే, ఇపుడు తగ్గించాము. అలాగే, పంచదారమీద తగ్గించుకొంటూ వచ్చాము. ఎన్నికలలో చేసిన వాగ్దానమని అంటున్నారు. గౌరవసభ్యులు విద్యాసాగరరావుగారు ఎన్నికలలో చేసిన వాగ్దానాల గురించి సెలవిస్తారా అని ......

మిస్టర్ స్పీకర్:- బిల్లుకు సంబంధించి రెలవెంట్ పోర్షన్‌కు మాత్రమే ఆన్సర్ ఇవ్వండి. తక్కిన వాటిమీద చెప్పి టైం వేస్టు చేయవద్దు. ఇపుడు ఎంత తగ్గుతూ వుందని అన్నారు.

శ్రీ ఎం. రవీంద్రనాథ్‌చౌదరి:- ఎస్టిమేట్స్ ప్రకారం 13 కోట్లు. ఇపుడు సవరించిన ప్రకారం రు. 8.18 కోట్లు వస్తున్నది. మొన్న మార్చి 31 వరకు 8.18 కోట్లు ఎలాగయినా పూర్తిచేయాలనే ఆలోచన చేశాము. ప్రస్తుతం అమలులోవున్న మరొక చట్టము లోని నిబంధనలను అన్నింటిని సక్రమంగా అమలుచేసి, అధిక ఆదాయం రాబట్టడానికి కృషి చేయబడును. ఇపుడు మనరాష్ట్రములో ఇతర రాష్ట్రాలలో ఇంటర్‌స్టేట్ అమ్మకపు పన్ను రేట్లను సమీక్షించి రాష్ట్రానికి అధిక ఆదాయం వచ్చేట్లు తగు చర్యలు చేపట్టబడును. మాధవరెడ్డిగారు అడిగారు. పన్ను ఎగవేతదారులను అరికట్టడానికి కంప్యూటర్‌ద్వారా చర్యలు తీసుకోబడును. అనగా పే బిల్లును తనిఖీ చేయడం, కంప్యూటర్‌లో ప్రొసెస్‌చేసి, వాటి లెక్కలను తనిఖీ చేయించి, పన్నుల ఎగవేత లేకుండాచేసి, అధిక ఆదాయం వచ్చేదానికి కృషి చేయబడుతుంది. ఇందుకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా నష్టాన్ని భర్తీ చేయగలమని మనవి చేస్తూ, ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా అందరికి మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఎక్సయిజ్ మినిస్టరుగారు వున్నారు కదా?

శ్రీ ఎం. ఓంకార్:- నావి రెండు మూడు ప్రశ్నలు మాత్రమే. ఇందులోఎగవేతను అరికట్టడానికి హౌస్ కమిటీని వేస్తారా? నిపుణులతో కూడినది. అది ప్రభుత్వానికి ఏవిధంగా అరికట్టాలో సూచనలను ఇస్తుంది. సెల్ఫ్ అసెస్‌మెంట్ పద్ధతిని మీరు 2 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచారు. అంతేకాకుండా 10 లక్షల టర్నోవర్ వున్నవారి మీద అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసరు గాని, డి.సి.టి.ఓ. గాని పోవడానికి వీలు లేకుండా చేశారు. దాన్ని రద్దుచేసి, వెనుకటి స్థితిని పునరుద్ధరిస్తారా?

మిస్టర్ స్పీకర్:- చిన్నస్థాయి ఆఫీసర్లే వుండాలని అంటున్నారు. పాత పద్ధతినే పెడతారా అని అంటున్నారు?

శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి:- అది క్రింది ఆఫీసర్లు హెరాస్ చేస్తున్నారని ఇది వరకు ప్రభుత్వములో వస్తే, ఆ రూలును పెట్టారు. దానిని గురించి ఆలోచన చేస్తాము. వారి సలహాను పాటిస్తాము.

శ్రీ ఎం. ఓంకార్:- హౌస్ కమిటీ సంగతి ఏమిటి? పోయినసారి పాపం, సగం పనిచేసి వదిలి పెట్టారు. అది మీకే అవసరమండి.

మిస్టర్ స్పీకర్:– హౌస్‌కమిటీ రిఫోర్సెన్స్ . పెంచడానికా లేక .....

శ్రీ ఎం· ఓంకార్:– నో, నో, ఇప్పుడున్న టాక్సెస్ ద్వారా మనకు 4,800 కోట్లు టాక్సెస్ రావలసి వుంది· దానిలో 1200 కోట్లు మాత్రమే మనకు వస్తున్నది· మిగతా 3,600 కోట్లు ఎగవేయబడుతున్నాయి· ఆ ఎగవేతను అరికట్టడానికి, మొత్తం రావలసింది రాబట్టడానికి, కొత్తపన్నులు వేయకుండా వుండడానికి, చట్టప్రకారంగానే, ఈ రేటు ప్రకారంగానే వసూలు చేయడానికి ఇంకా ఏ ఏ మెరుగులు దానిలో – హౌస్ కమిటీని వేయండి సార్·

మిస్టర్ స్పీకర్:– ఎక్స్‌పెక్టెడ్ ఎమౌంట్ రావడం లేదు· స్పెక్యులేటెడ్ ఎమౌంట్ రావడం లేదు· హౌస్ కమిటీని వేస్తారా అని అడుగుతున్నారు?

శ్రీ ఎం రవీంద్రనాథ్ చౌదరి:– దానిని గురించి ఎక్కువ పన్నులు రావడానికి ఎవరు సలహాలు ఇచ్చినా తీసుకుంటాను· మేము కూడా ఆలోచన చేస్తున్నాము· పన్నులు బాగా వసూలు చేయడానికి తగు చర్యలు తీసుకొంటున్నాము·

శ్రీ ఎం· ఓంకార్:– పోయినసారి ఐదు ఏండ్లు, ఐదు ఏండ్లు పర్యంతం మొత్తుకోగా, ఎలెక్షన్స్‌ముందు ఆ ప్రభుత్వము ఒక కమిటీని వేసింది· అందులో నేను సభ్యుడిని· మేము తిరిగాము· విద్యాధరరావుగారు ఛైర్మన్‌గా వున్నారు· అది ఒక దారికి వచ్చేలోగా ఎలెక్షన్స్ వచ్చి మొత్తం కమిటీ పని ఆగిపోయింది· మీరు హౌస్ కమిటీని వేయండి· పాత వాళ్లలో ఎక్స్‌పీరియన్స్‌గల మీకు నచ్చినవారిని తీసుకోండి· ఇంకా ఇతర ఎక్స్‌పర్ట్స్ వాళ్లుకూడా ఆలోచిస్తారు· మనకు వద్ద విషయంలో ఇంకా అనేక ఐటమ్స్ మీద పన్ను ఎగవేయబడుతున్నది·

మిస్టర్ స్పీకర్:– హౌస్ కమిటీని వేస్తారా అని అడుగుతున్నారు·

శ్రీ ఎం· రవీంద్రనాథ్ చౌదరి:– అవసరం లేదు·

మిస్టర్ స్పీకర్:– ఓంకార్‌గారు, ఇన్‌ఫార్మల్ కన్‌సల్టేటివ్ కమిటీని వేయబోతారు·

శ్రీ ఎం· ఓంకార్:– అఫీషియల్ కమిటీలు తిరుగుతూ వుంటేనే లెక్కలు చెప్పక, సమాచారము దొరక్క నానా అవస్థలు పడ్డాను· నాకు తెలుసు· నేను కమిటీలో రెండు నెలలు తిరిగాను· ఆ విషయంలో విద్యాధరరావుగారు ఎంతో కృషి చేశారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– కమర్షియల్ టాక్స్ మంత్రిగారు వివరించినట్లు, ఓంకార్‌గారు చెప్పింది చాలా రిలవెంట్ సార్· మనకు రావలసిన ఆదాయాన్ని రాబట్టుకోలేక పోతున్నాము· ఈ బిల్లువల్ల ఆదాయానికి ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకుంటున్నారా యని మేము కూడా అడిగాము· ఓంకార్‌గారు చెప్పింది పర్మనెంట్‌గా వుంటున్న టాక్స్ ఎవేజన్‌ను అరికట్టడానికి కమర్షియల్ టాక్స్ వసూళ్లలోని లూప్‌హోల్స్‌ను ప్లగ్ చేయడం ద్వారా అధిక ఆదాయాన్ని తీసుకొని రావచ్చునని వారన్నారు· కమ ర్షియల్ టాక్స్ ఎవేజన్ గురించి ఇదివరకు అయ్యపురెడ్డి కమిటీ వుండేది· తమరికి బాగా తెలుసు· వారు డిటెయిల్డ్

రిపోర్టు ఇచ్చి, మార్కెట్ యార్డులలో, మిగతా ప్లేసెస్‌లో ఈ కమర్షియల్ టాక్స్‌కు మీరు వేరే డిపార్టుమెంటును పెట్టండి. ఈ ఎగవేతవల్ల కోట్లాది రూపాయలు నష్టము వస్తున్నదని వారు రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టును అమలుచేస్తారా; to abolish the existing Andhra Pradesh Entry of Goods into Local Area Tax Act, 1987.

శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి:- విద్యాసాగరరావుగారు అడిగినదానికి పరిశీలన చేయిస్తాను.

Mr. Speaker:- The question is:

"That the Andhra Pradesh Entry of Goods into Local Area Tax (Repeal) Bill, 1990,' be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

Mr. Speaker:- I shall now put the Clauses to vote.

CLAUSE 2

Mr. Speaker:- The question is'Clause 2 do stand part of the Bill.'

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE 1.

Mr. Speaker:- For Clause 1,there is one Government Amendment.

Sri M. Ravindranath Chowdary:- Sir, I move:

In sub-clause (2) of clause 1 for "it shall come into force", substitute, "it shall be deemed to have come into force."

Mr. Speaker:- Motion moved.

The question is:

In sub-clause (2) of clause 1 for "It shall come into force", substitute "it shall be deemed to have come into force."

(Pause)

The motion was adopted.

Mr. Speaker:- The question is:

Clause 1, as amended, do stand part of the Bill.

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker:- The question is:

Enacting Formula and Long Title do stand part of the Bill.

The motion was adopted and the Enacting Formula and Long Title were added to the Bill.

Sri M. Ravindranath Chowdary:- Sir, i move:

"That the Andhra Pradesh Entry of Goods into Local Area Tax (Repeal) Bill, 1990." be passed.

Mr. Speaker:- The question is:

"That the Andhra Pradesh Entry of Goods into Local Area Tax (Repeal) Bill, 1990." be passed.

(Pause)

The motion was adopted and The Andhra Pradesh Entry of Goods into Local Area Tax (Repeal) Bill, 1990 was passed.

Mr. Speaker:- Now, the House stands adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 6.00 p.m. to meet again at 8.30 a.m. on Wednesday, the 18th April, 1990.)

***